

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

23-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 173, పేజీలు : 10+6 వెల : 8.00


## అమెరికాలో బియ్యం కొరత అల్లాడుతున్న భారతీయులు

5లో

## చెరువులో పడిన బస్సు: 17 మంది దుర్మరణం

# రాష్ట్రంలో తగ్గుతున్న పేదరికం

- నాలుగేళ్లలో 11.7% నుంచి 7.71%కి తగ్గుదల
- సంక్షేమ పథకాలే అందుకు కారణం
- జగనన్న సురక్షకు మంచి స్పందన
- 1,26,06,648 గృహాల సర్వేపూర్తి: సిఎం జగన్



**విజయవాడ, జులై22, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలతో గత నాలుగేళ్లలో పేదరికం శాతం గణనీయంగా తగ్గినట్లు ఏపీ అధికార యంత్రాంగం స్పష్టం చేసింది. ఇదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ అధికార సంస్థ నీతి ఆయోగ్ వెల్లడించింది. నీతి ఆయోగ్ తెలిపిన వివరాలను అనుసరించి అయిదేళ్ల కితం పేదరికం 11.77శాతం ఉంది. ఇప్పుడు 07.71శాతానికి తగ్గింది. అంటే సగానికిపైగా పేదరికం నిర్మూలనం జరిగింది నీతి ఆయోగ్ వివరించింది. సిఎం జగన్ రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను పేదరిక నిర్మూలన దిశలోనే చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆ పథకాలు కార్యచరణలోకి తీసుకుని వచ్చే సందర్భంలో వెల్లడించారు. ట్విటరు ఖాతా ఆధారంగా నీతి ఆయోగ్ సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ అధికారులను అభినందించారు. ప్రతి వర్గానికి కుటుంబానికి మంచి జరగాలన్నదే మన ప్రభుత్వ లక్ష్యమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి మనంఆశిస్తున్నాం, ఆదిశలో మనం ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ఇందుకు నీతి ఆయోగ్ సమాచారాన్ని వెల్లడిస్తుందన్నారు. గత నాలుగేళ్లకు పైగా మనం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షే పథకాల అమలుతో పేద నిర్మూలన సాధ్యమైందన్నారు. ఈ విషయంలో మనం దూరదృష్టితో తీసు కుంటున్న నిర్ణయాలు కారణమన్నారు. మనం సంక్షేమ కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు. అర్హులైన ఏ లబ్ధిదారునికి సంక్షేమం అందలేదనే మాట రాకూడదనే లక్ష్యంతో గడప, గడపకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుంది.

ప్రజా ప్రతినిధులే నేరుగా లబ్దిదారుల ఇంటికి వెళ్తున్నారు. ఇదే సందర్భంలో ప్రజలకు మరింతగా మెరుగైన రీతిలో సంక్షేమాన్ని అందించాలని జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని చేపట్టాం. ఈ కార్యక్రమానికి జగనన్న సురక్షను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. ఈ క్రమంలోనే ఈపథకానికి అనుసరణగా గ్రామ/వార్డు సచివాలయాల దగ్గర ప్రత్యేక జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తూ అవసరమైన ధృవ పత్రాలు అందిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలు అందని వారికి వాటిని అందించేందుకు తీసుకుంటున్న చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమన్నారు. జగనన్న సురక్షతో, ప్రజలకు అవసరమైన పథకాలు, ఉపయుక్తమైన సర్టిఫికేట్లకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సర్వే నిర్వహిస్తోంది. ఇప్పటి వరకు ఈ సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా 1,26,06 648 గృహాలు పూర్తి చేయబడ్డాయన్నారు. ఫలితంగా 71,03,658 ధృవీకరణ పత్రాలను ఈ కార్యక్రమం ద్వారా పొందారు. సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సచివాలయంలోను ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తోంది.

ఈ శిబిరాలు ధ్రువపత్రాలను పంపిణీ చేయడానికి, పౌరుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఒకవేదికగా పనిచేస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 15,000 శిబిరాలను నిర్వహించాలనే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 12,486 క్యాంపులను విజయవంతంగా నిర్వహించారు. ఒకే రోజు ఈ శిబిరాల ద్వారా 3,71,876 సేవలను అందించిన పరిస్థితి ఉంది. జగనన్న సురక్ష ద్వారా ఇవన్నీ మనం సాధిస్తున్న విజయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. జగనన్న ≫2

## తల నరికారు..
# మొండెం వేలాడదీశారు

### మణిపూర్‌లో మరో ఘోరం-ఆలస్యంగా వెలుగు చూసిన విడియో
### గ్రామంలో భారీబందోబస్తు ఉన్నా ఆగని విధ్వంసాలు, గృహ దహనాలు
### రెండు తెగలమధ్య ఇంకా సంకుల సమరం
### మహిళల వివస్త్ర ఘటన కేసులో ఐదో వ్యక్తి అరెస్టు



**ఇంఫాల్,జులై 22:** మణిపూర్‌లో గత మేనెల 4వ తేదీ జరిగిన మహిళల నగ్నపెరేడ్‌కు సంబంధించి ఐదో నిందితుడిని పోలీసులు అరెస్టుచేసారు. 19 ఏళ్లయువకుడిని మరొకడిని ఈ సందర్భంగా అదుపులోకి తీసుకుని అరెస్టుచేసినట్లు ప్రకటించారు. అంతకుముందు నలుగురిని అరెస్టుచేసిన పోలీసులు తాజాగా శనివారం ఐదోవ్యక్తిని కూడా అరెస్టుచేసారు. వీరిని కోర్టుకు హాజరుపరచగా 11 రోజులు రిమాండ్ విధించారు. మేనెలలోనే మరికొన్ని మహిళలపై లైంగిక హింసజరిగినట్లు వెల్లడి అయింది. ముగ్గురు మహిళలను కిడ్నాప్‌చేసి ఇద్దరిని నగ్నంగా ఊరేగించినసంఘటన తర్వాత మణిపూర్ లోని తౌబాల్ జిల్లాలో 45 ఏళ్ల మహిళను కూడా ≫2

**బెంగాల్‌లోనూ మణిపూర్ తరహా నగ్న పెరేడ్** 2లో

# 'యువగళం'తో జగన్‌కు చలిజ్వరం

### బాబాయిని చంపి గుండె పోటుగా చిత్రీకరించిన ఘనుడు జగన్
### పశ్చిమ ప్రకాశాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటా
### పొదిలి బహిరంగ సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



శనివారం పొదిలి బహిరంగసభలో మాట్లాడుతున్న నారా లోకేష్

**ప్రభాతవార్త ప్రతినిధి, ఒంగోలు:** యువగళం పాదయాత్ర దెబ్బకు సైకో జగన్‌మోహన్‌రెడ్డికి జ్వరం వచ్చిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో దర్శి రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సొంత బాబాయిని హతమార్చి గుండెపోటుగా చిత్రీకరించిన ఘనుడు జగన్ అని విమర్శించారు. బాబాయి ఆత్మ జగ్‌ను వెంటాడుతుందని చెప్పారు. అమ్మను, చెల్లెలను బయటకు నెట్టిన నీచుడు తన గురించి మాట్లాడే అర్హతే లేదన్నారు.

అప్పుడెప్పుడో 20 సంవతసరాల క్రితం స్నేహితులతో కలిసి స్విమ్మింగ్ పోతే అదేదో తప్పు అయినట్లు జగన్ మాట్లాడుతున్నారన్నారు. స్విమ్మింగ్ పూల్‌లో స్విమ్మింగ్ చేయకుండా సినిమా చూస్తారా అని వ్యంగంగా విమర్శించారు. నాపై పర్సనల్ ఎటాక్ చేయాలనుకుంటే నేను రెడి. జగన్ నువ్వు రెడీనా అంటూ ఛాలెంజ్ విసిరారు. జగన్‌మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం దివాలా తీసిందన్నారు. నాలుగేళ్లలో కరెంట్ చార్జీలు 9 సార్లు, బస్సు చార్జీలు మూడు సార్లు పెంచి సామాన్యుల నడ్డి విరిచారన్నారు. పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలుసామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయన్నారు. ఇంటి పన్ను, చెత్త పన్ను, వాటర్ బాటల్‌పై పన్ను వేస్తూ ప్రజలను బాదుతున్నాడని విమర్శించారు. రాబోవు రోజుల్లో గాలిపై కూడా పన్ను వేస్తాడని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళకే 6లక్షల పించన్లు తొలగించారన్నారు. భారదేశ చరిత్రలో 100 సంక్షేమ పథకాలను కట్ చేసిన ఘనత సైకో జగన్‌కే దక్కుతుందన్నారు. యువత ఉద్యోగ, ఉపాది అవకా ≫2

## ఆర్టీసి బస్సును ఢీకొన్న లారీ

### కడప-రేణిగుంట జాతీయ రహదారిపై దుర్ఘటన
### నలుగురు దుర్మరణం, 21 మందికి గాయాలు



ప్రమాద దృశ్యం

**రాజంపేట అర్బన్, జులై 22 ప్రభాతవార్త :** కడప - రేణిగుంట జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. ప్రమాదంలో బస్సు ఒకవైపు పూర్తిగా దెబ్బతినగా సిమెంట్ తీసుకెళుతున్న కంటైనర్ జాతీయ రహదారిపై బోల్తాపడడంతో 2 గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడుకు సమీపంలో జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో తిరుపతి ≫2



"నాడు, నేడు", "క్లీన్ ఆంధ్రప్రదేశ్ పథకాల ప్రదర్శనలను అభినందిస్తున్న ప్రపంచబ్యాంకు ప్రతినిధులు

## నాడు, నేడు - క్లీన్ ఆంధ్రకు
# అంతర్జాతీయ ప్రశంసలు

### ఐక్యరాజ్యసమితి పరిధిలో నిర్వహించిన ప్రదర్శనలో ప్రపంచ బ్యాంక్ ప్రతినిధుల మెప్పుదల

**విజయవాడ,జూలై22,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "నాడు, నేడు" కార్యక్రమానికి అంతర్జాతీయ ప్రశంసలు లభించాయి. పురపాలక శాఖ ఆధ్వర్యంలో నాడు, నేడు పరిధిలో జరుగుతున్న క్లీన్ అండ్ గ్రీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం అద్భుతంగా ఉందని ఐక్యరాజ్యసమితి పరిధిలో నిర్వహించిన ప్రదర్శనలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు మెచ్చుకున్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యాలయం న్యూయార్క్‌లో జరుగుతున్న హైలెవల్ పొలిటికల్ ఫోరంలో ఐక్యరాజ్యసమితి స్పెషల్ కన్సల్టేటివ్ స్టేటస్ మెంబరు ఉన్నవ షకీన్‌కుమార్ ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ≫2



ప్రకాశం బ్యారేజీ వద్ద వరద నీరు

## తెరుచుకున్న
# 'ప్రకాశం' గేట్లు

### ఎగువనుంచి భారీగా చేరుతున్న వరద

**విజయవాడ.జులై 22,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రకాశం బ్యారేజ్ ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు క్రమంగా వచ్చి చేరుతుంది. దీంతో 10వరకు బ్యారేజీ గేట్లను ఎత్తి నీటిని అధికారులు దిగువకు విడుదల చేశారు. ఆనకట్టకు భారీగా నీరు వస్తోన్నందున ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్నవానలకు వరద వచ్చి ప్రకాశం బ్యారేజీకి చేరుతుంది. ఈ దశలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఇరిగేషన్ అధికారులు ఆనకట్ట గేట్లు కొన్ని ఎత్తివేసారు. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో వానలు కురుస్తున్నాయి. దీంతో కృష్ణ ఉపనదులు పాలేరు, మున్నేరు, వైరా, కట్టలేరులకు భారీగా వరద చేరుతుంది. దీంతో ఆ నీరు కృష్ణానదికి చేరుతుంది. ప్రస్తుతం ఒక మోస్తరుగా వరద నీరు వచ్చి చేరుతుంది. నది తీర ప్రాంతాల వారిని, లోతట్టు ప్రాంత నివాశితులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ≫2

## ఆలయ నిర్వహణలో
# టిటిడి దిక్సూచి

### స్విట్జర్లాండ్, సింగపూర్ దేశాల తరహాలో తిరుమలలో పారిశుద్ధ్యం
### వారణాసిలో అంతర్జాతీయ దేవాలయాల సమ్మేళనంలో టిటిడి ఇఒ ధర్మారెడ్డి



టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జులై 22ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాది మంది హిందూ భక్తులకు దేవాలయాలు పవిత్రంగా ఉండాలని... చక్కటి పరిశుభ్రత పాటించాలని.. భక్తులకు మంచి దర్శనం వసతులు కల్పించడంపై ఆలయాల నిర్వాహకులు మరింత దృష్టి సారించాలన్నారు. ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో పారిశుధ్యం నిర్వహణ ప్రపంచంలోనే స్విట్జర్లాండ్, సింగపూర్ దేశాల తరహాలో ఉందన్నారు. ఆలయ నిర్వహణకు సంబంధించి హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానాలు ప్రపంచానికే దిక్సూచిగా నిలుస్తోందని ఇఒ ధర్మారెడ్డి వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడురోజుల పాటు అంతర్జాతీయ దేవాలయాల సమ్మేళనం శనివారం ప్రారంభమైంది. 30దేశాలకు చెందిన వివిధ హిందూ దేవాలయాల నిర్వాహకులు హాజరైన ఈ సదస్సుకు టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయనిర్వాహకుల ధృడ నిశ్చయం, లక్ష్యం, చిత్తశుద్ధి, భక్తిదేవాలయాల పరిపాలన, అభివృద్ధికి ఖచ్చితంగా ఉపయోగపడతాయని అన్నారు. కోట్లాదిమంది భక్తుల హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకు వచ్చు లక్షలాదిమంది భక్తులకు టిటిడి కల్పిస్తున్న వసతులు, ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు, ఆలయ నిర్వహణకు సంబంధించిన పాలనా వ్యవస్థపై ఇఒ ధర్మారెడ్డి చేసిన అర్ధగంట సమయం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ నిర్వాహకుల దృష్టిని ఆకర్షించింది.

**భక్తుల సేవలో ప్రపంచంలోనే టిటిడి మొదటిస్థానం:** దేశవిదేశాలనుండి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న యాత్రికులకు స్వామిదర్శనం, వసతి, తలనీలాలు, లడ్డూల తయారీ తదితర అంశాల్లో టిటిడి ప్రపంచంలోనే మొదటిస్థానంలో నిలుస్తోందన్నారు. సమర్థ నిర్వహణ వల్లనే ఇది సాధ్యమైందని తెలిపారు. ఆలయం పవిత్రంగా ఉండాలని, భక్తులకు మంచి దర్శనం, చక్కటి వసతి కల్పించాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్య, వైద్యం, అన్నదానం, వేదసంస్కృతి పరిరక్షణ చేపట్టాలన్నారు.

టిటిడి ఇలాంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తోందని వివరించారు. పురాతన ఆలయాల పునరుద్ధరణకు, మత మార్పి డిలను అరికట్టేందుకు ఎస్సీ, ఎస్టీ, బిసి ప్రాంతాల్లో నూతన ఆలయాల నిర్మాణం కోసం శ్రీవాణి ట్రస్ట్‌ను ప్రారంభించామని ఇఒ తెలిపారు. ఇప్పటి వరకు 170 పురాతన ఆలయాల పునరుద్ధరణకు ఆర్థిక సాయం అందించామని, 300 ఆలయాల నిర్మాణం పూర్తయిందన్నారు. భక్తులు దాదాపు 900 కోట్ల రూపాయలు శ్రీవాణి ట్రస్టుకు విరాళాలందజేశారన్నారు. ఇప్పటివరకు 330కోట్ల రూపాయలు ఖర్చుచేశామని ఇఒ వివరించారు. తిరుపతిలో పద్మావతి చిన్న పిల్లల హృదయాలయం ప్రారంభించి, ఇప్పటివరకు 1,600కుపైగా గుండె శస్త్రచికిత్సలు విజయ వంతంగా నిర్వహించామన్నారు. ≫2

## సుదీర్ఘకాలం పనిచేసిన మూడో సిఎంగా నవీన్ పట్నాయక్

5లో

## అజారుద్దీన్‌కు
# కోర్టుధిక్కరణ నోటీసులు

### సుప్రీం కోర్టులో ఎదురు దెబ్బ

**హైదరాబాద్, జులై 22 ప్రభాతవార్త :** టీమ్ ఇండియా టెస్ట్ క్రికెట్ మాజీ కెప్టెన్ మహ్మద్ అజహరుద్దిన్‌కు సుప్రీంకోర్టులో శనివారం ఎదురు దెబ్బ తగిలింది. తెలంగాణ హైకోర్టు జారీచేసిన కోర్టు ధిక్కరణ నోటీసులు సవాల్ చేస్తూ అజహారుద్దిన్ దాఖలు చేసిన పిటీషన్ విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఇది కేవలం ధిక్కరణ నోటిసును వ్యతిరేకిస్తూ చేసిన అభ్యర్థన మాత్రమేనని, ఈ దశలో తాము పిటీషన్ విచారణకు స్వీకరించలేమని స్పష్టంచేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే లీగ్ మ్యాచ్‌లో పాల్గొనేందుకు తమను అనుమతించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేన్ 2021లో తెలంగాణ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై అప్పట్లో విచారణ జరిపిన న్యాయస్థానం 2021-22 లీగ్ మ్యాచ్‌లకు నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అనుమతించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో ఎన్‌డిసిఎ మరో పిటిషన్ దాఖలు చేసింది. హెచ్‌సిఏకు అనుబంధంగా జట్టుగా ఉన్న తమను భవిష్యత్‌లో అన్ని సమావేశాలకు మ్యాచ్‌లకు టోర్నమెంట్‌లకు అనుమతించేలా హెచ్‌సిఎతో పాటు అప్పటి అధ్యక్షుడు అజహారుద్దీన్ బిసిసిఐకి ఆదేశాలు జారీచేయాలని అభ్యర్థించింది. దీనిపై గత ఏడాది విచారణ జరిపిన న్యాయస్థానం నల్లగొండ క్రికెట్ అసో ≫2



శనివారం న్యూఢిల్లీలో రోజ్‌గార్ మేళా కింద అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేస్తున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

# రాష్ట్రంలో తగ్గుతున్న పేదరికం

≫సురక్ష శిబిరాల్లో సర్వీసు చార్జీలు లేకుండా ఇంటిగ్రేటేడ్ సర్టిఫికెట్లు(కుల,నివాస ధ్రువీకరణ పత్రాలు), ఆదాయ ధ్రువీకరణ పత్రం,జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు,ఆన్‌లైన్‌లో భూవివరాలు నమోదులో మార్పులు,చేర్పుల్లో భాగంగా మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్(భూకొనుగోలు అనంతరవం ఆన్‌లైన్‌లో నమోదు), మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, వివాహ ధృవీకరణపత్రాలు,ఫ్యామిలీ మెంటరు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్‌సీ), కొత్త రేషన్ కార్డు/ రేషన్ కార్డు విభజన, ప్రభుత్వడేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లోకి కొంత మంది సభ్యుల పేర్లు తొలగింపు సేవలు అందిస్తారు.సచివాలయాల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించి, ప్రతి పౌరుడి ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యమని సిఎం జగన్ పునరుద్ఘాటించారు..ఈ క్యాంపుల ద్వారా ప్రతి పౌరుడి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు..ప్రతి కుటుంబం పరిధిలో పథకాలు, పత్రాల సమస్యలను పరిస్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంగా ఉందన్నారు. వాలంటీర్లు, గృహసారధులు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సురక్షా గురించి అవగాహన కల్పిస్తారన్నారు. సచివాలయాల వద్ద క్యాంపుల నిర్వహణకు గ్రామ సచివాలయానికి రూ.15వనేల చొప్పున పట్టణ ప్రాంతాల్లో క్యాంపులు జరిగేవార్డు చచివాలయానికి రూ.25వేల చొప్పున కలెక్టర్లు విడుదల చేసారు.ఈ నిధులను గ్రామ, వార్డు సచివాలయాల శాఖ సచివాలయాల బ్యాంకు ఖాతాల్లో జమచేసిందన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే సదుద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మనం అమలులోకి తీసుకుని వచ్చిన విషయాన్ని క్షేత్రస్థాయి నుంచి అన్ని స్థాయిల ఉద్యోగులు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కడా లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా సేవలు అందాలన్నారు.



శనివారం సిమ్లాలో భారీ వర్షాలకు వరద బురదలో చిక్కుకున్న వాహనాలు

# తెలంగాణలో ఆరోగ్య మహిళకు విశేష స్పందన

## 20 వారాల్లో 1.85 లక్షల మందికి స్క్రీనింగ్

## ప్రతి ఒక్క మహిళా వినియోగించుకోవాలి

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు ప్రారంభించిన ఆరోగ్య మహిళా కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. 20 వారాల్లో రాష్ట్రంలో 1.85 లక్షల మందికి స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క మహిళా కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రాథమిక దశలోనే లక్షణాల ఆధారంగా వ్యాధులను గుర్తించి అవసరమైన వైద్యం అందించి ఆరోగ్యవంతులుగా చేసేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గడచిన 20 మంగళవారాల్లో మొత్తం 1,85,492 మంది మహిళలు స్క్రీనింగ్ పూర్తి చేసుకొని సమగ్ర ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు వేయడం జరిగిందన్నారు.

వారానకి సగటు ఓపీ 65 నమోదుకాగా.. క్లినిక్‌కు వచ్చిన 25 శాతం మంది మహిళలకు అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుంది. ప్రపంచ మహిళా దినోత్సవం అయిన మార్చి 8న తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య మహిళా క్లినిక్స్ ప్రారంభించగా, జూన్ 14 నుంచి మిగతా 9 జిల్లాల్లోని 172 కేంద్రాల్లో ప్రారంభమైంది. మొత్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 272 ఆరోగ్య మహిళా క్లినిక్స్ సేవలందిస్తున్నాయి. ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేసిన క్లినిక్స్‌లో పూర్తిగా మహిళా వైద్యులు, మహిళా సిబ్బంది ఉండి సేవలు అందిస్తారు. 8 రకాల వైద్య పరీక్షలను అందించడం జరుగుతుంది. వైద్య పరీక్షలు చేసి రోగనిర్ధారణ చేయడం, వైద్యం అందించడం జరుగుతంది. వైద్య పరీక్షలు చేసి రోగ నిర్ధారణ చేయడం, వైద్యం అందించడంతోపాటు ఉన్నతస్థాయి వైద్యం అవసరం ఉన్న వారిని సమీపంలోని రిఫెరల్ సెంటర్ అయిన పెద్దాసుపత్రికి తీసుకెళ్లి వైద్యం, సేవలు అందేలా చూస్తున్నారు. మమ్మోగ్రాం, అల్ట్రాసౌండ్, కొలనోస్కోపీ, క్రియోథెరపీ, పాప్ స్మిమర్, బయాప్సీ వంటి పరీక్షలు అవసరమైన వారికి చేస్తున్నారు.

మహిళల సమగ్ర ఆరోగ్య సంరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన మేరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య మహిళ క్లినిక్స్ ప్రారంభించామని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించి, తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల దీర్ఘకాలిక సమస్య బారిన పడుతుంటారని అన్నారు. దీన్ని దృష్టిలోపెట్టుకొని ప్రత్యేకంగా ఒక రోజు కేటాయించి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.

ఆరోగ్య సమస్య ఉన్నప్పటికీ కుటుంబ సభ్యులకు చెప్పుకోవడం, ఇష్టం లేక కొందరు వ్యాధి లక్షణాలపై అవగాహన లేక మరికొందరు, వ్యయ ప్రయాసలు ఓర్చే పరిస్థితి లేక మరికొందరు ఇబ్బంది పడుతుంటారని అన్నారు.

ఇప్పుడు అలాంటి వారు ఆరోగ్య మహిళా కేంద్రాలలకు వెళ్లి ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు పొందుతున్నారని మంత్రి తెలిపారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని.. మహిళలందరూ ఆరోగ్య మహిళా క్లినిక్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి హరీష్ రావు సూచించారు.

# 'ప్రకాశం' గేట్లు

≫అధికారులు హెచ్చరిస్తున్నారు.ఎక్కడికి అక్కడ వరద ప్రభావంపడే ప్రాంతనివాశితులకు ప్రత్యామ్నయ సహాయకచర్యలను అధికారులు చేపట్టారు. ఇప్పటికైతే పరిస్థితి స్థిరంగా ఉంది.రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో సామాన్య వానల నుంచి మోస్తరు,భారీ వర్షాలు కురుస్తున్నాయి.విజయవాడతో సహా ఎన్టీఆర్,కృష్ణా,గుంటూరు,ప్రకాశం,ఏలూరు జిల్లాల్లో వానలు కురుస్తున్నాయి. పలు చోట్ల జల్లు వానలే అధికంగా కురుస్తున్నాయి.పలు జిల్లాల్లో అనేక చోట్ల వర్షాలు కురవడంతో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. ఈ వర్షాల వల్ల పంటలకు ఎంతో మేలు జరగుతుందని రైతాంగం భావిస్తోంది.

# నోటీసులు

≫ సియేషన్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ క్రమంలో 2023 ప్రారంభంలో నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ తెలంగాణ హైకోర్టులో ధిక్కరణ పిటీషన్ దాఖలుచేసింది. దీంతో ఈ యేడాది ఏప్రిల్‌లో తెలంగాణ హైకోర్టు అజహ రుద్దీన్‌కు కోర్టుధిక్కరణ నోటిసులు జారీచేసింది. దీనిపై జూన్ 23న కోర్టుకు హాజరై తన స్పందన తెలియజేశారు. కోర్టు ఆదేశాలపై తానొక్కడే ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేనని తెలిపారు. సంతృప్తిచెందని హైకోర్టు ఆగస్టు4న మరోసారి కోర్టుకు హాజరు కావాలని నోటిసులుజారీచేసింది.

# అంతర్జాతీయ ప్రశంసలు

≫ప్రభుత్వ మున్సిపల్ శాఖ చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ చెత్త సేకరణ కోసం ఈ ఆటోస్ ఫోటోల ప్రదర్శనను పలువురు సందర్శించి "ఈ ఆటోస్" ద్వారా చెత్త సేకరించడం అందులో తడి చెత్త, పోడి చెత్తను వేరు చేస్తూ సేకరించడాన్ని వరల్డ్ బ్యాంకు ప్రతినిధులు అభినందించారు. వైఎస్ జగన్మోహన రెడ్డి మహిళల ఉపాధి కోసం ఈ ఆటోలను పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ వై.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఒక్క రుపాయికే పేదలకు ఇల్లు కాన్సెప్ట్ బాగా నచ్చిందన్నారు. పర్మనెంట్ డిప్లమాటిక్ అకాడమిక్ రిప్రజెంటేటివ్ టు ద యునైటెడ్ నేషన్స్ నూయార్క్ బిల్ గ్రహం ఈ అంశంపై అభినందనలు తెలుపుతూ ఎపిలో చెత్త సేకరణతో పాటు మహిళలకు ఉపాధి కల్పించడం ఎంతో బాగుందన్నారు.ఈఆటోల విధానానికి జర్మన్ గవర్నమెంట్ కౌన్సిల్ ఫర్ సెస్టెనబుల్ డెవలప్మెంట్ ప్రతినిధులు చెత్త సేకరణ పరిశుభ్రత గురించి అడిగి తెలుసుకున్నారు."క్లీన్ ఆంధ్రప్రదేశ్ పథకం వల్ల ప్రజలకు మెరుగైన పరిశుభ్రత వాతావరణాన్ని అందిస్తున్నందుకు అభినందించారు.

# ఢీకొన్న లారీ

≫ నుంచి కడపకు వస్తున్న ఆర్‌టిసి బస్సును తిరుపతి వైపు వెళుతున్న సిమెంట్ లారీ ఢీకొనడంతో సంఘటన స్థలంలోనే రాజంపేట మండలం వెంకటరాజంపేటకు చెందిన కె.శేషాద్రి శేఖర్ (55), ఒబులవారిపల్లె మండలం చిన్నఓరం పాడుకు చెందిన గుండ్రాళ్ల శ్రీనివాసులు(56), కడపకు చెందిన కమాల్‌బాషా(60), చిట్వేలి మండలం దొగ్గలపాడుకు చెందిన అమర్‌నాథ్‌లు మరణించారు. అమర్‌నాథ్ తీవ్ర గాయాలకు గురి కావడంతో తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు.

మృతదేహాలను రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అనంతరం సీరియస్‌గా ఉన్న వారిని కడప రిమ్స్, తిరుపతి రుయాకు తరలిం చినట్లు రాజంపేట అర్బన్ ఎస్ఐలు వెంకటేశ్వర్లు, లక్ష్మీప్రసాద్‌రెడ్డిలు తెలిపారు.

# టిటిడి దిక్సూచి

≫ **గొప్ప ధార్మికసంస్థ టిటిడి:**

టిటిడి ఆధ్వర్యంలో 71 ఆలయాలు, 11ట్రస్టులు, 14 ఆస్పత్రులు, 35 విద్యాసంస్థలు, 9 వేద పాఠశాలలు, నాలుగుగోశాలలు, 300 కల్యాణ మండపాలు ,10 ధార్మికసంస్థలు, నాలుగుభాషల్లో ఎస్వీబిసి, అనాథ పిల్లలకోసం బాలమందిరం, రెండు మ్యూజియంలు ఉన్నాయన్నారు. 2000లో శ్రీవారి సేవ ప్రారంభించారు.

ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగత్,సమ్మేళనం ఛైర్మన్ ప్రసాద్ మినేష్‌లాడ్, టెంపుల్స్ కనెక్ట్ వ్యవస్థాపకుడు గిరీష్‌కులకర్ణి, చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి,ఆలయాల నిర్వాహకులు పాల్గొన్నారు.

చివరగా ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగత్ కూడా శ్రీవాణి ట్రస్టు నిర్వహణపై టిటిడి ఇఒ ధర్మారెడ్డిని అభినందించారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:22/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 984152
2nd Prize Rs.7000/- 22462
3rd Prize Rs.3500/-
01519 43217 52165 59764 59820
76590 79812 83627 90288 91064
4th Prize Rs.200/-
1931 3056 3153 3994 4037 4428 6767
8249 8701 9445
5th Prize Rs.100/-
2171 3461 3505 3761 5645 6945 7424
7850 8285 9827
6th Prize Rs.50/-
0199 1802 2503 3884 6001 7225 8303
0239 1820 2545 3944 6284 7307 8440
0395 1872 2660 4076 6323 7339 8523
0452 1892 2718 4113 6569 7366 9037
0486 1985 2723 4182 6594 7396 9072
0520 2077 3168 4267 6634 7463 9083
0727 2104 3199 4268 6747 7580 9102
1026 2108 3236 4307 6760 7641 9431
1027 2119 3286 4529 6765 7696 9900
1050 2164 3317 4574 6832 7720 9972
1286 2193 3350 4724 6843 7998
1479 2277 3533 5267 7018 8004
1511 2308 3735 5579 7142 8142
1658 2329 3762 5949 7158 8194
1704 2366 3786 5953 7182 8273

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 445399
2nd Prize Rs.7000/- 54593
3rd Prize Rs.3500/-
00527 05148 07346 44594 45466
50892 53234 62743 82853 95852
4th Prize Rs.200/-
1397 2000 2421 3571 4021 4363 6600
7241 8763 9997
5th Prize Rs.100/-
1390 1973 2946 3620 6380 7840 8124
8917 9214 9809
6th Prize Rs.50/-
0112 0653 1964 3847 5662 7177 9048
0136 0870 2070 3916 5748 7270 9073
0143 0983 2236 3997 5822 7400 9158
0220 1188 2291 4074 6289 7639 9186
0346 1231 2543 4142 6424 7660 9248
0360 1264 2977 4573 6425 7791 9400
0395 1382 3053 4609 6519 7964 9529
0421 1452 3265 4796 6583 8002 9860
0477 1557 3287 4811 6603 8029 9865
0482 1599 3417 4951 6739 8152 9885
0553 1714 3427 5060 6817 8186
0581 1718 3442 5313 6989 8454
0591 1802 3483 5368 7042 8843
0685 1803 3561 5556 7062 8897
0728 1805 3636 5605 7095 9047

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:22/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 815285
2nd Prize Rs.7000/- 71540
3rd Prize Rs.3500/-
05689 16824 19353 21367 41857
52265 57650 85250 90456 94101
4th Prize Rs.200/-
0325 0783 2424 5736 6020 6977 7549
7713 8206 8543
5th Prize Rs.100/-
2862 3436 4678 4894 5014 5157 5670
7832 7880 9602
6th Prize Rs.50/-
0037 1145 2961 4033 5489 7308 9155
0342 1294 3003 4168 5577 7396 9289
0410 1305 3038 4196 5767 7747 9442
0584 1374 3140 4359 5846 7922 9495
0741 1487 3176 4539 5991 8021 9580
0749 1595 3477 4673 6542 8085 9721
0758 1879 3492 4689 6554 8368 9838
0788 2059 3699 4751 6555 8392 9875
0948 2075 3703 4852 6691 8402 9910
1000 2282 3754 4914 6743 8429 9962
1035 2386 3819 4983 6763 8516
1042 2583 3835 4992 6780 8631
1090 2585 3858 5228 6899 8797
1116 2656 3910 5256 6939 8923
1127 2681 3991 5354 6940 8971

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 132427
2nd Prize Rs.7000/- 18258
3rd Prize Rs.3500/-
07006 15286 16980 20014 23738
45078 49155 78596 84650 89312
4th Prize Rs.200/-
0865 1539 1693 2677 3579 4849 4975
6229 8569 9824
5th Prize Rs.100/-
0627 2393 2527 2687 3180 3248 4357
5514 8048 8936
6th Prize Rs.50/-
0092 2523 4064 5328 6291 7486 8960
0150 2706 4084 5358 6473 7726 9002
0203 2770 4398 5360 6585 7946 9055
0284 2839 4406 5476 6594 7985 9385
0313 3100 4781 5544 6600 8036 9444
0347 3205 4909 5570 6612 8119 9492
0395 3235 4921 5599 6774 8165 9627
0416 3310 4931 5695 6775 8289 9703
1373 3335 4987 5755 6981 8318 9761
1543 3388 5015 5811 7022 8511 9856
1821 3425 5032 5838 7043 8635
1924 3458 5038 5857 7109 8663
2110 3485 5053 6134 7235 8807
2263 3510 5163 6243 7295 8892
2508 3897 5214 6262 7425 8946

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:22/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 582256
2nd Prize Rs.7000/- 92974
3rd Prize Rs.3500/-
20632 23934 48431 49621 62180
62730 64909 65562 67256 82085
4th Prize Rs.200/-
0931 1823 2302 2787 4651 4683 4859
8576 9082 9371
5th Prize Rs.100/-
1419 2612 3904 4036 4721 5034 5769
6693 7391 8419
6th Prize Rs.50/-
0046 1837 3617 5285 6198 7911 9010
0270 2010 3639 5300 6221 7981 9034
0403 2018 3742 5319 6383 8050 9100
0496 2161 3922 5329 7028 8074 9222
0527 2402 4092 5331 7036 8191 9249
0604 2466 4169 5358 7265 8253 9341
0731 2674 4188 5417 7274 8336 9375
0774 2733 4296 5688 7293 8380 9377
0791 2735 4331 5689 7330 8659 9683
1032 2800 4384 5751 7408 8716 9903
1202 2935 4396 5871 7477 8732
1382 3007 4489 5944 7494 8891
1391 3187 5010 6151 7528 8951
1713 3313 5036 6165 7835 8986
1821 3337 5220 6181 7854 8993

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 356214
2nd Prize Rs.7000/- 90961
3rd Prize Rs.3500/-
01419 10820 15899 21821 45180
47816 50991 67745 73664 94389
4th Prize Rs.200/-
0430 2186 2680 3585 3751 3807 3854
4262 6399 9341
5th Prize Rs.100/-
0120 1341 1943 3072 3486 3583 3592
4302 7381 8457
6th Prize Rs.50/-
0047 1785 2814 4168 6030 6998 8658
0370 1798 2846 4486 6056 7075 8675
0394 1811 2893 4611 6228 7081 8831
0472 1864 3061 4672 6307 7245 8975
0585 1865 3122 4826 6367 7357 9239
0780 1912 3152 5029 6376 7459 9240
0996 2053 3182 5110 6426 7466 9508
1111 2212 3358 5197 6445 7502 9636
1125 2259 3446 5384 6600 7511 9775
1128 2355 3532 5565 6740 7636 9908
1379 2358 3620 5737 6763 8056
1383 2415 3801 5740 6883 8084
1550 2418 3815 5838 6919 8314
1552 2627 3887 5958 6920 8368
1696 2634 4038 6029 6966 8502

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:22/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.50000/- 999183
2nd Prize Rs.7000/- 36515
3rd Prize Rs.3500/-
18155 30372 35532 58505 72077
74984 84483 90004 90641 93939
4th Prize Rs.200/-
2128 3443 3668 3779 3832 6100 6666
6989 7094 8823
5th Prize Rs.100/-
0508 0900 1000 1349 2202 2716 3203
3487 6902 7407
6th Prize Rs.50/-
0064 1217 3177 4309 5814 7199 9178
0149 1374 3280 4329 5830 7341 9244
0177 1455 3360 4330 5862 7564 9277
0187 1569 3467 4551 6510 7830 9286
0307 1585 3598 4661 6533 7919 9326
0356 1715 3726 4688 6606 7925 9342
0390 1787 3778 4732 6608 8331 9512
0428 1826 3871 4769 6636 8353 9613
0562 1847 3894 5067 6652 8367 9916
0738 2097 3944 5167 6661 8403 9997
0754 2196 4181 5268 6774 8640
0836 2506 4189 5306 6987 8646
0879 2518 4254 5347 7050 9069
1068 2773 4295 5676 7123 9089
1211 2929 4308 5749 7145 9124

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 781977
2nd Prize Rs.7000/- 96900
3rd Prize Rs.3500/-
04195 18877 19345 34010 51991
55975 60890 70489 86609 96687
4th Prize Rs.200/-
0471 2649 2959 3125 4268 4310 4830
5007 5779 7613
5th Prize Rs.100/-
1334 1764 2008 2414 3909 5627 7067
8229 9712 9908
6th Prize Rs.50/-
0020 1716 3668 5106 6335 7717 8779
0276 1737 3735 5151 6357 7735 9320
0282 1768 3819 5174 6556 7845 9478
0291 1933 3832 5232 6831 7856 9543
0699 2112 3846 5241 7019 7931 9598
0749 2194 3897 5295 7124 8057 9650
0811 2638 3984 5652 7405 8090 9790
0875 2821 4013 5764 7437 8182 9836
1031 2879 4204 5784 7486 8203 9862
1089 2971 4308 5789 7495 8357 9922
1149 3072 4462 5920 7498 8360
1347 3227 4546 6039 7595 8490
1437 3382 4721 6041 7626 8643
1602 3469 4825 6086 7695 8705
1678 3517 4902 6328 7700 8741

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:22/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 237435
2nd Prize Rs.7000/- 26594
3rd Prize Rs.3500/-
02218 16642 19857 25283 29701
46859 50444 51067 52003 82748
4th Prize Rs.200/-
0633 2036 3136 3152 3498 4292 5050
8529 8679 9429
5th Prize Rs.100/-
0170 1227 2859 4238 5828 5873 6412
7163 8257 8907
6th Prize Rs.50/-
0185 1758 2983 4327 6352 7433 8943
0214 1957 2996 4419 6356 7570 8952
0258 2033 3195 4621 6410 7632 9156
0276 2064 3287 4738 6718 7660 9158
0358 2074 3462 4775 6730 7667 9185
0576 2120 3500 4817 6756 7856 9222
0641 2227 3544 5018 6863 7861 9314
0648 2293 3583 5038 6949 7896 9431
0652 2318 3732 5230 7135 7958 9698
0766 2363 3747 5343 7154 8028 9788
0781 2428 3777 5613 7274 8118
0938 2477 3894 5618 7297 8296
1034 2506 3945 5950 7304 8448
1098 2806 4142 6000 7345 8694
1579 2964 4242 6325 7366 8915

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 945594
2nd Prize Rs.7000/- 57215
3rd Prize Rs.3500/-
13658 30441 32286 34262 36730
45077 68706 74398 87552 93406
4th Prize Rs.200/-
2100 2222 2904 3488 4121 4729 6022
7181 8687 8724
5th Prize Rs.100/-
0034 0116 0337 1822 3424 4127 6797
7099 7405 9143
6th Prize Rs.50/-
0013 2304 3263 4769 6056 8073 9182
0093 2346 3472 4785 6255 8126 9231
0505 2375 3492 4792 6334 8258 9239
0592 2406 3532 4795 6387 8265 9343
0865 2451 3567 5219 6396 8390 9484
0902 2468 3673 5230 6498 8448 9519
0972 2483 3685 5236 6751 8601 9590
1203 2510 3770 5271 6904 8608 9728
1260 2554 3989 5294 7251 8624 9742
1490 2665 4049 5533 7366 8649 9879
1639 2674 4065 5563 7427 8760
1643 2797 4228 5643 7729 8791
1756 2810 4297 5826 7892 8912
1772 3155 4319 5899 7928 9134
2011 3224 4737 5976 7939 9153

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:22/07/23

SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 816340
2nd Prize Rs.7000/- 38944
3rd Prize Rs.3500/-
16979 27414 38640 49807 51805
62433 62691 73239 84585 95707
4th Prize Rs.200/-
1030 2640 2923 5292 6991 7048 7405
7521 9189 9663
5th Prize Rs.100/-
0687 3118 3247 3517 3897 4161 6046
6723 6814 7283
6th Prize Rs.50/-
0044 1192 2730 4406 5398 6642 8794
0095 1242 2775 4464 5402 6748 8869
0221 1450 2794 4493 5428 6752 8904
0250 1609 2857 4511 5460 6822 9002
0327 1844 3082 4651 5761 7389 9064
0361 1880 3157 4935 6084 7399 9256
0448 1906 3178 5035 6180 7431 9406
0557 1971 3321 5045 6294 7483 9768
0570 2000 3644 5058 6295 7520 9808
0647 2045 3689 5110 6345 7708 9875
0760 2153 3781 5116 6366 8071
0851 2347 3865 5195 6405 8200
0890 2427 3881 5262 6538 8368
0984 2449 4188 5265 6596 8571
1121 2633 4221 5396 6612 8594

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 126823
2nd Prize Rs.7000/- 59969
3rd Prize Rs.3500/-
15216 26227 37476 37872 48688
59351 61615 72493 83120 94558
4th Prize Rs.200/-
0591 0849 0950 2622 4298 5616 6025
6475 9148 9647
5th Prize Rs.100/-
0713 1058 1698 1792 5643 6601 7501
8275 9671 9979
6th Prize Rs.50/-
0059 1479 3061 4645 6325 7278 8784
0174 1493 3099 4759 6350 7664 9121
0247 1503 3131 4876 6359 7716 9290
0314 1540 3248 4986 6483 7756 9407
0328 1707 3502 5006 6499 7808 9536
0415 1757 3507 5075 6503 8143 9576
0486 1930 3599 5283 6508 8330 9680
0497 2287 3609 5527 6512 8361 9751
0538 2296 3668 5553 6543 8387 9757
0776 2306 3767 5634 6636 8430 9996
0814 2308 3900 5683 6693 8455
1041 2329 3940 5763 6729 8501
1140 2332 3983 5884 6802 8512
1337 2404 4436 5946 6819 8541
1423 2423 4557 6306 6841 8565

# బెంగాల్‌లోను మణిపూర్ తరహా నగ్న పెరేడ్

**కోల్‌కత్తా, జులై 22:** మణిపూర్ తరహాలోనే ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి చెప్పులతో కొడుతున్న విడియో ఇపుడు బెంగాల్‌ను కుదిపేస్తోంది. ఈ విడియో బిజెపి ఐటిసెల్ ఇన్‌ఛార్జి అమిత్ మాలవీయ ట్వీట్‌చేస్తూ ప్రభుత్వంపై విమర్శలుచేసారు. అయితే అధికార టిఎంసి ప్రభుత్వం తిప్పికొట్టింది. ప్రజల దృష్టి మరల్చేందుకే బిజెపి కొత్త నాటకానికి తెరతీసిందని ఆరోపించింది. పశ్చిమబెంగాల్‌లో హింస కొనసాగుతోందని,మాల్దాలో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రలను చేసి దారుణంగా హింసించారని ఆరోపించారు. అక్కడే ఉన్న పోలీసులు చేష్టలుడిగి చూసారే తప్ప కనీసం అడ్డుకోలేదు. జులై 19న ఈ ఘటన జరిగిందని అమిత్ మాలవీయ ట్వీట్‌చేసారు. ఈ ఘటన తన రాష్ట్రంలో జరిగింది కాబట్టే మమతా బెనర్జీ స్పందించలేదని అన్నారు.అమిత్ మాలవీయ ఆరోపణలను రాష్ట్ర మంత్రి శశి పంజా ఖండించారు. మార్కెట్‌లో దొంగతనంచేసారన్న ఆరోపణలపై ఇద్దరుమహిళలపై స్థానికులు దాడిచేసారని చెప్పారు. అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకోవడంతో వారు అక్కడినుంచి వెళ్లిపోయారన్నారు. బిజెపి కావాలనే ఈఘటనపై రాజకీయం చేస్తోందన్నారు. మాల్దాలోని బమన్‌గోలా మార్కెట్‌లో ఈఘటన చోటుచేసుకుంది. దొంగతనంచేసారన్న సాకుతో వారిపై ఈ దాడిజరిగిందని తెలిపారు. ఈఘటనను సుమోటోగా స్వీకరించి దర్యాప్తుచేస్తున్నామని ఈకేసులో ఇప్పటికే ఐదుగురినిఅదుపులోకి తీసుకున్నామనిచెప్పారు. దర్యాప్తుజరుగుతోందని త్వరలో అన్ని అంశాలు వెల్లడిస్తామన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆధిర్‌రంజన్‌చౌదరి తీవ్రంగా ఖండాఇంచారు. నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. స్థానిక ఎన్నికల్లో పోటీచేసిన బిజెపి అభ్యర్థినిని సైతం మణిపూర్‌తరహాలో దుస్తులు విప్పి ఊరేగించారంటూ బిజెపి ఎంపి లాకెట్‌ఛటర్జీ మీడియా మీట్‌లో కన్నీటిపర్యంతం అయ్యారు. ఆమరుసటిరోజే బెంగాల్‌లో ఈసంఘటన జరిగింది.

# మొండెం వేలాడదీశారు

≫వివస్త్రనుచేసి సజీవదహనంచేసినట్లు తేలింది. సోషల్‌మీడియాలో కాలిపోయిన మహిళ మృతదేహం వైరల్ అయింది. మే3వ తేదీనుంచి హింస బయలుదేరిన తర్వాత భారీ ఎత్తున మహిళలపై హింసజరిగినట్లు తెలుస్తోంది. అరెస్టు చేసిన నిందితుల్లోప్రధాన నిందితుడుగా భావిస్తున్న దుండగుడి ఇంటిని స్థానికులు దగ్ధంచేసారు.గుజరాత్, తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, కేరళ వంటి రాష్ట్రాల్లో మహిళా సంఘాలు భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలునిర్వహించాయి. ఇదిలా ఉంటే మణిపూర్‌లోనే మరొక వ్యక్తి తలను నరికి మొండెంను వెదరుతో చేసిన కంచెకు వేలాడదీసిన విడియో వెలుగులోకి వచ్చింది. దీనితో ఆప్రాంత స్థానికులు కోపోద్రిక్తులయి ప్రత్యర్థుల ఇళ్లను తగులబెట్టారు. భారీ ఎత్తున పోలీసు బలగాలున్నప్పటికీ తెగలమధ్య నలుగుతున్న వైరం ఎక్కడా ముగింపు కనిపించడంలేదు. ప్రతిపక్ష నాయకుడు రాజ్యసభ సభ్యుడు కేంద్ర మాజీ మంత్రి కపిల్ సిబాల్ మాట్లాడుతూ మణిపూర్‌ముఖ్యమంత్రిని తొలగించి రాష్ట్రపతి పాలన విధించడం ఒక్కటే మార్గమని వెల్లడించారు. కేరళ సిఎం పినరయి విజయన్ మాట్లాడుతూ మతశక్తుల విద్వేషపూరిత చర్యలే ఈ ఘాతుకానికి తెగబడుతున్నాయని ఆరోపించారు. మణిపూర్‌లో క్రైస్తవులే దాడులకు లోనవుతున్నారని, వారంతా ఇపుడు భయంతో ఇతరప్రాంతాలకు వలసపోతున్నారని పేర్కొన్నారు.

# 'యువగళం'తో జగన్‌కు చలిజ్వరం

≫శాలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కల్తీ విత్తనాలు, పురుగు మందులు,ఎరువుల వల్ల రైతులు ఏటా నష్ట పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజల కన్నీరు తుడిచే భాధ్యత తెలుగుదేశం తీసుకుందన్నారు.మార్కాపురం మాజీ ఎమ్మెల్యే తన ఆరోగ్యం బాగా లేకున్నా మొక్కవోని దీక్షతో యువగళం పాదయాత్రను జయప్రదం చేశారని కొనియాడారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 1500 కోట్లతో నారాయణరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు.మాయ మాటలు చెప్పి ఎమ్మెల్యే అయిన కేపి నాగార్జునరెడ్డి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తెచ్చేందు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వెలుగొండ ప్రాజక్టును పూర్తి చేసి త్రాగు,సాగు నీటి వసతి కల్పిస్తామని హామీనిచ్చారు.

**నయ్యుం గ్యాంగ్ లీడర్ ఎమ్మెల్యే కేపి...**

మార్కాపురంలో దొంగలు పడ్డారని,ఆ దొంగల గ్యాంగ్ పేరు చోటా నయూం గ్యాంగ్ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.ఛోటా నయుం గ్యాంగ్ హెడ్ మార్కాపురం ఎమ్మెల్యే కేపి నాగార్జునరెడ్డని తమ్ముడు క్రిష్ణమోహన్‌రెడ్డి,మామ ఉడుముల శ్రీనివాసరెడ్డి,బావమర్ధి ఉడుముల అశోక్‌రెడ్డి, పాండురంగారెడ్డిలు గ్యాంగ్ సభ్యులని పేర్కొన్నారు. ఈ గ్యాంగ్ రాష్ట్రంలోనే అతి పెద్ద భూకుంభకోణానికి పాల్పడిందన్నారు.

మార్కాపురం మెడికల్ కాలేజి చుట్టు ప్రక్కల 378 ఎకరాల ప్రభుత్వ భూమిని కొట్టేశారన్నారు.దాని విలువ అక్షరాల 800 కోట్లని చెప్పారు.ఈ స్కామ్‌లో జగన్‌కు కూడా వాటా ఉందన్నారు.మెడికల్ కాలేజి అక్కడే వస్తుందని ముందు చోటా నయూం గ్యాంకు ఎలా ఈకైందని ప్రశ్నించారు.దీంతో పాటు రామచంరదాపురంలో 5 ఎకరాలు,పెద్ద యాచవరంలో 45 ఎకరాలు, రాజు పాలెంలో 6 ఎకరాలు, మార్కాపురం పట్టణంలో 11 ఎకరాలు, చింతకుంటలో 105 ఎకరాలు,గజ్జలకొండలో 19 ఎకరాల భూమిని ఈ గ్యాంగ్ కొట్టేసిందన్నారు.ఆఖరికి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందిన భూమిని కాజేశారని విమర్శించారు. మార్కాపురంలో ప్రజలు, వ్యాపారులు జిఎస్టీతో పాటు కుందురు,ఉడుముల ట్యాక్స్ కట్టాలని పేర్కొన్నారు. పొదిలిలో చర్చికి సంబంధించిన స్థలంలో ఉడుముల శ్రీనివాసరెడ్డి ఏకంగా ఆసుపత్రి కట్టారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే విచారణ జరిపించి ఆ భూమిని పేదలకు పంచుతామని లోకేష్ ప్రకటించారు.

## వారం - వర్జ్యం

23-7-2023 ఆదివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం

అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి

పంచమి ఉ.07-32; ఉత్తర సా.04-42

వర్జ్యం తె.01-44 ల 03-27

రా.కా.సా.4-30 - 6-00 వ

యమగండం మ.12-00 ల 1-30 వ

దుర్మహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఆర్థికంగా బాగుంటుంది. వ్యాపారులకు సమస్యలు అధికం.

**వృషభం:** సామాన్యంగా ఉంటుంది. రుణాలు చేయాల్సి వస్తుంది.

**మిథునం:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. ఉత్సాహంగా గడుస్తుంది.

**కర్కాటకం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు. సహనం అవసరం.

**సింహం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** వాహన యోగం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**తుల:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృశ్చికం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**ధనుస్సు:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన యోగం.

**మకరం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** రుణాలు లభిస్తాయి. సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు.

**మీనం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. అకారణంగా ఆందోళన చెందుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

23-07Pg3exHMNWJQEBPR:Layout 1 1/1/02 6:23 AM Page 1



# కలియుగ దైవానికి శ్రీకాళహస్తి కూరగాయలు

## గోఆధారిత వ్యవసాయం



పూడి గ్రామంలో గోఅధారిత వ్యవసాయంతో పండించిన సొరకాయలు

**తొట్టంబేడు, జులై 22 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తిదివ్యక్షేత్రం వ్యవసాయ క్షేత్రంగా రాణిస్తుంది.ఈ నేపథ్యంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామికి ఇక్కడ జీవనది స్వర్ణ ముఖి తీరాన గోఆధారితంగా పండించిన కూరగాయలను అందిస్తున్నారు. మూడేళ్లుగా శ్రీకాళహస్తికి సమీపంలోని పూడి గ్రామంలో ఇద్దరు రైతులు జలంగంభాస్కర్‌నాయుడు, జలగంశ్యాంలు తమకున్న 30ఎకరాల్లో పండించిన సొరకాయలు, గుమ్మడి, దోస తదితరులు గోఆధారిత వ్యవసాయం సాగిస్తూ సొరకాయ, దోసకాయ, గుమ్మడికాయలను పండిస్తున్నారు. అయితే వారు పండించిన పంటలను స్థానికంగా విక్రయించుకుంటున్నారు. గో ఆధారిత ఎరువులతో పండించిన పంటలు రుచికరంగా ఉంటున్నాయని బాగా గిరాకి ఉంది.

**కలియుగ దేవుని భక్తులకు కూరగాయలు:**

శ్రీకాళహస్తికి సమీపంలోని తొట్టంబేడు మండలం పూడి గ్రామంలో పండిస్తున్న గోఆధారిత కూరగాయలను మొదటి సారి తిరుమలేశుని దర్శనానికి వచ్చే భక్తులకు అందిస్తున్న ఉచిత భోజనంలో అందించనున్నారు. తిరుమలేశుని సన్నిధిలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఉపయోగించే కూరగాయలను ప్రస్తుతం సుమారు 300 కిలో మీటర్ల దూరంలోని చెన్నై పరిసరాల్లోంచి తెప్పిస్తున్నారు. ఈ సందర్భంగా 'గోఆధారిత కూరగాయలను పండిస్తున్న'ఇద్దరు రైతులు జలగం భాస్కర్‌నాయుడు, జలగంశ్యాంలు వారి పొలంలో గో ఆధారిత మార్గంలో పండించేందుకు టిటిడి నిర్వాహకులు ఇఓ ధర్మారెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ వైవి సుబ్బారెడ్డిలు చర్చించారు. నెలకు పది టన్నుల కూరగాయలు సరఫరా చేయాలని కోరారు. అందుకు దాతలు సహకరిస్తారని వివరించారు.ఈ నేపథ్యంలో పూడి గ్రామ రైతులు అంగీకరించారు. 30ఎకరాలలో దోస,గుమ్మడి,సొర కాయలను పండించారు.

**మొదటి పంట సమర్పణ:**

టిటిడితో చేసుకున్న ఒప్పందం మేరకు 'గోఆధారిత పంటగా' పండించిన కూరగాయలను రైతులు మొదటి సారి శనివారం వెంకటేశ్వరస్వామికి ఇష్టమైన రోజు తరలించారు. ప్రస్తుతం వాడుతున్న కూరగాయలు ఎరువులు, మందులతో పండించినవి. కానీ పూడిరైతులు గోఆధారితంతో పండించారు. ఇందులోఎలాంటి విషపదార్థాల్లేవు. రాబోవు రోజుల్లో తిరుమలేశుని భక్తులకు అందిస్తున్న భోజనంలో గో ఆదారిత పంటలనే ఉపయోగించాలని ఇందుకు రైతులను ప్రోత్సహించుటకు ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు సమాచారం. ఇక రైతులకుకూడా వరి,వేరుశేనగ పంటలు పండించి పొందే లాభంకన్నా ఎక్కువగానే వస్తుందని తెలిసింది. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ తొలిసారిగా పండించిన కూరగాయాలను దేవదేవుడైన వెంకటేశ్వరునికి పంపిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామ రైతులను పలువురు అభినందించారు.

---

అభివృద్ధిని చూసే తెలంగాణ ప్రజలు

## బిఆర్‌ఎస్‌కు ఓటేస్తారు

తెలంగాణ ఎమ్మెల్యే చంద్రపటేల్

**తిరుమల, జులై 22 ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నాయకత్వంలో చేసిన అభివృద్ధిని చూసే ప్రజలు బిఆర్‌ఎస్‌కు ఓట్లేస్తారని ఎమ్మెల్యే చంద్రపటేల్ తెలిపారు. తెలంగాణా రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని, ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చామన్నారు. శనివారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన ఎమ్మెల్యే ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు.

---

శ్రీవారిసేవలో హైకోర్టు జడ్జి

## జస్టిస్ శ్యామ్‌సుందర్



**తిరుమల, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ శ్యామ్‌సుందర్ శనివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లుచేశారు. విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


---

అభివృద్ధి పనుల వేగవంతానికి

అన్ని నియోజకవర్గాల్లో

## సమీక్షలు

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు



**విజయనగరం, జులై 22 ప్రభాతవార :** రాష్ట్రంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు అన్ని నియోజకవర్గాల్లో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విజయనగరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవేంతం చేసేందుకు, ప్రజలకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నియోజకవర్గాలపై సమీక్షా సమావేశాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో విజయనగరం నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలపై ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడతున్నామని, గతంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ప్రజలు ముంగిటలోకే పాలన అందిస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా ఎమ్మెల్యేల ద్వారా సమస్యలు తెలుసుకుని, వాటిని జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టిగా సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు.

---

# శనీశ్వరుని అభిషేకాలతో కిక్కిరిసిన ఆలయం



**శ్రీకాళహస్తి, జులై 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామ స్మరణతో పునీతమైంది. అంతేకాకశనివారం కావటంతో శనీశ్వరుని ఆలయంవద్ద, అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. అభయ వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహాన్ని కన్నులు మిరుమిట్లు గోల్పునట్లు ముస్తాబు చేసారు.శనీశ్వరుని విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడశాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి.ఇటీవల కాలంలో శ్రీకాళహస్తీశ్వరాలయం లో భక్తుల రద్దీ పెరిగింది. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళకళ లాడింది. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు శనీశ్వరాభిషేకాలు 89 జరిగినట్లు సమాచారం.స్వామి అమ్మవార్ల అభిషేకాలు 63 మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 20,రాహుకేతుదోష నివారణ పూజలు 5వేలు జరిగినట్లు ఆలయాధికారులు తెలిపారు. నాలుగైదు రోజులుగా పరిమితంగా ఉన్న భక్తుల సంఖ్య శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన

### ప్రత్యేక అలంకరణలో అభయవెంకటేశ్వరస్వామి

సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు.శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి పూజలకు,అభిషేకాలకు విశేష స్పందన వస్తుండగా ఇక్కడకువస్తున్న భక్తులు దళారుల చేత మోసపోతున్నారు.కార్‌పార్కింగ్ వద్దనే విచ్చల విడిగా వ్యాపారం సాగుతుంది, గేట్ల వద్ద నే దళారులు దోచుకుంటుంటే పట్టించుకునే దిక్కులేదు.ఓ వైపు దళారులు మరో వైపు లాడ్జిల యజమానులు 'ప్యాకేజిలు' ఖరారుచేసుకొని దోచుకుంటుంటే 'మనోడేకదా'అనే విధంగా పాలకులు మారారు. సుమారు ఏడాదిగా శ్రీకాళహస్తీశ్వరాలయం ఇన్‌చార్జి ఇఓ పాలనలో సాగుతుంటే పాలకులు పట్టించుకోవటం లేదంటే ఇందులో ఆంతర్యమేమిటో ముక్కంటీశునికే ఎరుక.

దక్షిణ భారత దేశంలో ఎక్కడా శనీశ్వరునికి విగ్రహం లేదు.కానీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహంఉంది. ఇక్కడ ప్రతి శనివారం శనీశ్వరునికి షోడషాభిషేకాలు నిర్వహించటం ఆనవాయితీ.ఈ నేపథ్యంలో ఉదయం నుంచి శనీశ్వరునికి షోడషాభిషేకాలు జరిపారు.ముఖ్యంగా తైలాభిషేకంను భక్తులు విశేషంగా నిర్వహించుకుంటున్నారు. కాగా ఇక్కడ వెలసిన అభయవెంకటేశ్వరుని ప్రాభవం పెరుగుతుంది.ఇక్కడ పూజారులు నిర్వహిస్తున్న ప్రత్యేక ఆలంకారాలు ఆకట్టుకుంటున్నాయి.అయితే ఇక్కడ అభిషేకాల సందర్భంగా భక్తులుకూర్చొని తిలకించటానికి తగినంత స్థలం లేదు.ఆలయాధికారులు ఈ అసౌకర్యాన్ని గుర్తించి ప్రత్యామ్నాయం చేపట్టాల్సి ఉంది.

---

# జిల్లా అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

## వ్యవసాయ, సహకార మార్కెటింగ్ శాఖామంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

**రాయచోటి, జులై 22 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని స్పందన హాలులో శనివారం జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా సమక్షా కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొదట గత సమావేశంలో వివిధ అంశాల్లో పేర్కొన్న సమస్యలపై శాఖాపరంగా తీసుకొన్న చర్యలు, గృహ నిర్మాణం, నాడు నేడు, ఐసిడిఎస్, వ్యవసాయ అనుబంధశాఖలు, వైద్యఆరోగ్యం, ఆరోగ్యశ్రీ, ఎడ్యుకేషన్, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధిలో భాగంగా జగనన్న శాశ్వత భూ రక్షా పథకం, గ్రామ వార్డు సచివాలయాలు, సంక్షేమం తదితర అంశాలపై చర్చించనున్నారు.

**సమగ్ర అభివృద్ధి సాధనకు కృషి చేద్దాం :**

జిల్లా సమీక్షా కమిటీ సమావేశం ప్రారంభంలో కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో 2022 మే మరియు నవంబరు మాసంలో రెండు సార్లు జిల్లా సమీక్షా సమావేశాలు జరిగాయని, ప్రస్తుతం ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షతన మూడవ జిల్లా సమీక్షా కమిటీ సమావేశం జరుగుతోందన్నారు. జిల్లాలో ఎంపితో పాటు అందరూ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ ఛైర్మన్ అందరి సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత సమావేశంలో ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లేవనెత్తిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తీసుకున్న చర్యలు కార్యాచరణ నివేదికను సభ్యులకు అందజేస్తామన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అమలు చేస్తూ అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో అందరం కృషి చేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి



శనివారం రాయచోటిలో జరిగిన సమావేశంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో సక్రమంగా విజయవంతంగా అమలు చేయడం అధికారుల బాధ్యత, ప్రభుత్వంలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ నుంచి అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు అందరూ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో శాసనసభ వ్యవహారాల సమన్వయ కర్త గడికోట శ్రీకాంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పి. ద్వారకానాథ రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, మేడా మల్లిఖార్జున రెడ్డి, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఆర్డీవోలు రంగస్వామి, మురళి, భాస్కర్, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

---

# రూ.28 కోట్లు విలువైన కాఫీ పిక్కలు కొనుగోలు



జెడ్డంగిలో జిసిసి పెట్రోల్ బంక్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఛైర్మన్ శోభస్వాతిరాణి

## జిసిసి ఛైర్మన్ శోభ స్వాతిరాణి


**రాజవొమ్మంగి, జులై 22, ప్రభాతవార్త:** ఈఏడాది జిసిసి ద్వారా రూ.28 కోట్లు విలువైన వెయ్యి టన్నుల కాఫీ పిక్కలను రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని జిసిసి ఛైర్మన్ శోభస్వాతిరాణి అన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో 516 ఈ జాతీయ రహదారి ప్రక్కనే నిర్మించనున్న జిసిసి పెట్రోల్ బంక్ స్థలాన్ని ఆమె పరిశీలించారు. మండల వైఎస్సార్సీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతిలు ఛైర్మన్ స్వాతిరాణి, సొసైటీ డైరక్టర్ తెల్లం చిన్నాలరావులను శాలువాలు కప్పి సత్కరించారు. ఈప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గిరిజనుల అభివృద్ధికి విశేషకృషి చేస్తున్నారని, మంత్రి, ఛైర్మన్ ఇలా గిరిజనులకు ప్రత్యేక గుర్తింపును ఇచ్చారన్నారు. మండల లెవిల్ సివిల్ సప్లయిస్ స్టాక్ గోడౌన్‌కు భవనం, రాజవొమ్మంగిలో గ్యాస్ గోడౌన్‌ను ఏర్పాటు చేయించాలని కోరారు. అనంతరం రాజవొమ్మంగిలో జిసిసి సూపర్‌బజార్‌ను పరిశీలించారు. జిసిసి ఉత్పత్తుల బోర్డు ఏర్పాటు, జిసిసి వస్తువులుల్లో కెమికల్ వినియోగించరని అవగాహన కల్పించాలని సేల్స్‌ఉమెన్ మాతయ్యమ్మకు సూచించారు. ఈసందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈప్రభుత్వంలో 500 మంది జిసిసి ఉద్యోగులకు హెల్త్‌కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. 200 మందికి కారుణ్యనియామకాలు ద్వారా భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. కాఫీ పిక్కలు కిలో రూ.180లు ఉండగా ప్రస్తుతం కిలో రూ.285లు వంతున కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కాంట్రాక్ట్ సేల్స్‌మెన్ల జీతాలు కూడా రూ.12వేలు నుండి రూ.23 వేలకు పెరుగుదల జరిగిందన్నారు. కాఫీ పిక్కలు పౌడర్ చేయడానికి బెంగుళూరు పంపించడం జరిగేదన్నారు. ఇప్పుడు కొయ్యూరు మండలం డౌనూరులో పౌడర్ యూనిట్ ప్రారంభించడానికి రూ.5కోట్లు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంజూరు చేసారన్నారు. విశాఖ బీమిలి సమీపంలో కోల్డ్ స్టోరేజ్ గోడౌన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బుట్టాయిగూడెంలో పెట్రోల్ బంక్, కారం పౌడర్ తయారీ యూనిట్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. మారేడుమిల్లి నుండి 10 వేల కొండచీపుర్లును మార్కెట్‌కు జిసిసి ద్వారా తరలించామన్నారు. జిసిసి రూ.500 కోట్లు టర్నోవర్ జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిసిసి డైరక్టర్ తెల్లం చిన్నారావు, జిసిసి డియం. పార్వతీశ్వరరావు, మేనేజర్ విజయలక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, శింగిరెడ్డి రవి, వీరమళ్ళ చిన్న, జిసిసి ఉద్యోగులు ఆర్.శ్రీనివాసరావు, గౌరమ్మ, కలింకోట బుచ్చిరాజు, మాతయ్యమ్మ, వీరభద్రరావు, జెడ్డంగి ఎఎస్ఐ సత్తిబాబు పాల్గొన్నారు.

---

ప్రయోగానికి సిద్ధమైన

# పిఎస్ఎల్‌వి సి-56

## పిఐఎఫ్ నుంచి లాంచ్ ప్యాడ్‌కు తరలిన రాకెట్



**శ్రీహరికోట (తడ), జులై 22 ప్రభాతవార్త:** శ్రీహరికోటలో మరో రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ఈ నెల 30న ప్రయోగించనున్న పిఎస్ఎల్‌వి సి-56ను ప్రయోగ వేదికకు తరలించారు. షార్‌లో నూతనంగా నిర్మించిన పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి (పిఐఎఫ్) భవనం నుంచి మొదటి ప్రయోగ వేదికకు రాకెట్‌ను తీసుకొచ్చారు. ప్రస్తుతం ఫస్ట్ లాంచ్ ప్యాడ్ మీద నాలుగు దశల పిఎస్ఎల్‌వి సిద్ధంగా ఉంది. దీని పైభాగాన ఏడు సింగపూర్ ఉపగ్రహాలను అమర్చి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఇది పక్కా కమర్షియల్ ప్రయోగం. అటు సింగపూర్ శాస్త్రవేత్తలు, ఇటు ఇస్రో శాస్త్రవేత్తలు శ్రీహరికోటలోనే ఉండి ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షిస్తు న్నారు. డిఎస్-ఎస్ఎఆర్ ప్రధాన ఉపగ్రహం కాగా, మరో మూడు ఉపగ్రహాలు, ఇంకో మూడు నానో ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోని 535 కిలోమీటర్ల లో ఎర్త్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టాల్సి ఉంది. సింగపూర్ దేశానికి సంబంధించిన అంతరిక్ష కక్ష్యను చేరుకోవడానికి అనుకూలమైన సమయం ఉదయం పూట కావడంతో రాకెట్ ప్రయోగాన్ని ఉదయం 6.30 గంటలకు జరపనున్నారు.

---

## సామాన్యభక్తులు మరింతగా తిరుమలకు రండి !

**రానున్న రెండునెలల రూ.300 దర్శన టిక్కెట్లు అదనపు కోటా 25న విడుదల**

**తిరుమల,జులై 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు దేశవిదేశాలనుంచి వస్తున్న భక్తుల సంఖ్య రోజు రోజుకూ అనూహ్యంగా పెరిగిపోతుండటంతో అందుకు తగ్గట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు సామాన్యభక్తులకు దర్శనం టిక్కెట్లను మరిన్ని విడుదల చేస్తున్నారు. రోజువారీగా 90వేల మంది వరకు భక్తులకు గోవిందుని దర్శనం చేయి స్తుండగా ఇందులో రోజువారీగా 300 రూపాయలు ఆన్‌లైన్ ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 30వేలు, కాలినడక భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు 15వేలు, సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు 25వేలు, ఆర్జిత సేవలు,వర్చువల్ సేవలు, వృద్ధులు, దివ్యాంగులు, విఐపి బ్రేక్ దర్శనాలు మొత్తం మరో పదివేల వరకు టిక్కెట్లు విడుదల చేస్తుండటంతో సామాన్యభక్తులు మరింతమంది ఎలాంటి టోకెన్లు లేకుండా 40వేల మంది వరకు నేరుగా తిరుమలకు చేరుకుని సాధా రణ సర్వదర్శనంలో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో వేచివుండి దర్శనంచేసుకుంటు న్నారు.


TIRUPATI SMART CITY CORPORATION LIMITED
TIRUPATI (A.P)

e-TENDER NOTICE
Ref. Number: TSCCL/NIT/65
Dated: 22-07-2023

NOTICE INVITING TENDER

Tirupati Smart City Corporation Limited, Tirupati Invites Online bids from interested and eligible bidders to participatte for e-procurement vide IFB No.01/23-24/Smart Ciry/ To Dated: 22-07-2023. Bidders are advised to visit e-procurement market place at https://tender.apeprocurement.gov.in from 27-07-2023 to download the tender document and detailed Instructions. For any assistance regarding participation in the e-tender contact, Superintending Engineer, e-mail: tsccltirupati@gmail.com. The duly completed documents have to submit tender on online and the only be considered.

All other details including any extension, clarifications, amendments, corrigendum, addendum etc., will be uploaded on the above mentioned website only and shall not be published in any other sources.

The TSCCL reserves the right to accept or reject any or all Tender offeres in part or full without assiging any reasons thereof.

Sd/- Smt.D.Haritha., I.A.S.,
Managing Director, Tirupati Smart City Corporation Limited, Tirupati



భారత ప్రభుత్వం
రోడ్ ట్రాన్స్‌పోర్ట్ మరియు హైవేల మంత్రిత్వశాఖ
బహిరంగ ప్రకటన

Rc.No.G1A/1598/2021 తేదీ:20.07.2023

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో (NTR జిల్లా) కి.మీ. 255.414 నుండి కి.మీ. 257.277 వరకు నాగ్‌పూర్-విజయవాడ కారిడార్ క్రింద 163G గ్రీన్‌ఫీల్డ్ ఎలైన్‌మెంట్ యొక్క ఖమ్మం-విజయవాడ సెక్షన్ యొక్క NH చట్టం, 1956 నాలుగు రహదారుల యొక్క సెక్షన్ 3-G క్రింద జారీ చేయబడినది.)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో NTR జిల్లాలో (జిల్లా కలెక్టర్ కార్యాలయం, NTR జిల్లా) (ఖమ్మం-విజయవాడ సెక్షన్) కి.మీ. 255.414 నుండి కి.మీ. 257.277 వరకు NH 163G యొక్క (నాలుగు రహదారుల వెడల్పు చేయుట వగైరా నిర్మాణం కొరకు గెజిట్ ఆఫ్ ఇండియా అసాధారణ పార్ట్-II సెక్షన్ 3, సబ్ సెక్షన్- (ii) 29.07.2022 తేదీ, ప్రచురించబడిన S.O.No.3364 (E) ప్రకటన ప్రకారం నేషనల్ హైవేల చట్టం 1956, యొక్క సెక్షన్ 3D క్రింద అన్ని ఆటంకాలు తొలగి భారత కేంద్ర ప్రభుత్వానికి దాఖలైన కట్టడాలు మరియు చెట్లు వగైరాలతో కలిపి షెడ్యూల్‌లో పేర్కొన్న భూములు.

అటువంటి సదరు భూములపై ఆసక్తి కలిగి వున్న వ్యక్తులందరూ ఒరిజినల్ డాక్యుమెంట్లతో మరియు పట్టాదారు పాస్ పుస్తకాలు/టైటిల్ డీడ్స్ లేదా వారి భూములకు సంబంధించిన ఏ ఇతర డాక్యుమెంట్ల భూసంబంధిత ఆమోదింపబడిన ప్లాన్‌లు, పన్ను అసెస్‌మెంట్‌లు, పన్ను రశీదులు వగైరా జిరాక్స్ కాపీలతో ఏజెంట్ ద్వారా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా లేదా స్వయంగా హాజరుకావలసినదిగా కోరడమైనది. మరియు ఆ భూమిలో ఏమైనా కట్టడాలు వుంటే వాటి స్వభావం, వ్యక్తపరుస్తూ, NTR జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు (భూసేకరణ) అధీకృత అథారిటీ ఎదుట ఆ భూములపై మీ ఆసక్తి వ్యక్తపరుస్తూ దిగువ పేర్కొన్న నం.5, 6,& 7 కాలమ్‌లలో చూపిన తేదీలలో సదరు భూములపై వారి ఆసక్తి స్వభావాన్ని తెలియపరచవలసినదిగా కోరడమైనది..

షెడ్యూలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో NTR జిల్లాలో 255.414 కి.మీ. నుండి 257.277 కి.మీ. వరకు వ్యాప్తి చెందిన భూభాగంలో NH -163G పరిధిలో కట్టడాలతో లేదా కట్టడాలు లేకుండా సేకరించవలసిన భూమి యొక్క సంక్షిప్త వివరణ

| క్ర. సం. | జిల్లా పేరు | మండలం పేరు | గ్రామం పేరు | ప్రదేశం | తేదీ | సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | NTR | గంపల గూడెం | తునికిపాడు | పింగళి వెంకయ్య మీటింగ్‌హాల్, కలెక్టరేట్ కార్యాలయం, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ | 25.07.2023 | 10:30 AM |

| క్రమ సంఖ్య | సర్వే/ ప్లాట్ నంబర్ | భూమి రకం | భూమి యొక్క స్వభావం | ఏరియా (చదరపు మీటర్లలో) | భూ యజమాని పేరు/ ఆసక్తిగల వ్యక్తులు | కట్టడాల సమాచారం |
|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| 1 | 116/1B | పట్టా | మెట్ట | 4208.731 | పాటిబండ్ల కుమారి | సుబాబుల్ పంట వున్న చెట్ల సంఖ్య: 1950 |
| 2 | 116/2A 2 | పట్టా | మెట్ట | 930.777 | పుతుంబాక హనుమంత రావు | సుబాబుల్ పంట వున్న పొలం చెట్ల సంఖ్య: 420 |
| | | | మెట్ట | 849.839 | వినుకొండ హైమావతి | లేవు |
| 3 | 115/2 | పట్టా | మెట్ట | 3399.359 | ముచింతల అనసూర్య | లేవు |
| | | | మెట్ట | 3156.548 | వాసిరెడ్డి అరుణ | లేవు |
| 4 | 119/1B | పట్టా | మెట్ట | 687.965 | ముచింతల కృష్ణ | లేవు |
| | | | మెట్ట | 3116.079 | ముచింతల నరసింహారావు | లేవు |
| | | | మెట్ట | 2063.897 | ధరనికోట నాగేశ్వరరావు | లేవు |
| | | | మెట్ట | 1821.085 | బత్తినేని కృష్ణ | లేవు |
| | | | మెట్ట | 1294.994 | ముచింతల వెంకటేశ్వర్లు | లేవు |
| 5 | 119/3B | పట్టా | మెట్ట | 80.937 | బోగినబోయిన వీరాస్వామి | లేవు |
| 6 | 120/1B | పట్టా | మెట్ట | 242.811 | చంద్రగిరి శ్రీలక్ష్మి | లేవు |
| 7 | 120/2B | పట్టా | మెట్ట | 80.937 | మర్రి శ్రీనివాస్‌రావు | లేవు |
| | | | మెట్ట | 566.559 | అంగడల బసవ నారాయణ | లేవు |
| 8 | 121/2B | పట్టా | మెట్ట | 526.091 | జోనిబోయిన రామకృష్ణ | లేవు |
| 9 | 155/2 | పట్టా | మెట్ట | 242.811 | చిర్ర కుమారి | లేవు |
| | | | మెట్ట | 1618.743 | చిర్ర రామకృష్ణ | లేవు |
| | | | మెట్ట | 1821.085 | చిర్ర రుక్మిణి | వేప చెట్టు-1 |
| | | | మెట్ట | 3237.485 | చిర్ర రామలక్ష్మి | లేవు |
| | | | మెట్ట | 364.217 | చిర్ర రమాదేవి | లేవు |
| 10 | 156/2 | పట్టా | మెట్ట | 283.279 | చిర్ర రుక్మిణి | లేవు |
| | | | మెట్ట | 1294.994 | చిర్ర రామకృష్ణ | లేవు |
| | | | మెట్ట | 566.559 | చిర్ర కుమారి | లేవు |
| 11 | 176/1C 2 | పట్టా | మెట్ట | 283.279 | సూర్యదేవర ద్వారక | లేవు |
| 12 | 176/2B | పట్టా | మెట్ట | 3965.919 | సూర్యదేవర వీరభద్రం | లేవు |
| | మొత్తం: | | | 36704.98 | | |

[F. No. NHAI/PIU-Kmm/K-V/DPA/LA/3a (2)/2019/3D]

రాజేష్ గుప్త
డైరెక్టర్

23-7Pg4 :Layout 1 1/1/02 6:23 AM Page 1



# భారీ వర్షాలతో జల దిగ్బంధం

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి.పలు రాష్ట్రాల్లో నదులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. దేశంలో మూడోవంతు భాగంగా సాధారణ వర్షపాతం ఉండగా,34 ప్రదేశాల్లో తక్కువ వానలు పడ్డాయి.ఇక 32శాతం భూ భాగంలో అసాధారణ స్థాయిలో వర్షపాతం నమోదైంది. మధ్య భారతదేశంలో వచ్చేనాలుగు రోజులు భారీవర్షాలు కురియనుండగా, పశ్చిమ భారతదేశంలోని కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్రలోని ఘాట్ ప్రాంతాలు, గుజరాత్‌లలో వచ్చే నాలుగు రోజుల్లో భారీనుండి అతి భారీ వర్షాలు కురవనున్నాయి.దక్షిణ భారతదేశం, ఈశాన్య భారతదేశంలో భారీవర్షాలు,తూర్పు భారతదేశంలో భారీనుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. అలాగే తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో రెండు రోజుల పాటు ఉరుములు,మెరుపులతో కూడిన భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది.ప్రధానంగా ఆసిఫాబాద్,మంచిర్యాల,భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే వీలుంది. అదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, భువనగిరి జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయి.ఎపిలోని ఉమ్మడిపశ్చిమగోదావరి,తూర్పుగోదావరి,విజయనగరం,శ్రీకాకుళం,విశాఖపట్నం, కృష్ణా, నెల్లూరు తదితర జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నెల 26వ తేదీవరకు కొన్నిప్రాంతాల్లో భారీవర్షాలు, మరికొన్ని చోట్ల ఒక మాదిరి వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణలో నెల రోజుల వరకు ఒక్క రోజే గురువారం 34.5 మిలిమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది.మరోవైపు బంగాళాఖాతంలో అల్పపీడనం,నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో కుండపోతగా వర్షాలు పడుతున్నాయి.తెలంగాణలో లోతట్టు ప్రాంతాలు,కాలనీలు,ఇళ్లు జలదిగ్బంధంలోకొట్టుమిట్టాడుతుండగా, పలుచోట్ల ఇళ్లు కూలిపోయాయి. బస్టాండ్లు,దుకాణాలు, పాఠశాలలు, ఆసుపత్రి ఆవరణలు చెరువులను తలపిస్తున్నాయి.

సిహెచ్ వి వి రఘుబాబు

దేశంలో కొన్ని రాష్ట్రాల్లో భారీ వర్షాలు కొనసాగుతుంటే, మరి కొన్నిచోట్ల అసాధారణ స్థాయిలో పొడి వాతావరణం నెలకొంది. ఉత్తర, నైరుతి ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతుంటే, దక్షిణ ప్రాంతంలో పొడి వాతావరణం నెలకొన్నాయి. తెలంగాణలో పూర్తిగాను, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని జిల్లాలతోపాటు, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. తెలంగాణలో జూన్ నెలలో 51 శాతం వర్షపాతం లోటు ఉంటే అది ఈ వారంలో కురిసిన వర్షాలతో సాధారణ వర్షపాతాన్ని మించి ఎక్కువ నమోదైంది. అయితే ఆంధ్రప్రదేశ్ మాత్రం జూన్ నుండి ఇప్పటికీ 24 శాతం లోటులోనే ఉంది. ఇక రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, సిక్కిం, త్రిపుర, తదితర రాష్ట్రాలు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ఒడిశాతీరంలో ఏర్పడిన అల్పపీడనం వచ్చే రెండు రోజుల్లో ఒడిశాతోపాటు పశ్చిమ, వాయువ్య దిశగా కదలనుంది. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఇప్పటికే వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి.దీనికి తోడుగా ఈ నెల 24వ తేదీన వాయువ్య, దానిని ఆనుకునివున్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. పశ్చిమధ్య గోళంలో సంభవించే భౌగోళిక పరిణామాలు అతి చురుగ్గా ఉండటం, వాటికి రుతుపవనాలు తోడవ్వడంతో ఉత్తరాదిని భారీవర్షాలు ముంచెత్తుతున్నాయి. ఉత్తర భారత దేశంలో కుండపోత వర్షాలు కొనసాగుతుండటంతో ఇప్పటి వరకూ దాదాపు 120మంది మరణించారు. గతవారం వర్షం ప్రారంభమైనప్పటి నుండి హిమాచల్‌ప్రదేశ్‌లోనే దాదాపు 82 మంది ప్రాణాలు కోల్పోగా, 92మంది గాయపడ్డారు. కుండపోత వర్షాల కారణంగా రాష్ట్రంలో 79 ఇళ్లు ధ్వంసం కాగా, మరో 333ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వరదల కారణంగా రాష్ట్రానికి దాదాపు 1,050కోట్ల రూపాయల మేరనష్టం వాటిల్లింది. పంజాబ్, హర్యానాలలో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కారణంగా 20 మంది ప్రాణాలుకోల్పోయారు. ఈ రాష్ట్రాలను వర్షాలు అతలాకుతలం చేవాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల తీవ్రత తగ్గుముఖం పట్టినా, పలు ప్రాంతాలు ఇంకా వరదలోనే ఉన్నాయి. పొరుగునే ఉన్న ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడటంతో 9మంది యాత్రికులు మరణించగా, 13 మంది గాయపడ్డారు. వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ఒడిశా తీరంలో ఏర్పడిన అల్పపీడనం వచ్చే రెండు రోజుల్లో ఒడిశాతో పాటు పశ్చిమ, వాయువ్య దిశగా కదలనుంది.ఈనెల 24వ తేదీన వాయువ్యం,దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఉత్తర భారత దేశంలో వర్ష బీభత్సం



కొనసాగుతోంది. పలురాష్ట్రాల్లోనభారీ వర్షాలు కురుస్తున్నాయి. తాజాగా ఉత్తరాఖండ్ గంగోత్రి-యమునోత్రి నేషనల్ హైవేపై భారీగా కొండచరియలు విరిగి పడుతున్నాయి. దీంతో జాతీయ రహదారి మూతపడింది. మనేరి, మెల్లగాడ్, సయాంజ్ ప్రాంతాల్లో పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. మరోవైపు యమునానది ప్రవాహం నిలకడగా ప్రమాదకరస్థాయికి ఎగువనే కొనసాగుతోంది.ఢిల్లీలో దాదాపు 26వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.ఢిల్లీలో యమునానది 205.55 మీటర్ల ప్రమాద స్థాయిని అధిగమించి నదిఒడ్డున ఉన్న పలు లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. నీటి మట్టం ప్రమాదరకంగా 207.49 మీటర్ల మార్కును తాకింది. ఇది 1978లో నమోదైన అత్యధిక రికార్డును అధిగమించింది. మరోవైపు ఆగ్రాలో యమునా నది 45ఏళ్ల తొలిసారి తాజ్‌మహల్ గోడలను తాకింది. ఈ కట్టడం చుట్టుపక్కల ఉన్న తోటలు పూర్తిగా నీట మునిగాయి. ముంబాయిలో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌ను ప్రకటించింది. మహారాష్ట్ర, కర్ణాటక లోని బెళగావిలో భారీ వర్షాల కారణంగా ఆనకట్టలు వేగంగా నిండుతున్నాయి. ముఖ్యంగా కృష్ణానది, దాని ఉపనదుల్లో భారీగా నీరు చేరుతోంది. కర్ణాటకలోని ఉడిపి, దక్షిణ కన్నడ, ఉత్తర కన్నడ జిల్లాల్లో ఎల్లో అలర్ట్‌ను జారీ చేశారు. అస్సాంలో పలు నదులు ప్రమాదకర స్థాయిలో పొంగి పొర్లుతున్నాయి.భూటాన్ నుండి ఈ రాష్ట్రంలోని బక్సా, బార్పేట జిల్లాల నుండి ప్రవహించే బెకి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. తెలంగాణలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక జూన్ నుండి ఈ నెల రెండో వారం వరకూ 51 శాతం లోటు వర్షపాతం నెలకొన్న తెలంగాణలో వారం రోజుల్లోఎడతెరిపిలేని వర్షాలతో దాన్ని అధికమించి సాధారణం కంటే ఎక్కువనమోదైంది. వర్షాకాలం ప్రారంభమైన జూన్ నుండి ఇప్పటి వరకూ 282.9 మిల్లీమీటర్ల సాధరణ వర్షపాతానికిగాను 20 శాతం ఎక్కువగా 349 మల్లీ మీటర్లు నమోదైంది. అయితే రాష్ట్రంలోని ఒక్క ఖమ్మం జిల్లాలో మాత్రం 21 శాతం చొప్పున స్వల్పలోటు నెలకొంది. రాష్ట్రంలోనే సంగారెడ్డి,మెదక్, సిద్దిపేట్, వికారాబాద్ జిల్లాల్లో సాధారణం కంటే అత్యధికంగా 70నుండి 82 శాతం వర్షపాతం నమోదైంది. కాగా తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న కుండపోత వర్షాలకు జన జీవనం అస్తవ్యస్థం అయింది. రాష్ట్ర వ్యాప్తంగా వాగులు, వంకలు ఉరకలెత్తి ప్రవహిస్తుండగా, చెరువులు, కుంటలు జలకళ సంతరించుకుంటున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో పలు గ్రామాలను వాగులు చుట్టుముట్టాయి. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు తోడు, ఛత్తీస్‌గఢ్‌లో పడుతున్న వానలతో రాష్ట్రంలోని ఏజెన్సీ గ్రామాల్లో మారుమూలగా ఉన్న కొండ వాగులు విరుచుకు పడుతున్నాయి. దీంతో గిరిజన ప్రాంతాలు బాహ్య ప్రపంచానికి దూరమయ్యాయి. హైదరాబాద్‌తో సహా వివిధ జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు, కాలనీలు జలదిగ్బంధంలో కొట్టుమిట్టాడుతున్నాయి. మురుగు నీటి కాల్వలు సైతం పొంగిపొర్లుతూ జనావాసాలను ముంచెత్తుతున్నాయి. పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు ప్రవేశించడంతో స్థానికులు తీవ్ర ఇక్కట్లు గురవుతున్నారు. వివిధ చోట్ల పలు ఇళ్లు కూలిపోయాయి. వరద తాకిడికి రోడ్లు కల్వర్టులు, వంతెనలు, రోడ్లు కొట్టుకుపోవడంతో పలు జిల్లాల్లోని సాధారణ ప్రాంతాలతో పాటు, ఏజెన్సీ ఏరియాలకు సంబంధాలు కట్ అయ్యాయి. రాష్ట్రంలోని పలు చోట్ల ఇళ్లు కూలాయి. చెట్లు, విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో కరెంటు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇక హైదరాబాద్‌లో అయితే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో అన్ని శాఖలు అప్రమత్తమయ్యాయి. ఇప్పటికే హైదరాబాద్‌లో ఎమర్జెన్సీ బృందాలు రంగంలోకి దిగాయి. 40 మంది బృందం సిద్ధంగా ఉంచారు. హైదరాబాద్‌లో ఇప్పటికే 426 మాన్సూన్ ఎమెర్జెన్సీ బృందాలు, 157 స్టాటిక్ టీంలను ఏర్పాటు చేయడంతో పాటు, నగరంలో ఉన్న 339 నీటి నిల్వ ఉండే ప్రాంతాలపై ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని 16 జిల్లాల్లో 21.8 నుండి 52.6 శాతం వరకూ లోటు వర్షపాతం నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ నుండి ఇప్పటి వరకూ 207.4 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికిగాను 157.5 మిల్లీ మీటర్లు రికార్డయింది. ప్రధానంగా రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో 52.6 శాతం, విశాఖపట్నంలో 28.4 శాతం, కాకినాడలో 24.4 శాతం, కోనసీమలో 40.1 శాతం, పశ్చిమ గోదావరిలో 40.7 శాతం, ఎన్టీఆర్‌లో 27.3 శాతం, పల్నాడులో 25.5 శాతం, నెల్లూరులో 47.8 శాతం, కర్నూలులో 21 శాతం, నంద్యాలలో 21.8 శాతం, అనంతపురంలో 24.1 శాతం, సత్యసాయిలో 33.2 శాతం, వైఎస్సార్‌లో 48.5 శాతం, అన్నమయ్యలో 45.4 శాతం, చిత్తూరు జిల్లాలో 23.6 శాతం చొప్పున లోటు వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో సాధారణ వర్షపాతం రికార్డయింది. ●

# సిగ్గు..సిగ్గు!

మణిపూర్

ఎ.వి.వి ప్రసాద్

తెగల మధ్య రగులుతున్న సెగలు మానవత్వానికే తలవంపులు తెస్తున్నాయి. అటు కుకీ, ఇటు మైతీ. ఈ రెండు తెగల సంకుల సమరంలో మణిపూర్ మండిపోతోంది. అయినా దేశమంతా చోద్యంచూస్తోంది. కొందరు వ్యక్తులు ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించడమేమిటి? అసలు పరిస్థితి అంత వరకు రానివ్వడమేమిటి? దాదాపు మూడు నెలలుగా పరిస్థితులు ఎంతో క్షీణించినా, ఎన్నో దుష్పరిణామాలు సంభవిస్తున్నా ఏవో మీడియా ప్రకటనలు చేయడం మినహా ఎవరు పట్టించుకొంటున్నారు? నిజానికి మైతీ తెగవారు మణిపూర్‌లో అధిక సంఖ్యాకులు. వారిని గిరిజనుల్లో చేర్చే అంశం పరిశీలించాలని రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇవ్వడంతో గత మే నెలలో ఒక్కసారిగా జాతుల మధ్య ఘర్షణలు చెలరేగాయి. అవి గాలివానలా మారి ఒకరినొకరు చంపుకొనడాలు, ఒకరి ఇల్లు మరొకరు తగలబెట్టడాలు దాకా వెళ్లాయి. అత్యాచారాలు మితిమీరిపోయాయి. మొత్తం రాష్ట్రమంతా అగ్నిగుండంలా మారింది. ఇంతవరకు వచ్చినా, ప్రభుత్వాలు పరిష్కారం కనుగొనలేకపోతున్నాయి. గత బుధవారం (19 జులై) వెలుగులోకి వచ్చిన ఓ విడియో అగ్నిలో మరింత ఆజ్యం పోసింది. ఆ విడియోలో కనిపించిన దృశ్యాలు నిజంగానే అమానుషం.జాతి మొత్తం సిగ్గుపడే దృశ్యాలవి. మణిపూర్‌లోని కౌంగ్‌పొక్పీ అనే జిల్లాలో జరిగిన ఆ సంఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఆలస్యానికి కారణం ప్రజలకి ఇంటర్నెట్ అందుబాటులో లేకపోవడం. ఇప్పుడు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. మూడు నెలలుగా కొనసాగుతున్న జాతుల ఘర్షణలో ఎన్నెన్నో అమానవీయ ఘటనలు. మెజారిటీ మైతీలకు, మైనారిటీలైన కుకీ, నాగా, మరికొన్ని జాతులకు మధ్య అవిచ్ఛిన్నంగా ఘర్షణలు చెలరేగడానికి కారణాలు చాలా ఉన్నా, ప్రధానంగా చెప్పవలసింది ఆ తీర్పునే. హైకోర్టు ఇచ్చిన తీర్పును కొందరు వక్రీకరించడంతో గిరిజన తెగల్లో ఆగ్రహజ్వాలలు పెల్లుబికాయి. కాంగ్‌పొక్పీ జిల్లాలో రెండు తెగల మధ్య మే3వ తేదీన రగిలిన హింస క్రమంగా అనేక ప్రాంతాలకు విస్తరించింది. ఒక తెగవారు మరోతెగపై నిర్దాక్షిణ్యంగా దాడులు జరిపారు.ముఖ్యంగా మహిళలు, పిల్లలు లక్ష్యంగా ఆ దాడులను కొనసాగించడంతో అది కొద్దిరోజుల్లోనే రాష్ట్రమంతా వ్యాపించింది. బిప.యనోమ్ అనే గ్రామంలోని కొందరు గిరిజనులు వలసపోతుండగా ఓ పెద్దగుంపు ఆ గ్రామంలోకి ప్రవేశించి ఇళ్లను దగ్ధం చేయడం అప్పట్లో తీవ్ర సంచలనం కలిగించింది. కనీసం అప్పుడైనా రాష్ట్రప్రభుత్వం తగినజాగ్రత్తలు తీసుకొని ఉంటే హింసాకాండ ఇంత తీవ్రరూపం దాల్చేది కాదు.



హింసాకాండ

ఓఇద్దరు, ముగ్గురు ఆ ఘటనల్లో మరణించారు కూడా. ఒక తెగవారు మరోతెగకు చెందిన కొందరు మహిళలపై అత్యాచారాలు జరిపి ఆ ఊరేగింపు జరపడం అప్పట్లో బయట ప్రపంచానికి తెలియలేదు. ఇంటర్నెట్‌పై విధించిన నిషేధం ఎత్తివేయడంతో ఆ విడియో ఇప్పుడు వెలుగులోకి వచ్చి ఆ దారుణాలను బహిర్గతంచేసింది. ఇది ఒకచిన్నవిడియో మాత్రమే. దాన్నిబట్టి చూస్తే గత మూడు నెలలుగా ఇంకెన్ని ఘోరాలు జరుగుతున్నాయో అర్థమవుతుంది. కుకీలతో సమానంగా మైతీలకు గిరిజన హోదా ఇచ్చే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిష్పాక్షికంగా వ్యవహరించడం లేదేమో! అనిపిస్తుంది. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ హింసాత్మక ఘటనలపై నిర్లక్ష్యంగా మాట్లాడడం, 'అటువంటి ఘటనలు మామూలే' అన్నట్లుగా వ్యాఖ్యానించడం మరింతగా అశాంతి పెరగడానికి కారణమవుతోందని చెప్పవచ్చు. ఆదివాసీ యువతులు ప్రాణరక్షణ కోసం పారిపోతుండగా పోలీసులే వారిని మరోవర్గం వారికి పట్టుకొని అప్పగించారనే ఆరోపణలు కూడా అతిదారుణం.ఇటువంటి ఘటనలు వెలుగులోకి వచ్చిన తర్వాతనైనా ముఖ్యమంత్రి తగిన విధంగా స్పందించకపోవడం చూస్తే మణిపూర్‌లో అసలు ప్రభుత్వమన్నది ఉన్నదా?అనే సందేహంకూడా కలుగుతుంది.అసలు మణిపూర్‌లో ఏంజరుగుతోంది? అనే ప్రశ్నకు సరైనసమాధానమే అందడం లేదు. నిజంగా రెండు తెగలమధ్య పోరాటమేనా? లేక అంతకంటె రాజకీయం ఏదైనానడుస్తున్నదా? అనేసందేహం కూడా కలుగుతుంది. ఆదివాసీల భూములను హస్తగతం చేసుకొనడానికి రాజకీయ నేతలే ఇటువంటి అశాంతి వాతావరణం సృష్టిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఏదైతేనేం! సాధారణ గిరిజనులు అత్యాచారాలకు గురవుతున్నారు.ప్రాణాలు కోల్పోతున్నారన్నది మాత్రంనిజం. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లుతెరచి ఈ దారుణ మారణ కాండను ఆపవలసి ఉంది. సమస్యకు మందువేయకుండా సైనికులను పంపితే మాత్రంప్రయోజనం ఏం ఉంటుంది. మరికొన్ని ప్రాణాలు గాలిలో కలవడంతప్ప! మొదట రెండుతెగల మధ్యపోరుగా మొదలైనా,తర్వాత మతం రంగు కూడా పులుముకొంటోంది. ఒకవర్గం ప్రార్థనా మందిరాలు ధ్వంసంకావడం చూస్తే, వాటివెనుకచాలా రాజకీయంనడుస్తున్నదనే అభిప్రాయమే కలుగుతుంది. మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనలపై సుప్రీం కోర్టు తక్షణమేస్పందిస్తూ కేసును సుమోటోగా స్వీకరించి 'మీరు తగినచర్యలు తీసుకొంటారా,లేక మమ్మల్నే రంగంలోకి దిగమంటారా' అని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించింది.ప్రధాని మోడీకూడా దోషులను కఠినంగా శిక్షిస్తామంటూ ప్రకటన చేశారు. విపక్షాలు కూడా పార్లమెంటులో ధ్వజమెత్తాయి. ఇప్పుడు దేశంలోనే కాదు, ప్రపంచం అందరిదృష్టి కూడా మణిపూర్ పైనే ఉంది. 2003నాటి హింసాకాండలో 120మంది మరణిస్తే,ఇప్పుడు 200దాటారు.అందుకే అటుకుకీ, ఇటుమైతీలు ఇద్దరికి న్యాయం జరిగేలా కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవలసిఉంది.ఇప్పటికేచాలాఆలస్యమైంది.ఇంకా ఆలస్యంచేస్తే మణిపూర్‌లో మంటలే మిగులుతాయి.ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించే ఏప్రభుత్వానికి ఇది మంచిదికాదన్నది గ్రహించాలి. ●

# రిషి గ్రాఫ్‌కు ఉప ఎన్నికలు బ్రేక్!

బ్రిటన్

గన్ని మోహన్

బ్రిటన్‌లోని మూడు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో రెండుస్థానాలు లేబర్‌పార్టీ విజయం సాధించుకోవడంతో అధికారంలోని కన్సర్వేటివ్‌లకు కొంత ఝలక్ ఇచ్చినట్లయింది. ప్రజల్లో అధికారంలో ఉన్న టోరీపార్టీపట్ల విశ్వాసం సన్నగిల్లుతోందా? ఇదే విజయాలు వచ్చే ఏడాదిజరిగే పార్లమెంటుఎన్నికల్లో కన్సర్వేటివ్ ఓటుబ్యాంకుపై ప్రభావం పడుతుందా అన్నది ఇపుడు అధికార పార్టీలో నలుగుతున్న చర్చ. ఒకవిధంగా చెప్పాలంటే ప్రధాని రిషిసునక్‌కు ఇదొక తలనొప్పి సమస్యేనని చెప్పాలి.రాజకీయంగా బలపడాలంటే సునక్ పార్టీ ఓటుబ్యాంకును ముందు పరిరక్షించుకోవాలి. మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడంద్వారా కన్సర్వేటివ్స్‌కు తిరుగులేదని చెప్పాల్సిన బాధ్యత ప్రధానిపైనే ఉంది. ఇప్పటికే ముగ్గురుప్రధానులు మారి అస్తవ్యస్త రాజకీయ వ్యవస్థతో నడుస్తున్న బ్రిటన్‌లో ప్రధానిగా రిషి సునక్ వచ్చినప్పటినుంచి ఆర్థిక సుస్థిరత, రాజకీయ సుస్థిరత ఏర్పడుతుందని అందరూ భావించారు. అందుకు తగినట్లుగానే సునక్ తన శక్తిమేరకు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బ్రెగ్జిట్ తర్వాత స్వతంత్ర బ్రిటన్‌కు సొంత ఆర్థికవ్యవస్థ, విదేశాలతోను, అటు యూరోప్‌తోను కొత్తసంబంధాలు పటిష్టం చేసుకోవడం, పెట్టుబడులు,వాణిజ్యపరంగానే కాకుండా కొత్త దౌత్యబంధాలు పెంచుకోవాల్సిన గురుతరబాధ్యత పడింది. డేవిడ్ కామెరూన్, థెరిస్సా మే, ఆతర్వాత బోరిస్ జాన్సన్ తర్వాతమరలా లిజ్‌ట్రస్‌లు ప్రధానులుగా పనిచేసారు. రాజకీయ అనిశ్చితితో కొనసాగిన బ్రిటన్‌లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రిషిసునక్ ఇపుడు తనసమర్థతను చాటిచెప్పే సమయంవచ్చింది. తనదైన సంస్కరణలతో వచ్చే ఎన్నికలకు బాటలువేయాలి. అందుకోసంఇప్పటి నుంచే పనిచేయాల్సిన తరుణంలో ఈఉప ఎన్నికలు కొత్త సునక్ ప్రతిష్టను దెబ్బతీసాయనే చెప్పాలి. మూడింట మూడూకూడా ఇతర పక్షాలకుపోకుండా బోరిస్ జాన్సన్‌సీటును కైవసంచేసుకుని టోరీపార్టీ కొంత వైట్‌వాష్‌నుంచి నిలదొక్కుకోగలిగింది.ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో ముఖ్యంగా బోరిస్‌జాన్సన్ రాజీనామాచేసిన ఉక్స్‌బ్రిడ్స్‌స్థానం. ప్రతిపక్ష లేబర్ అభ్యర్థి గెలవాలంటే 7.5శాతంఓట్లు సాధించాలి. అయితే తనపార్టీకి 15 శాతం ఓట్లు లభించడంతో టోరీ అభ్యర్థిగెలిచారు. అదే సమయంలో లేబర్‌పార్టీ సెల్బీ ఐన్‌స్టీ స్థానాన్ని 23.7శాతం ఓట్లతో చేజిక్కించుకుంది. గతంలో కన్సర్వేటివ్స్ చేతిలో ఉన్న ఈ స్థానం ఇపుడు లేబర్‌పార్టీకి వెళ్లిపోయింది. గతంలో జరిగిన ఉపఎన్నికల్లో లేబర్ పార్టీ గెలిచిన సందర్భాలు లేవు. అటువంటిది ఈసారి లేబర్‌పార్టీ అభ్యర్థి గెలిచారు. ఇక సోమర్టన్ అండ్ ఫ్రోమ్ స్థానంలో లిబరల్ డెమొక్రాట్లు 29శాతం ఓట్లు సాధించి గెలిచారు.ఈ ఎన్నికలను బట్టిచూస్తే కన్సర్వేటివ్‌పార్టీకి మిశ్రమ ఫలితాలు వచ్చినట్లే భావించాలి.




రిషిసునక్

ఇప్పటివరకూ జరిగిన ఉప ఎన్నికల్లో నార్త్ షాప్‌షైర్, టివర్టన్,హోనిటన్ స్థానాల్లో జరిగిన ఉపఎన్నికల్లో కూడా లిబరల్ డెమొక్రాట్లు గెలుపొంది తమ పట్టునిలుపుకున్నారు. ఈ ఉపఎన్నికతో ప్రధాన ప్రతిపక్షం లేబర్ పార్టీకి అధికారపక్షం స్థానం ఇచ్చినట్లయింది. ఇదే టోరీ ఎంపిలు జీర్ణించుకోలేకపోతున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఇదే తీరు కొనసాగితే అధికార కన్సర్వేటివ్స్‌కు మరింత కష్టకాలం ఎదురవుతుందని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు.అదే సమయంలో ప్రధానిగా రిషిసునక్‌కు సైతం గట్టిపోటీ ఎదురవుతుంది. అంతేకాకుండా ఓటుబ్యాంకును పరిరక్షించుకోవడం సునక్‌కు అతిపెద్ద సవాలుగా మారుతుంది. తాజాగా ఉపఎన్నికల్లో స్థానిక సమస్యలే ప్రభావంచూపించాయి. లండన్‌మేయర్ సాదిక్‌ఖాన్ ప్రవేశపెట్టిన ప్రతిపాదనలే దోహదంచేసాయి. మేయర్ తన ప్రతిపాదనల్లో లండన్‌లోని తక్కువ ఉద్గారాల జోన్‌పరిధిని రాజధాని ఔటర్‌వరకూ విస్తరించడం వంటివి కన్సర్వేటివ్స్‌కు మేలుచేసాయి. ఇక సెల్బీ, సోమర్టన్ ఎన్నికల్లో సోమర్టన్‌లో 30శాతం కన్సర్వేటివ్‌పార్టీకి ఓటుబ్యాంకు గండిపడింది. సెల్బీలో అయితే 26 పాయింట్ల తేడా కనిపిస్తోంది. అయితే అంతమాత్రాన టోరీపార్టీకి కష్టకాలం ఉంటుందని చెప్పలేమని కూడా రాజకీయ నిపుణులు చెపుతున్నారు. వాస్తవానికి గత రెండేళ్లలోజరిగిన ఉప ఎన్నికల్లో ఓటర్లు కన్సర్వేటివ్స్ పట్ల అసంతృప్తితో ఉన్నారు. అందువల్లనే ప్రతిపక్షం వైపు మొగ్గుచూపించారు. స్థానిక సమస్యలే ఈ ఉప ఎన్నికల్లో కీలకం అయినట్లు చెప్పాలి.ఉక్స్‌బ్రిడ్, సెల్బీ స్థానాల్లో లిబరల్ డెమొక్రాట్ ఓట్లు భారీగా తగ్గాయి. సోమర్టన్‌లో లేబర్‌పార్టీ ఐదోస్థానానికి పడిపోవడం కన్సర్వేటివ్స్‌కు కొంత కలిసొచ్చింది.ఉక్స్‌బ్రిడ్జ్‌లో లేబర్ అభ్యర్థి సర్‌కౌఐర్ స్టార్మర్ ఎన్నికల వ్యూహం పని చేయలేదనే చెప్పాలి.ఇక లిబరల్ డెమొక్రాట్లకుమాత్రం నాలుగో ఉపఎన్నిక కూడా తమకే దక్కడంతో పార్టీ చీఫ్ సర్ ఎడ్ డేవీ సంతోషంతో ఉన్నారు. అయితే జాతీయ ఎన్నికల్లో మాత్రం లేబర్‌పార్టీ భారీస్థాయిలో ఎంపిలను దక్కించుకుంటున్నది. లిబరల్ డెమొక్రాట్లకు ఆశించినంతగా ఓటుబ్యాంకు పెరగడంలేదు. మొత్తం ఉపఎన్నికల్లో ఒకే ఒక్కస్థానం గెలుచుకోవడంతో టోరీ నాయకుడికి ఇపుడు కొత్తవ్యూహాలుఅవసరమయ్యాయి. పౌరసేవలు సతమతం, ఆర్థికవృద్ధిలో మందగమనం, జీవన ప్రమాణాలు పడిపోవడంవంటి వాటిని రిషి సునక్ సమర్థవంతంగా ఎదుర్కొనాల్సి ఉంటుంది. సంస్కరణలు, కొత్త విధానాలతో ప్రజలను ఆకట్టుకోగలుగుతామని టోరీ నేతలు భావించడం కూడా కొంత కష్టమే అయినప్పటికీ సంక్షేమ తాయిలాలు అమలు చేయకపోతే బ్రిటన్‌లోకూడా కన్సర్వేటివ్స్‌కు వచ్చే ఎన్నికల్లో కొంత కష్టకాలం తప్పదన్నది నిర్వివాదాంశం. తన అద్వితీయ ఆర్థిక సంస్కరణలతోను, కొవిడ్ ప్యాకేజిలతోను పేరుతెచ్చుకున్న రిషిసునక్ ఈ గ్రేస్ పీరియడ్‌ను దాటుకుని రావాలి. పార్టీగేట్ కుంభకోణంతో రాజీనామా చేసిన బోరిస్ వల్ల కన్సర్వేటివ్స్‌కు వచ్చిన అపప్రదను తొలగించే బాధ్యత కూడా రిషిసునక్ దేనని నిష్కర్షగా చెప్పాల్సిందే. ●

# అసైన్డ్ చట్ట సవరణ సమంజసమేనా?

బొల్లిముంత సాంబశివరావు

వైసీపీ ప్రభుత్వ మంత్రివర్గ సమావేశం 9/77 అసైన్డ్ చట్టానికి సవరణలు చేసి భూముల లబ్ధిదారులకు అన్ని చట్టబద్ధత కలిగిన హక్కులు కల్పిస్తామని, దీనివలన భూముల క్రయవిక్రయాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని మంత్రివర్గ అవసరానికి అసైన్డ్‌దారులు భూములు అమ్ముకోవచ్చని పేర్కొంది. చట్ట సవరణ పేదలకు ఉపకారమా లేక అపకారమా! చట్టబద్ధత కల్పించడం అసైన్డ్ భూములు అమ్ముకోవడానికా, అసలు అసైన్డ్ చట్టం ఏమి చెబుతున్నది అన్నది మరోసారి చూద్దాం.ఆంధ్రప్రదేశ్‌లోని పేదలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రభావంతో పోరాటం ద్వారా బంజరు భూములు ఆక్రమించుకుని సాగుచేశారు. పట్టాల కోసం మిలిటెంట్ ఆందోళన చేశారు. ఇంకా దేశంలోని అనేక ప్రాంతాల్లో భూ పోరాటాలు ముందుకొచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదల ఆందోళనల ఫలితంగా,వారి స్వాధీనంలో ఉన్న భూములకు మరికొన్ని ప్రభుత్వ భూములకు, ప్రభుత్వం డిఫాపట్టాలు ఇవ్వడం జరిగింది.వీటినే అసైన్డ్‌పట్టా భూములంటారు. పట్టాలు ఇచ్చిన పాలకులు, భూముల సేద్యానికి కావాల్సిన ఆర్థిక సహాయం, నీటిపారుదల సౌకర్యం కల్పించడంలో విఫలమయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో సేద్యానికి ఆర్థిక వనరులు లేని పేదలు వాటిని సాగు చేయడం సాధ్యం కాని పరిస్థితుల్లో కుటుంబ అవసరాల కోసం కొందరు లోపాయికారిగా వారి పట్టాలను భూస్వాముల, పెత్తందార్లకి ఇచ్చి,వారిచ్చిన డబ్బులు తీసుకుని భూములు కోల్పోయారు. ఆ విధంగా 25లక్షల ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతమైనాయి. అన్యాక్రాంతమైన భూములు అత్యధికం భూస్వాముల, సంపన్న వర్గాల చేతుల్లోకి వెళ్లగా, కొద్దిమంది పేద రైతులు కూడా కష్టపడి కూడబెట్టుకొన్న డబ్బులలో భూములు పొందటం జరిగింది. పేదల అసైన్డ్ భూములు కోల్పోవటంపై పాలకులపై తీవ్ర విమర్శలు చెలరేగడంతో పాటు కమ్యూనిస్టు విప్లవకారుల నాయకత్వాన సాగిన నక్సల్‌బరి, శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటాల ప్రభావంతో పేదల భూ పోరాటాలు తిరిగి ఉధృతం కావడంతో భయపడి 9/1977 అసైన్డ్ చట్టాన్ని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం జరిగింది. ఈ చట్టంప్రకారం అసైన్డ్ భూములు అమ్మటం, కొనడంనేరం. భూమి అన్యాక్రాంతమైతే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని తిరిగి భూమికోల్పోయిన వానికి ఇవ్వాలి లేదా ఆ అవకాశం లేకపోతే అర్హత కలిగిన మరో వ్యక్తికి ఇవ్వాలి. కాని ఈ చట్టం అలంకారప్రాయంగానే ఉండిపోయింది. అన్యాక్రాంత భూముల స్వాధీనం చేసుకోవడంలో పాలకులు విఫలమయ్యారు. పాలకులు చట్టాన్ని నీరుగార్చే విధా నాలు అనుసరించారు. పేదల బలహీనతను ఆసరా చేసుకుని అసైన్డ్ భూములను సంపన్న వర్గాలకు కట్టపెట్టడానికి సిద్ధమయ్యారు. 2004 సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్‌పార్టీ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. పేదలకు మిగులు భూములు పంచుతానని చెప్పి రాజశేఖర్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పంపిణీ యోగ్యమైన భూ వివరాల సేకరణ కోసం కోనేరు రంగారావు నేతృత్వంలో భూ కమి షన్‌వేశారు. పంపిణీ యోగ్యమైన భూముల వివరాలతో కమిషన్ ఇచ్చిన నివేదికను పక్కన పెట్టి పేదల భూములను స్వాధీనం చేసుకునేందుకు 2005లో 9/77 అసైన్డ్ చట్టానికి సవరణలు ప్రతిపాదించారు. చట్టంలోని సెక్షన్ నాలుగులో సవరణలు చేశారు. అసైన్డ్ భూములు ఆక్రమించుకొన్న వారు విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, ఉద్యానవనాలు నిర్మించుకుంటే, ఈ సవరణ వాటిని రెగ్యులర్ చేస్తుంది. పేదల భూములు అన్యాక్రాంతమైతే, ఆ భూములను తిరిగి లబ్ధిదారులకు ఇవ్వాలన్నదాన్ని ఈ సవరణ నిరాకరిస్తుంది. తన ఇష్టమైన పద్ధతుల్లో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిని వినియోగించవచ్చని సవరణ పేర్కొంది. 2014 లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం అసైన్డ్ భూముల క్రయవిక్రయాలకు చట్టంలో సవరణలు ప్రతిపాదించినా ఆచరణలో మిన్నకుండిపోయారు. ఎపిలో 63,19,184 ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులు తెలుపుతున్నాయి. ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా చేసేందుకు చేసిన 9/77 అసైన్డ్ చట్టానికి ప్రతిపాదించిన సవరణలు 12.7.23న జరిగిన మంత్రివర్గ సమావేశం ఆమోదించింది. చట్టసవరణ ద్వారా 20 సంవత్సరాలుగా అసైన్డ్ భూమి కలిగిన ఒరిజనల్ దరఖాస్తు దారునికి లేదా అతని వారసులకు మాత్రమే భూమిపై చట్టబద్ధ హక్కులు లభిస్తాయి. ఈ సవరణ సుదీర్ఘ కాలంగా అసైన్డ్ భూముల



క్రయవిక్రయాలకు ఉన్న అడ్డును తొలగించింది. 1954 నుండి 1977 వరకు, ఆ తర్వాత ఇటువంటి భూములతోపాటు చుక్కల భూములకు సంబంధించి కూడా ఈ సవరణ వర్తింప చేశారు. క్రయవిక్రయాలకు చట్టంలో అవకాశం లేనప్పుడే పెద్ద ఎత్తున భూములు అన్యాక్రాతమైనాయి. నేటి వ్యవసాయ సంక్షోభం రీత్యా చట్టసవరణ వలన అసైన్డ్ భూములు పేదల నుండి దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. అసైన్డ్ భూముల లబ్ధిదారులకు చట్టబద్ధత హక్కులు కల్పించడం మంచిదే కాని, ఆది వారు భూములు కోల్పోయే విధంగా ఉండకూడదు. అన్యాక్రాంతమైన భూములపై అసలు లబ్ధిదారులకు చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం సంపన్న వర్గాలపరమైన అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోగలుగుతుందా, పేదలు కొనుక్కున్న భూముల సమస్యను ఎలా పరిష్కరిస్తుంది. చట్టసవరణ తర్వాత పేదల అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు వైసీపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది. వీటికి రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. మనది ఇప్పటికీ వ్యవసాయక దేశమే. నూటికి 68శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. వ్యవసాయానికి ఆధారమైన భూమి ఇప్పటికీ కొద్దిమంది వద్దే అత్యధికంగా ఉంది. పాలకులు తెచ్చిన భూ సంస్కరణల చట్టాల వలన భూ సంబంధాల్లో వచ్చిన పెద్దమార్పు ఏమీ లేదు. 2020జాతీయ శాంపిల్ ప్రకారం 84.2శాతం ఉన్న చిన్న, సన్నకారు రైతాంగం రెండు హెక్టార్ల కన్నా తక్కువ భూమి కలిగి ఉన్నారు. 13.8 శాతం ఉన్న పెద్ద రైతాంగం పంటభూమిలో 47.3శాతం కలిగి ఉన్నారు. భారత దేశంలో 4.9 శాతం ఉన్న భూస్వాములు 32 శాతం భూమిని తమ ఆధీనంలో పెట్టుకున్నారు. 2018 జాతీయ శాంపిల్ సర్వే దేశంలో ఒక పెద్ద రైతు, ఒక సన్నకారు రైతు కంటే 45 రెట్లు భూమి కలిగి ఉన్నాడు. గ్రామీణ కుటుంబాల్లో 56.4 శాతం మందికి అసలు భూమే లేదు. దేశంలో పేదలకు భూ పంపిణీ చేయకుండా పారిశ్రామిక, దేశాభివృద్ధి జరగదు.పేదలకు పంచడానికి భూములే లేవని పాలక ప్రభుత్వాలు చెప్పే మాటలు ప్రజ లను మోసం చేయడమే. లక్షలాది ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేయడానికి యోగ్యమైనవిగా ఉన్నాయి. 1973 భూ సంస్కరణల చట్టం ప్రకారం రాష్ట్రంలో 16,62,881 ఎకరాల మిగులు భూమిగా ప్రభుత్వం ప్రకటించి, దాన్ని 8,62,991 ఎకరాలకు ఎందుకు కుదించింది. ఈ భూమిలో కూడా 5,10,989 ఎకరాలను మాత్రమే స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేసింది. ఈ భూములు కూడా పేదల సాగులో ఉన్న భూములే. ఇంకా పంపిణీ చేయవలసినవి 2,29,338 ఎకరాలు ఉన్నాయి. మొదట ప్రకటించిన దాని ప్రకారం అయితే 11 లక్షల ఎకరాల భూములు ఉన్నాయి. ప్రస్తుత మార్పులను గమనించి భూసంస్కరణల సీలింగ్‌ను తగ్గిస్తే ఎన్నోలక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేయవచ్చు. కాఫీ,తేయాకు, పరిశ్రమల పేరుతో బడాపారిశ్రామికవేత్తల వద్ద ఉన్న లక్షలాది ఎకరాలను స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలి.ఇవికాక 60 లక్షలపైగా ఉన్న అసైన్డ్ భూముల్లో 25 లక్షల ఎకరాలపైగా భూములు అన్యాక్రాంతమైన భూములను పంపిణీ చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని దేవాలయాల రికార్డుల ప్రకారం ఆరులక్షల ఎకరాల దేవాలయ భూములున్నాయి. వీటిని పేదలకు పంపిణీ చేస్తే వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటంతోపాటు ఆహార ఉత్పత్తులు పెరిగి ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది.ఇప్పటికే 41వేల ఎకరాలు ఆక్రమణలకు గురైనాయి. వాటిని స్వాధీనం చేసుకోవాలి.4,45,511 ఎకరాలు వక్ఫ్‌భూములు ఉన్నాయి. వీటిల్లో 31వేల ఎకరాలు అన్యాక్రాంతమైనాయి. వీటినికూడా స్వాధీనం చేసుకుని మొత్తం భూములను గ్రామీణ పేదలకు పంపిణీచేయాలి. కోనేరు రంగారావు భూ కమిషన్ నివేదికప్రకారం రాష్ట్రంలోని ప్రతిగ్రామీణ పేద కుటుంబానికి ఒక ఎకరం భూమిపంపిణీ చేయవచ్చు.దేవాలయాలకు చర్చీలకు, మసీదుల నిర్వహణ బాధ్యతను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వహించాలి. దేశంలో భూసంస్కరణలు సక్రమంగా అమలు జరగకపోవడానికి, ఇప్పటికీ కొద్దిమంది వద్దే భూమి కేంద్రీకరణ జరగడానికి, సగానికిపైగా గ్రామీణ కుటుంబాలకు సాగు భూమి లేకపోవడానికి ఇప్పటివరకు పాలించిన పాలిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వర్గ స్వభావమే కారణం. అసైన్డ్ భూములకు చట్టబద్ధత కల్పిస్తామని చెబుతున్న ప్రభుత్వం, తిరిగి అసైన్డ్ భూ ములు అన్యాక్రాంతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలియచేయాలి. ●

23-07Pg5:Layout 1 1/1/02 6:22 AM Page 1



# అమెరికాలో బియ్యం కొరత అల్లాడిపోతున్న భారతీయులు

**వాషింగ్టన్, జులై 22:** భారతీయులు ఎక్కడ ఉన్నా ప్రధానంగా తీసుకునే ఆహారం అన్నమే. ముఖ్యంగా దక్షిణ భారయతీలు బియ్యాన్ని ఎక్కువగా తింటారు. అయితే మనదేశంలో బియ్యం నిలువలు సమృద్ధిగా ఉన్నాయి. విదేశాల్లో ఉండే భారతీయులు కూడా ఎక్కువగా బియ్యాన్ని వండుకుని తింటారు. అమెరికాలో ఉన్న దాదాపు 90 శాతం మంది భారతీయులు అన్నమే ప్రధాన ఆహారంగా తీసుకుంటారు. అయితే అలాంటి ప్రవాస భారతీయులకుఇప్పుడు కొత్త కష్టం వచ్చి



పడింది. బియ్యం కోసం సూపర్ మార్కెట్లకు ఎగబడిపోతున్నారు. దొరికిన వారు దొరికినన్ని బస్తాల బియ్యాన్ని తీసుకుని ఇంట్లో పెట్టుకుంటున్నారు. ఇందుకు మన కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే ప్రధాన కారణం. దేశంలో బియ్యం ఎగుమతులపై నిషేధం విధిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బాస్మతి, ఉప్పుడు బియ్యం మినహా మిగతా ఏ రకమైన బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేయవద్దని నిర్ణయించింది. దేశంలో పెరుగుతున్న బియ్యం ధరలను అదుపు చేసేందుకు మోడీ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ నిర్ణమే ప్రస్తుతం అమెరికాలో ఉన్న భారతీయులకు కొత్త తలనొప్పి తీసుకువచ్చింది. బియ్యం ఎగుమతిపై భారత్ విధించిన నిషేధంతో అమెరికాలోని ప్రవాస భారతీయులు ముందు జాగ్రత్తగా భారీగా బియ్యాన్ని కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నారు. దీంతో వెంటనే సూపర్ మార్కెట్ల బాట పట్టారు. దీంతో అక్కడ గందరగోళం తలెత్తింది. ఒక్కక్కరు నెలలకు సరిపోయే బియ్యాన్ని ఇప్పుడే తీసుకువెళుతున్నారు. దీంతో కొన్నిచోట్ల నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో సూపర్ మార్కెట్ల వద్ద జనం భారీగా బారులు తీరారు. దీంతో సూపర్ మార్కెట్ల యజమానులు ఆంక్షలు విధిస్తున్నారు. ఒక్కొక్కరికి కేవలం 5 బస్తాలే ఇస్తామని కొంత మంది చెబుతున్నారు. మరికొంతమంది మాత్రం ఒక్కరికి ఒకే బ్యాగ్ అని బోర్డులు పెడుతున్నారు. దీంతో ప్రవాస భారతీయులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బియ్యం కొరత ఏర్పడుతుందని భావించి ముందుగానే కొందామని వెళుతున్న ప్రవాస భారతీయులకు సూపర్ మార్కెట్లు షాక్ ఇస్తున్నాయి. ఇదే అదనుగా భావించిన సూపర్ మార్కెట్లు ఎన్నారైల నుంచి వస్తున్న డిమాండ్‌ను సద్వినియోగం చేసుకుంటూ బియ్యం ధరలను అమాంతం పెంచేస్తున్నాయి. ఇప్పటివరకు 10 కిలోల బియ్యం ధర 18 డాలర్లు ఉండగా ప్రస్తుతం వాటిని 50 డాలర్లకు పెంచినట్లు కొందరు ట్వీట్లు చేస్తున్నారు. 15 డాలర్ల విలువ గల కిరాణా సామాన్లు కొంటేనే బియ్యం బ్యాగు కొనేందుకు అనుమతి ఇస్తూ కొత్త నిబంధనలు పెడుతున్నాయి. బియ్యం ధరలు, కొనుగోళ్లపై ఆంక్షలు, పెంచుతున్న ధరలపై అమెరికాలో ఉన్న భారతీయులు సోషల్ మీడియా ద్వారా పరిస్థితిని వెల్లడిస్తున్నారు. ఇందుకు సంబంధించి చాలా ట్వీట్లు చేస్తున్నారు.

# మణిపూర్‌లో ఆగని మారణకాండ

## మరో ఇద్దరు యువతులపైనా గ్యాంగ్‌రేప్

## ఇప్పటివరకూ ఆరువేల కేసులు, 40 వేలమంది నిరాశ్రయులు

## 200కు చేరిన మణిపూర్ మృతులు



**ఇంపాల్, జులై 22:** మణిపూర్ హింసాకాండ రెండోరోజు కూడా యథేచ్ఛగా కొనసాగింది. పోలీసుల కళ్లెదుటే రెండుతెగలకు చెందిన వ్యక్తులు ఒకరిపై ఒకరు దాడులకు దిగుతున్నారు.ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులను విధ్వంసానికి గురిచేస్తున్నారు. మహిళల నగ్న ఊరేగింపు సంఘటనకు తోడుగా మరికొన్ని సంఘటనలు బయటపడుతున్నాయి. మరో ఇద్దరు యువతులను కూడా అత్యాచారంచేసి చంపివేసినట్లు తెలుస్తోంది. కారు ఢీకొట్టిన ప్రమాదానికి సంబంధించిన కేసులో పెద్దసంఖ్యలో వచ్చిన గ్రూపు మహిళలతోపాటే అక్కడకు చేరుకుని ఇద్దరు యువతులపైనా దాడిచేసి ఆపై అత్యాచారంచేసినట్లు ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది. కాంగ్‌పోక్పి జిల్లాలో ఈ ఇద్దరు యువతుల సంఘటన వెలుగులోకి వచ్చింది. యువతుల వయసు 21, 24 ఏళ్లుగా ఉంటాయని తేలింది. కార్‌వాషింగ్ కేంద్రంలో వారుపనిచేస్తున్నారు. ఇంపాల్ తూర్పు జిల్లాలో 40 కిలోమీటర్ల దూరంలో కౌంగ్ మమంగ్ ప్రాంతంలో పనిచేస్తున్న వీరిని ఈడ్చుకుంటూ వెళ్లి హింసించి ఆపై అత్యాచారంచేసినట్లు తేలింది. ఈ గుంపులో వచ్చిన మహిళలే ఇద్దరు యువతులను అక్కడినుంచి లాక్కొని గదిలోకి తీసుకువెళ్లి లైంగిక దాడికి పురిగొలిపినట్లు కార్‌వాష్ కేంద్రంలో మరో యువకుడు తెలిపారు. గంటన్నరపాటు ఇద్దరు యువతులపైనా సామూహిక అత్యాచారంచేసినట్లు తేలింది. ఆతర్వాత వారిని బయటకు ఈడ్చుకుంటూ వచ్చి పక్కనే ఉన్న సామిల్ ప్రాంతంలో పడేసారు. వారి దుస్తులు చిరిగిపోయాయి. జుట్టుపట్టి లాక్కుంటూ వెళ్లడంతో వారి జుట్టుకూడా రాలిపోయిందని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. యువతుల్లో ఒకరి తల్లి సైకుల్ పోలీస్‌స్టేషన్‌లో మే 17వ తేదీనే ఫిర్యాదుచేసినట్లు తేలింది. ఆమెచేసిన ఫిర్యాదునుత ర్వాత పోరోంపట్‌పోలీస్‌స్టేషన్‌కు బదలాయించారు. వారి మృతదేహాలు ఇప్పటికీ కనిపించలేదు. వారి ఆచూకీ ఇప్పటికీ తెలియలేదని ఆమె తల్లి వాపోయింది. మణిపూర్ హింసలో ఇప్పటివరకూ మృతిచెందిన వారి సంఖ్య 200కు పెరిగింది. ఇదే పోలీస్‌స్టేషన్‌లోనే ఇద్దరు మహిళలనున నగ్నంగా ఊరేగించిన ఎఫ్ఐఆర్ కూడా నమోదయింది. మణిపూర్ హింసకు సంబంధించి ఇప్పటివరకూ ఆరువేలకేసులు నమోదయ్యాయి. వీటన్నింటినీ పోలీసులు స్టేషన్ల వారీగా విభజించి పరిశీలనచేస్తున్నారు. వివిధ చట్టాలకింద సెక్షన్లకిందక ఏసులునమోఎదుచేసారు. ఆయుధచోరీ, అరాచకం, దోపిడీ, హత్యలు, మహిళలపై హింస వంటివి ఉన్నాయి. మణిపూర్ హింసకారణంగా సుమారు 40 వేలమందికిపైగా నిరాశ్రయులయ్యారు. 200 మందివరకూ చనిపోయినట్లు తెలుస్తోంది. మైన్మార్‌కు సరిహద్దులోనే రాష్ట్రం ఉంది. కుకీ గిరిజన తెగ గిరిజనేతర తెగతో ఘర్షణలకు దిగుతోంది. మైతీకులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న డిమాండ్‌తోనే ఈ హింస మొదలయింది. 32 లక్షల మంది జనాభా ఉన్న రాష్ట్రంలో హింసను అణిచి వేసేందుకు వేలాది మందిని ఆ ప్రాంతాలకు పంపించి నప్పటికీ ఎక్కడా హింస చల్లారినట్లు కనిపించడం లేదు.



## రూ.2 కోట్లు చెల్లించాలి: పరువు నష్టం కేసులో తరుణ్ తేజ్‌పాల్‌కు ఎదురుదెబ్బ!

**న్యూఢిల్లీ, జులై22:** పరువు నష్టం కేసులో తెహల్కా పత్రిక మాజీ ఎడిటర్ ఇన్ చీఫ్ తరుణ్ తేజ్‌పాల్‌కు కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో తెహల్కా పత్రిక, తరుణ్‌తేజ్‌పాల్‌తో పాటు మరో ఇద్దరు పాత్రికేయులు రెండు కోట్ల రూపాయలు చెల్లించాలంటూ ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. 2002లో మేజర్ జనరల్ ఎంఎస్ అహ్లూవాలియాఈ పరువు నష్టం కేసు వేశారు. రక్షణరంగానికి సంబంధించిన కొనుగోలు ఒప్పందంలో అహ్లూవాలియా మధ్యవర్తిగా వ్యవహరించి అవినీతికి పాల్పడ్డారంటూ 2001లో తెహల్కా పత్రిక ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ కేసుకు సంబంధించి వాదనలు విన్న కోర్టు రూ.రెండు కోట్లు చెల్లించాలని ఆదేశించింది. అలాగే ఈ తీవ్రస్థాయి అవినీతి ఆరోపణలతో అహ్లూవాలియా ప్రతిష్ట దారుణంగా దెబ్బతిన్నదని వాఖ్యానించింది. ఆయనపై వచ్చిన వార్తలు తప్పని తేలినప్పటికీ ఆయన అనుభవించిన వేదనను మాత్రం నయం చేయలేమంటూ పేర్కొంది.

# బొగ్గు రవాణా కుంభకోణంలో ఇడి కస్టడీకి మహిళా ఐఎఎస్

**రాయ్‌పూర్, జులై 22:** ఛత్తీస్‌ఘర్ ఐఎఎస్ అధికారిణి రాణు సాహును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టుచేసింది. మనీలాండరింగ్ అభియోగాలపై ఆమను అరెస్టుచేసినట్లు ప్రకటించింది. బొగ్గు సుంకం కుంభకోణంలో ఐఎఎస్ అధికారిణి అవినీతికి పాల్పడ్డారని, నిధులను బదలాయించారన్న అభియోగా లున్నాయి. వ్యవసాయశాఖ డైరెక్టర్‌గా ప్రస్తుతం ఉన్న ఆమెను అరెస్టుచేసిన ఇడి అధికారులు కోర్టుకు హాజరుపరిచారు. విచారణకోసం ఆమెను మూడురోజులపాటు ఇడి కస్టడీకి కోర్టు అనుమతించింద.ఇ రాష్ట్రంలో వరుసగా కుంభకోణానికి సంబంధించి రెండోఐఎఎస్ అధికారి అరెస్టు అయ్యారు. కేంద్ర దర్యాప్తుసంస్థ ఆమె నివాసాల్లో దాడులుచేసిన తర్వాత ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. శనివారం ఉదయమే ఇడి అధికారులు ఆమెను కస్టడీలోకి తీసుకున్నారు. మూడురోజుల కస్టడీకి ఇచ్చారని ఇడి న్యాయవాది సౌరభ్ పాండే తెలిపారు. అదనపు జిల్లా సెషన్స్ జడ్జిఅజయ్‌సింగ్ రాజ్‌పుత్ ఈ ఉత్తర్వులు జారీచేసారు. రాయ్‌ఘర్, కోర్బా కలెక్టర్‌గా ఉన్న కాలంలో బొగ్గుసుంకం వసూళ్లకు సంబధించి అవినీతి ఆరోపణలు ఎదు ర్కొన్నారు. ఈసొమ్ముతోనే ఆమె స్థిరాస్తులు 5.52కోట్లమేర కొనుగోలుచేసినట్లు ఇడి గుర్తించింది. ఇడి అధికారులు ఆమను 14రోజుల కస్టడీకి కోరినా కోర్టు మాత్రం కేవలం 25వరకూ మాత్రమే కస్టడీకి అను మతించింది. అవాస్తవ



ఆరోపణలపై సాహును అరెస్టుచేసారని ఆమె కౌన్సెల్ ఫైజల్ రిజ్వీ అన్నారు. దర్యాప్తు ఏజెన్సీకి పూర్తిగా సహ కరించారని, ఆమెకు అక్టోబరు, జనవరిల్లో సమన్లు జారీచేసినపుడల్లా హాజరయ్యారని గుర్తుచేసారు. అయితే సాహు ఆస్తులను జప్తు చేసినవి ఆమె తల్లితండ్రులకు చెందిన వని తేలింది. ఈ ఆస్తులను 2019కి ముందునుంచే వారికి ఉన్నాయని, ఇడి మాత్రం అవినీతిసొమ్ముతోకొన్నారని ఆరో పిస్తోందన్నారు. ఆమెపై కేసులు రాజకీ యంగా నమోదయినవేనని ఆరోపించారు. అంతేకాకుండా ఇడికస్టడీకి పంపించవద్దని ఆమె కోర్టును అభ్యర్థించారు. 2010 ఛత్తీస్‌ఘర్‌కేడర్ ఐఎఎస్ అధికారి అయిన సాహు ప్రస్తుతం వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా ఉన్నారు. అంతకుముందు ఆమె బొగ్గు నిల్వలు అధికంగా ఉండే కోర్బా, రాయ్‌ఘర్ జిల్లాలకు కలెక్టర్‌గా వ నిచే సారు. అంతకుముందు సమీర్ విష్ణోయిని కూడా అరెస్టు చేసా రు. అక్ర మంగా టన్నుకు 25 రూపాయలు సుంకం విధించడంద్వారా భారీ సొమ్ము అవినీతికి పాల్పడ్డారని ఇదొక పెద్ద కుంభకోణం అని ఇడి వాదిస్తోంది. సీనియర్ అధి కారులు, వ్యాపార వేత్తలు, రాజకీయ నాయ కులు, దళా రులు అనేకమంది ఉన్నా రని ఇడి చెప తోంది. ఇప్పటి వరకూ ఈ కేసులో ఇడి 10 మందిని అరెస్టుచేసింది. అలాగే అక్రమ మద్యం కేసును కూడా విచారిస్తోంది. ఈకేసులో రాయ్‌పూర్ మేయర్ ఐజాజ్ ధేబర్ సోదరుడు అన్వర్ ధేబర్, మార్కెటింగ్ కార్పొరేషన్ ఎండి అరుణపతి త్రిపాఠి మరో ముగ్గురినిఅరెస్టుచేసింది. రెండువేల కోట్ల విలువైన లిక్కర్ స్కామ్‌లో మనీలాండరింగ్ జరిగిందని ఇడి ఆరోపిస్తోంది.

# రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసిన ప్రధాని మోడీ



రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్

**జైపూర్, జులై 22:** మణిపూర్ సంఘటనపై వ్యాఖ్యలుచేసిన రాజస్థాన్ మంత్రిని వెంటనే తొలగించిన ముఖ్యమంత్రి గెహ్లోత్‌పై ఆ ఎమ్మెల్యేకూడా తీవ్ర వ్యాఖ్యలుచేసారు. గెహ్లోత్ తనవద్ద ఉన్న హోంశాఖను మరొక సమర్థుడైన ఎమ్మెల్యేకు కేటాయించాలంటూ ఎద్దేవాచేసారు. దీనితో ముఖ్యమంత్రి గెహ్లోత్ ఏకంగా ప్రధానిపైనే గురిపెట్టి విమర్శలు సంధించారు. రాష్ట్ర పర్యటనలో రాజస్థాన్‌పై ప్రధానిచేసిన వ్యాఖ్యలు తమ రాష్ట్రప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్ల యిందని అన్నారు. మణిపూర్‌పై వ్యాఖ్యలుచేసిన ఎమ్మెల్యేలను మంత్రివర్గంనుంచి తొలగించ డంతో ఆ మంత్రికూడా ఘాటుగా స్పందించారు. హోంశాఖను ముందు సీఎం వదిలేయాలని డిమాండ్‌చేసారు. దీనిపై సిఎం చేసిన వ్యాఖ్యలకు ధీటుగా కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్‌కూడా స్పందించారు. కాంగ్రెస్ బాస్, ముఖ్యమంత్రి గెహ్లోత్‌పై మంత్రివర్గంనుంచి తొలగించిన ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు సాకుగా తీసుకున్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ శనివారం మీడియా సమావేశం ఏర్పాటుచేసి మణిపూర్ ముఖ్యమంత్రి స్వయంగా రాష్ట్రంలో అత్యాచారాలుపెరిగాయని, సుమారు వందకుపైగా సంఘటనలు జరిగాయని అంగీకరించారని, అలాగే నాలుగువేలకుపైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయినట్లుచెప్పిన అంశాన్ని గుర్తుచేసారు. ప్రధానినరేంద్రమోడీమాట్లాడుతూ రాజస్థాన్,ఛత్తీస్‌ఘర్, మణిపూర్‌రాష్ట్రాల్లో శాంతిభద్రతలు పరిరక్షణకు గట్టిచర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించారు. మణిపూర్‌లో ఏంజరుగుతోంది. 140 కోట్ల ప్రజలు సిగ్గుతో తలదించుకోవాల్సిన అంశంగా చెప్పారని ఎన్నికలకోసం రాష్ట్రాల్లో పర్యటిస్తున్న మోడీ హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌ను మాత్రం సందర్శించడంలేదని, రాజకీయ ప్రయోజనాలకోసమే అల్లర్లను రెచ్చగొడుతున్నారన్నారు. మంత్రివర్గం నుంచి తొలగించిన ఎమ్మెల్యే రాజేంద్రసింగ్ గుధాఅసెంబ్లీలో మాట్లాడుతూ మణిపూర్ సంఘటనలను ప్రస్తావిస్తూ రాష్ట్రంలోకూడా మహిళలపై లైంగిక హింస పెరుగుతోందని, ముఖ్యమంత్రి తన హోం శాఖను మరొక సమర్థుడైనవారికి కేటాయించాలని సూచనలుచేసారు. ముఖ్యమంత్రి అసెంబ్లీకి రారని, ప్రశ్నలకు జవాబివ్వరని ఎమ్మెల్యే విమర్శించారు. రాష్ట్రంలో మన ఆడబిడ్డలకు భద్రత లేదని, ముందు వారి భద్రతకు కృషిచేయాలని గెహ్లోత్‌కు సూచించారు. తనను తొలగించినా లేక జైలులోపెట్టినా అదే మాట్లాడతానని చెప్పారు.

# భారీ కుంభకోణాల్లో ఫోన్ బ్యాంకింగ్ స్కామ్ ఒకటి

## కాంగ్రెస్‌పై ధ్వజమెత్తిన ప్రధాని నరేంద్రమోడీ

**న్యూఢిల్లీ, జులై 22:** కాంగ్రెస్ నేతృత్వంలో గల యూపిఎ పాలనపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ మరోసారి విరుచుకుపడ్డారు. ఆ ప్రభుత్వం



స్కామ్‌లతో బ్యాంకింగ్ రంగాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. ఆ కుంభకోణాల కారణంగా ప్రభుత్వ రంగ బ్యాంకులు భారీ నష్టాలను చవిచూశాయన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే బ్యాంకులు మళ్లీ కోలుకున్నాయని ఇప్పుడు ఈ రంగం మరింత బలోపేతమైందని చెప్పారు. రోజ్‌గార్‌మేళలో భాగంగా శనివారం మరో 70 వేలకు మందికి పైగా ప్రధాని మోడీ వర్చువల్‌గా నియామక పత్రాలు అందచేశారు. అనంతరం ప్రధాని ప్రసంగిస్తూ హస్తం పార్టీపై ధ్వజమెత్తారు. గత యుపిఎ హయాంలో బ్యాంకింగ్ రంగం తీవ్రంగా నాశనమైంది. గత ప్రభుత్వాలు పాల్పడిన అతిపెద్ద కుంభకోణాల్లో ఫోన్ బ్యాంకింగ్ స్కామ్ ఒకటి. ఇది బ్యాంకింగ్‌వెన్నుముక విరిచేసింది అని మోడీ విమర్శించారు.

ఫోన్‌బ్యాంకింగ్‌తో ఆ ప్రభుత్వం రూ.వేల కోట్ల రుణాలను వారికి అనుకూలంగా ఉన్న కొందరు శక్తిమంతమైన నేతలు, కుటుంబాలకు మంజూరు చేయించింది. ఆ రుణాలు తిరిగి రాలేదు. దీంత ప్రభుత్వ రంగ బ్యాంకులు భారీ నష్టాలను చవిచూశాయి. నిరర్థక ఆస్తులు విపరీతంగా పెరిగాయి అని మోడీ ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బ్యాంకింగ్ రంగంలో దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు ఈ సంరద్భంగా తెలిపారు. బ్యాంకుల నిర్వహణను బలోపేతం చేయడం, చిన్న బ్యాంకులను విలీనం చేయడం, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంచడంతో ఈ రంగం కోలుకోందన్నారు. తమ ప్రభుత్వం చేపట్టాన చర్యలతో ఇప్పుడు బ్యాంకులు రికార్డు లాభాలు నమోదు చేస్తున్నాయన్నారు. ముద్రా స్కీమ్ వంటి పథకాలతో పేద, అసంఘటిత రంగ కార్మికులకు రుణాలు అందుతున్నాయన్నారు.

# ప్రత్యక్ష సాక్షి లేకపోతే నేరానికి గల కారణమే కీలకం: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జులై 22:** ఒకనేరం జరిగితే దాన్ని నిరూపించడానికి ప్రత్యక్ష సాక్షులు లేని సమయంలో కనీనం ఆ ఘటనను ప్రేరేపించడానికి కారణాన్నైనా రుజువు చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. నాటి హత్య కేసులో దోషిగా తేలిన ఓ వ్యక్తితన శిక్షను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఓ వ్యక్తి తన మేనల్లుడిని హత్య చేశారంటూ 2008లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. విధుల నుంచి ఇంటికి తిరిగివసునతన్న తన మేనల్లుడిని అతడి స్నేహితుడు దాడి చేసి చంపేశాడని తాను ఘటనస్థలికి వెళ్లేసరికి నిందితుడు పారిపోయాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు దర్యాప్తు చేపట్టగా ఘటనాస్థలంలో ఆయుధం దొరికింది. కేసు నమోదు చేసి పోలీసులు మృతుడి స్నేహితుడుని అరెస్టు చేశారు. ఆ తర్వాత విచారణ చేపట్టిన ఛత్తీస్‌గఢ్ హైకోర్టు అతడిని దోషిగా తేల్చి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ నిందితుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. దీనిపై ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది ఈ కేసులో మృతుడి మామ చెప్పిన వాంగ్మూలాన్ని నమ్మలేం.



నేరారోపణకు అది సరైన ఆధారం కాదు. ఈ కేసులో నేరాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు ఎవరూ లేరు. సాధారణంగా ప్రత్యక్ష సాక్షులు ఉన్నప్పుడు నేరానికి గల కారణం కీలకంగా మారుతుంది. దాన్ని ప్రాసిక్యూషన్ నిరూపించాలి. ఇక మృతుడికి నిందితుడికి మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని సాక్షులు చెప్పారు. అని ధర్మాసనం తెలిపింది. ఘటన జరిగిన ప్రదేశంలో దొరికిన ఆయుధం కారణంగా అతడు చనిపోలేదని పోస్ట్‌మార్టం నిరూపించాలి. ఇక మృతుడికి, నిందితుడికి మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని సాక్షులు చెప్పారు అని ధర్మాసనం తెలిపింది. ఘటన జరిగిన ప్రదేశంలో దొరికిన ఆయుధం కారణంగా అతడు చనిపోలేదని పోస్ట్‌మార్టం నివేదికలో తేలినట్లు ధర్మాసనం గుర్తించింది. నిందితుడు ఏ కారణం లేకుండా తన స్నేహితుడిని ఎందుకు చంపుతాడన్నది ప్రాసిక్యూషన్ రుజువు చేయలేదు అని కోర్టు వ్యాఖ్యానించింది. అందువల్ల సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా ఈ కేసులో నిందితుడిని నిర్దోషిగా ప్రకటిస్తున్నట్లు ధర్మాసనం తీర్పు వెలువరించింది.

# రాజస్థాన్ రాజకీయాల్లో పెను తుఫానుగా మణిపూర్ ఘటన , మంత్రికి ఉద్వాసన

**జైపూర్, జులై 22:** ఈ యేడాది చివరలో ఎన్నికలు జరగనున్న వేళ రాజస్థాన్‌లో రోజురోజుకు రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే సొంత పార్టీలో సచిల్ పైలట్ వర్గంతో అంతర్గత పోరు ఎదుర్కొంటున్న సిఎం అశోక్ గెహ్లోట్ తాజాగా ఓ మంత్రిని పదవి నుంచి తొలగించారు. మణిపూర్ ఘటనపై రాజస్థాన్ అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు నిరసనలు తెలిపారు. అదే సమయంలో కలగచేసుకున్న మంత్రి రాజేంద్ర గుడా రాజస్థాన్‌లోనే మహిళలకు రక్షణ లేదని అలాంటి వారు మణిపూర్ గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మణిపూర్ ఘటనలపై మాట్లాడే కాంగ్రెస్ నేతలు రాజస్థాన్‌లో జరుగుతున్న ఘటనలపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని సొంత పార్టీ నేత అనడంతో రాజస్థాన్ కాంగ్రెస్‌లో మరోసారి విభేదాలు భగ్గుమన్నాయి. ఈ ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే రాజేంద్రగుడాను మంత్రి పదవి నుంచి సిఎం అశోక్ గెహ్లోట్ తొలగించారు. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాజస్థాన్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని వ్యాఖ్యలు రాజస్థాన్ ప్రజల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని మండిపడ్డారు. అదే సమయంలో రెండున్నర నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు జరుగుతున్నా ప్రధాని స్పందించలేదని ధ్వజమెత్తారు. మణిపూర్‌లో అంత హింస జరిగితే కొన్ని సెకన్లలో మాత్రమే మోడీ మాట్లాడారని అందులో కూడా రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అంటూ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల పేరు చెబుతూ రాజకీయం చేశారని విమర్శించారు. ఇలాంటి ప్రధానమంత్రిని తానెప్పుడూ చూడలేదని ఆక్షేపించారు.

# సుదీర్ఘకాలం పనిచేసిన మూడో సిఎంగా నవీన్ పట్నాయక్

**భువనేశ్వర్, జులై 22:** దేశంలో అత్యధిక పర్యాయాలు ముఖ్యమంత్రులుగా పనిచేసిన మూడో ముఖ్యమంత్రిగా ఒడిశాముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ రికార్డు సాధించారు. వరుసగాఐదోసారి ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ఇప్పటివరకూ సిక్కిం సిఎం పవన్ కుమార్ చామ్లింగ్ అత్యధిక కాలం సిఎంగాపనిచేసారు. అలాగే పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా జ్యోతిబసు కూడా అత్యధిక పర్యాయాలు సీఎంగాపనిచేసారు. 1994నుంచి సిక్కింకు ముఖ్యమంత్రిగా పవన్‌కుమార్



2019 వరకూ కొనసాగారు. సిక్కిం డెమక్రటిక్ ఫ్రంట్‌కు అధ్యక్షుడుగా కూడా పవన్‌కుమార్ పనిచేసారు. ఆయనే వ్యవస్థాపక అధ్యక్షుడుగా ఉన్నారు. అదేవిధంగా శ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రిగామార్క్సిస్టు పార్టీ నాయకుడు కమ్యూనిస్టు కార్యకర్త జ్యోతిబసు సుదీర్ఘకాలం పనిచేసారు. 1977 నుంచి 2000వ సంవత్సరం వరకూ జ్యోతిబసు ఏకధాటిగా ముఖ్యమంత్రిగాపనిచేసారు. భారత కమ్యూనిస్టుపార్టీకి వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరిగాపనిచేసిన జ్యోతిబసు తన వామపక్ష సిద్ధాంతాలతో బెంగాల్‌ను సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పాలించారు. ఇపుడు ఒడిశాముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ కూడా మూడో ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ఐదుసార్లుముఖ్యమంత్రిగా కొనసాగిన పట్నాయక్ రాష్ట్రంలో బిజెడి ప్రతిష్టను ఇనుమడింపచేసుకుంటూ రాష్ట్రావసరాలకే ప్రాధాన్యం ఇస్తూ కొనసాగారు. ముఖ్యమంత్రిగా పట్నాయక్ 23 ఏళ్ల 138 రోజులపాటు ముఖ్యమంత్రిగాపనిచేసారు. బెంగాల్ ముఖ్య మంత్రి జ్యోతిబసును కూడా అధిగమించారు. అయితే సిక్కింనుంచి ఎన్నికైన పవన్ కుమార్ చామ్లింగ్ 24 ఏళ్ల 166 రోజులపాటు ముఖ్యమంత్రిగా కొనసాగారు. భారత దేశంలో సుదీర్ఘ కాలం పనిచేసిన ముఖ్యమంత్రుల జాబితాలో ఇపుడు నవీన్‌పట్నాయక్‌కూడా చేరారు. బిజెపితో అంటీ ముట్టనట్లు వ్యవహ రిస్తూనే నవీన్ అవసరసమయాల్లో బిజెపికి బయటినుంచి మద్దతిస్తూ ప్రాధాన్యం ఇచ్చారు.

# అదుపు తప్పి చెరువులో పడిపోయిన బస్సు 17 మంది మృతి, మరో 12 మందికి తీవ్రగాయాలు

**ఢాకా, జులై 22:** బంగ్లాదేశ్‌లోని జలఖాతిసదర్ ఉపజిల్లా ప్రాంతంలోని ఛాద్రకాంద ప్రాంతంలో రోడ్డుపై వెళుతున్న బస్సు పక్కనే ఉన్న చెరువులోకి పడిపోవడంతో 17 మంది చనిపోయారు. మరో 12 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. మృతుల్లో ఏడుగురు మైనర్లు, ఐదుగురు మహిళలు కూడా ఉన్నారు. బరిషాల్



ప్రాంతానికి చెందిన బస్సు హండారియా ఉపజిల్లానుంచి పిరోజ్‌పూర్‌ప్రాంతానికి వెళుతోంది. మార్గమధ్యంలో బస్సు అదుపు తప్పడంతో చక్రాలు రోడ్డుచివరికి వెళ్లిపోయి బస్సు ఒరిగిపోవడంతో చెరువులో పడిపోయింది. శనివారం ఉదయం 9.55 గంటలకు ఈప్రమాదంజరిగింది. ప్రమాదానికి ముందు ఒక ఆటోరిక్షాకు సైడ్ ఇచ్చేందుకు యత్నించాడని, దీనితో అదుపు తప్పి చెరువులోపడిపోయిందని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు గాయాలపాలయ్యారు. వీరందరిని ఝులఖాతి జిల్లా ఆసుపత్రికి తరలించారు. చెరువులోనుంచి మృతదేహాలనుప్రస్తుతం వెలికితీస్తున్నారు. బషర్ స్మృతి పరిభన్‌కు చెందిన ఈ బస్సు 60 నుంచి 70 మందితో వెళుతున్నట్లు తేలింది. ఇప్పటివరకూ 13 మృతదేహాలను వెలికితీసారు. మరో నలుగురు ఆసుపత్రిలో చనిపోయినట్లు జిల్లాసివిల్ సర్జన్ డా.జహీరుల్ ఇస్లామ్ తెలిపారు. ఈప్రమాదంతో ఖుల్నా, జలఖతి హైవేపై ట్రాఫిక్‌ను మూసివేసారు. దీనితో ఇరువైపులా వందలాది వాహనాలు చిక్కుకుపోయాయి.

# కోర్టు అనుమతిలేకుండా మాలిక్‌ను తెచ్చినందుకు నలుగురు సస్పెన్షన్

**న్యూఢిల్లీ,జులై 22:** జమ్ముకాశ్మీర్ లిబరేషన్‌ఫ్రంట్ ఛైర్మన్ యాసిన్‌మాలిక్‌సుప్రీంకోర్టులో హాజరు అయిన సంఘటనకు సంబంధించి ఢిల్లీ జైళ్లశాఖ నలుగురు సిబ్బందిని సస్పెండ్‌చేసింది. వీరిలో ఒక డిప్యూటి సూపరింటెండెంట్‌కూడా ఉన్నారు. ఢిల్లీలోని తీహార్‌జైలులో జీవితఖైదు శిక్షను మాలిక్ అనుభవిస్తున్న సంగతి



తెలిసిందే. మాలిక్ హటాత్తుగా క్రిక్కిరిసిన కోర్టురూమ్‌లో హాజరుకావడంపై జైలు అధికారులు తీవ్రంగా పరిగణించారు. ఉగ్రవాదులకు నిధుల సమీకరణ, సాయం కేసులో అత్యంతభద్రత కలిగిన తీహార్‌జైలులో జీవితఖైదుశిక్షను అనుభవిస్తున్నారు. కోర్టు అనుమతి లేకుండా మాలిక్‌ను జైలు నుంచి బయటకు తీసుకురావడంపై జైలు అధికారులు నలుగురినీ సస్పెండ్‌చేసారు. కోర్టు హాలులోకి ప్రవేశించి మాలిక్ అందరినీ ఆశ్చర్యపరిచారు. డిఎస్‌పితోపాటు ఇద్దరు ఎఎస్‌పిలు, ఒక హెడ్ వార్డర్‌ను అప్పటికప్పుడు సస్పెండ్‌చేసారు. బాధ్యతా రాహిత్యంతో వ్యవహరించినందుకుగాను వీరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు జైలు అధికారులు వెల్లడించారు. డిఐజి రాజీవ్‌సింగ్ ఈ సంఘటనపై విచారణనిర్వహిస్తారని ప్రకటించారు. మూడురోజుల్లో జైళ్లశాఖ డిజిపికినివేదిక అందించాల్సి ఉంటుంది. హైరిస్క్ ఉన్న నిందితులను కోర్టురూమ్‌లోకి అనుమతించేముందు కోర్టు అనుమతులు అవసరమని సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా వాదించారు. అయితే కోర్టు బెంచ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్‌దత్తాలు మాట్లాడుతూ కోర్టు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, అలాగే తనకేసును మాలిక్ వాదించుకునేందుకు కూడా కోర్టు ఎలాంటి ఉత్తర్వులివ్వలేదని వెల్లడించారు. 1989లో కేంద్ర మంత్రిమ ఉఫ్తీ మహ్మద్‌సయీద్‌కుమార్తె రుబైయా సయీద్‌ను కిడ్నాప్‌చేసిన కేసులో సిబిఐ చేసిన అప్పీలు కేసులో వాదించేందుకు మాలిక్ సుప్రీంకోర్టుకు వచ్చాడని తేలింది.అయితే కోర్టు మాలిక్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని బెంచ్‌స్పష్టంచేసింది. దీనితో బాధ్యతారాహిత్యం కింద ముందు నలుగురు సిబ్బందిని సస్పెండ్‌చేసారు.

# బంగ్లాదేశ్‌లో దుర్గా విగ్రహాలధ్వంసం - నిందితుడి అరెస్టు

**ఢాకా, జులై 22:** బంగ్లాదేశ్‌లోని బ్రహ్మాన్‌బరియా జిల్లాలో హిందూ దేవాలయాన్ని ఒక 36 ఏళ్ల వ్యక్తిధ్వంసంచేసాడు. మూడురోజులక్రితమే ఈసంఘటన జరిగినా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనితో స్థానిక హిందూ మతస్థుల్లో ఉద్రిక్తతలు చెలరేగాయి. నియామట్‌పూర్‌దుర్గా మందిరంలోని విగ్రహాలను ధ్వంసంచేసారు. ఖలీల్‌మియాగా నిందితుడిని గుర్తించారు. సంఘటన జరిగిన వెంటనే స్థానికులు రంగ ప్రవేశం చేసి పోలీసులకు సహకరించి నిందితుడిని వెంటాడిపట్టుకున్నారు. జిల్లా ఎసనఈప వమ్మద్ శకావత్ హుస్సేన్ నిందితుడు మియాను అరెస్టుచేసినట్లు వెల్లడించారు. ఈ దుశ్చర్యకు కారణాలు దర్యాప్తులో వెల్లడి అవుతుందన్నారు. నిమత్‌పూర్ సర్వజనీన్ దుర్గా మందిర అధ్యక్షుడు జగదీష్ దాస్‌మాట్లాడుతూ హటాత్తుగా జరిగిన ఈ విధ్వంసం స్థానికుల్లో తీవ్ర ఉద్రిక్తతలను రేకెత్తించిందని చెప్పారు. నిమత్‌పూర్‌గ్రామంలో తన సోదరి ఇంటికి ఖలీల్‌మియా వచ్చాడని, స్థానికులతో వాగ్వాదం జరిగిందని, క్రమేపీ వివాదంపెరిగి చివరకు విగ్రహాలను ధ్వంసంచేసేస్థాయికి వెళ్లిందని,మందిరంలో విగ్రహాలను ధ్వంసంచేసాడని తెలిపారు.

# ఆహారోత్పత్తుల గిడ్డంగులపై రష్యా బాంబుల వర్షం

**మాస్కో, జులై 22:** ఐక్యరాజ్యసమితిమధ్యవర్తిత్వంతో కుదిరిన ధాన్యం ఒప్పందంనుంచి వైదొలిగిన రష్యా ఉక్రెయిన్‌రేవుపట్టణాలపై విరుచుకుపడింది. ముఖ్యంగా ఒడెసా నగరంలో ఎగుమతికి సిద్ధంగా ఉన్న



ఆహారధాన్యాల గిడ్డంగులే లక్ష్యంగా బాంబుల వర్షం కురిపించింది. శత్రువు తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నదని ఉక్రెయిన్ రక్షణశాఖప్రకటించింది. ధాన్య ఒప్పందానికి సంబంధించిన మౌలిక సదుపాయాలనే లక్ష్యంగాచేసుకుందని ఉక్రెయిన్ సైనిక అధికారి ఒకరు తెలిపారు. మరోవైపు ఉక్రెయిన్ యుద్ధంలో పుతిన్ అనుసరిస్తున్న వైఖరిని రష్యా సైనికదళాల సమర్థతను ఎప్పటికప్పుడు విమర్శిస్తున్న రిటైర్డ్ భద్రతా అధికారి ఇగోర్‌ను మాస్కో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై ఉగ్రవాద ఆరోపణలు నమోదుచేసారు. ఇగోర్ చెచెన్ వేర్పాటువాదులకు వ్యతిరేకంగా రష్యా గతంలోజరిపిన యుద్ధాల్లో పాల్గొన్నారు. సైన్యం నుంచి రిటైర్ అయిన తర్వాత వాగ్నర్ ముఠా అధినేత ప్రిగోజిన్‌లాగే ప్రత్యేక కిరాయి సైన్యం ఏర్పాటుచేసారు. ఈ ముఠా 2014లో క్రిమియా ఆక్రమణల్లో పాల్గొంది.

# ఏళ్ల తరబడి విద్యుత్ సౌకర్యానికి నోచుకోని గ్రామాలెన్నో

## వీరవరం గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించండి మహాప్రభో -మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్



గూడెంకొత్తవీధి, జూలై 22, ప్రభాతవార్త

మండలంలో జీకేవీధి పంచాయితీ పరిధిలో వీరవరం, దారేలబయలు, చుక్కగొయ్యి, కుండలాయిగొంది, గ్రామాలకు విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతూ ఏళ్ల తరబడి చీకట్లోనే జీవనం సాగిస్తున్నారని మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్ అన్నారు. 75సం.ల స్వాతంత్ర భారత దేశంలో నేటికీ విద్యుత్ సౌకర్యం నోచుకోని అనేక గిరిజన గ్రామాలున్నాయని ప్రభుత్వాలు అటువంటి అంధకారమైన గ్రామాలపై దృష్టి సారించి విద్యుత్ సరఫరకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసినప్పటికీ తరచూ మరమ్మతులకు గురై విద్యుత్ సౌకార్యానికి ఆమడ దూరంలో ఆ గ్రామాలున్నాయని కొండల కోనల మధ్య నివసించే వారికి విద్యుత్ సౌకర్యం లేకపోతే రాత్రి సమయాలలో పాముకాట్లకు, అడవి జంతువుల దాడులకు గురై ప్రాణాలు పోయే ప్రమాదముందని అన్నారు. తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఆయా గ్రామాలకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని శాఖ అధికారులను కోరారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు

భీమునిపట్నం, జూలై 22, ప్రభాతవార్త



రాత్రి 11 సమయం దాటిన తర్వాత ఎవరైనా వ్యక్తులు ఎటువంటి కారణం లేకుండా, ఆకతాయకంగా తిరగడం గాని మద్యం సేవించి వాహనములు నడుపుట గాని, బర్తే ఫంక్షన్ అని బీచ్‌లో కేకులు కట్ చేయడం గానీ, ఫోటో షూట్స్ గాని చేసిన యెడల చట్ట విరుద్ధంగా తీసుకొని, అటువంటి వ్యక్తులపై చట్టపరమైన కేసులు పెడతామని భీమిలి సి.ఐ.డి. రమేష్ అన్నారు. శుక్రవారం రాత్రి కొంతమంది వ్యక్తుల్ని పట్టుకోవడం జరిగిందని వారిని హెచ్చరించి విడిచిపెట్టడం అయినది. ఇకపై ఇటువంటి చర్యలు ఎవరైనా చేపడితే వారిపై చట్టపరమైన కేసులు పెడతామని సిఐ రమేష్ తెలియపరిచారు.

# ఇంటరాక్టీవ్ ఫ్లాట్ ప్యానల్ వినియోగంపై శిక్షణ



భీమునిపట్నం, జూలై 22, ప్రభాతవార్త

అధునాతన సాంకేతికతను ఉపాధ్యాయులు అలవాటు చేసుకోవాలని తద్వారా విద్యార్థులకు మెరుగైన నాణ్యత గల విద్యను అందించాలని జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ అన్నారు. శనివారం భీమునిపట్నం డైట్‌లో అధ్యాపకులకు చాత్రోపాధ్యాయులకు ఇంటరాక్టీవ్ ఫ్లాట్ ఫైనల్స్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతికతను వినియోగించని ఉపాధ్యాయులు అవుట్ డేటెడ్‌గా మారిపోతారని, వారు విద్యార్థులను ఆకర్షించలేరని అన్నారు. డైట్ అధ్యాపకుడు, దీక్ష కోఆర్డినేటర్ గొట్టేటి రవి ఈ శిక్షణను నిర్వహిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ పాఠశాలల్లో వినియోగించడం భారతదేశంలోనే ఒక విద్యా విప్లవానికి నాంది అని అన్నారు. మూడవ సెమిస్టర్ చాత్రోపాధ్యాయులు సోమవారం నుండి వారిస్వంత గ్రామాల యందలి పాఠశాలలలో ఇంటర్ షిప్‌లో భాగంగా పాఠ్య బోధన చేయవలసి ఉందని, ఆయా పాఠశాలల్లో ఉన్న ప్యానల్స్‌ని వినియోగిస్తూ బోధన చేయటకు తగిన శిక్షణ ఇప్పుడే పొందాలని తెలియజేశారు. ఫ్లాట్ ప్యానెల్‌లో బ్లాక్ బోర్డ్, వైట్ బోర్డు, వివిధ రంగుల రాతలు, ఇంటర్నెట్ బ్రౌజింగ్, ఫోన్ ద్వారా స్క్రీన్ కాస్టింగ్, బ్లాక్ బోర్డ్ వర్క్‌ని నిక్షిప్తం చేసుకోవడం ఫ్లాట్‌ప్యానల్‌తో పెన్ డ్రైవ్, లాప్‌టాప్ మొదలగునవి అనుసంధానించడం మొదలగు అంశాలలో అధ్యాపకులకు చాత్రోపాధ్యాయులకు ఆయన మెలుకువలు నేర్పించారు.

# బంగ్లామెట్ట పాఠశాలలో సెమిస్టర్ -2 పుస్తకాల సంబరోత్సవాలు




భీమునిపట్నం, జూలై 22, ప్రభాతవార్త

ఒకటవ వార్డు జి.వి.ఎం.సి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ పూడికల ఎర్ని మానసా దేవి అధ్యక్షతన పాఠశాల విద్యాశాఖ అందించిన పాఠ్యపుస్తకాలు (సెమిస్టర్-2) మండల విద్యాశాఖాధికారిణులు శివరాణి (ఎం.ఈఓ-1), జయప్రద (ఎం.ఈ.ఓ-2) ఆదేశాల మేరకు పేరెంట్స్ కమిటీ సభ్యుల సమక్షంలో విద్యార్థులందరికీ తెలియజేశారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలు అందించడం వరమని, అలాగే తల్లిదండ్రులకు వాళ్ల అర్హత మేరకు పథకాలు అందించడం నిజంగా గొప్ప అదృష్టమని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ప్రతి విద్యార్థి చదువుకోవడానికి అన్ని రకాల సదుపాయాలు, సౌకర్యాలు జగనన్న ప్రభుత్వం కల్పించిందని వాటిని వినియోగించుకొని చక్కగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు శ్రీదేవి, శాంతి, సంతోషి, జట్లమ్మ, సత్యవతి, ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మామిడి దినోత్సవం

## జూలై 22 పింగళి వెంకయ్య జాతీయ జెండాను రూపొందించిన రోజు

భీమునిపట్నం, జూలై 22, ప్రభాతవార్త

మామిడి పండ్లలో మంచి పోషకాలు ఉన్నాయని ఒక మామిడికాయలో నారింజ కంటే దాదాపు రెండున్నర రెట్లు ఎక్కువ విటమిన్ సి ఉంటుందని, మామిడి పండ్లలో విటమిన్ ఎ, బి-6, కె, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, డైటరీ ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటాయని ఒకటవ వార్డు, జి.వి.ఎం.సి. ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు విద్యార్థులకు తెలియజేశారు. బంగ్లాదేశ్, మయన్మార్, భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో మామిడి ఉద్భవించిందని ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా వందల రకాల మామిడి పండుతుందని తెలియజేశారు. పింగళి వెంకయ్య స్వాతంత్ర్య సమర యోధుడు, భారతదేశ జాతీయ పతాక రూపకర్త. అతను 1916లో భారత దేశానికి ఒక జాతీయ పతాకం అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించారని ఆయన రూపొందించిన జాతీయ జెండాను 1947, జూలై 22న భారత రాజ్యాంగ సభలో నెహ్రూ జాతీయ జెండా గురించి ఒక తీర్మానం చేస్తూ, మునుపటి త్రివర్ణ జెండాలోని రాట్నాన్ని తీసేసి, దాని స్థానంలో అశోకుని ధర్మచక్రాన్ని చిహ్నంగా ఇమిద్చారని చిహ్నం మార్పు తప్పితే పింగళి వెంకయ్య రూపొందించిన జెండాకు నేటి జెండాకు తేడా ఏమీ లేదని అశోకుని ధర్మచక్రం మన పూర్వ సంస్కృతికి సంకేతమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఊడికిల ఎర్ని మానసాదేవి తదితరులు పాల్గొన్నారు.

# టీం జగనన్న యాప్ వైసిపి పార్టీ ప్రచారంకి సరైన వేదిక అంటూ పిలుపు : మాజీ మంత్రి అవంతి

భీమునిపట్నం, జూలై 22, ప్రభాతవార్త



జగన్‌కు మనందరం ఆయనకు మద్దతు తెలపడానికి, అందరిని ఒక చోటికి చేర్చే టీమ్ జగనన్న యాప్ అని అందులో ప్రతీ వైసిపి పార్టీ అభిమాని చేరాలని నేను మీ అందరినీ ఆహ్వానిస్తున్నానని వైసిపి శ్రేణులకు అవంతి శ్రీనివాసరావు పిలుపుని ఇవ్వడం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశంని వివరిస్తూ మన పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకు వచ్చేందుకు గాను మనందరి ఆలోచనలు, ఐడియాలు పంచుకోవడానికి ఇది సరైన ప్లాట్ ఫామ్ అని, టీమ్ జగనన్న యాప్ అనేది జగనన్నకు సంబంధించిన లైవ్ అప్‌డేట్స్‌తో పాటు పార్టీ కార్యక్రమాలు, కొత్తగా ప్రారంభించిన సంక్షేమ పథకాలు, వాటి సవరణలు గురించి ఎప్పటికప్పుడు మీకు అందించే ఏకైక మొబైల్ అప్లికేషన్‌గా కూడా దీనికి ప్రత్యేకత ఉందని, ఈ యాప్, మీ విలువైన ఫీడ్‌బ్యాక్‌లను నేరుగా జగనన్నతో పంచుకునే అవకాశాన్ని కూడా ఇస్తుంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం జగనన్న చేస్తున్న కృషికి, ఆయన ఆశయానికి, దార్శనికతకు మద్దతివ్వడానికి మనమందరం ఒక్కటవుదాం జగనన్న మళ్లీ చరిత్ర సృష్టించడంలో సాయం చేయడానికి మీరు సిద్ధంగా ఉండాలని, టీమ్ జగనన్న యాప్‌ను డౌన్‌లోడ్ చేయండి అంటూ మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# ఆస్పత్రి పనులు పూర్తి చేయండి... డిసిహెచ్‌కు ఆదేశించిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు

నక్కపల్లి, జూలై 22, ప్రభాతవార్త



నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణాలు త్వరితగతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే గొల్ల బాబురావు జిల్లా వైద్య శాఖ కో-ఆర్డినేటర్ శ్రావణ్ కుమార్‌కు ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆస్పత్రి అభివృద్ధిపై చర్చించారు. ఇది ఇలా ఉండగా ఆసుపత్రిలో వైద్యులను డిప్యుటేషన్‌పై మీద నియమించొద్దని సూచించారు. రామా కేర్ సెంటర్ ఏర్పాటు విషయమై కమిషనర్‌కి లేఖ రాయమని సూచించారు.

# జిల్లా కలెక్టర్‌ను అభినందించిన విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్



నక్కపల్లి, జూలై 22, ప్రభాతవార్త

అనకాపల్లి, జిల్లాలో వైద్య రంగం విషయంలో జాతీయ స్థాయిలో అవార్డు సాధించడంపట్ల కలెక్టర్ రవిపట్టాన్ శెట్టిని ప్రభుత్వ విద్యాశాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ అభినందించారు. మండలంలోని పలు పాఠశాలలను తనిఖీ చేసేందుకు శనివారం వచ్చిన ప్రవీణ్ కుమార్ అమలాపురంలోని మండల పరిషత్ పాఠశాలను కలిసి తనిఖీ చేసిన అనంతరం శభాష్ రవి అంటూ దగ్గరకు తీసుకుని ఇటువంటి గుర్తింపులు జిల్లాకు అనేకంగా తీసుకురావాలని ఆకాంక్షించారు.

# భీమిలిలో ఇంటింటికి ఓటర్ జాబితా పరిశీలన



భీమునిపట్నం, జూలై 22, ప్రభాతవార్త

భీమిలి ఇంటింటికి ఓటర్ జాబితాలు పరిశీలన బి.ఎల్.ఓ., బి.ఎల్.ఎ. సహకారంతో పరిశీలన కార్యక్రమం ముమ్మరం చేశారు. 325 బూత్ పరిధిలో కార్యక్రమం శనివారం ప్రారంభించారు. ఈ నెల 21 నుండి ఆగస్టు 21 వరకు నెల రోజులు ఓటర్ జాబితా పరిశీలన జరుగుతుంది. భీమిలిలో మహాత్మా గాంధీ పాఠశాల బూత్ స్థాయిలో బి.ఎల్.ఓ. బి.ఎ. రావు, బి.ఎల్.ఎ. మైల్లిపల్లి లక్ష్మణ రావు పరిశీలన కార్యక్రమం చేపట్టారు.

# ఏపీ స్టడీ సర్కిల్‌లో సివిల్స్ పరీక్షలకు ఉచిత కోచింగ్ : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

పాడేరు, జూలై 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్ నిర్వహణలో రాష్ట్రంలోని పలు కేంద్రాల ద్వారా సివిల్ సర్వీసెస్, గ్రూప్ 1, గ్రూప్ 2 పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తోందని ఐటిడిఏ పిఓ, వి.అభిషేక్ శుక్రవారం వెల్లడించారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ ఇతర కేటగిరీలకు చెందిన అభ్యర్థులు ఆగస్టు వచ్చేనెల 5వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. యూపి ఎస్సీ సివిల్ సర్వీసెస్‌కు విశాఖపట్నంలోను, ఎపిపిఎస్సీ గ్రూప్-1కు విజయవాడలోను, గ్రూపు 2కు తిరుపతిలోను ఉచిత శిక్షణ అందిస్తారని చెప్పారు. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారై వార్షిక ఆదాయం రూ.6లక్షలు మించకూడదన్నారు. వయో పరిమితి 21 ఏళ్ల నుండి 32 ఏళ్ల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, బిసిలకు మూడేళ్లు గరిష్ట వయో పరిమితి ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్ష, రిజర్వేషన్ ద్వారా ఎంపిక చేస్తారని అన్నారు. అర్హతలు కలిగిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిఓ కోరారు.

## కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే

# స్టీల్‌ప్లాంట్ సమస్య పరిష్కారం : కిముడుదేవి

పాడేరు, జూలై 23, ప్రభాతవార్త



విశాఖ నగరంలో స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల దీక్షకు సంఘీ భావం తెలిపేందుకు ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్యకర్తలు. అధిక సంఖ్యలో పాల్గొని జింక్ గేట్ నుంచి స్టీల్‌ప్లాంట్ దీక్ష శిబిరం వరకు పెద్ద ఎత్తున పాద యాత్ర చేపట్టటం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి కిముడు దేవి పేర్కొ న్నారు. పాదయాత్ర అనంతరం జరిగిన బహిరంగ సభలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం చేపట్టనుందని అధికారంలోకి వచ్చిన వెంటనే స్టీల్‌ప్లాంట్ సమస్యను ముందుగా. పరిష్కరి స్తామని ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు హామీ ఇచ్చినట్టు కిముడు దేవి తెలిపారు. ఈ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నెల్లిపాక వీరాయిగూడెం గ్రామాల మధ్య పడవ ఏర్పాటు చెయ్యాలి : సిపిఎం

ఎటపాక, జూలై 22, ప్రభాతవార్త



నెల్లి పాక వీరాయి గూడెం గ్రామాల మధ్య పడవ ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఐ.వి కోరారు. శని వారం వరద ప్రాంత గ్రామాల పర్యటనలో భాగంగా ఆ గ్రామాలను సందర్శించడం జరిగింది అని పత్రిక ప్రకటనలో తెలిపారు. వరద తాకిడికి నిత్యం గురవుతున్న వీరాయిగూడెం గ్రామ ప్రజలు ముప్పై ఐదు అడుగులు వరద నీరు వచ్చిందంటే బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి అని అన్నారు. నెల్లిపాక గ్రామం వెళ్ళటానికి మాకు దారి ఉండదని రోడ్డు మునిగి పోతుందని వారు సిపిఎం నాయకుల ముందు అవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకులకు, దూర ప్రయాణాలకు, వ్యవసాయ పనులకు, చదువులకు నిత్యం నెల్లిపాక గ్రామంపై ఆధారపడి జీవిస్తున్నామని అన్నారు. తమ గ్రామంతో పాటు బొట్లకుంట గ్రామ ప్రజలు కూడా ఇదే రహదారి అని అన్నారు. రెండు గ్రామాల ప్రజలకు ఈ కాలం వచ్చిందంటే తీవ్ర ఇబ్బందులు అని అన్నారు. అందుకే నెల్లిపాక వీరాయిగూడెం గ్రామాల మధ్య ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా తక్షణమే పడవను ఏర్పాటు చెయ్యాలని సిపిఎం పార్టీ తరుపున మండలను అధికారులను డిమాండ్ చేశారు.

# తరించడంతోనే జన్మ సార్ధకత : జగద్గురు పీఠం డైరెక్టర్ సత్యదేవ్



మాధవధార, జూలై 22, ప్రభాతవార్త

సమాజానికి నిస్వార్ధంగా చేసే సేవ, అలాగే ఆధ్యాత్మిక జీవన విధానంలో తరించడంతోనే మానవ జన్మ సార్ధకత చెందుతుందని ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ (జగద్గురుపీఠం) డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ ప్రబోధించారు. శనివారం తాటిచెట్లపాలెంలో గల మాస్టర్ ఇ.కె సంస్కృతి సదన్‌లో జగద్గురుపీఠం నిర్వహించిన మాతృశ్రీ కృష్ణకుమారి 73వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన సభకు ఆయన అధ్యక్షత వహించారు. మాస్టర్ ఇ.కె జీవితకాలంలో, అలాగే దేశ విదేశాలలో గల సంస్థ కుటుంబాల వారికి కృష్ణకుమారి చేసిన విశిష్ట సేవలను ఆయన శ్లాఘించారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ధనిష్ఠా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కె.చంద్రశేఖర గురుప్రసాద్ మాట్లాడుతూ నాది, నేను భావనను విడిచిపెట్టి సహృదయంతో చేసే సేవ పవిత్రమైనదన్నారు. మాస్టర్ కె.పార్వతీకుమార్ చూపిన బాటలో ధనిష్ఠా ఫౌండేషన్ వివిధ రంగాల ద్వారా సేవల నందిస్తుందన్నారు. మాతృశ్రీ కృష్ణకుమారి పేరిట సంస్కృతి సదన్‌లో స్వయం ఉపాధి కల్పన శిక్షణకు తమవంతు సహకారమందిస్తున్నామన్నారు. సభలో సంస్థ కార్యదర్శి బి.ఆర్.కె రాజు మాట్లాడుతూ సంస్కృతి సదన్‌లో ఇంత వరకు 1600 మందికి వివిధ వృత్తి విద్యలలో శిక్షణ మివ్వడం జరిగిందన్నారు. మహాత్ముల త్యాగ నిరతి ఆదర్శనీయమన్నారు. టైలరింగ్ శిక్షణలో ఉత్తీర్ణులైన నలభైమంది మహిళలకు ధృవపత్రాలను అలాగే కొంతమందికి కుట్టుమిషన్లను ట్రస్ట్ నిర్వాహక సభ్యులు అందించారు. ఈ ఉత్సవ సభ నిర్వహణకు సంస్థ డైరెక్టర్ బి.ఉషారాణి, గొల్లపూడి రవికుమార్, దాట్ల రాధ, దుగ్గిరాల భరత్ సహకరించారు.

# కార్పెంటర్లు, మేస్త్రీలకు విశాఖ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అవగాహన సదస్సు

అరకులోయ, జూలై 22, ప్రభాతవార్త




అరకు నియోజకవర్గం కేంద్రంలో శనివారం విశాఖ ఇండస్ట్రీ లిమిటెడ్, స్థానిక శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్ ఆధ్వర్యంలో కార్పెంటర్లు, మేస్త్రీలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా విశాఖ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధికారి ఎం.సతీష్ బాబు మాట్లాడుతూ కార్మిక సిమెంట్ రేకులు వినియోగంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. రేకులను ఏ విధంగా వినియోగించాలి, వాటి లోటుపాట్లు ఏ విధంగా ఉంటాయి అన్న దానిమీద స్పష్టంగా తెలియజేశారు. అలాగే సోలార్ రూఫింగ్ సొల్యూషన్స్ విచ్ మరియు ఫైన్ సీడ్స్, వి బోర్డు, వి డిజైనర్, వి ప్లాంక్, వి ప్రీమియం, వీ పానెల్,మొదలైన వాటి గురించి క్లుప్తంగా వివరించారు. కాగా కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 50 మంది కార్మికులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డీలర్ సుజ్జో నారాయణపాత్రో, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న భూ హక్కు భూరక్ష కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

ఎస్.రాయవరం, జూలై 22, ప్రభాతవార్త



మండలంలోని చినగుమ్ములూరు గ్రామ పరిధిలో భూములు కలిగిన రైతుల వివరాలు, భూముల కొలతలను జగనన్న భూ హక్కు-భూరక్ష పథకం ద్వారా సేకరించామని ఎస్.రాయవరం తహశీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ పథకంలో భాగంగా సాంకేతిక పరిజ్ఞాన్ని ఉపయోగించి రైతుల భూములను కొలవడం జరిగిందని తెలిపారు. అలా సేకరించిన సమాచారాన్ని వాటి కొలతలు, భూమి వివరాలు పత్రం రూపంలో (సర్వే రిపోర్ట్ మాదిరిగా) రైతులకి అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వేపై రైతులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంప్రదించవచ్చునని తెలిపారు. అనంతరం పంచాయితీ కార్యాలయం వద్ద భూమి కొలతలు ఇతరత్రా జగనన్న భుహక్కు భూ రక్ష సర్వే పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. సర్పంచ్ అప్పలనరసింహ, రెవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అందర్నీ కలుపుకొని పోతా.... పార్టీ కోసం కష్టపడతా...సీరం

నక్కపల్లి, జూలై 22, ప్రభాతవార్త



మండలంలోని పార్టీ కార్యకర్తలతో పాటు సీనియర్ నాయకుల అనుభవాలు దృష్టిలో ఉంచుకొని గ్రూపులు కతీతంగా అందర్నీ కలుపుకొని ముందుకు పోతానని, ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఆశీస్సులతో పార్టీ అభివృద్ధి కష్టపడతానని మండలానికి వైకాపా అధ్యక్షుడుగా ఎన్నికైన ఉప్మాకు చెందిన సీరం నరసింహమూర్తి స్థానిక విలేకరులకు సోమవారం తెలిపారు. సామాన్య కార్యకర్తనైన తనకు మండల పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే గొల్ల బాబురావుకు రుణపడి ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. తన అధ్యక్షుడిగా నియమించిన జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, జిల్లా మంత్రులు గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు అనంతరం విలేకరితో మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో సీనియర్ల సలహాలు సూచన మేరకు పార్టీని ముందుకు నడిపిస్తూ గ్రూపులకు అతీతంగా పనిచేస్తానని నరసింహమూర్తి తెలిపారు. కార్యకర్తలు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ ముందుకు నడిపిస్తానని అన్నారు. ఈ సందర్భంగా నరసింహమూర్తిని పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, మండల కో-ఆప్షన్ సభ్యులు లోడగల చంద్రావు, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, సురకాసుల గోవిందు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, బీసీ రాష్ట్ర నాయకులు గొర్ల బాబురావు, సర్పంచులు పల్లా చిన్నబ్బాయి కిల్లాడ కృష్ణ, గొర్ల నాగ అప్పలరాజు లతోపాటు అల్లు రమణ తదితరులు ఉన్నారు.

# మణిపూర్ ఘటనపై దోషులను కఠినంగా శిక్షించాలని ర్యాలీ

అరకులోయ, జూలై 22, ప్రభాతవార్త




అరకులోయలో శనివారం ఆదివాసి గిరిజన సంఘం,ఎస్ఎఫ్ఐ, గిరిజన మహిళ సంఘం అధ్వర్యంలో మణిపూర్ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఆదివాసులపై హింసకాండ, ఆదివాసి మహిళలపై నగ్నంగా రోడ్డుపై నడిపిస్తూ అత్యాచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక డిగ్రీ కళాశాల నుండి అరకువేలి మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం హింసకాండ వెనుక మైనింగ్ మాఫియాలు ఉన్నాయని ఆరోపించారు. మణిపూర్ అటవీ ప్రాంతంలో మైనింగ్ తవ్వకాలు చేయాలని కుట్రపూరితంగా అడవులను హస్తగతం చేసుకునేందుకు అక్కడున్న ప్రభుత్వం మైతీలను రెచ్చగొట్టి, కుకీ నాగ ఆదివాసి తెగల మీద దాడి చేయిస్తుందన్నారు. వెయ్యి సంవత్సరాల నుండి ఆదివాసుల ఆధీనంలో నిలయంగా ఉన్న కొండలు భూభాగంలో ఉందని తెలిపారు. మణిపూర్‌లో 89 శాతం భూమి, కొండలు. విలువైన ఖనిజాలు ఆ భూభాగంలో ఉన్నాయన్నారు. అధికార పార్టీతో సన్నిహిత సంబంధాలున్న పేరెన్నికగన్న ప్రైవేట్ సంస్థలు మైనింగ్ హక్కులను పొందేందుకు ఆసక్తి చూపుతున్నాయి. కొండలు, పర్వత శిఖరాలను ముక్కలు చేయడం, దానిలోకి విపరీతమైన మైనింగ్ మాఫియాలకు కొండలు తవ్వకాలు చేయాలని జాతుల మీద చిచ్చు పెడుతున్నాయని చెప్పారు. మణిపూర్ ఘటనపై సభ్య సమాజం వ్యతిరేకంగా మాట్లాడుతుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార వైసిపి ప్రతిపక్ష తెలుగుదేశం జనసేన పార్టీలు ఆదివాసుల మీద జరుగుతున్న దాడిపై కనీసం స్పందించకపోవడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఐద్వా గిరిజన మహిళ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు వివి జయ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో హింస, మహిళలపై నగ్నంగా ఊరేగించి వారిపై అత్యాచారాలు జరుగుతూ రెండు నెలలు గడుస్తున్నా అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్నేషనల్ సిగ్నల్ ఆపివేసి, హింసకాండను ప్రోత్సహించడం బిజెపి ప్రభుత్వం దుర్మార్గమన్నారు. ఆదివాసి మహిళలను రాష్ట్రపతి చేసి, ఆదివాసుల మీద హింస దాడులు ప్రోత్సహించడం బిజెపి ప్రభుత్వం దుర్మార్గం అన్నారు. మైయితి తెగని రెచ్చగొట్టి కుకీ నాగ ఆదివాసి జాతి మీద దాడులు నిర్వహించడం సరైన పద్ధతి కాదన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న వైఎస్సార్, టిడిపి, జనసేన పార్టీలు మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసుల మీద నగ్నంగా ఊరేగింపులు అత్యాచారాలు జరుగుతుంటే ఆదివాసి జాతి మీద రెండు నెలల నుంచి దాడి జరుగుతున్న కనీసం ఖండించకపోవడం విచారకరమన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఏది చెప్తే అదే భజన చేసే పార్టీలన్నారు. గిరిజన ప్రజా ప్రతినిధులు మణిపూర్ హింస మీద నోరు విప్పటం లేదని, దీన్ని బట్టి ఆదివాసుల మీద ప్రజా ప్రతినిధులకు ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుంది అన్నారు. భవిష్యత్తులో ప్రజా సంఘాలతో ఐక్యంగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఐద్వా గిరిజన మహిళ సంఘం మండల నాయకు రాలు జి సన్యాసమ్మ. అరకు వేలి ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ కే ధనలక్ష్మి ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు పి కృష్ణ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎస్ ఐసు బాబు ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కె శాంతి కె బలరాం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు కె మహాల జి కార్తీక్ ఎస్ సింగ్, ఆదివాసి గిరిజన సంఘ మండల కార్యదర్శి పి రామన్న ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కె మగ్గన్న గిరిజన సంఘం పి.రామ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్



ఎస్.రాయవరం, జూలై 22, ప్రభాతవార్త

మండలంలోని రేవుపోలవరం ప్రాథమిక పాఠశాలను విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను తనిఖీ చేసిన అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలను పరిశీలించిన ఆయన విద్యార్థుల పుస్తకాల్లో తప్పుడు సమాధానాలకు కూడా రైట్ మార్కులు వేసిన ఉపాధ్యాయులను నిలదీశారు. విద్యార్థుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే సహించబోనని, రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వేల కోట్లరూపాయలను విద్య కోసం కేటాయిస్తోందని మెరుగైన ఫలితాలతో, విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తుంటే ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావును ప్రత్యేక తరగతులపై ఆరా తీశారు. విద్యార్థిని విద్యార్థులకు చదుకోవడం వల్ల కలిగే లాభాలను, విద్య యొక్క ఆవశ్యకతను వివరించి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, రీజనల్ జాయింట్ సెక్రటరీ జ్యోతి కుమారి, జిల్లా విద్యాశాఖాధికారిణి వెంకట మహాలక్ష్మమ్మ, సమగ్ర శిక్షణాధికారులు శ్రీలక్ష్మి, శకుంతల, ఆర్డీవో జయరామ్, ఎస్.రాయవరం తహసీల్దార్ విజయ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్ కుమార్, ఎంపిడివో రామచంద్ర మూర్తి, ఎంఈవోలు అప్పారావు, మూర్తి, ఇంజనీరింగ్ ఏఈ, డిఈలు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ అప్పన్న, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రహారీ గోడ నిర్మాణానికి వినతి





నక్కపల్లి, జూలై 22, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బాలుర హైస్కూల్ ప్రహారీ గోడ నిర్మాణ విషయమై నక్కపల్లికి శనివారం వచ్చిన విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ దృష్టికి మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, బీజేపీ మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీలు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ప్రవీణ్ ప్రకాష్ డిఇవో వెంకటలక్ష్మమ్మకు నిర్మాణ విషయమై ఆదేశించారు.

# శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు నేడు

పీఎం పాలెం, జూలై 22, ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం 23న సాయంత్రం 6గం.కు శ్రీ సాయి నాట్య భారతి అకాడమీ మధురవాడ వారిచే శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శింపబడునని పరిపాలన అధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

# విద్యార్థులతో మోకాళ్లపై ముచ్చట్లు : అమలాపురం పాఠశాలలో ప్రవీణ్ ప్రకాష్

నక్కపల్లి, జూలై 22, ప్రభాతవార్త



ఆ విద్యార్థులు ఎక్కడ పైకి చూసి మాట్లాడటానికి ఇబ్బంది పడతారో అనే భావనతో చిన్న పిల్లలు దేవుడితో సమానమంటూ వారితో కొంతసేపు సరదాగా గడపటానికి వారు చదువుకున్నది తెలుసుకునేందుకు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి స్థాయిలో ప్రవీణ్ ప్రకాష్ మోకాళ్లపై చిన్నారుల ఎదుట వంగి పుస్తకాలు అందజేసిన సన్నివేశం ఆశ్చర్యానికి గురి చేసింది. మనం ఏ స్థాయిలో ఉన్నమన్నది కాదు అనుకున్న లక్ష్యాలను మనతో పాటు మన వెనుకనున్న వారిని తీసుకు వెళుతున్నామో లేదా చూడాలని ఆ పరిశీలన, క్రమశిక్షణ ఉంటే అనుకున్నది సాధించగలుగుతామన్నారు. ఎక్కువ సమయం మోకాళ్లపై ఉండి చిన్నారులతో ముచ్చటించడంతో అక్కడున్న జిల్లా కలెక్టర్ రవిపట్టాన్ శెట్టి ఆర్‌జెడి జ్యోతికుమారి, ఆర్డీవో జయరాం డిఇవో వెంకటలక్ష్మమ్మ, బుక్స్ డైరెక్టర్ రవీంద్ర రెడ్డి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆశ్చర్యపోయారు.


# నాడు-నేడు పనులపై మండిపడ్డ ప్రవీణ్ ప్రకాష్ ... చర్యలు తప్పవు



నక్కపల్లి, జూలై 22, ప్రభాతవార్త

నాడు -నేడు పనులు సక్రమంగా లేకపోవడంతో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై విద్యాశాఖ ప్రిన్సిపల్ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మండలంలోని రాజయ్యపేటలోని హైస్కూల్లో తరగతి గదుల్లోకి వెళ్లిన ఆయన గదులు చీకటిగా కనిపించడంతో ఒక్కసారిగా నాడు -నేడు ఇంజనీరింగ్ అధికారులు ప్రసాదు, ఎఇ ప్రసాదులను నిలదీశారు. పనులకు డబ్బులు పంపిస్తే ఎందుకు చేయలేదని, ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారి ఎవ్వరు తప్పు చేశారు అనేది విచారణ చేసి సోమవారం నాటికి నివేదిక ఇవ్వాలని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముందుగా డిఇవో వెంకటలక్ష్మమ్మ, ఎంఇవో నరేష్‌లకు పాఠశాలలు గాడిలో పడేటట్లు పలుసూచనతో చేశారు. తనిఖీలు పెంచాలని, ప్రధానంగా విద్యార్థికి వ్రాయటం, చదవటం, మెలకువలు నేర్పాలని, ఆ విధంగా ప్రయత్నించమని సూచించారు. అమలాపురంలో సచివాలయంలో పని చేసే వెల్ఫేర్ అసిస్టెంట్ మాధవి, వాలంటీర్లను యాప్‌లు డౌన్‌లోడ్ విషయంపై ప్రయత్నించారు. కష్టపడాలని, అందుకు సమయం చూడవద్దని, బాల్య వివాహాలు జరగకుండా, బడి మధ్యలో మానేయకుండా చూడాలని ప్రవీణ్ ప్రకాష్‌తో పాటు జిల్లా కలెక్టర్ రవిపట్టాన్ శెట్టి ఆదేశించారు.





**మండలంలో అమలాపురం రాజయ్యపేట పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీతో పాటు జూనియర్ కళాశాల విద్యార్థులతో ఉన్న దృశ్యం... జిల్లా కలెక్టర్ రవిపట్టాన్ శెట్టి ఉన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త )**

## పవన్‌కళ్యాణ్ మీద పరువునష్టం కేసు వేయడానికి ఆయన మీ పరువు నష్టం వాటిల్లే వ్యాఖ్యలు ఏమి చేశారు?

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



జగదాంబ, జూలై 22, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ మీద పరువు నష్టం కేసు వేయడానికి ఆయన మీ పరువుకు నష్టం వాటిల్లే దారుణమైన వ్యాఖ్యలు ఏమిచేశారు జగన్ మోహన్‌రెడ్డిగారని ట్విట్టర్ ద్వారా గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు. గడచిన నాలుగున్నరేళ్ళలో ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు మీరు ఏమి పరువు మిగిల్చారో చెప్పండి జగన్‌గారని ప్రశ్నించారు. రాజధాని ఏదో చెప్పుకోలేక...పరిశ్రమలు లేక ఉద్యోగాల కోసం పరాయి రాష్ట్రాలకు వెళ్తున్న దుస్థితికి తీసుకొచ్చినందుకు రాష్ట్ర ప్రజలు అవమానంతో వేయాలి మీ మీద పరువునష్టం దావా.... ప్రత్యేక హోదా తెస్తామని గొప్పలు చెప్పి ఢిల్లీ **మిగతా 11లో**


## జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి బూత్ స్థాయి అధికారులపై కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

### విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ


11లో

## రాజ్యసభ ప్యానెల్ వైస్ చైర్మన్‌గా విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి విజయసాయిరెడ్డి రాజ్యసభ వైస్ చైర్మన్ ప్యానెల్‌కు ఎంపికయ్యారు. ఈ ప్యానెల్‌ను ఇటీవల పునర్వ్యవస్థీకరించినట్లే రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ గురువారం సభలో ప్రకటన చేశారు. ప్యానల్ వైస్ చైర్మన్లలో సగంమంది మహిళలు ఉన్నారని ఆయన చెప్పారు. కొత్త ప్యానెల్ వైస్ చైర్మన్లుగా ఎంపికైన సభ్యుల్లో విజయసాయిరెడ్డితో ఆటు పి టి ఉష, ఎస్ ఫాంగ్నోన్ కోనా ్యక్, ఫాజియాఖాన్, సులతాదేవ్, ఫాజియా ఖాన్, సులతాదేవ్ ఘనశ్యామ్, తివారీ, హనుమంతయ్య సఖేంద్రు శేఖర్ రాయ్ అన్నారు. రాజ్యసభ నిబందనల ప్రకారం ఎంపీలను ఈ ప్యానెల్‌కు చైర్మన్ నామినేట్ చేయాలి చైర్మన్ డిప్యూటీ చైర్మన్ లేని సమయంలో వీరిలో ఒకరు సభను నడుపుతారు.

## 33వ వార్డు అల్లిపురం, కుమ్మరవీధిలో సామూహిక సీమంతాల కార్యక్రమం


9లో

## వైసీపీ ప్రభుత్వం ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులపై కేవలం 452 కోట్లు ఖర్చు

### మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు


11లో

## మంత్రి అమర్నాధ్‌తో సున్సింగ్ కంపెనీ ప్రతినిధుల భేటీ

### నెల్లూరులో రూ. 300 కోట్లతో పరిశ్రమల ఏర్పాటుపై చర్చ



విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

చైనాలో ప్రపంచంలోనే అతిపెద్ద టెలికామ్యూనికేషన్ ఎక్విప్మెంట్ కర్మాగారమైన సున్సింగ్ కంపెనీ ప్రతినిధులు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్‌తో స్థానిక సర్క్యూట్స్ హౌస్‌లో శనివారం భేటీ అయ్యారు. ఈ పరిశ్రమ వివిధ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తోంది ఇప్పుడు ఈ పరిశ్రమ యాజమాన్యం మనదేశంలో తమ కార్యకలాపాలను ప్రారంభించబోతోంది. దీనికి సంబంధించి కంపెనీ ఇండియాస ఆపరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ రాము గుంజర్ల వివరాలను తెలియజేశారు. నెల్లూరు లోని సుమారు 200 కోట్ల రూపాయల పెట్టుబడితో భారతదేశంలోనే అతి పెద్దదైన 4,500 టన్నులు డైకాస్టింగ్ మిషన్ ఏర్పాటు చేయనుందని తెలియజేశారు. దీని ద్వారా టెస్లా కంపెనీకి బస బార్లనున తయారు చేయనున్నామని చెప్పారు. ఇందులో సుమారు వేయి మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించబోతోందని అలాగే టెలి కమ్యూనికేషన్ రంగానికి చెందిన మైటెక్ కంపెనీని వంద కోట్లతో ఇక్కడ ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలియజేశారు. వీటికి సంబంధించి సున్నింగ్ కంపెనీ గ్రూప్ సీఈవో యాంగ్ జాంగ్వు బిజినెస్ డైరెక్టర్ మార్క్ కంపెనీ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మార్క్ కంపెనీ



ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాము గుంజర్ల తదితరులు మంత్రి అమర్నాధ్‌తో చర్చలు జరిపారు. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వ అన్ని విధాల సహకరిస్తుందని మంత్రి అమర్నాధ్ వీరికి హామీ ఇచ్చారు.

## బాస్మతీయేతర తెల్ల బియ్యం ఎగుమతులపై నిషేధం

### దేశంలో ధరలు అదపునకు ఆంక్షలు ఉపకరిస్తాయని అంచనా - ఆంధ్రలో కొన్నేళ్లుగా పెరుగుతున్న ఆహారధ్యాన్యాల దిగుబడులు : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త



ఈ ఏడాది దేశంలో ఆలస్యంగా కురిసిన భారీ వర్షాల వల్ల పంట నష్టం సంభవించిన నేపథ్యంలో బియ్యం ఎగుమతులుపై భారత ప్రభుత్వం గురువారం నిషేధం విదించడం తగిన నిర్ణయమేనని దీనిని స్వాగతిస్తున్నానని రాజ్యసభ సభ్యులు వైకాపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా శనిఆరం ఈ అంశానికి సంబంధించి రాసిన వ్యాసంలో పలు విషయాలు వెల్లడించారు. ఇండియాలో ప్రజలకు వరి బియ్యం ప్రధాన ఆహారధాన్యం కావడంతో దాని ధరలు అడ్డగోలుగా పెరగకుండా నిరోధించడానికి ఈ నిర్ణయం ఉపకరిస్తుందని అన్నారు. ఇటీవల వాలన వల్ల బియ్యం రిటెయిల్ ధరలు ఒక్కనెలలో 3శాతం పెరిగాయని ప్రపంచంలో అతిపెద్ద బియ్యం ఎగుమతిదారు అయిన భారతదేశం తాజా చర్యతో అంతర్జాతీయ ఆహార ధాన్యాల మార్కెట్లో ధరలు మరింత పెరుగాయనే భయాందోళనలు వ్యక్త మవుతున్నాయని అన్నారు. బాస్మతీయేతర తెల్ల బియ్యంఎగుమతులపై ఈ నిషేధం వర్తిస్తుందని అన్నారు. ప్రపంచ బియ్యం ఎగుమతుల్లో భారత్ వాటా 40శాతం కన్నా ఎక్కువ ఉందని వివిధ కారణల వల్ల గత 12నెలల్లో దేశంలో బియ్యం రిటెయిల్ ధరలు 11.5శాతం **మిగతా 11లో**

## విశాఖలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ రంగ సంస్థల సమావేశం





విశాఖపట్నం, జూలై 22 ప్రభాతవార్త

సదరన్ రీజనల్ పవర్ కమిటీ (ఎస్ఆర్‌పిసి) 47వ సమావేశాన్ని రెండు రోజుల పాటు విశాఖలోని రాడిసన్ బ్లూ హోటల్‌లో నిర్వహించారు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దక్షిణాది రాష్ట్రాలలో పెద్దఎత్తున విద్యుత్ రంగ అభివృద్ధి కోసం 47వ ఎస్ఆర్‌సిపీతో సమావేశంతో పాటు 45వ టెక్నికల్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాలను 21, 22 తేదీల్లో ఏపీ వపర్ యుటిలిటీస్ (ఏపీ ట్రాన్స్‌కో అండ్ ఏపి డిస్కమ్‌లు) అతిథ్యంలో ఎస్ఆర్‌సిపి నిర్వహించింది. ప్రస్తుతం ఈ ప్రాంతీయ కమిటీకి అధ్యక్షత వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ నుంచి రాష్ట్ర ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఏపీ ట్రాన్స్‌కో సిఎండి కమిటీ ప్రస్తుత చైర్మన్ కె.విజయానంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్ఆర్‌సిపి మెంబర్ సెక్రటరీ అసిత్ సింగ్, ఎస్ఆర్ఎల్డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌పి కుమార్, ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్ కె వీ ఎన్ చక్రధర్‌బాబు, ఏపీ విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండిలు పృద్వితేజ్ ఇమ్మడి కెసంతోషరావు, జద్య జనార్ధన రెడ్డి ఎస్ఆర్‌సీపీ ఉన్నతాధికారులు దక్షిణాది నుంచి ఏపీ తెలంగాణ, తమిళనాడు కేరళ, కర్ణాటక పుదుచ్చేరికి చెందిన విద్యుత్ రంగ సంస్థలు పీజీసీఐఎల్ సిటియుఐఎల్ సంస్థలతో పాటు ఎన్టీపీసీ, ఎన్ఐసిఐఎల్, ఎన్‌పిసిఐఎల్ హెచ్ ఎన్ సిపిఎల్, జిఈఈఎన్ కో, ఎస్ఈఐఎల్ మొదలైన జరరేటింగ్ కంపెనీలు కూడా సమావేశంలో పాల్గొన్నాయి. దక్షిణాధి ప్రాంత విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో స్థిరమైన గ్రేడ్ అనుసంధానానికి తక్కువ ఖర్చుతో సులభతరంగా **మిగతా 11లో**






## సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించండి

### చెరువులో గంబూసియా చేపలు వదిలిన నగర మేయర్


11లో

## విత్తనాలకు హిమాలయ మినరల్ వాటర్ పోసినా అవి మొలకెత్తవు

### : ఎంపి విజయసాయిరెడ్డి



జగదాంబ, జూలై 22, ప్రభాతవార్త

కుళ్ళిన విత్తనాలను విష బీజాలుగా చల్లి, అవి మొలకెత్తి లాభదాయక పంటను ఇస్తాయని ఆశపడుతోంది టిడిపి. హిమాలయా మినరల్ వాటర్ పోసినా అవి మట్టిని చీల్చుకుని మొలకెత్తవు. విత్తనమే విషపూరితమైతే పంట గురించి ఆశించడం అత్యాశే కదా అని విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

## ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలి

### అందుకోసం కష్టపడండి .. పాఠశాలల్లో అణువణువు పరిశీలన

### ప్రతి ఉపాధ్యాయుడు ఒక ప్రవీణ్ కావాలి- అమలాపురంలో టీచర్ సస్పెండ్... మరో టీచర్‌కు అభినందనలు- ప్రవీణ్‌కు సుడిగాలి పర్యటన - పరుగులు పెట్టిన అధికారులు


11లో

## మాడ్యూల్ ట్రైనింగ్ నిమిత్తం విశాఖకు 22 మంది ఐపీఎస్‌లు


11లో

## మధురవాడలో ఘోర రోడ్డు ప్రమాదం

### రోడ్డుదాటుతున్న యువతిని ఢీకొట్టిన లారీ

### ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకున్న యువతి


11లో

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు కాంగ్రెస్ పార్టీ పూర్తి వ్యతిరేకం

జగదాంబ, జూలై 22, ప్రభాతవార్త

లాభాల్లో ఉన్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయాలన్న ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం ఉందని, దీన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని, దీనిలోభాగంగానే ప్రజా ఉద్యమం, పాదయాత్ర కార్యక్రమాలను చేపట్టినట్టు కాంగ్రెస్ నాయకుడు గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్ నుంచి నిర్వహించిన పాదయాత్రలో ఆయన పాల్గొని విలేకరులతో మాట్లాడుతూ ఎందరో ప్రాణత్యాగాలు చేసిన స్టీల్‌ప్లాంట్‌కు ఇందిరాగాంధీ స్టీల్‌ప్లాంట్‌కు **మిగతా 11లో**

# ఉన్నతపాఠశాలకు మరమ్మత్తులు చేయండి

## టిడిపి డిమాండ్



నక్కపల్లి, జూలై 22 ప్రభాతవార్త

మండలంలోని పెదబోదిగల్లం ఉన్నతపాఠశాల శిదిలావస్థకు చేరడంతో టిడిపి మండలశాఖ ఆపాఠశాలను పరిశీలించారు. మండలశాఖఅధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలోటిడిపినాయకులు పాఠశాలను పరిశీలించి శిదిలావస్థకు చేరడంతో ఆవేదన వ్యక్తంచేసారు. వెంకటేష్ మాజీఎంపిటిసి గొనగాలరామకృష్ణ, ఈగలగూడుపు, బిలక్ష్మణరావు, బిఈశ్వరరావుగొర్లశ్రీను, అల్లురమణ, వియ్యపుచంటిలు కలిసి పరిశీలించడానికి వచ్చిన వారికి వివరించారు. ఈపాఠశాల చాలా అద్వాన్నంగా ఉందని ఎప్పుడు పెచ్చులు రాలిపోతాయో ఎటువంటిప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితిలో ఉందని ఆవేదన వ్యక్తంచేసారు. శిదిలావస్థకు చేరిన ఈపాఠశాల భవనానికి నాడు నేడు పనులద్వారా ఎమ్మెల్యే గొల్లబాబూరావునిదులు మంజూరుచేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం నక్కపల్లివచ్చిన ఆర్‌జెడి జ్యోతికుమార్ డిఈఓలకు వెంకటేష్ పాఠశాల పరిస్థితిని వివరించారు. స్పందించిన ఆమె నాడు నేడు నిదులతో తక్షణమే పాఠశాల భవనం మరమ్మత్తులు చేపడతామనిహామీఇచ్చారు. వారిని కలిసిన వారిలో అల్లాడసన్యాశిరావు, తాతారావు, అల్లాడసన్యాశిరావు, తాతారావు, కొప్పిశెట్టివీరబాబు, రమణ తదితరులు ఉన్నారు.

# సిఐ అప్పన్నను కలిసిన టిడిపి నాయకులు



నక్కపల్లి, జూలై 22 ప్రభాతవార్త

నక్కపల్లి సర్కిల్‌కు నూతనంగా సిఐగా బాధ్యతలు చేపట్టిన జిఅప్పన్నను టిడిపి మండలశాఖఅధ్యక్షులు కొప్పిశెట్టివెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసారు. సిఐగా నక్కపల్లికి రావడంసంతోషంగా ఉందని వెంకటేష్ అన్నారు. ఆయనను కలిసిన వారిలో టిడిపి నాయకులుకక్కిరాలసురేష్, అడ్డూరిలవరాజు, మీసాలబాబులు, నున్న కాశీవిశ్వనాద్, అల్లాడసన్యాశిరావుతాతారావు, కొప్పిశెట్టివీరబాబు, సాధిరెడ్డిరమణ తదితరులు ఉన్నారు.

# సీరంను అభినందించిన మంత్రి గుడివాడ



నక్కపల్లి, జూలై 22 ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో వైకాపా పార్టీలో కష్టపడి పనిచేస్తున్నందుకు వైకాపాసీనియర్ నాయకులు శీరంనరసింహమూర్తినిరాష్ట్ర పరిశ్రమల శాఖామాత్యులు గుడివాడ అమర్‌నాద్ అభినందించారు. అనకాపల్లిలో జరిగిన పార్టీజిల్లా సమావేశంలో మండలాల వారీగా పార్టీనాయకులను రీజినల్ కోఆర్డినేటర్‌ను వైవిసుబ్బారెడ్డిసమక్షంలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఆధ్వర్యంలో మంత్రి అభినందించారు. మరింతగా పార్టీకోసం కష్టపడాలని సూచించారు.

# ఈ బోర్లనుంచి వచ్చే మంచినీరే మాకు తాగునీరు

## రత్నయ్యపేట గ్రామస్తులు



పాయకరావుపేట, జూలై 22 ప్రభాతవార్త

గ్రామంలో మంచినీరు తాము త్రాగేందుకు అవకాశం ఇవ్వాలని మండలంలోరత్నయ్యపేట గ్రామస్తులు డిమాండ్‌చేసే పరిస్థితి ఏర్పడింది. వివరాలలోనికివెళితే పాయకరావుపేట మండలంలోని శివారు రత్నయ్యపేట గామంలోఒకేప్రాంతంలోమంచినీరు పడుతుంది. ఊర్లో ఎక్కడచూసినా మంచినీరు పడకపోవడంతో గ్రామస్తులంతాత్రాగునీటి ఇబ్బందులు పడుతున్న సమయంలో గ్రామంలో ఒకప్రాంతంలో మంచినీరు పడుతుందని తెలిసి గ్రామస్థులంతా ఏకమై తమసొంతడబ్బులతో మంచినీరు పడుతున్న స్థలాన్ని కొనుగోలు చేసి ఆస్థలంలో బోర్లుకొట్టి త్రాగునీటికిఉపయోగించుకుంటున్నారు. గ్రామంలో మొత్తం 50కుటుంబాలు ఉండగా 12బోర్లుకొట్టుకుని వీరంతా ఆబోర్లద్వారా వచ్చే మంచినీటిని త్రాగి జీవనంసాగిస్తున్నారు. అయితే ఈస్థలం స్కూలు నిమిత్తం గ్రామస్థులే ప్రభుత్వానికి ఇచ్చినట్లు తెలిసింది. కాగా ఇప్పుడు స్కూలు నిర్మాణానికి అడ్డంగా ఉందని చెప్పి కొంతమంది బోర్లు తొలగించమని అధికారులకు పిర్యాదు చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. తాము కొనుగోలు చేసిన స్థలం ప్రభుత్వానికి అప్పగించి అందులో 20ఏళ్ళక్రితం ఒకప్రక్కన బోరు కొట్టుకుంటే అవి తీసెయ్యమని కొంతమంది అనడం సమంజసం కాదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ నిర్మాణానికి ఈబోర్లు ఎటువంటి అడ్డంలేవని గ్రామస్థులు పేర్కొన్నారు. అంతకీ గ్రామంలో బోర్లు తీయాలి అనుకుంటే ప్రభుత్వం రత్నయ్యపేటగ్రామస్తులకు మంచినీరు సరఫరా చేసి బోర్లుతొలగించుకోవచ్చుని గ్రామస్థులు పేర్కొన్నారు. మంచినీరు లేకుండా ఎలా బ్రతకాలంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సంక్షేమం అభివృద్ధికోసం పుట్టిన ఏకైకప్రభుత్వం

## వైసిపి-ఎమ్మెల్యే గొల్లబాబూరావు



పాయకరావుపేట, జూలై 22ప్రభాతవార్త

సంక్షేమం అభివృద్ధి రెండుకళ్ళుగా బావించి విజయవంతంగా నడుపుతున్న దేశంలోనేఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. శనివారం ఈదటం గ్రామంలో గడపగడపకు మనప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల మాట్లాడుతూ ఇంటింటికీ తిరిగి ప్రభుత్వసంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలనుప్రజలకు వివరించారు. 2024 ఎన్నికల్లో వైసిపిని గెలిపించి మరిన్ని సంక్షేమ అభివృద్ధికార్యక్రమాలను జగనేచేసే విధంగా ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# రూ.28 కోట్ల విలువైన కాఫీ పిక్కలు కొనుగోలు

## ఈప్రభుత్వంలో జీసీసీ అభివృద్ధి పథం

## జీసీసీ ఛైర్మన్ శోభస్వాతిరాణి



రాజవొమ్మంగి, జూలై 22, ప్రభాతవార్త

ఈఏడాది జీసీసీ ద్వారా రూ.28 కోట్లు విలువైన వెయ్యి టన్నుల కాఫీ పిక్కలను రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని జీసీసీ ఛైర్మన్ శోభస్వాతిరాణి అన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో 516 ఈ జాతీయ రహదారి ప్రక్కనే నిర్మించనున్న జీసీసీ పెట్రోల్ బంక్ స్థలాన్ని ఆమె పరిశీలించారు. మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్పీటీసీ వడుగుల జ్యోతిలు ఛైర్మన్ స్వాతిరాణి, సొసైటీ డైరెక్టర్ తెల్లం చిన్నారావులను శాలువాలు కప్పి సత్కరించారు. ఈప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గిరిజనుల అభివృద్ధికి విశేషకృషి చేస్తున్నారని, మంత్రి, ఛైర్మన్ ఇలా గిరిజనులకు ప్రత్యేక గుర్తింపును ఇచ్చారన్నారు. మండల లెవెల్ సివిల్ సప్లయిస్ స్టాక్ గోడౌన్‌కు భవనం, రాజవొమ్మంగిలో గ్యాస్ గోడౌన్‌ను ఏర్పాటు చేయించాలని కోరారు. అనంతరం రాజవొమ్మంగిలో జీసీసీ సూపర్‌బజారును పరిశీలించారు. జీసీసీ ఉత్పత్తుల బోర్డు ఏర్పాటు, జీసీసీవస్తువులను కెమికల్ వినియోగించకుండా ఆహారాన్ని కల్పించాలని సేల్స్‌మెన్ మాతయ్యమ్మకు సూచించారు. ఈసందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈప్రభుత్వంలో 500 మంది జీసీసీ ఉద్యోగులకు హెల్త్‌కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. 200 మందికి కారుణ్యనియామకాలు ద్వారా భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. కాఫీ పిక్కలు కిలో రూ.180లు ఉండగా ప్రస్తుతం కిలో రూ.285లు వంతున కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కాంట్రాక్ట్ సేల్స్‌మెన్ల జీతాలు కూడా రూ.12వేలు నుండి రూ.23 వేలకు పెరుగుదల జరిగిందన్నారు. కాఫీ పిక్కల పౌడర్ చేయడానికి బెంగుళూరు పంపించడం జరిగేదన్నారు. ఇప్పుడు కొయ్యూరు మండలం డౌనూరులో పౌడర్ యూనిట్ ప్రారంభించడానికి రూ.5కోట్లు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంజూరు చేసారన్నారు. విశాఖ బీమిలి సమీపంలో కోల్డ్ స్టోరేజ్ గోడౌన్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బుట్టాయగూడెంలో పెట్రోల్ బంక్, కారం పౌడర్ తయారీ యూనిట్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. మారేడుమిల్లి నుండి 10 వేల కొండచీపుర్లును మార్కెట్‌కు జీసీసీ ద్వారా తరలించామన్నారు. జీసీసీ రూ.500 కోట్ల టర్నోవర్ జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జీసీసీ డైరెక్టర్ తెల్లం చిన్నారావు, జీసీసీ డియం. పార్వతీశ్వరరావు, మేనేజర్ విజయలక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్పీటీసీ వడుగుల జ్యోతి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా శామ్యేశ్వరరావు, శింగిరెడ్డి రవి, వీరమల్లు చిన్న, జీసీసీ ఉద్యోగులు ఆర్.శ్రీనివాసరావు, గౌరమ్మ, కలికోట బుచ్చిరాజు, మాతయ్యమ్మ, వీరభద్రరావు, జెడ్డంగి ఎస్ఐ సత్తిబాబు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో ప్రీ ప్రైమరీ ఓరియన్ టేషన్ ప్రోగ్రాం

గాజువాక, జూలై 22, ప్రభాతవార్త



వైశ్యరాజ్ రవీంద్రభారతి పాఠశాలలో శనివారం ప్రీ ప్రైమరీ ఓరియన్‌టేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం అనుసరిస్తున్న ప్రీ ప్రైమరీ విద్యా విధానం కోసం తల్లిదండ్రులకు పవర్ పాయింట్ ద్వారా ప్రజంటేషన్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం వంశీరామ్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పథకాలను ఉపయోగించుకోండి



## జగనన్నను ఆశీర్వదించండి

## వైకాపా నేత వీసం

నక్కపల్లి, జూలై 22 ప్రభాతవార్త

ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జగనన్న సురక్షాకార్యక్రమంలోభాగంగా మండలంలోని నక్కపల్లి, రేబాక, ఉపమాక సచివాలయం పరిధిలో ఎండీఓ దెందుకూరు సీతారామరాజుతహసిల్దార్ అంభేద్కర్ ఈవోపిఆర్‌డి వెంకటనారాయణ. ఉపతహసిల్దార్ నీరజఆధ్వర్యంలో జగనన్న సురక్షాకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పట్టణ మున్సిఫల్ అడ్మినిస్ట్రేషన్ ప్రభుత్వశాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణమాట్లాడుతూ ప్రభుత్వం పేదప్రజల కోసం సచివాలయవ్యవస్థ ద్వారా ఇంటిగుమ్మం వద్దకే సేవలు అందిస్తున్నారని అటువంటి సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఇంతఅద్భుతంగా దేశంలో ఎవరూ ఊహించనట్లు ఉత్తమమైన పరిపాలనఅందిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను ప్రతిఒక్కరూ ఆశీర్వదించాలని పిలుపుఇచ్చారు. అనంతరం జగనన్న సురక్షాద్వారా ధరఖాస్తుచేసుకున్న ధృవపత్రాలను లబ్ధిదారులకు ఆయన చేతులమీదుగా అందచేసారు. సర్పంచ్‌లు సాధిరెడ్డిశ్రీను, కర్రిశ్రీను, వియ్యపుశ్రీను ఉపమాకసర్పంచ్, ఎంపీటీసీలు దేవుళ్ళు, కొల్లాటిపార్వతితదితరులు పాల్గొని కార్యక్రమంలో జగనన్న సురక్షాప్రాముఖ్యతను వివరించారు. కార్యదర్శుల ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో మండలపరిషత్ ఉపాధ్యక్షులువీసంనానాజీ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు కార్యాలయం చుట్టూ తిరగకుండా ఈ జగనన్న సురక్షాకార్యక్రమం ద్వారా అన్నిరకాల ధృవపత్రాలను పొందవచ్చుననితెలిపారు. ఈకార్యక్రమంలో మండలపరిషత్ ఉపాధ్యక్షులు వెలగాఈశ్వరరావు, మండలపార్టీఅధ్యక్షులు పొడగట్లపాపారావు, పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, వైకాపా విద్యార్థి విభాగపు జిల్లాకోకన్వీనర్ కొప్పిశెట్టిహరిబాబు, సీనియర్‌పార్టీనాయకులు శీరంనరసింహామూర్తి, పలువురు మండలస్థాయిఅధికారులు సచివాలయసిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాజవొమ్మంగిలో విశాఖ పాలరైతులకు పాత్రలు పంపిణీ



రాజవొమ్మంగి, జూలై 22, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగిలో 21తేదీన విశాఖ డెయిరీ ఏజెంట్ నాగులపల్లి చిన్నారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏలేశ్వరం డెయిరీ బల్క్‌మిల్క్ సెంటర్ సూపర్‌వైజర్ రవి దాణాకు ఉపయోగించే పాత్రలను పాలరైతులకు పంపిణీ చేసారు. ఈసందర్భంగా రవి మాట్లాడుతూ ఒక మంచి పాడిపశువు ఎకరం పొలంతో సమానమని అన్నారు. వెన్నశాతాన్ని బట్టి పాలు ధర ఉంటుందన్నారు. డెయిరీకి పాలను అందించే రైతుల పశువులకు ప్రతీ నెలా రెండుసార్లు పశువైద్యపరీక్షలను డెయిరీ పశువైద్యాధికారి వచ్చి సేవలను అందిస్తారన్నారు. కింద్రలో కూడా దాణా పాత్రలు పంపిణీ జరిగింది. ఈకార్యక్రమంలో నాగులపల్లి చిన్నారి, రైతులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే మంత్రి అమర్‌నాథ్ దొంగ ఓట్ల నమోదు

## దొంగనోట్లపై ఫిర్యాదు చేసినా జిల్లా కలెక్టర్ పట్టించుకోలేదు

## తీడ గ్రామంలో ఒకే డోరు నెంబర్‌పై 40 ఓట్లు నమోదు చేయడం అధికారులు వైఫల్యమే

## మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ



కశింకోట, జూలై 22, ప్రభాతవార్త

మండలంలోని తీడ గ్రామంలో బూత్ నెంబరు 1, 2లలో జరిగిన సమగ్ర ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియలోబిఎల్‌ఓలతో కలసిమాజీ ఎమ్మెల్యేపీలాగోవిందసత్యనారాయతెలుగుదేశం పార్టీఏజెంట్లుతో పాల్గొని ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. వైకాపానాయుకులతో కలిసిఅధికారులుఒక్క తీడ గ్రామంలో 248 దొంగ ఓటర్లను నమోదు చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా బూత్ నెంబరు 1లో డోరు నెంబరు 1-1లో 37 దొంగ ఓట్లు ఉన్నాయని దీనిపై బిఎల్‌ఓలు దృష్టికి తీసుకెళ్ళారు. అంతకుముందు గ్రామంలో ఇంటింటికి తిరిగిఓట్లవెరిఫికేషన్‌లో పాల్గొన్నారు. అనంతరం కశింకోట తహాశీల్దార్‌కు జి.సత్యనారాయణకు వినతి పత్రాన్నిఅందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళి, సిదిరెడ్డి శ్రీనివాసరావు, తదతరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులకు మద్దతుగా ఉక్కు నిర్వాసితుల సంఘం నాయకులు



గాజువాక, జులై22, ప్రభాతవార్త.

జింక్ గేటు దగ్గర నుండి కూర్మన్నపాలెం వరుకు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఉక్కు నిర్వాశితుల సంఘం నాయకులు మద్దతు తెలియజేశారు. ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఎంత దూరమైనా వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు గొందేశి మహేశ్వరరెడ్డి, పులి వెంకటరమణారెడ్డి, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, గొందేశి సుమన్‌రెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి, నాగిరెడ్డి, అఖిలపక్ష కార్మిక నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ బొండా జగన్



గాజువాక, జులై22, ప్రభాతవార్త.

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో నిర్వాశిత కాలనీ సాహెబ్ వీధిలో జీవీఎంసీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్‌ను వార్డు కార్పొరేటర్ బొండా జగన్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గుత్తేదారునిని కలిసి జరుగుతున్న పనుల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అండగా వార్డు అభివృద్ధి ధ్యేయంగా తాను కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మణిపూర్ మహిళలపై హింసను ఆపాలంటూ కొవ్వొత్తులతో ప్రజాసంఘాలు ర్యాలీ : మానవహారం

రాజవొమ్మంగి, జూలై 22, ప్రభాతవార్త



మణిపూర్‌లో మహిళలపై పెచ్చుమీరుతున్న అఘాయిత్యాలను హింసను ఆపేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం రాజవొమ్మంగిలో గిరిజన సంఘం, యుటిఎఫ్, సిఐటియు, చేతివృత్తులు సంఘాల కొవ్వొత్తులతో భారీ ర్యాలీని నిర్వహించి, అల్లూరి జంక్షన్ వద్ద మానవహారాన్ని చేసారు. గిరిజన సంఘ నాయకులు లోతా రామారావు మాట్లాడుతూ గత మూడు నెలలుగా మణిపూర్‌లో మైతే, కుకితెగల మధ్య మొదలైన హింసాకాండ వల్ల 150 మంది హత్య చేయబడ్డారని, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రామరాజు మాట్లాడుతూ అనేక మంది కుకి తెగకు చెందిన గిరిజనుల గృహాలను తగలబెడుతున్నారని ప్రదానమంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షాలు స్పందించకపోవడం విచారకరమని అన్నారు. నేడు మతకలహాలుగా మారి చర్చిలను తగలబెడుతూ క్రిస్టియన్ పాస్టర్లను చంపుతున్నారని ఇదంతా పక్కా ప్రణాళిక ప్రకారం బిజెపి హిందుత్వ ఎజెండా అని నినాదాలు చేసారు. తక్షణం మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని సంఘాల నేతలు అన్నారు. ఈకార్యక్రమంలో లోతా రామారావు, రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, లబ్బర్తి యంపిటిసి గొల్లపూడి పెద్ధిరాజు, దాసరి పైడిమల్లి, వెంకటలక్ష్మి, రమణి, ఆలీ, టి.శ్రీను, రామరాజు బారీ ఎత్తున వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రైల్వేల బదిలీలు సాధారణమే

## నిబంధనల మేరకు రెండేళ్ళ సరీసు పూర్తయితే బదిలీలు తప్పనిసరి -- రైల్వే అధికారులు

జ్ఞానాపురం , జూలై 22, ప్రభాతవార్త

వాల్తేరు డిఆర్‌ఎం అనూప్ సత్‌పతి బదిలీ జరగడం .. నూతన డిఆర్‌ఎంగా సౌరభ్ ప్రసాద్ కూడా బాద్యతలు స్వీకరించారు. సత్‌పతికి పోస్టింగ్ ఇంకా ఇవ్వలేదని .. దానికి రాజకీయ కారణాలు ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. రైల్వేలో ఉన్నతాదికారుల బదిలీలు జరిగినప్పుడు వారిని బదిలీ చేసిన తర్వాత కూలింగ్ పిరియడ్‌లో కొంత కాలం వుంచిన తర్వాత పోస్టింగ్ ఇవ్వడం రైల్వేలో కొనసాగుతున్నట్టు రైల్వే అదికారులు చెబుతున్నారు. అలాగే రైల్వేలో రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఐఆర్‌ఎస్, ఐఆర్‌ఎస్ఇ ఇతర స్ధాయి అదికారులను బదిలీ చేయడం రైల్వేబోర్డులో ఉన్నట్టు రైల్వే అదికారులు తెలిపారు. రైల్వేలో ఉద్యోగాలు చేస్తున్న కొంత మంది ఉద్యోగులు చేసిన తప్పిదాలపై డిఆర్‌ఎం సత్‌పతి సీరియస్‌గా స్పందించి వారిపై చార్జిమెమోలు, ఉద్యోగం నుంచి తొలగించడం వంటి కార్యక్రమాలకు ఉపక్రమించడంతోనే వారంతా డిఆర్‌ఎంపై ఆరోపణలు చేస్తున్నట్టు రైల్వే అదికారులు చెబుతున్నారు. వాల్తేరు డివిజన్‌లో అభివృద్ధి శరవేగంగా జరగడంలో కీలకపాత్ర పోషించిన డిఆర్‌ఎంపై కొంతమంది బిజెపి రాజ్యసభ సభ్యులు జీవి నర్సింహారావుకు తెలిపినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని కొంతమంది తప్పుడు ప్రచారాలు చేసి వాల్తేరు డివిజన్‌కు చెడ్డపేరు తీసుకొచ్చే చర్యలకు ఉపక్రమించడంపై రైల్వే అదికారులు మండిపడుతున్నారు. వాల్తేరు డిఆర్‌ఎంపై వచ్చిన పిర్యాదుల మేరకు బదిలీ జరిగినట్టు వస్తున్న వార్తలు నిజంకాదని అదికారులు చెబుతున్నారు. రైల్వేబోర్డు పరిదిలో 35 మంది డిఆర్‌ఎం స్ధాయి అదికారుల బదిలీ జరిగిందని అదికారులు చెబుతున్నారు. ఇందులో ఐఆర్‌ఎస్ఇ స్ధాయి అదికారులు 8 మంది, ఐఆర్‌టిఎస్ స్ధాయి అదికారులు 6గురు, ఐఆర్‌ఎస్‌ఎంఇ స్ధాయి అదికారులు 9 మంది, ఐఆర్‌ఎస్ఇఇ స్ధాయి అదికారులు ఎనిమిది మంది , అలాగే ఐఆర్‌ఎఎస్ స్ధాయి అదికారులు ముగ్గురు బదిలీల్లో ఉన్నారు. బదిలీ అయి పోస్టింగ్‌లో వచ్చినవారంతా దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వస్తున్నవారుగా అదికారులు తెలిపారు. బదిలీపై బయటకు వెళుతున్న డిఆర్‌ఎం స్ధాయి అదికారులకు ఇంకా పోస్టింగ్‌లు ఇవ్వాల్సి ఉంది. వీరిలో వాల్తేరు డివిజన్‌కు చెందిన డిఆర్‌ఎం సత్‌పతి కూడా ఉన్నారు. బదిలీపై వెళుతున్న అదికారులకు వెంటనే పోసింగ్‌లు ఇవ్వకుండా కూలింగ్ పిరియడ్‌లో ఉంచే నిబందన రైల్వేలో ఉన్నట్టు అదికారులు చెబుతున్నారు. బదిలీ జరిగిన ఉన్నతాదికారులకు దేశ వ్యాప్తంగా రైల్వే జోన్‌లలో ఉన్న ఖాళీలను అనుసరించి పోస్టింగ్‌లు ఇవ్వనున్నట్టు అదికారులు చెబుతున్నారు.

# చోద్యంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మార్పు



గొలుగొండ జూలై 22, ప్రభాతవార్త

చోద్యం గ్రామానికి విద్యుత్ సరఫరా అదించే ట్రాన్సుఫార్మర్ మరమ్మత్తుకు గురికావడంతో సర్పంచ్ అదపురెడ్డి గోపాలకృష్ణ ఆ శాఖ అధికారులకు అందించారు. సమాచారంతో తక్షణం స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు శనివారం పాత ట్రాన్సుఫార్మర్ స్ధానంతో కొత్తది అమర్చి విద్యుత్ సరఫరాను మెరుగుపర్చారు. దీంతో గ్రామంలో విద్యుత్ అంతరాయం కల్గకుండా తక్షణం చర్యలు తీసుకొని పరిష్కారం చూపిన అధికారులకు సర్పంచ్ గోపాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులను గుర్తించి పరిష్కరం చూపారన్నారు.

# సాలికమల్లవరంతో టేకు కలప స్వాధీనం



గొలుగొండ జూలై 22, ప్రభాతవార్త

అటవీ అధికారులకు అందిన సమాచారంతో సాలికమల్లవరం గ్రామంలో టేకు కలపను స్వాధీనం చేసుకున్నారు. సెక్షన్ అధ్కికారి కెవి రమణ తమ సిబ్బందితో కలిసి గ్రామంలో ఒక్క వ్యక్తి ఇంటి వద్ద అనుమతులు లేకుండా, నిల్వ ఉంచిన టేకు కలపను గుర్తించామన్నారు. నర్సీపట్నం డిఎఫ్ఓ రాజారావుకు అందిన సమాచారంతో ఆదేశాలను అనుసరించి దాడులు చేశామన్నారు. 25 టేకు దుంగలు పట్టు పడగా వాటిని డిపోకు తరలించి విలువ అంచనా వేస్తామన్నారు. సిబ్బంది పాల్గోన్నారు.

# పవన్ కళ్యాణ్‌పై సీఎం వ్యక్తిగత విమర్శలా

గొలుగొండ జూలై 22, ప్రభాతవార్త



నేతన్న హస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రివైఎస్ జగన్‌మెహనరెడ్డి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని జనసేన నర్సీపట్నం నియోజకవర్గం ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర హితవు పలికకారు. పాతకృష్ణాదేవిపేటలో జనసేన నాయకులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఒక ముఖ్యమంత్రి స్ధాయిలో ఉన్న వ్యక్తి మరో పార్టీ అధ్యక్షుడుపై వ్యక్తిగత విమర్శలు చేయడం దిగజారుడు మాటలుగా వర్ణించారు. ఇటువంటి మాటలు చేతకాని తనాన్ని , అసమర్ధతకు నిదర్శంగా చెప్పుకోచ్చారు. జనసేన అధినేత పవన్ అడిగిన సూటిప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇటా నోటికివచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు. గ్రామ వాలంటీర్లు సేకరించిన సమాచారం హైదరాబాదు నానక్ రామ్‌గూడాలోని ఎఫ్ఓఎ కంపెనీలో ఎందకు ఉంచారని, ఆ కంపెనీ ఏవరి కి సంబందించిదని ప్రశ్నకు సమాధానం చెప్పలేక ముఖ్యమంత్రి వ్యక్తిగత విమర్శలు చేయడం రాష్ట్ర చరిత్రలో లేదన్నారు. గ్రామ వాలంటీర్లు చేస్తున్న అగత్యాలను ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక పోగా ఇలా విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

# 24న మఠంభీమవరంలో 'జగనన్న సురక్ష



## సద్వినియోగపర్చుకోవాలి-సర్పంచ్ తాంగుల సువర్ణకుమారి

కొయ్యూరు, జూలై22, ప్రభాతవార్త

ఈనెల24న సోమవారం మండలంలోని అతిమారుమూల మఠంభీమవరం గ్రామసచివాలయంలో జగనన్నసురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్టు సర్పంచ్ తాంగుల సువర్ణకుమారి శనివారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పంచాయితీపరిధిలోని అన్నిగ్రామాల ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని ఆమె కోరారు. మఠంభీమవరం, యు.చీడిపాలెం పంచాయితీల వైసిపి పొలిటికల్ ఇన్‌ఛార్జి, యు.చీడిపాలెం సర్పంచ్ దడాలరమేష్ మాట్లాడుతూ-ఎంతో ఉన్నత లక్ష్యంతో సిఎంజగన్ రూపొందించిన జగనన్నసురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, తదితర ముఖ్యనాయకులు, మండలస్థాయి అధికారులు హాజరుకానున్నట్టు ఆయన వివరించారు.

# పిఏసిఎస్‌లో రైతులకు రూ.3,30,000 రుణాలు

## అందించిన ఎంపిపి బడుగురమేష్,పిఎసిఎస్‌చైర్మన్ సూరిబాబు



కొయ్యూరు, జూలై22, ప్రభాతవార్త

కొయ్యూరు ప్రాధమిక వ్యవసాయ పరపతిసంఘం (పిఎసిఎస్) ద్వారా శనివారం రూ.3,30,000ల రుణాలను ఎంపిపి బడుగురమేష్, పిఎసిఎస్‌చైర్మన్ సుమర్లసూరిబాబు చేతులమీదుగా రైతులకు అందజేసారు. గతంలో పిఎసిఎస్ ద్వారా రుణాలుపొందిన సక్రమంగా, సకాలంలో తిరిగిచెల్లించిన రైతులకు ఈ రుణాలను అందించారు. పిఎసిఎస్ ద్వారా రుణాలు పొందిన రైతులు వాటిని సద్వినియోగపర్చుకోవాలని, రుణాలను సకాలంలో చెలిస్తూ మరలా రుణాలను పొందుతూ ఒకవైపు పిఎసిఎస్‌ను బతికించడంతోపాటు మరోవైపు రైతులు వ్యవసాయంలో వృద్ధిసాధించాలని, అలాగే కొత్తగా పట్టాలుపొందిన రైతులు కూడా పిఎసిఎస్ సభ్యత్వం పొందాలని ఎంపిపి బడుగురమేష్ కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యాలయ ఇఒ కర్రిసత్యనారాయణ, ఉద్యోగులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# గ్రామవాలంటీర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



కొయ్యూరు, జూలై22, ప్రభాతవార్త

గ్రామవాలంటీర్ల పోస్టుభర్తీకై అర్హులైన అభ్యర్ధులనుండి ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు కోరుతున్నట్టు ఎంపిడిఓ లాలంసీతయ్య శనివారం ఒకప్రకటనలో కోరారు. మండలంలోని మర్రివాడ పంచాయితీలోని క్లస్టర్3, బూదరాళ్ల పంచాయితీలోని క్లస్టర్9 లకుగాను ధరఖాస్తులు స్వీకరించనున్నట్టు వివరించారు. అర్హులైన అభ్యర్ధులు ఈనెల25నుండి 27వరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని వివరించారు. 28న ధరఖాస్తులను పరిశీలించి, 31న ఎంపిడిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించి, ఆగస్టు1న ఎంపిక ధృవపత్రాలు అందించి, ఎంపికకాబడిన అభ్యర్ధులకు ఆగస్టు2న ఒకరోజు శిక్షణనిచ్చి , ఆగస్టు3న విధుల్లో జాయిన్‌చేసుకోనున్నట్టు వివరించారు. మరిన్ని వివరాలకు 9491461311 సెల్‌నెంబర్‌ను సంప్రదించాలని ఎంపిడిఓ సీతయ్య కోరారు.

# గోదారంగనాధుల కళ్యాణ మహోత్సవం



పాయకరావుపేరూరల్, జూలై 22 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ శ్రీపాండురంగస్వామి దేవాలయంలో ఈనెల 18నుండి 22వతేదీవరకూ తిరువాయిముడి దివ్యప్రభందపారాయణం విష్ణుసహస్రనామార్చన లక్ష్మీసహస్ర నామార్చనప్రవచనాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. దీంతో శనివారం శ్రీగోదాదేవి తిరునక్షత్రం పురస్కరించుకుని ఉదయం పంచామృతాభిషేకం బాలబోగం అర్చనలు గోదారంగనాధులకళ్యాణమహోత్సవం భక్తులచే జరిపించారు. పండితోత్తములు నారాయణాచార్యులు, కృష్ణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈపూజాకార్యక్రమాలలో 5వివిధ పూజాప్రక్రియలతో హారతులు ఇచ్చారు. ఈకార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి అమ్మవారి తిరునక్షత్ర మహోత్సవం



నక్కపల్లి, జూలై 22 ప్రభాతవార్త

అనకాపల్లిజిల్లా నక్కపల్లి మండలం ఉపమాకగ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయంవ్యక్తంగా వేంచేసిఉన్న శ్రీకల్కివెంకటేశ్వరస్వామివారి ఆలయంలో గోదాదేవి వార్షికతిరనక్షత్రం మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా శనివారంతెల్లవారు జామున కొండపైగల వెంకటేశ్వరస్వామి వారి మూలవిరాట్‌కు అర్చకులు సంకర్షణపల్లి రాజగోపాలాచార్యులు ప్రత్యేక అభిషేకం నివేదనలో తీర్ధగోష్టి నిర్వహించినతరువాత భక్తులందరికీ సౌకర్యం కల్పించారు. కొండదిగువునగల ;ప్రధానఅర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు అర్చకులు పూసపాటి వెంకటశేషాచార్యులు నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు భాగవతం గోపాలాచార్యులు ఆధ్వర్యంలో నిత్యకార్యక్రమాలునిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిది వద్ద ఆలయఅర్చకులుముందుగా విశ్వక్షేణపూజ పుణ్యాహవాచనం నిర్వహించి గోదాదేవి అమ్మవారి మూలవిరాట్‌కు ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారికినూతనవస్త్ర అలంకరణలు పూర్తిచేసి నాలారా దివ్యప్రభందం సేవాకాలం నిర్వహించారు. అనంతరం కుంకుమార్చన విశేషప్రసాద నివేదనలు తీర్ధగోష్టి భక్తులందరికీ ప్రసాదవినియోగం నిర్వహించారు. అనంతరం భక్తుల ఆర్ధికసహకారంతో ఆలయంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదానంలో భాగంగా సుమారు వెయ్యిమందికి ఉచిత అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గురవయ్య, మహేష్, హెటిరోప్రతినిది సీతారామాచార్యులు, నున్న సుభాష్ పలుగ్రామాలకు చెందిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 33వ వార్డు అల్లిపురం, కుమ్మరవీధిలో సామూహిక సీమంతాల కార్యక్రమం

### దక్షిణ నియోజకవర్గం వైఎస్సార్సీపీ నాయకులు సీతంరాజు సుధాకర్

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త



విశాఖ దక్షిణ నియోజకవర్గం 33వ వార్డు అల్లిపురం, కుమ్మరవీధి సచివాలయం అంగన్వాడి కేంద్రం నందు దక్షిణ నియోజకవర్గం వైఎస్సార్సీపీ నాయకులు సీతంరాజు సుధాకర్ సహకారంతో 33వ వార్డు వైఎస్సార్సీపీ నాయకులు పచ్చిరవల్లి రాము ఆధ్వర్యంలో సామూహిక సీమంతాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా 115 మంది గర్భిణులకు పసుపు కుంకుమతో పాటు గాజులు చీర స్వీట్స్ పండ్లు హార్లిక్స్ పాకెట్స్ తదితర వస్తువులనందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు పి వి ఎస్ రెడ్డి, పోలవరపు దుర్గ ప్రసాద్, బద్దేటి పోలారావు ఆర్ రామలింగేశ్వరరెడ్డి, కె పైడి రాజు, రెడ్డి చంద్రశేకర్ పి శిరీష కుమారి పి.లావణ్య నానాజీ, అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు, వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇటీవల స్వర్గస్థులైన జీఎస్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త



రాష్ట్ర వైసీపీ అదనపు కార్యదర్శి గుడిమెట్ల రవిరెడ్డి తండ్రి జీఎస్ రెడ్డి చిత్రపటానికి సాగర్ నగర్లో నివాసంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొని నివాళులు అర్పించారు. జి ఎస్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## దేశంలో నిరుద్యోగాన్ని రూపుమాపడమే కేంద్రప్రభుత్వ లక్ష్యం

### కేంద్రమంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్

జగదాంబ, జూలై 22,ప్రభాతవార్త

దేశంలోని నిరుద్యోగాన్ని రూపుమాపడమే కేంద్రప్రభుత్వ లక్ష్యమని కేంద్రమంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్అన్నారు. విశాఖలోని పోర్టు కళావాణి స్టేడియంలో నిర్వహించిన 7వ రోజ్గార్ మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత ఢిలీలలోని ప్రదాని మోదీ శనివారం ప్రారంభోపన్యాసంచేసి,మేళాను ఆన్లైన్లో ప్రారంభించగా విశాఖలో కస్టమ్స్ సహా పలు విభాగాల ఉన్నతాధికారుల సమక్షంలో కేంద్రమంత్రి మాట్లాడారు. శనివారం నాటికి 70 వేల మందికి ఎస్బిఐ, పోస్టల్, రైల్వే,ఎల్ఐసి, యుబిఐ, ఎఫ్సిఐ, కస్టమ్స తదితర విభాగాల్లో ఉద్యోగాలుకల్పిస్తూ ధృవీకరణ పత్రాలు అందచేసారు. విశాఖలో 35 మంది వరకుకేంద్రమంత్రి సర్టిఫికేట్లు అందచేసారు. 10 లక్షల మందికి ఉద్యోగాలిప్పించడమే ధ్యేయమన్నారు.



విశాఖపట్నంలో సిరిపురం సర్కిల్ దరి ఉన్న చిల్డ్రన్స్ ఏరీనా థియేటర్ లో జరిగిన రాష్ట్రగిరిజన ఉత్సవాల లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మన్యంపులి డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర సరదాగా గిరిజనులతో కలసి గిరిజనులు సాంప్రదాయ సంగీత వాయిద్యాలు మ్రోగించారు. విశాఖపట్నం, ప్రభాతవార్త

## ఈస్ట్ కోస్ట్ రైల్వే యూజర్స్ కన్సల్టెటివ్ సభ్యునిగా ఎంపీ జీవీఎల్ నరసింహారావు

### విశాఖ రైల్వే స్టేషన్ ఆకస్మిక తనిఖీ

### నలుమూలలు పరిశీలించిన జివిఎల్

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త



ఈస్ట్ కోస్ట రైల్వే యూజర్స్ కన్సల్టెంట్ సభ్యునిగా ఎన్నికైన తర్వాత జీవీఎల్ తన మార్కు పనితీరును మరొకసారి చూపించారు. పార్లమెంటు సమావేశాలను హాజరై విశాఖలో అడుగుపెట్టిన వెంటనే శనివారం జీవీఎల్ విశాఖ రైల్వే స్టేషన్లో ప్రయాణీకులకు ఉన్నటువంటి వివిధ సౌకర్యాలను అక్కడ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఆకస్మిక తనిఖీకి విచ్చేశారు. చివరి నిమిషంలో ఈ విషయం తెలుసుకున్న రైల్వే అధికారులు జీవీఎల్ కు ఘన స్వాగతం పలికారు. రైల్వే సీనియర్ డిసీఎం ఇతర ముఖ్య అధికారులతో విశాఖ రైల్వే స్టేషన్ లో ప్రతి మూలను జీవీఎల్ కలియతిరిగి పరిశీలించి ఈసందర్భంగా జీవీఎల్ పలువురు ప్రయాణీకులతో స్వయంగా మాట్లాడి అక్కడ సమస్యలపై ఆరా తీయడమే గాక అక్కడ దీర్ఘకాలంగా ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి ఏమి చేయాలనే విషయమై అక్కడే అధికారులతో చర్చించారు. అంతేకాకుండా రైల్వే స్టేషన్లో సీసీ కెమెరాలల పనితీరును వైసీపీ పనితీరును స్వయంగా పరిశీలించి అవి సంతృప్తి గా పని చేయకపోవడంతో అధికారులను వెంటనే పరిస్థితులు మెరుగుపరచాలని ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్ లో తాగునీటి కుళాయిల వద్ద శుభ్రత లేకపోవటాన్ని తప్పు పట్టిన జీవీఎల్ అధికారులను ఈ విషయంలో వెంటనే తగిన చర్యలు తీసుకుకోవాలని ఆదేశించారు. సాధారణ ప్రయాణీకుల కోసం ఉన్న వెయిటింగ్ హాల్డ్ లను సందర్శించి అక్కడ ప్రయాణీకులతో సదుపాయాల గురించి మాట్లాడి స్వయంగా స్నానాల గదులను టాయిలెట్లను పరిశీలించారు. ప్రత్యేకించి మహిళల కోసం కేటాయించిన వెయిటింగ్ హాళ్ల వద్ద మహిళలను అలాగే అనేక ప్లాటా ఫ్రర్స్మ లో వేచి ఉన్నటువంటి వృద్ధ మహిళలను కలిసి సదుపాయాల గురించి వాకబు చేశారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన స్మార్ట్ సేషన్ గా గుర్తించబడిన విశాఖపట్నం రైల్వే స్టేషన్ శుభ్రతను భద్రతను ఇంకా మెరుగుపరచాలని అధికారులను కోరారు. ఈపర్యటనలో జీవీఎల్ రైల్వే అధికారులను ఆ సాంతం పరుగులు పెట్టించారు.ఆకస్మికంగా జీవీఎల్ చేసిన తనిఖీలో అనేకమంది ప్రయాణీకులు తమ సమస్యలు వివరించడమే కాకుండా ఇటువంటి తనిఖీలు చేపట్టినందుకు తమ స్యలను విన్నందుకు జీవీఎల్ ను అభినందించారు. జీవీఎల్ తో పాటు అనేక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు స్థానికులు, ఈ తనిఖీల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ రెండు వారాల్లో మళ్లీ పర్యటనకు రానున్నానని ఈలోపు ఈ సమస్యలను పరిష్కరించమని రైల్వే అధికారులు కోరడం జరిగింది. స్థానిక వైసీపీ టిడిపి ప్రజా ప్రతనిధులు ఇటువంటి ఆకస్మిక తనిఖీలు గతంలోనే చేపట్టి ఉంటే విశాక పరిస్దితి ఎంతో మెరుగ్గా ఉండేదని పలువురు వ్యాఖ్యానించారు.

## ఏయూ ని సందర్శించిన సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త



ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్ పి పట్నాయక్ శనివారం సాయంత్రం సందర్శించారు. ఈసందర్భంగా ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్తో సమావేశమయ్యారు. విశ్వవిద్యాలయంలో చేపట్టి అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆర్పి పట్నాయక్ కు రిజిస్ట్రార్ స్వయంగా వివరించారు. సినిమా రంగానికి అవసరమైన సంగీత నిపుణులను అందించే విధంగా ఏయూలో నిర్వహిస్తున్న సౌండ్ ఇంజనీరింగ్ కోర్సులను డిజిటల్ స్టూడియో ఏర్పాటు తదితర అంశాలను రిజిస్ట్రార్ విపులంగా తెలియ జేశారు. ఏయూ ప్రగతి పట్ల ఆర్ పి పట్నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిసిడి ఈకార్యక్రమంలో సమ న్వయకర్త ఆచార్య ఎన్ ఏ డి పాల్ వైజాగ్ ఫిలిం సొసైటీ కార్యదర్శి నరవ రపకాష్రావు తదితరులు పాల్గొన్నారు.


# రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్వర్క్ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

పెందుర్తి, గాజువాక, సబ్బవరం, అనకాపల్లి రూరల్, దేవరాపల్లి, కోటపాడు, బుచ్చియ్యపేట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్పోర్టు సైజ్ ఫోటోలతో 26-07-2023 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ : 8500297996


## మంగళపాలెం గ్రామంలో నూతన సచివాలయ ప్రారంభం

### ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త



శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం మంగళపాలెం గ్రామంలో నూతన గ్రామ సచివాలయం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రారంభించారు. సచివాలయ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆఫీస్ రూమ్ ప్రారంభించిన ఎలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు , వైయస్సా ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి రొ ంగలి జగన్నాధం స్టాఫ్ రూమ్ ప్రారంభించారుఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు , మీటింగ్ హాల్ ప్రారంభించిన ఎస్ కోట నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయకుమార్ అనంతరం



జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో అర్హులైన వారందరికీ 11రకాలైన క్యాస్ట్ రెసిడెన్స ఇన్కమ్ బర్త్ డెట్ మ్యారేజి ముటేషన్ ఫ్యామిలి మెంబర్స్ ఆధార్ మొబైల్ ఫోన్ నెంబర్ లింక్ సిసిఆర్సీ పంట సాగు హక్కు నూతన రైస్ కార్డులు హౌస్ హోల్డ్ ఫ్యామిలి మెంబర్స్ స్ప్లిట్ మొత్తం 11రకాల ధ్రువీకరణ పత్రాలను అర్హులైన వారికి ఈ సర్టిఫికేట్స్ అందజేయడమైనది ఇంకా ఎవరైనా అప్లయ్ చేసుకోవాలని అనుకుంటే మీ వలంటీర్ సచివాలయం సిబ్బందిని సంప్రదించి ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి.. ప్రజలు సంతోషంగా సుఖ సంతోషాలతో ఉండాలి

### సుబాస్ చంద్రబోష్ దంపతులచే అతిరుద్ర మహాయజ్ఞం

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త



రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ప్రజలు సంతోషంగా సుఖ సంతోషాలతో వెలగాలని మంచి వర్షాలు కురవాలని రైతులు సంతోషంగా జీవించాలని కోరుతూ ఘట్టమనేని సుబాష్ చంద్రబాస్ సావిత్ర దంపతులచే చతుర్వేద సహిత పంచాయతన పూర్వక అతిరుద్ర మహాయజ్ఞన్ని ఆనందపురం మండలం దిబ్బడిపాలెం నీళ్ళకుండీల జంక్షన్ వద్ద గల ఘట్టమనేని రిసార్ట్స్లో నిర్వహించారు. ఈసందర్భంగా ఘట్టమనేని సుబాస్ చంద్రబోస్ మాట్లాడుతూ ఈనెల 19నుంచి 29వరకు దుగ్గిరాల లక్ష్మీ గణపతి శర్మ పర్యవేక్షణ లో వేద పండితులు సమక్షంలో అతిరుద్ర మహాయజ్ఞం శతచండీహోమం జరుపుతున్నామన్నారు. 11రోజుల పాటు సాగే ఈ మహాక్రతువులకు పెద్ద ఎత్తున సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. ఋగ్ యజుర్ సామ, అధర్వణవేదాలు సనాతన ధర్మానికి మూలకందాలుగా ఉన్నాయని వీటిలోని కృష్ణ యజుర్వేదంలో రుద్రధ్యాయం చమకంఉన్నాయన్నారు. పరమ శివనారాధనలో రుద్రం అన్నది అత్యంత ప్రధానమైంది ఎంతో పవిత్రమైంది పదకొండు సార్లు నమకం లఘురుద్రాల జపం ఒక మహారుద్రంగా పిలుస్తారని తెలిపారు. ఇలాంటి పదకొండు మహారుద్రాల జపం అతిరుద్రమవుతుంది. అంటే ఇందులో మొత్తం 14,641నమ్మకాలు, 1331చమకాల పారాయణ లేదా జపం జరుగుతుందని వివరించారు. ఇందులో భాగంగా 11హోమకుండాల్లో 121మంది ఋత్విక్కులతో 1331 రుద్రహోమాలు జరుగుతాయి దీనికి పదకొండు రోజుల సమయం పడుతుంది. ఇదంతా వేదోక్తంగా జరుగుతుందన్నారు. పురాణ ఇతిమాసాల్లో అతిరుద్రానికి విశేష మహత్యం ఉంటుందని చెప్పారు.

## 24వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కెకె రాజు

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వ వార్డు నక్కవానిపాలెం లో 8లక్షల రూపాయల వ్యయంతో ఇందిరాగాంధీ పార్కు అభివృద్ధి కోసం , 30లక్షల రూపాయల వ్యయంతో నక్కవానిపాలెం ప్రాంతంలో యుజిడి డ్రైనేజీ మరమ్మతులు మంచి నీటి పైప్ లైన్ మరమ్మత్తు కోసం 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో నక్కవానిపాలెం ఇందిరాగాంధీ పార్కు వద్ద శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో ఏఈ శ్రీరామ్మూర్తి, జెసిఎస్ మండల కన్వీనర్ మురళిక్రిష్ణ రెడ్డి, 24వ వార్డు గ్రామ పెద్దలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్మాల్ క్యాప్ డిస్కవరీ ఫండ్ను విడుదల చేసిన టాటా ఏఐఏ లైఫ్

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

భారతదేశం లోని ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఏఐఏ) తమ మొట్టమొదటి స్మాల్ కా్యప్ ఫండ్ టాటా ఏఐఏ స్మాల్ క్యాప్ డిస్కవరీ ఫండ్ ను విడుదల చేసింది. కొత్త ఫండ్ పాలసీదారులకు సా ్మల్ కా ్యప్ మార్కెట్ క్యాపిటలైజేషన్ స్టాక్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలికంగా మూలధన వృద్ధి పొందే అవకాశాన్ని అందిస్తుంది కొత్త ఫండ్ ఆఫరింగ్ జూలై 10నుంచి జూలై 24 2023 వరకు యూనిట్ కు రూ. 10వద్ద అందుబాటులో ఉంటుంది. స్మాల్ క్యాప్ డిస్కవరీ ఫండ్ విడుదల గురించి టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఛీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్ హర్షద్ పాటిల్ మాట్లాడుతూ అమృత్కాల్ సమయంలో ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధీకరించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇది చిన్న వ్యాపారులకు ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందిదీనతో పాటు గా వినియోగ డిమాండ్ లో వృద్ధి డిస్పోసల్ ఆదాయం పెరగడం తయారీకి మద్దతు వంటివి తయారీకి మద్దతు వంటివి పలు చిన్న కంపెనీలు తమ రంగాలలో ఆధిపత్యం చెలాయించడానికి తోడ్పాడుతున్నాయి. తమ పెట్టుబడులపై ఆదాయాన్ని పెంచుకోవాడానికి గొప్ప అవకాశాన్ని అందిస్తుందిఅ ని అన్నారు.

## గీతంలో జాతీయ మేధోహక్కుల ఉత్సవం

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త



ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం టెక్నాలజీ ఎనేబిలింగ్ సెంటర్ (జి–టెక్) ఆధ్వర్యంలో పూణేలోని సిఎస్ఐఆర్ నేషనల్ కెమికల్ లేబరేటరీ సహకారంతో జాతీయ మేధోహక్కుల ఉత్సవాన్ని శనివారం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ కళాశాలలు పరిశ్రమల నుంచి 700మంది ఈ ఉత్సవానికి హాజరయ్యారు. సిఎస్ఐఆర్ నేషనల్ కెమికల్ లేబరేటరీ మేధో హక్కుల విభాగం అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నితిన్ తివారి ముఖ్య అతిధిగా హాజరై దిశనిర్దేశం చేశారు. విద్యాలయాలలోని ప్రయోగశాలలో జరిగే అధ్యయనాలు వాటి ఫలితతాలు పారిశ్రామిక ఉత్పత్తులుగా మారాలన్నారు. పరిశోధన ఫలితాలను విధిగా మేధో హక్కుల క్రింద నమోదు చేసుకోవాలని సూచించారు. గీతం రీసెర్చి విభాగం డైరెక్టర్ డాక్టర రాజా పప్పు మాట్లాడుతూ గీతం లోని జిటెక్ విభాగం ద్వారా పరిశ్రమలకు విద్యాలయాలకు మధ్య సంబంధాలను నెలకొల్పే ప్రయత్నం చేస్తున్నామన్నారు. జి టిక్ కోఆర్డినేటర్ సోమ్ భట్ కార్యక్రమం ప్రాధాన్యత తెలియజేశారు.

## వన మహోత్సవ సందర్భంగా శ్రీప్రకాష్లో తులసి మొక్కల పంపిణీ

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ పచ్చదనమే ప్రగతి అంటూ శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలు వన మహోత్సవ సందర్భంగా ఈకో వారియర్ ప్లానిటేషన్ డ్రైవ్ పేరిట పాఠశాల విద్యార్థులకు 2500ఔషధ మూలికలకు రాణి అగు తులసి మొక్కలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఈకార్యక్రమానికి డాక్టర ఎం రామలింగస్వామి సుమిత్ బట్టాచార్జి ( ద హిందు) సీనియర్ ఆర్థోపెడిక్ డాక్టర్ జి వెంకటసూర్యరాము అసోసియేట్ ప్రొఫెసర్ జి వి వి శర్మ పాల్గొని పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ వృక్షోరక్షతి రక్షిత అనే మాటకు గల అర్థాన్ని విద్యార్థులకు విపులంగా చక్కని పద్యాలతో వివరించారు. ఒక చెట్టు 20మందికి ప్రాణవాయువుని ఇస్తుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి భావితరాలకు చక్కని పర్యావరణాన్ని అందించాలని కోరారు. ఈసందర్భంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి భావితరాలకు చక్కని పర్యావరణాన్ని అందించాలని కోరారు. ఈసందర్భంగా ప్రతి విద్యార్థికి ఒక తులసి మొక్కను ఇచ్చి వాటిని నాటి పెంచి పర్యావరణానిన రక్షించే బాధ్యత మన పైనే ఉందని ఈకార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ విద్యార్థులకు తెలియజేశారు.

## వంగలపూడి అనితకు తెలుగు మహిళల సంఘీభావం

జగదాంబ, జూలై 22,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అద్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద చేపట్టిన 'మహిళల ఆత్మగౌరవ దీక్ష' కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత, పలువురు మహిళా నాయకులు,కార్యకర్తలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## 47వ వార్డు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కెకె రాజు

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డు సచివాలయాల పరిధి అంబేద్కర్ ఎస్టేట్ సురేష్ రామ్ నగర, బాపూజీ నగర్ పెద్ద కొత్తూరు అరుంధతి నగర్, పెద్ద కొత్తూరు అరుంధతి నగర్ చంద్రగిరి నగర్ ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిధులు ద్వారా నలభై లక్షల రూపాయల వ్యయంతో సీపీ రోడ్లు డ్రైన్లు మెట్లు పలు అభివృద్ధి పనులకు సంబందించిన శంకుస్థాపన కార్యక్రమం పెద్దకొత్తూరు బాబుజగజ్జీవనరావు విగ్రహం వద్ద రంజీఎస్టేట్ స్కూల్ ఎదురుగా స్టాండింగ్ కమిటీ మెంబర్ 47వార్డు కార్పొరేటర్ కంటి పాము కామేశ్వరిరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరి కాయ కొట్టి శంకుస్దాపన చేశారు. ముందుగా బాబు జగజ్జీవనరావు విగ్రహానికి పులామాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో డిఈ భరణి, ఏఈ అర్చన, 47వ వార్డు వసంతల అప్పారావు, ముక్క రమణ, యం వి రమణ, సురేష్, నరసింగ్ భోగి రమేష్, అనిల్ , చందురెడ్డి, సాయి , జయకుమార్ పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే మంత్రి గుడివాడ అమర్నాథ్ దొంగ ఓట్ల నమోదు

### దొంగ ఓట్లపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడంలేదు : మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్

అనకాపల్లి, జూలై 22,ప్రభాతవార్త

కశింకోట మండలం తీడ గ్రామంలో బూత్ నంబర్1,2లలో జరిగిన సమగ్ర ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియలోని బిఎల్ఒలతో కలిసి మాజీశాసనసభ్యుడు పీలా గోవిందసత్యనారాయణ టిడిపి బూత్ ఏజెంట్లతోపాల్గొని వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. వైసిపి నాయకులతొ కలిసి అధికారులు ఒక్క తీడ గ్రామంలో 248 దొంగోట్లను నమోదు చేసారని ఆరోపించారు. ఈ సందర్భంగా బూత్నెంబర్1లో డోర్ నెంబర్ 1-1లో 37 దొంగ ఓట్లుఉన్నాయని దీనిపై బిఎల్ఓ దృష్టికి తీసుకువెళ్ళారు. అంతకుముందు గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓట్ల వెరిఫికేషన్లో పాల్గొన్నారు. అనంతరం కశింకోట తహసీల్థార్ కు వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో కశింకోట మండల టిడిపి నాయకులు కాలయ మురళీ, మాజీ వైస్ఎంపిపి చిరికి సన్యాసినాయుడు,సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, మేడిశెట్టి సన్యాసినాయుడు, దుర్గాప్రసాద్, ఎర్రినాయుడు,కచ్చాళ్ళ సత్తిబాబు, రెడ్డి సూరిబాబు, ద్వారపు రెడ్డి సత్తిబాబు,కరణం గోవిందా, మళ్ళ సూర్యారావు, కార్యకర్తలు, టిడిపి బూత్ ఏజెంట్లు ,అభిమానులు పాల్గొన్నారు.

## డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

జగదాంబ, జూలై 22,ప్రభాతవార్త



వాల్తేరు రైల్వే కొత్త డిఆర్ఎంగా సౌరభ్ ప్రసాద్ శుక్రవారం విశాఖలో భాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన అనూప్సత్పతిని బదిలీ చేసినా ఇప్పటి వరకు ఎక్కడా బాధ్యతలప్పగించలేని విషయం తెల్సిందే. ఇదిలా ఉంటే 1991 ఐఆర్ఎస్ బ్యాచ్కు చెందిన సౌరభ్ మెకానికల్ ఇంజనీరింగ్ చదివారు, కేంద్రరైల్వేలో రైళ్ళ రాకపోకలపై ఆయనకు మంచి అనుభవం ఉంది. వివిధ ప్రాజెక్టులను దిగ్విజయంగా పూర్తిచేసారు. వెస్ట్రన్రైల్వే,వైస్ట్ సెంట్రల్రైల్వే,కొంకణ్ రైల్వేలోని పలు విభాగాల్లో పనిచేసారు. ఇప్పటి వరకు ఆయన సెంట్రలో రైల్వేలోని ఛీఫ్ రోలింగ్ అధికారిగా పనిచేసి తూ.కో రైల్వేలోని వాల్తేరు డిఆర్ఎంగా వచ్చారు. ముంబాయిలో వందేభారత్ రైలు రూపకల్పనలో ఆయనభాగస్వామ్యం ఉంది. రైల్వేవ్యవస్థలో ఆయనకుపూర్తి అనుభవం ఉంది. అంతేకాకుండా ఆయనవిదేశాల్లోనూ చదువుకున్నారు.పలు అంశాలపై పరిశోధించినందుకు ఆయనకు బంగారుపతకం కూడా సాధించారు. రైల్వేలో ఆయనకు జాతీయస్థాయి అవార్డు లభించిందని సీనియర్ డిసిఎం ఎకె త్రిపాఠీ తెలిపారు.

## బీచ్ ఒడ్డుకు కొట్టుకొచ్చిన గుర్తుతెలియని మృతదేహం

ఆరిలోవ, జూలై 22, ప్రభాతవార్త



జోడుగుళ్ళుపాలెం బీచ్లో గుర్తు తెలియని మృతదేహం లభ్యమయింది.ఆరిలోవ ఎస్ఐ చిన్నమ్మ నాయుడు తెలిపిన వివరాలు మేరకు సుమారు 40 సంవత్సరాలు వయస్సుగల ఓ వ్యక్తి జోడుగుళ్ళపాలెం బీచ్ వొడ్డుపడి ఉండడంతో స్థానికులు గుర్తించి ఆరిలోవ పోలీసులకు పిర్యాధి చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసి పోస్టుమార్టంనిమిత్తం కె.జి.హెచ్ ఆసుపత్రి తరలించారు. ఈ మృతదేహాన్ని ఎవరైనా గుర్తిపెట్టినట్లేయితేఆరిలోవ పోలీసులకు సంప్రదించాలని సీ.ఐ. సోమశేఖర్ కోరారు.


**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా**

ROSAR బ్రాంచ్, విశాఖపట్నం-530003 (ఆం.ప్ర)

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.**

బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో ROSAR బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి ఆవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

**ఋణగ్రహీతల వివరములు :1. మెస్సర్స్ పద్మనాథన్ కన్స్ట్రక్షన్ కంపెనీ ప్రై.లి., ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్స్ : లేట్ గంటా పద్మనాభం, అతని చట్టరీత్యా వారసులు : శ్రీ గంటా వెంకట శివ, శ్రీమతి గంటా పూజ & శ్రీమతి డి. మల్లేశ్వరి, రిజిష్టర్డు ఆఫీస్ :** స్వామి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, బిస్టుపూర్, జంషెడ్పూర్ - 831001. **బిజినెస్ ఆఫీస్ :** డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **2. శ్రీ గంటా మహేశ్వర్ (మెస్సర్స్ పద్మనాథన్ కన్స్ట్రక్షన్ కంపెనీ ప్రై.లి., యొక్క డైరెక్టర్) రిజిష్టర్డు ఆఫీస్ :** స్వామి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, బిస్టుపూర్, జంషెడ్పూర్ - 831001. **బిజినెస్ ఆఫీస్ :** డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **3. శ్రీ గంటా లక్ష్మణ్ (మెస్సర్స్ పద్మనాథన్ కన్స్ట్రక్షన్ కంపెనీ ప్రై.లి., యొక్క డైరెక్టర్) రిజిష్టర్డు ఆఫీస్ :** స్వామి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, బిస్టుపూర్, జంషెడ్పూర్ - 831001. **బిజినెస్ ఆఫీస్ :** డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **4. శ్రీమతి గంటా మల్లేశ్వరి (మెస్సర్స్ పద్మనాథన్ కన్స్ట్రక్షన్ కంపెనీ ప్రై.లి., యొక్క డైరెక్టర్),** భర్త : లేటు జి. పద్మనాభం, డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **బిజినెస్ ఆఫీస్ :** డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **5. శ్రీ గంటా మహేశ్వర్, రిజిష్టర్డు ఆఫీస్ :** స్వామి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, బిస్టుపూర్, జంషెడ్పూర్ - 831001. **బిజినెస్ ఆఫీస్ :** డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **6. శ్రీ గంటా లక్ష్మణ్, రిజిష్టర్డు ఆఫీస్ :** స్వామి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, బిస్టుపూర్, జంషెడ్పూర్ - 831001. **బిజినెస్ ఆఫీస్ :** డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **7. శ్రీ గంటా వెంకట శివ,** తండ్రి : లేటు జి. పద్మనాభం, డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **రిజిష్టర్డు ఆఫీస్ :** స్వామి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, బిస్టుపూర్, జంషెడ్పూర్ - 831001. **8. శ్రీమతి గంటా పూజ,** తండ్రి : లేటు జి. పద్మనాభం, డోర్ నెం.50-52-4/1, ఎన్.ఇ. లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **రిజిష్టర్డు ఆఫీస్ :** స్వామి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, బిస్టుపూర్, జంషెడ్పూర్ - 831001.

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు |
| --- | --- | --- | --- |
| 28-03-2023 | 15-06-2023 | 17-06-2023 | తేది:27-06-2023 |

**చెల్లించవలసిన మొత్తం: రూ.1,71,75,221/-** (అక్షరాల ఒక కోటి డెబ్బై ఒక్క లక్షల డెబ్బై ఐదు వేల రెండు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) + **తేది.22-12-2021** నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా.

**స్థిరాస్తి వివరములు:**

**ఆస్తి నెం.1:** విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి సబ్-డిస్ట్రిక్ట్, కొత్తూరు గ్రామ పంచాయితీ, తుమ్మపాల హామ్లెట్, కొత్తూరు గ్రామం, సర్వే నెం.673/4,5,6, ప్లాట్ నెం.9లోని 273.1/3 చ॥గ॥ల విస్తీర్ణంలో ఆర్సిసి భవనంతో గల స్థలం యావత్తు ఆస్తి శ్రీ గంటా పద్మనాభం (మరణించిన హామీదారు) మరియు శ్రీమతి గంటా మల్లేశ్వరి గార్లకు చెందినది. **ఆస్తి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.8, **దక్షిణం :** 20 అ॥ల వెడల్పు దారి/రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.10, **ఉత్తరం:** ప్లాట్ నెం.4.

**ఆస్తి నెం.2:** విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి సబ్-డిస్ట్రిక్ట్, కొత్తూరు గ్రామ పంచాయితీ, తుమ్మపాల హామ్లెట్, కొత్తూరు గ్రామం, సర్వే నెం.673/4,5,6, ప్లాట్ నెం.10లోని 273.33 చ॥గ॥లు లేదా 228.555 చ॥మీ॥ల విస్తీర్ణంలో అసెస్మెంట్ నెం.792, డోర్ నెం.6-233/1తో ఉన్న ఆర్సిసి భవనం గల స్థలం యావత్తు ఆస్తి శ్రీ గంటా పద్మనాభం (మరణించిన హామీదారు) గారికి చెందినది. **ఆస్తి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.9, **దక్షిణం :** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర:** కంభంపాటి కనకదుర్గాదేవి గారి ప్లాట్ నెం.11, **ఉత్తరం:** ప్లాట్ నెం.3.

తేది : 21-07-2023
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా



## చింతలూరులో హౌసింగ్ డే

మాడుగుల, జూలై 22, ప్రభాతవార్త

మాడుగుల మండలం చింతలూరు గ్రామంలో శనివారం హౌసింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ మీనా కుమారి హౌసింగ్ చేయి ఎల్.సత్యనారాయణ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ లేఔట్‌లో 20 గృహాలు మంజూరు కాగా నేటికీ కూడా నిర్మాణాలు ప్రారంభించలేదు. ఊరికి దూరంగా లే అవుట్ ఉందన్న ఉద్దేశంతో నిర్మాణాలు ప్రారంభించలేదని తెలుస్తుంది. దీంతో శనివారం అధికారులు లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలని అవగాహన కల్పించారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా : విప్ ధర్మశ్రీ

చోడవరం, జూలై 22, ప్రభాతవార్త



ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటానని చోడవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్‌శ్రీ కరణం ధర్మశ్రీ భరోసా శనివారం రావికమతం తిరుమల ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ధర్మశ్రీ మాట్లాడుతూ త్వరలో 2024 సంవత్సరంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి బూత్ స్థాయిలో నిర్వహించే ఓటర్ల నమోదు ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు మరింత బాధ్యతగా పనిచేయాలని కేడర్‌కు సూచించారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో క్షేత్రస్థాయిలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మరింతగా కృషి చేయాలని కోరారు. మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని మొత్తం 22 సచివాలయాలు పరిధిలో 56 రోజులు పాటు కార్యక్రమం నిర్వహించకున్నామని రెండు మూడు గ్రామాల మినహా అన్ని గ్రామాల్లోనూ సచివాలయానికి రెండు రోజుల్లో చొప్పున పర్యటించడం జరిగిందని కొత్తకోట వంటి మూడు పెద్ద సచివాలయాల్లో కాస్త ఎక్కువ రోజులు పర్యటించామని అన్ని సమస్యలు పరిష్కరించామని కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకున్నామని ఇదే ఉత్సాహంతో రానున్న రోజుల్లో కూడా పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. మండల వైఎస్సార్సీపి అధ్యక్షులు మహాలక్ష్మి నాయుడు ధర్మశ్రీని శాలువాతో సత్కరించారు. ఎంపీపీ పైలరాజు మండల కన్వీనర్ జగ్గారావు, పూర్వ జడ్పిటిసి వాసు గోవిందరావు, డిసిఎంఎస్ డైరెక్టర్ సత్యదేవ్ వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25న రేబాకలో మినీ జాబ్ మేళా

మాడుగుల, జూలై 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా అనకాపల్లి జిల్లా రేబాక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 25న సుస్వదీప్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ వారి సహకారంతో మినీ జాబ్ మేళా నిర్వహిస్తునట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి టి.చాముండేశ్వరరావు శనివారం ఇక్కడ తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, డిగ్రీ వరకు చదువుకొని 18 నుండి 40సం.లలోపు యువకులు పాల్గొనవచ్చన్నారు. వివరాలకు 7036363272నీ సంప్రదించాలన్నారు.

## గోదావరి వరద దోబూచులాట

### గుట్టలపై గుడిసెలు -టార్బాలిన్ కవర్లు లేక తిప్పలు



వి.ఆర్.పురం, జూలై 22, ప్రభాతవార్త

గోదావరినది వరదలు దోబూచులాడుతున్నాయి. గడిచిన మూడు రోజులుగా, గోదావరి తగ్గినట్లే, తగ్గటం మళ్ళీ పెరగటం చేస్తుంది. పోలవరం ప్రాజక్ట్ బ్యాక్ వాటర్ సంగతి తెలిసిన ముంపు మండలాల ప్రజలు, వాన వచ్చినా, గోదారికి కొద్దో గొప్పో వరదొచ్చినా వణికి పోతున్నారు. గత అనుభవాల దృష్ట్యా ఆగష్టు మాసం గడిచే వరకు గోదారిని నమ్మేదేలే అంటు ఫిక్స్ అయిపోయారు. గుట్టలు, ఎత్తైన ప్రదేశాల్లో తాత్కాలిక గుడిసెలు వేసుకుంటున్నారు. గుడిసెలు వేసుకోవటానికి అటవి ప్రాంతమైనందున గుడిసెల నిర్మాణం కోసం కావల్సిన కర్రల సేకరణ పెద్ద కష్టం కానప్పటికి, గుడిసెలపై కప్పే వరద బాధితులకు పెద్ద సమశ్య అవుతుంది. వరదలు వచ్చి మూడు రోజులు కావస్తున్న, ప్రభుత్వం వరద బాధితులకు ఇంత వరకు టార్బలిన్ కవర్లు అందివ్వలేదు.

### వరద బాధితులకు తక్షణమే టార్బలిన్ కవర్లను అందివ్వాలి : ఎంపిటిసి ప్రతీఫ్ కుమార్

గోదావరి వరదలతో గుట్టలపై గుడిసెలు వేసుకున్న వరద బాదితులకు ప్రభుత్వం తక్షణమే టార్బాలిన్ కవర్లు పంపిణి చేయాలని, పెద్దమట్టపల్లి సర్పంచ్ పూనెం ప్రతీఫ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఎంపిటిసి ప్రతీఫ్ కుమార్, స్థానిక సర్పంచ్ వెట్టి లక్ష్మిలు వరద ముంపు గ్రామాలైన నూతిగూడెం, గుర్రంపేట గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వరద బాధితులు గత ఏడాది వరదలకు కూడ ప్రభుత్వం బరకాలు ఇవ్వలేదని, వర్షంలో తడుస్తూ, చిమ్మ చీకట్లలో గుట్టలపై తల దాచుకున్నామని వారికి తమ గోడు వెళ్ళబోసుకున్నారు.

## ఆశ్రమ పాఠశాలలో నైట్ వాచ్‌మెన్ రెగ్యులర్ ఏ.ఎన్.ఎంను నియమించాలి : ఎంపిపి లక్ష్మి

వి.ఆర్.పురం, జూలై 22, ప్రభాతవార్త



మండలంలోని సోములగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నైట్ వాచ్‌మెన్, రెగ్యూలర్ ఏఎన్ఎంలను నియమించాలని ఎంపిపి కారం లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎంపిపి లక్ష్మి, రామవరం సర్పంచ్ కారం బుచ్చమ్మ, సిపిఎం బృందంతో కలిసి వరదల నేపథ్యంలో ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఆశ్రమ పాఠశాలలోని బాలికలతో ఆమె మాటాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులు నైట్ వాచ్ మెన్, రెగ్యూలర్ ఏఎన్ఎం కావాలని ఎంపిపికి కోరారు. దీంతో ఆమె పై విధంగా స్పందించారు. విద్యార్థుల అందిస్తున్న మెనూ గురించి అక్కడి ఉపాధ్యాయినిలను అడిగి తెలుసుకున్నారు. వరదల సమయంలో విద్యార్థులకు రెగ్యూలర్ మెడికల్ చెకప్ లు చేయించాలని ఆమె సూచించారు. అనంతరం సోములగూడెం, చొప్పల్లి, రామవరం, రామవరం పాడు తదితర గోదారి వరద ముంపు గ్రామాల్లో పర్యటించి, ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిఐటియు మండల కార్యదర్శి సోయం చినబాబు, మండల నాయకులు పంకు సత్తిబాబు, కారం సుందరయ్య, గుటాల శ్రీనివాసరావు, సోడి మల్లయ్య, సీరపు తాతబాబు, కారం సత్తిబాబు, అను లక్ష్మయ్య, కారం సుందరామయ్య తదితరులు ఉన్నారు.

## మణిపూర్‌లో దాడులకు పాల్పడుతున్న మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి

### ప్రజా సంఘాలు డిమాండ్.. పాడేరు ఆర్టిసి కాంప్లెక్స్‌లో రాస్తారోకో

పాడేరు, జూలై 22, ప్రభాతవార్త



మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న రాచకాలను దాడులను ఖండిస్తూ ప్రజా సంఘాలుగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో రాస్తారోకో గంటసేపు నిర్వహించడం జరిగింది. గత కొంతకాలంగా మణిపూర్ రాష్ట్రంలో గిరిజనులకు ఉప్పు కోత కోస్తూ మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ అత్యాచారం చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి. మణిపూర్ రాష్ట్రంలో గిరిజనులు చంపుతూ ఇల్లులు, చర్చిలను తగలబెడుతూ గిరిజన మహిళలను నగ్నంగా రోడ్డుమీద ఊరు ఊరేగిస్తూ అత్యాచారం చేసి చంపుతున్నటువంటి మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని, ఇంత జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నోరు మెదపకపోవడం, రాష్ట్రపతి ముర్మో మాట్లాడకపోవడం చాలా దుర్మార్గమని, అదే అగ్రవర్ణాల వారికి ఈ విధమైన దాడులు జరిగితే దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు మాట్లాడేవారని గిరిజనులకు కాబట్టి అత్యాచారాలు మానభంగాలు గిరిజనులను చంపేస్తున్న కూడా ఎవరు మాట్లాడకపోవడం సిగ్గుమాలిన చర్య అని వారన్నారు. దీనికి నరేంద్ర మోడీ, ముర్మో బాధ్యత వహించాలి. దేశంలో ఇంత ఘోరాలు జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం మాట్లాడకపోవడం ఇంతకన్నా దుర్మార్గం ఇంకేం ఉండదని వారన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.ప్రభుదాస్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చిన్నారావ్, బి.నరేష్, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు వై.కుమార్ పాల్గొన్నారు.

### జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సత్వరంగా

## ధ్రువపత్రాలను మంజూరుకు మంచి అవకాశం : ఎమ్మెల్యే యువి రమణమూర్తి

యలమంచిలి, జూలై 22, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 17,18 వార్డుల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు కాలనీ సచివాలయ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల కోసం జగనన్న సురక్ష కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కార్యాలయం చుట్టూ తిరిగి అవసరం లేకుండా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారని ఈ వ్యవస్థ ద్వారా 90 శాతం మంచి మహిళలకు ఉపాధి లభించిందని అలాంటి వాలంటీర్ వ్యవస్థపై అవగాహన లేకుండా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. అనంతరం లబ్ధిదారులకు పూర్తయిన ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, తహశీల్దార్ రాణి అమ్మాజీ కమిషనర్ వీరయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, యలమంచిలి వైఎస్ఆర్సిపి పట్టణ పార్టీ అధ్యక్షులు ఎర్రయ్య దొర, మల్ల కొండబాబు, 17 వార్డు కౌన్సిలర్ రాయి భార్గవి, 18 వార్డు కౌన్సిలర్ పదాల కొవ్వ, వైసిపి నాయకులు త్రినాథ్, కొటారు కొండబాబు, బాలిక ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ శేఖర్ గోపి సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## నోటీసు కూడ జారీ చేయకుండా ఉపాధ్యాయులను ప్రభుత్వానికి సరెండర్ చేయడం అన్యాయం

### ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు

పాడేరు, జూలై 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా- పెదబయలు మండలంలోని ముంచంగిపుట్టు గ్రామంలో అరకు శాసన సభ్యులు, గడప-గడప ప్రోగ్రాంలో భాగంగా పర్యటన జరిపినప్పుడు ఆ గ్రామంలో ఉపాధ్యాయులు విధులకు హాజరు కావడం లేదని తెలిసి ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చారనీ ఐతే అధికారులు ఉపాధ్యాయులకు సంజాయిషీ నోటీసు కూడ జారీ చేయకుండా లేడికి లేచిందే పరుగు అన్నట్లుగా ఉపాధ్యాయులను ప్రభుత్వానికి సరెండర్ చేయడం అన్యాయమని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు అన్నారు. గిరిజన ప్రాంతాల్లో భౌగోళిక స్థితి, భాష, సంస్కృతి, సంప్రదాయాలు నాగరిక సమాజం కంటే భిన్నంగా ఉన్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయకుండా ఉపాధ్యాయులపై చర్యలు తగదు అందువల్ల గత ప్రభుత్వం గిరిజన విద్యాభివృద్ధికి స్థానిక గిరిజన అభ్యర్థులతో ఉపాధ్యాయుల నియామకం చేపట్టుట కొరకు జి.ఓ.నెం:3ను సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా తీసుకువచ్చింది కాని దానిని సుప్రీంకోర్టు తీర్పు ద్వారా రద్దు కావడంతో మళ్ళీ సమస్య మొదటికొచ్చింది కావున అధికారులు సమస్య పరిష్కారం కొరకు ప్రయత్నం చేయకుండా ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొంటు పోతే గిరిజన సమాజం తీవ్రంగా నష్టపోతుందని అందుకని అధికారులు సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అల్లూరి జిల్లా కమిటీ కోరింది.

## పక్కాగా ఇంటింటి సర్వే

### ఇంటింటి సర్వేకు వాలంటీర్లు వద్దు : డిఆర్ఓ అంబేద్కర్



పాడేరు,జూలై 22,ప్రభాతవార్త

ఓటరు జాబితా పరిశీలనలో ఇంటింటి సర్వే పక్కాగా జరగాలని, శతశాతం సర్వే పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేద్కర్ ఆదేశించారు. పాడేరు నియోజకవర్గం పరిధిలో గల పాడేరు మండలంలోని పి.గొందూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను శనివారం డిఆర్ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న బి.ఎల్.ఓ వెంకటలక్ష్మి నుండి సర్వే వివరాలు రాబట్టారు. సర్వే చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. బి.ఎల్.ఓ యాప్‌లో పూర్తి వివరాలను పరిశీలించాలని సూచించారు. ఫోటో, పేరు, వయసు, లింగం తదితర వివరాలు సరిపోల్చాలని ఆదేశించారు. ఇంటింటి సర్వేలో చేర్పులు, తొలగింపులు ఉంటే సంబంధిత ఫారం -6, 7లను ఆన్లైన్ చేయాలని ఆదేశించారు. ఇంటింటి సర్వేలో ఎట్టి పరిస్థితులలోనూ వాలంటీర్ల సేవలు వినియోగించరాదని, ఇది ఎన్నికల కమిషన్ సూచనలకు వ్యతిరేకమని హితబోధ చేశారు. ఎక్కడైనా వాలంటీర్ల సేవలను వినియోగిస్తున్నట్లు దృష్టికి వస్తే వారిపై నిభంధనల ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో 1008 బూత్ లెవల్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారని, ప్రతి రాజకీయ పార్టీ ఆయా పార్టీ ఏజంట్లను నియమించిందని, ఇంటింటి సర్వేలో రాజకీయ పార్టీల ఏజంట్లు కూడా భాగస్వాములవ్వాలని, సర్వేకు ఓటర్లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఉప తహశీల్దార్ అప్పారావు పాల్గొన్నారు.

## ధృవపత్రాలు మంజూరు 3,808, పంపిణీ 3,222 : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై 22, ప్రభాతవార్త

శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 3,222 ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 03 మండలాల పరిధిలోని 05 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. 3337 గృహాల నుంచి వాలంటీర్ల యాప్‌లో వివిధ సర్టిఫికెట్ల కోసం 3896 వినతులు రాగా, 4352 టోకెన్లు నమోదు చేయడం జరిగింది. 3808 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని, అందులో 3222 సర్టిఫికెట్లు పంపిణీ చేశామని, 65 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన సర్టిఫికెట్లు రానున్న రెండు, మూడు రోజుల్లో వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయటం జరుగుతుందని కలక్టర్ వివరించారు.

## కొత్తపేట హైస్కూల్ గర్ల్స్ స్కూల్‌ను సందర్శించిన విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్



యలమంచిలి, జూలై 22, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో గల కొత్తపేట హైస్కూల్‌ను బాలి కోన్నత పాఠశాలను శనివారం విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి క్లాసులోకి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులను వాదన గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులను వద్దన్న ట్యాబులను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభమై కనీసం నెల 10 రోజులవుతుంది పిల్లలు ట్యాబ్లో విద్యా బోధన సరిగ్గా లేదంటూ ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నో కోట్ల రూపా యలు వెచ్చించి విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేసిందని బైజుస్ కంపెనీతో వేల కోట్ల రూపాయలతో ఒప్పందం కుదుర్చుకుందని కనీసం పిల్లలకు ట్యాబులు ద్వారా విద్యా ప్రమాణాలు పెంపొందించాలని ఉపాధ్యాయులు ఎవరు అలా నిర్వహించడం లేదని ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వృధా అవు తున్నాయని అన్నారు మీరు డిగ్రీలు పీహెచ్డీలు చేసిన వారిని మీకు ఎంతో నైపుణ్యం ఉంటుందని కానీ మీరు ఇలా వచ్చి అలా వెళ్ళిపోవడం జరుగుతుందని ఎందుకు ట్యాబులను వినియోగించడం లేదంటూ ప్రశ్నించారు. కనీసం ఇప్పటికైనా మారి విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వాలని సూచించారు. కొత్తపేట స్కూల్లో 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులను టాబ్లెట్ పరిశీలించారు. ట్యాబుల్లో ఏ విద్యార్థి పూర్తిస్థాయిలో వినియోగించకపోవడం ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పర్యవేక్షణ ఏమీ చేయటం లేదంటూ డీఈఓ నుప్రశ్నించారు. అనంతరం ప్రతి క్లాసు రూమ్‌లోనే వెళ్లి విద్యార్థులను విద్యాబోధన గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక బాలికోన్నత పాఠశాల సందర్శించారు. ఇక్కడ కూడా అదే పరిస్థితి నెలకొండంతో అసలు ఏం జరుగుతుందంటూ విద్యాశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోని ఆర్జెడి జ్యోతి, డీఈవో వెంకటలక్ష్మమ్మ, స్థానిక తహశీల్దార్ రాణి అమ్మాజీ, ఎంఈఓలు విద్యాశాఖ అధికారులు, గర్ల్స్ స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ పాల్గొన్నారు.

## బాలిక ఉన్నత పాఠశాలను సందర్శించిన విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి

యలమంచిలి, జూలై 22, ప్రభాతవార్త



యలమంచిలి బాలిక ఉన్నత పాఠశాలను సందర్శించిన విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పాఠశాలలో విద్యార్థులకు తరగతి గదులు సరిపోవటం లేదని స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నాడు-నేడు పేజ్ వన్‌లో మంజూరైన నిధులతో పిల్లర్స్ వరకు నిర్మాణం చేశామని తర్వాత నిధులు మంజూరు కాలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లగా దీనిపై విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ వెంటనే స్పందిస్తూ అధికారులను త్వరలోనే దీనిని పూర్తి చేయాలని ఆదేశించారు.



## ఘనంగా పోలిశెట్టి వెంకటేష్ జయంతి

యలమంచిలి, జూలై 22, ప్రభాతవార్త

కీర్తిశేషులు పోలిశెట్టి వెంకటేష్ 55వ జయంతి కార్యక్రమాన్ని యలమంచిలి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత వెంకటేష్ గతంలో జాతీయస్థాయిలో 18 సార్లు స్టార్ ఆఫ్ ఇండియా సాధించిన ఘనత ఆయనకి మాత్రమే దక్కుతుందన్నారు. యలమంచిలి బాల్ బ్యాడ్మింటన్ క్రీడా మైదానంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు వీర రామకృష్ణ జోసెఫ్ ఏసుబాబు త్రిమూర్తులు ప్రసాద్ యువ క్రీడాకారులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో జరిగిన సంఘటనపై ర్యాలీ నిరసన

యలమంచిలి, జూలై 22, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మణిపూర్‌లో జరిగిన సంఘటనపై శనివారం ర్యాలీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఎం.వెంకటి మాట్లాడుతూ ఆడపిల్లలకు ఎక్కడ రక్షణ లేదంటూ ఆడపిల్లలపై ఎన్ని దాడులు ఎన్ని సంఘటనలు జరిగినా రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం ఈ రెండు ప్రభుత్వాలు కూడా నిమ్మకు నీరెత్తని విధంగా వ్యవహరిస్తున్న అంటూ మణిపూర్‌లో జరిగిన సంఘటన సుమారు రెండు వారాలై అయినప్పటికీ కూడా ముగ్గురిని మాత్రమే అదుపులోకి తీసుకోవడం చాలా దారుణమని మిగతా ఏడుగురిని అదుపులోకి తీసుకుని వాళ్ళందరికీ ఉరి శిక్ష వేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎం.బాలాజీ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి యలమంచిలి డివిజన్ నాయకులు జ్యోతి వెంకటి కవిత వరలక్ష్మి ఝాన్సీ రమ్య సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



చోడవరం, జూలై 22, ప్రభాతవార్త

ఎమ్మెల్యే ప్రభుత్వ విప్‌శ్రీ కరణం ధర్మశ్రీ కృషితో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చోడవరం మండలం జన్నవరం గ్రామంలో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలకు సొంత భవన నిర్మాణం కొరకు రూ.35 కోట్లు మంజూరు చేయడం జరిగింది. చోడవరం నుంచి తిమ్మనపాలెం వరకు రోడ్డుకి రూ.2 కోట్ల 80 లక్షలు మంజూరు చేయడం రోడ్డు పనులు మొదలు పెట్టడం కూడా జరిగింది. కావున ఏటి అవతల గ్రామాలు ఆరు గ్రామాలు నాయకులు అందరం కలిసి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో డీసీసీబీ డైరెక్టర్ మూడెడ్ల మహాలక్ష్మి శంకరరావు ఆధ్వర్యంలో ధర్మశ్రీకి ఘనంగా పూలమాలతో శాలువతో సన్మానం చేశారు. మండల ప్రెసిడెంట్ డివిఆర్ వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, కోసం సన్యాసిరావు, చందు రాంబాబు, గొర్లి శ్రీను, పోతల ప్రసాద్, సాలాపు శ్రీను, కోన చంద్రావు, గంటా కృష్ణ, సచివాలయం కన్వీనర్ మూడెడ్ల సుధీర్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ వెంటనే రాజీనామా చెయ్యాలి

### గిరిజన సంఘ మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి



చింతపల్లి, జూలై 22, ప్రభాతవార్త

అత్యధికంగా గిరిజనులు క్రిస్టియన్ మతంలో ఉన్నారనే ఆక్రోశంతో బిజెపి ప్రభుత్వం మతకోణంలో గిరిజనేతరు లను గిరిజన జాబితాలోకి తెచ్చి ఓట్లు పొందాలని బిజెపి ప్రభుత్వం ముఖ్య మంత్రి బీరెన్ సింగ్ కుట్రలు చేస్తున్నారని గిరిజన సంఘ మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి ఆరోపించారు. మణిపూర్ రాష్ట్రంలో ఆ రాష్ట్ర బిజెపి ప్రభుత్వం గిరిజనులపై సాగిస్తున్న హింసా కాండను నిరసిస్తూ మండల కేంద్రంలో గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో అధికారంలోనున్న బిజెపి ప్రభుత్వం ఆ ప్రాంత గిరిజనులపై దాడులు చేస్తూ ముగ్గురు మహిళలను వివస్త్రను చేసి నడి రోడ్డుపై ఊరేగించి అత్యాచారం చేసి రక్షించడానికి వచ్చిన వారి తమ్ముడు, తల్లి దండ్రులను చంపడం అత్యంత దారుణమన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జీవన్ కృష్ణ మాట్లాడుతూ ఇటీవల కాలంలో బిజెపి పాలిత రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లో గిరిజనుడిపై బిజెపి నాయకుడు మూత్రం పోసిన ఘటన మరువక ముందే మణిపూర్‌లో గిరిజనులపై బిజెపి ప్రభుత్వం దాడులకు తెగబడటాన్ని గమనిస్తే బిజెపి దేశంలోని ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ వర్గాలకు రక్షణ లేదన్న విషయం తేటతెల్లమౌతుందన్నారు. గిరిజనులపై జరుగుతున్న దాడులను చోద్యం చూస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ, వెనుకబడిన వర్గాలను లక్షంగా చేస్తూ హింసను ప్రేరేపిస్తుందన్నారు. మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు కె.సింహాచలం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జీవన్ కృష్ణ, కన్వీనర్ కె.రాధిక, కో-కన్వీనర్ జి.మంగ, మండల చైర్మన్ పాంగి సురేష్, మండల సెక్రెటరీ జి.రవి తదితరులు పాల్గొన్నారు.

## 25న నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

### తెదేపా టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు వెంకట్



చింతపల్లి, జూలై 22, ప్రభాతవార్త

విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా ఈనెల 25న నిర్వహించ తలపెట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు వి.వెంకట్ అన్నారు. టీఎన్ఎస్ఎఫ్ జీకే వీధి, కొయ్యూరు, జిమాడుగుల మండలాల అధ్యక్షులతో కలిసి శనివారం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థలలో ఫీజుల పెంపుదల పై చర్యలు తీసుకోవాలని, కార్పోరేట్ విద్యా సంస్థలలో ప్రభుత్వం నిర్దే శించిన ఫీజులు మాత్రమే వసూలు చేసేవిధంగా చర్యలు చేపట్టాలని అదే క్రమంలో ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని, విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ను పునఃరుద్ధరించాలని, సంక్షేమ ఆశ్రమ వసతి గృహాలకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలని, అమ్మఒడి పథకం విద్యార్థులందరికీ వర్తింపజే యాలని, వసతి గృహ విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేట్, పి.హెచ్.డి. విద్యార్థుల స్కాలర్షిప్, మెస్ ఫీజులను పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని, అద్దె భవనాల్లో నడుపుతున్న సంక్షేమ హాస్టళ్ళకు సొంత భవనాలను సమకూర్చాలని, ఎటువంటి అనుమతులు లేకుండా హొటల్ మేనేజ్మెంట్ కోర్సులను, కాలేజీలను నడుపుతూ విద్యార్థుల నుండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలలో ఖాళీగా వున్న టీచర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలనీ, ఎస్.సి., ఎస్.టి., బి.సి.,మైనార్టీ పేద విద్యార్థులు చదువుకొనే ఎయి డెడ్ విద్యాసంస్థలకు ప్రభుత్వ సాయాన్ని కొనసాగించాలని, జి.ఒ. నెం.77ను రద్దు చేసి చదువుకొనే ప్రతి విద్యార్థికి ఫీజు రీయంబర్స్ మెంట్ సౌకర్యాన్ని కల్పించాలని, మెగా డి.ఎస్.సి.ని ప్రకటించాలి. జూనియర్ లెక్చరర్స్, డిగ్రీ లెక్చరర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నియామకాలను తక్షణమే చేపట్టాలంటే 15 డిమాండ్లతో కూడిన సమస్యలపై ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జీకే వీధి, కొయ్యూరు, జిమాడుగుల మండలాల అధ్యక్షులు జి బుజ్జిబాబు, పి సన్యాసిరావు, కే నితిన్, చింతపల్లి మండల ఉపాధ్యక్షుడు కే లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## దూరవిద్య పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానం

చింతపల్లి, జూలై 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి సంబంధించి దూరవిద్య ఓపెన్ పది, ఇంటర్ పరీక్షలు రాసేందుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపినాథ్ శనివారం తెలిపారు. ఈ నెల 26 నుంచి అక్టోబరు 5 వరకు అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన పేర్కొన్నారు.

## 24న చింతపల్లి మండల కేంద్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం : సర్పంచ్ దురియా పుష్పలత



చింతపల్లి, జూలై 23, ప్రభాతవార్త

ఈనెల 24వ తేదీ సోమవారం చింతపల్లి మండల కేంద్రంలో జగనన్న కార్యక్రమాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక సర్పంచ్ దురియాపుష్పలత తెలిపారు. శనివారం ప్రభాతవార్తతో ఆమే మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి హాజరవుతున్నారని ఆమె తెలిపారు. కావున ఎంపీపీ జడ్పిటిసి. సర్పంచులు, ఎంపీటీసీలు, నాయ కులు, గృహసారథులు, కన్వీనర్లు, ఈ కార్యక్రమానికి తప్పక హాజరు కావా లని ఆమె కోరారు. మండల కేంద్రంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రజ లందరూ ఉపయోగించుకోవాలన్నారు.

## 25న రాష్ట్ర వ్యాప్తంగా కెజి నుంచి పీజీ విద్యాసంస్థలు బంద్ : ఎఐఎస్ఎఫ్ పిలుపు

చోడవరం, జూలై 22, ప్రభాతవార్త



జూలై 25న రాష్ట్రవ్యాప్తంగా కెజి నుంచి పిజి వరకు విద్యాసంస్థలు బంద్ విద్యారంగ సమస్యలు పరిష్కారానికై ఎఐఎస్ఎఫ్, టిఎన్ఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ, ఎఐఎస్ఎ, ఎఐవైఎఫ్ విద్యార్థి సంఘాలు బందుకు పిలుపునిచ్చాయి. చోడవరం జెడ్పీహెచ్ఎస్ స్కూల్ వద్ద ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 25న జరిగే బంద్‌ను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ ఎఐఎస్ఎఫ్ మైనార్టీ సంక్షేమ హాస్టల్ మౌలిక సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ పోస్టులను భర్తీ చేయాలని 3,4,5 తరగతుల విలీన ప్రక్రియ నిలుపుదల చేయాలి. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు దోపిడి అరికట్టాలి. జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం యధావిధిగా కొనసాగించి విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలి. డిగ్రీ విద్యా విధానంలో ప్రవేశ పెడుతున్న మేజర్ మైనర్ సబ్జెక్టు విధానాన్ని విరమించుకోవాలి. ప్రభుత్వ ఖాళీగా ఉన్న బోధన బోధ నేతర పోస్టులు భర్తీ చేయాలి జీవో నెం.77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ బంద్‌కి విద్యార్థులు పాఠశాల కళాశాల యజమాన్యాలు సహకరించి విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సతీష్, మండల నాయకులు శివ, నాగ దుర్గ, ఈశ్వర్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్సై నాగార్జున




దేవీపట్నం, జూలై 22, ప్రభాతవార్త

దేవీపట్నం మండలం పరిధిలోని మండల రెవెన్యూ యంత్రాంగం పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నారని ఎస్సై నాగార్జున అన్నారు. గండి పోచమ్మ ఆలయం వద్దకు ఎవరూ రావద్దని ఆలయాన్ని మూసివేయడం జరిగిందని ఆలయ అధికారులు తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల వద్ద రంపచోడవరం ఎఎస్పీ జగదీష్ హడ హోళ్లి రంపచోడవరం సురేష్ బాబు దేవీపట్నం ఎస్సై నాగార్జున తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసామని మీడియాకు తెలియజేశారు.

## మణిపూర్ ఘటన దోషులను ఉరితీయాలంటూ జీకేవీధిలో నిరసన సెగలు

### ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలి -ప్రభుత్వాల వైఫల్యమే నేటి ఘోర సంఘటనకు ఉదాహరణ

గూడెంకొత్తవీధి, జూలై 22, ప్రభాతవార్త



మండలంలో మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగిన ఉదాంతంపై దోషులను కఠినంగా శిక్షించి ఉరితీయాలంటూ జీకేవీది కేంద్రంగా ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఆధ్వర్యంలో సిఐటియు, ఎస్ఎఫ్ఐ, సిపిఎం, టిడిపిలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగిన ఘటన దేశం మొత్తం దిగ్భ్రాంతికి గురి చేసిందని ఈ చర్యకు పాల్పడిన వారికి తక్షణమే ఉరిశిక్ష అమలు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ తరహా సంఘటనలు దేశంలో అనేక చోట్ల జరుగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నాయని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తీవ్ర పరిమాణాలతో చర్యలు చేపట్టి అమాయక మహిళలపై మదమెక్కి రాజకీయ పలుకుబడులతో అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారికి ఉరిశిక్షలు విధించాలంటూ మండిపడ్డారు. యావత్ భారతావని సిగ్గుపడే ఇటువంటి ఘటనలు జరగడం బాధాకరమైన అంశామని బాధితులకు అండగా ప్రభుత్వాలు నిలిచి బాధ్యులపై కఠినాతి కఠినంగా శిక్షించాలని అన్నారు. భారతదేశం తలదించుకునే ఇటువంటి సంఘటనల వల్ల దేశానికి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో చట్టాలు పటిష్టంగా అమలు చేస్తే ఇటువంటి చర్యలకు పాల్పడే అవకాశాలు తక్కువగా ఉంటాయని అందరూ సమానమనే భావాన్ని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని కులమత బేధవర్గాలతో ఇటువంటి సంఘటనలు అధికమవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు గుంటా బుజ్జిబాబు, మహిళలు యువకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి బూత్ స్థాయి అధికారులపై కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి బూత్ స్థాయి అధికారులపై కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. విశాఖ తూర్పు నియోజక వర్గంలోనే 2019 నుంచి ఇప్పటి వరకు 4వేల ఓట్లు తీసేశారు అని తెలిపారు. ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని బూత్ స్థాయి అధికారులంతా పూర్తిగా అధికారికి కూడా ఫిర్యాదు చేసినా ఎటువంటి తీసేసినట్టు ఇటీవల కలెక్టర్ చెప్పారు. ఓటర్లకు రూలు ప్రకారం నోటీసు ఇచ్చి ఓటు తీయాలి అని ఒక్కరికి కూడా నోటీసు ఇవ్వకుండా ఓట్లను డిలీట్ చేసేశారు. ఈ విషయంపై వేల మంది ఓటర్లు కలెక్టర్‌కు రాష్ట్ర ఎన్నికల అధికారులకి ఫిర్యాదు చేసిన ఏ ఒక్కరిపై చర్య లేకపోవడంతో ఈసిని ఆశ్రయించాం ఫిర్యాదుతో పాటు తొలగించిన ఓట్ల వివరాలు అందుకు అవసరమైన సాక్ష్యాలును ఈసీ ముందు ఉంచాం మొత్తం వెయ్యి పేజీలతో కూడిన ఫిర్యాదు ను ఎన్నికల కమిషన్‌కు అందించాం అని వివరించారు. తాత్కాలిక వలసలు పేరుతో ఓట్లు తొలగించడం దారునం ఒకే ఇంటిలో ఉన్న మా ఫ్యామిలీ ఓట్లను వేర్వేరు బూత్ లుగా విడగొట్టారు. నిన్నట్నుంచి జరుగుతున్న ఓట్ల సర్వే వైసీపీ నేతలు బిఎల్ఓలను బెరదిస్తున్నారు. అధికార పార్టీ ఇప్పటివరకు బిఎల్ఏ లిస్ట్ ఇవ్వలేదు. సెలవు దినాల్లో ఓటరు వెరిఫికేషన్ చెయ్యాలని కోరాం. తప్పుల తడక ఓట్ల లిస్ట్ సరిచేసి అర్హులకు ఓటు ఇవ్వాలని ఈసిని కోరుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, విశాఖ పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మీడియా కోఆర్డినేటర్ జోనల్ బైరెడ్డి పాతం రెడ్డి శివ తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ మీద పరువునష్టం కేసు వేయడానికి ఆయన మీ పరువు నష్టం వాటిల్లే వ్యాఖ్యలు ఏమి చేశారు?

7వ పేజీ తరువాయి

తలదించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రజలను వంచనలకు గురిచేసినందుకు మీ మీద ఆంధ్రప్రదేశ్ ప్రజలు వేయాలి పరువునష్టం... అధికారంలోకి వచ్చిన వెంటనే సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి ఇప్పుడు లిక్కర్ సేల్స్ పెంచి... లిక్కర్ ద్వారా వచ్చే ఆదాయంతో 25 సంవత్సరాల పాటు రీపేమెంట్ చేస్తామని బ్యాంకర్లకు చెప్పి 25 వేల కోట్లరూపాయలు అప్పుగా తెచ్చుకున్నారు.. మీ మాటలు నమ్మి దగాపడ్డ తెలుగింటి ఆడపడుచులు వేయాలి మీ మీద పరువునష్టం... 62 ఏళ్ళుగా మచ్చలేని చరిత్రకల్గిన మార్గదర్శి అంతాచట్టబద్ధమని కోర్టు తీరు ్వ ఇచ్చి మీకు మొట్టికాయలు వేసింది. మీరు రాజకీయ కక్షతో వేధింపులకు గురైన మార్గదర్శికస్టమర్లు వేయాలి మీ మీద పరువునష్టం.. శ్రమనే పెట్టుబడిగా నమ్ముకుని జీవనం సాగిస్తున్నా ఆటో రిక్షా కార్మికుల నుండి పోలీసుల నుండి భారీ ఫైన్‌లు, పెట్రోల్ డీజిల్ భారంతో వాపోతున్నా ఆటోరిక్షా కార్మికులు వేయాలి మీ మీద పరువునష్టం.... మీరు ఇసుకను వ్యాపారంగా మార్చడం వలన ఇసుక భారంతో సరైన ఉపాధి దొరక్క సుమారుగా 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారు. ఉపాధి కోల్పోయిన కార్మికులు వేయాలి మీ మీద పరువునష్టం... మన పక్క రాష్ట్రాలు ప్రాజెక్టులతో కళకళ లాడుతుంటే...గెలిచిన తొలి సంవత్సరంలోనే పోలవరం పూర్తిచేస్తామని చెప్పి, తెలుగుదేశంపార్టీ హయాంలో జరిగిన పనులకు మించి అంగుళం కూడా ముందుకు కదలల్లేదు.. మీరు రాష్ట్రానికి చేసిన ద్రోహానికి వేయాలి మీ మీద పరువునష్టం... అమ్మఒడి ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలకు రూ.15 వేలు చొప్పున జమ అవుతాయని మీరు ప్రకటించం, తర్వాత 13 వేలకు కుదించి ఇప్పుడుకొంత మంది ఖాతాలకు మాత్రమే 9 వేలు మాత్రమే జమచేసి పథకానికి తూట్లుపొడిచి మీ మాటలు నమ్మి మోసపోయిన విద్యార్థుల తల్లులు వేయాలి మీమీద పరువునష్టం...విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఒక్కమాట మాట్లాడకుండా స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల కుటుంబాల జీవితాలతో ఆడుకున్నదుకు ప్లాంట్‌ఉద్యోగులు వేయాలి మీ మీద పరువునష్టం... పార్లమెంట్‌లో వైజాగ్ రైల్వేజోన్‌కోసం పోరాడతాం...వైజాగ్ రైల్వేజోన్‌సాధిస్తామని ప్రగల్భాలు పలికి ఢిల్లీకి వెళ్ళి కేసుల భయంతో మెడలు వంచిన మీ మీద రాష్ట్రప్రజలు వేయాలి పరువునష్టం... అప్పు పుట్టక కొన్నిసార్లు ప్రభుత్వ ఉద్యోగస్తులకు కూడా ఒకటో తేదీ జీతాలు ఇవ్వలేని పరిస్థితిని రాష్ట్రాన్ని తీసుకొచ్చినందుకు వేయాలి మీమీద పరువునష్టం...అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అధోగతిపాలుచేసి ఇప్పుడేమో వ్యవస్థలను దుర్వినియోగం చేస్తు ప్రజల వ్యక్తిగత వివరాలనున వాలంటీర్ల ద్వారాసేకరించడాన్ని ప్రశ్నిస్తే పవన్‌కళ్యాన్ మీద పరువు నష్టం కేసు పెట్టడానికి మీకుసిగ్గుగా అనిపించలేదా? అని ఇవన్నీ చూస్తే ఎవరి మీద పరువునష్టం దావా వేయాలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచించుకుని సిగ్గుపడాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు.

## బాస్మతీయేతర తెల్ల బియ్యం ఎగుమతులపై నిషేధం

7వ పేజీ తరువాయి

పెరిగాయని అన్నారు. స్వదేశీ మార్కెట్లో తగినంత మెత్తంలో బాస్మతీయేతర తెల్లబియ్యం లభ్యమయ్యేలా చూసేందుకు ఎగుమతులపై నిషేధం విధించామని కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో వివరించిందని అన్నారు. దేశంలో బియ్యం లభ్యతతోపాటు ధరలు అందుపులో ఉంచడానికి వీలుగా ప్రభుత్వం గత ఏడాది 20శాతం ఎగుమతి సుంకం విధించిందని అన్నారు ఉక్రెయిన్ యుద్ధం ఎల్ నినో ప్రభావం ఉంటుందనే అంచనాలు వరి పండించే ఇతర దేశాల్లో దిగుబడులు తగ్గవచ్చనే భయాందోళనల కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని భావిస్తున్నారని అన్నారు.2022లో జరిగిన బియ్యం ఎగుమతుల్లో 74లక్షల టన్నుల వాటా ఉన్న ఉప్పుడు బియ్యం ఎగుమతుల్లో 74లక్షల టన్నుల వాటి ఉన్న పుడు బియ్యం ఎగుమతులపై ఎలాంటి నిర్ణయాలుతీసుకోవడం దేశంలో ఎప్పటి నుండో వస్తున్న ఆనవాయితీ అని విజయసాయిరెడ్డి అన్నారు.

### ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న ధాన్యం దిగుమతులు

ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగేళ్లలో వరి దిగుమతులు పెరుగుతూనే ఉన్నాయని 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థతో పాటు రైతన్నలు ప్రగతిపథంలో పయనిస్తున్నారని విజయసాయిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రభుత్వం రైతు భరోసా సహా వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రవేశపెట్టిన అనేక పథకాలు సత్ఫలితాలనిస్తున్నాయని తెలిపారు. సాగు విస్తీర్ణం కొంతమేర తగ్గినా ఆహార ధాన్యాల ఉత్పత్తి 11శాతం పెరగడం విశేషమని అన్నారు. వరి పంట విషయంలో కూడా దిగుమతులు పెరిగాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సకాలంలో వర్షపాతం నమోదు కావడం, ఆధునిక సాంకేతిక పద్ధతులు, వ్యవసాయరంగంలో ప్రభుత్వ సర్కారు ఉన్న ప్రత్యేక శ్రద్ధ వంటి అనేక అంశాలు ఏపీ రాష్ట్రంలో ఆహార ధాన్యాల దిగుబడులు నిరంతరం పెరగడానికి దోహదం చేస్తున్నాయని తెలిపారు. పొరుగు తెలుగు రాష్ట్రంలో మాదిరిగా అతి బలమైన పారిశ్రామిక పునాది లేకున్నా వ్యవసాయ రంగం ఏపీ ఆర్థిక వ్యవస్థను క్రమం తప్పకుండా ముందుకు నడిపిస్తోందని విజయసాయిరెడ్డి తెలిపారు.

## సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించండి

### చెరువులో గంబూసియా చేపలు వదిలిన నగర మేయర్

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ వ్యాప్తిని అరికట్టే వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె 8వ జోన్ 95వ వార్డు పురుషోత్తపురంలోని మహతి స్కూల్ వద్ద సీజనల్ వ్యాధులపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ ముమ్మన దేవుడు జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ డెంగ్యూ మలేరియా నివారణకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సీజనల్ వ్యాధుల నివారణకు అన్నివిధాలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. నిరంతరం మలేరియా అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటిని తనిఖీలు నిర్వహించి మలేరియా డెంగ్యూ కారణమైన దోమల వృత్తిని అరికట్టేందుకు కృషి చేస్తున్నారని ప్రతివారం సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని దోమల నియంత్రణకు మలేరియా సిబ్బంది ఫాగింగ్ స్ప్రేయింగ్ చేయాలని ఆదేశించామన్నారు. డెంగ్యూ కారణమయ్యే ఎడిస్ దోమలు మంచినీటిలోనే వృద్ధి చెందుతాయని అందుకు పరిసరాలలో కొబ్బరి బొండాలు ఖాళీ సీసాలు ఇంట్లో ఫ్రిజ్ వెనుక భాగంలో నీరు, పూల కుండీలు నీటి తొట్టెలలో నీరు నిలవ లేకుండా చూడాలని తద్వారా దోమలను అరికట్టవచ్చని అన్నారు. చెరువులు నీటి కుంటలలో దోమల ఎక్కువగా వృత్తి చెందుతాయని అందుకు పురుషోత్త పురంలో లోపల చెరువులో గంబూసియా చేపలు వదిలామని ఇవి దోమల లార్వాను తినేస్తాయని తద్వారా దోమలను అరికట్టవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి నరేష్‌కుమార్ మలేరియా అధికారి సాంబమూర్తి, ఇతర జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు కాంగ్రెస్ పార్టీ పూర్తి వ్యతిరేకం

7వ పేజీ తరువాయి

శంకుస్థాపన చేసారన్నారు. కాంగ్రెస్ నాయకులు, అపరమేధావి అయిన పి.వి.నరసింహారావు ఎంతో కృషి చేసారన్నారు. స్టీల్‌ప్లాంట్ అనుబంధ సంస్థలు ఎంతో లాభాలు సంపాదిస్తున్నాయని, స్టీల్‌ప్లాంట్ కోసం 23 వేల ఎకరాలు భూమిని ఎంతో మంది ధారాదత్తం చేసారన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని రైల్వే వీల్స్ తయారీ సంస్థఈ స్టీల్‌ప్లాంట్ పైనే ఆధారపడి ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ నాయకులు మంత్రి రాజశేఖర్,యూనియన్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చిత్ర కళాపోటీలు



చోడవరం, జూలై 22, ప్రభాతవార్త

చోడవరం చిత్రకళానిలయం అధినేత బొడ్డేడ సూర్యనారాయణ ఆధ్వర్యం 6వ జాతీయ చిత్ర కళాపోటీలు నిర్వహించనున్నారు. పెద్ద కళాకారులకు, పిల్లలకు ప్రత్యేకంగా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పోటీల వివరాలను తెలుపు బ్రోచర్‌ను చోడవరం ప్రేమ సమాజంలో విడుదల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ సమాజం రాజు ఆర్క్ ప్రసాద్ టివిరమణ కన్నయ్య శెట్టి కృష్ణ పి.తిరుపతి రావు, బొడ్డేడ సూర్యనారాయణ పాల్గొన్నారు.

## విశాఖలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ రంగ సంస్థల సమావేశం

7వ పేజీ తరువాయి

నిర్వహించాల్సిన భాద్యత ఎస్ఆర్‌పీసీ కలిగి ఉంది. దక్షిణ ప్రాంతంలోని నైరుతి రుతుపవనాలు ఆలస్యం కారణంగా అన్ని రాష్ట్రాల్లో ఈ ఏడాది మే జూన్ నెలల్లో ఒక రోజులో అత్యధిక పీక్ డిమాండ్ గరిష్ట వినియోగాన్ని నమోదు చేసినప్పటికి గరిష్ట వినియోగాన్ని నమోదు చేసినప్పటికి వినియోగదారుల నమ్మకాన్ని పెంపొందించే విధంగా విద్యుత్ సరఫరా చేసి దక్షిణ ప్రాంతీయ గ్రిడ్ సామర్థ్యాన్ని నిరూపించిన నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహణ ప్రాముఖ్యతను సంతరించుకుంది కార్యక్రమంలో ముందుగా ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీరాజ్ ఇమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనుసరిస్తున్న విద్యుత్ రంగ అభివృద్ధికి అమలు చేస్తున్న కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు ఇందులో భాగంగా నెట్‌వర్క్ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఆంధ్రప్రదేశ్‌లో అదేవిధంగా ఏపీఈపీడీసీఎల్‌లో అమలుచేస్తున్న ఉత్తమ పద్ధతులు బిల్డింగ్ విధానం విద్యుత్ బిల్లులు వసూళ్ల కోసం అమలు చేయబడిన ఆధునిక సాంకేతిక పద్ధతులను వాటి పురోగతిని ప్రతినిధులకు వివరించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలోని వ్యవసాయ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సరఫరాకు ఖర్చు చేసే మొత్తాన్ని విద్యుత్ పంపిణీ సంస్థలకు రైతుల ద్వారా బదిలీ చేయడానికి ఏర్పాటు చేసిన డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పథకం అమలు తీరును కూడా ప్రతినిధులకు వివరించారు. విద్యుత్ రంగ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ చేపట్టిన కార్యక్రమాలను ప్రతినిధులు అభినందించారు. ఈ సమావేశం దక్షిణాధి రాష్ట్రాల విద్యుత్ వ్యవస్థల నిర్వహణ వాణిజ్యపరమైన కార్యకలాపాలను పనితీరును ప్రభావితం చేసే సాధారణ సమస్యలపై దృష్టి సారించడానికి వాటి పరిష్కారం కోసం పరస్పరం సహకరించుకొనేందుకు అవసరమైన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకొనేందుకు అదేవిధంగా దక్షిణ గ్రిడ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆస్ఆర్‌పిసీ ఎస్ఆర్ఎల్డిసి సంస్థల నుంచి అవసరమైన సలహాలు పొందేందుకు వేదికగా నిలిచింది.

## వైసీపీ ప్రభుత్వం ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులపై కేవలం 452 కోట్లు ఖర్చు

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులపై కేవలం 452 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. శనివారం విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంత వైసీపీ నేతలు సిగ్గు పడాలి అని ఎద్దేవా చేశారు. జగన్మోహన్‌రెడ్డి మహేంద్ర తనయ ఏమయ్యింది అని ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఊసే లేదన్నారు. నాగావళి వంశధార ప్రాజెక్టు అనుసంధానం గురించి మర్చిపోయారు అని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్ర రైతాంగానికి ద్రోహం చేశారని తెలిపారు. పురుసోత్తమ పట్నానికి తాళాలు వేశారు. పోలవరం కాలువకు తట్ట మట్టి కూడా వెయ్యిలేదు. చంద్రబాబు ఇరిగేషన్ ప్రాజెక్టులను పరుగులెత్తిస్తే జగన్మోహన్‌రెడ్డి నాలుగేళ్ళలో పడుకోబెట్టారు. రివర్స్ టెండరింగ్ పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారు. ఇద్దరు ఏజెన్సిలు పాల్గొంటారని ఒక్కరికే కట్టబెట్టారు. చంద్రబాబు పోలవరం కోసం 14,969 కోట్ల నిధుల్ని కేంద్ర ఖజానా నుంచి రప్పించారు. అప్పట్లో రాజశేఖర్‌రెడ్డి నిర్వాహక వల్ల 4ఏళ్ళు ఆలస్యం అయ్యింది. 1000 కోట్ల జగన్ కివ్వలేదని ముందుకు వెళ్ళలేదు అన్నారు. స్పిల్ వే ని బుద్దిలేని రాంబాబు కట్టామని చెప్పడం విడ్డూరంగా ఉంది 8వేలకు కోట్లకు పైగా కేంద్రం ఇస్తే ఎంత ఖర్చుపెట్టారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ హాయాంలో 28 సార్లు పోలవరం ప్రాజెక్టు దగ్గరికి వెళ్లిన చంద్రబాబుని జగన్ హయాంలో ప్రొక్లెయిన్లు పెట్టి ఆపేశారన్నారు. వందలమంది పోలీసుల బందోబస్తు పెట్టి అడ్డుకుంటున్నారు. టీడీపీ హాయాంలో చంద్రబాబుని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి పొగిడారు. కేంద్ర జల వనరుల శాఖ మంత్రి డాంకొచ్చి వైసీపీ ప్రభుత్వానికి గడ్డి పెట్టారు. నిర్వాసితుల ఇళ్ళు కట్టలేని జగన్ సెవెన్‌స్టార్ హోటల్ కడతాడట అని తెలిపారు. పోలవరం నిర్వాసితులను డయా ఫ్రమ్ వాల్ ని ముంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఉమా, విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పళ్ళ శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గం ఇన్‌చారి . కోరాడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలి

### అందుకోసం కష్టపడండి .. పాఠశాలల్లో అణువణువు పరిశీలన

### ప్రతి ఉపాధ్యాయుడు ఒక ప్రవీణ్ కావాలి

### అమలాపురంలో టీచర్ సస్పెండ్... మరో టీచర్‌కు అభినందనలు

### ప్రవీణ్‌కు సుడిగాలి పర్యటన - పరుగులు పెట్టిన అధికారులు

నక్కపల్లి, జూలై 22, ప్రభాతవార్త

ప్రవేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలనే లక్ష్యంతో తను పని చేస్తున్నాను ఆ కోవలో రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయులు విద్యాశాఖ సిబ్బంది పని చేయాలే తప్ప తపి ఒపచుకుని తిరిగేందుకు ప్రయత్నించవద్దని, అందుకోసం అందరూ కష్టపడాలని, ప్రతి ఉపాధ్యాయుడు ఒక ప్రవీణ్ ప్రకాష్ కావాలని, ఆ విధంగా ముద్ర ఉండాలనే తపనతో ఈ తనిఖీలని రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపాల్ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. పాఠశాలను తనిఖీల్లో భాగంగా మండలంలోని శనివారం అమలాపురం రాజయ్యపేట గ్రామాల్లో ఉన్న ఉన్నత, ఎలిమెంటరీ పాఠశాలను ఆయన జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టితో కలసి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ముందుగా అమలాపురం ఎలిమెంటరీ పాఠశాలల్లోకి వెళ్లిన ఆయన విద్యాశాఖ ఇచ్చిన పుస్తకాలు అందాయా లేదా అని పరిశీలించి వారి యొక్క వర్క్ బుక్స్‌ను తనిఖీ చేసి వర్క్ బుక్స్ స్పష్టంగా ఉండడం, విద్యార్థులు క్రమం ఉండడంతో ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావును అభినందించారు. డిఇవో వెంకటలక్ష్మమ్మ, ఆర్‌జెడి జ్యోతికుమారి, ఎంఇవో నరేస్‌లను పిలిచి ఈ విధంగా ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలు పూర్తి చేయవచ్చుని, అందుకోసం అందరూ కష్టపడేటట్టు చూడాలని ఆదేశించారు. కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టిలు కలిసి చిన్నారుల బ్యాక్‌ల్లో నేరుగా పుస్తకాలు పెట్టి వారితో కొద్ది సేపు సంతోషంగా గడిపారు. అంతే మరో తరగతి గదిలో అడుగు పెట్టిన ఆయన అక్కడ ఒక విద్యార్థికి బ్యాగ్ ఇవ్వకపోవడం, కొంత మంది విద్యార్థుల వర్క్‌బుక్స్‌లో తప్పులు ఉండడం, అది చూడకుండా ఆ ఉపాధ్యాయుడు కరెక్టు చేయడంతో ఆ ఉపాధ్యాయుడిపై తీవ్ర స్థాయిలో ప్రవీణ్ మండిపడ్డారు. సక్రమంగా పరిశీలన లేకపోతే ఈ విధంగా జరుగుతుందని, ఏ ఒక్కరికి బాధ్యత లేదని, ఈ విధంగా ఉండకూడదని, నిత్యం సరిశీలన ఉండేటట్లు చూడండి అని డిఇవో ఎంఇవోలకు ఆదేశిస్తూ ఆ ఉపాధ్యాయుడు అప్పల నాయుడును ఒక నెల పాటు సస్పెండ్ చేసేటట్లు చర్యలు తీసుకోవాలని డిఇవోకు ఆదేశించారు. పాఠశాలలు జూలై మొదలు కొని జనవరిలోగా సిలబస్‌లు పూర్తి కావాలని, ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఛాలెంజ్‌గా తీసుకోవాలని, వర్క్ బుక్స్ పరిశీలన ఏ విధంగా చదువుతున్నారు. ఆ విద్యార్థి ఎక్కడ వెనుకబడుతున్నాడు అనేది గుర్తించినప్పుడే ఆ లోపాలను సరి చేసి ఉత్తమ ఫలితాలు తీసుకురాగలుగుతామన్నా విషయాన్ని గుర్తించేటట్లు చైతన్య వంతులు కావలన్నదే నా ధ్యేయమన్నారు. కష్ట పడి పని చేసేవాళ్లు చాలా మంది ఉన్నారని కాని చాలా మంది నిర్లక్ష్యంగా ఉంటున్నారని, వారిలో మార్పు ఎందుకు రావడంలేదనేదే గుర్తించి మార్పు రావాలి ఖచ్చితంగా అదే ప్రవీణ్ ప్రకాష్ తీరన్నారు. ఎపిలో నాణ్యమైన విద్య అందించేందుకు కష్ట పడుతున్నామని అన్ని వసతులు కల్పిస్తున్నామని సరి పడ్డ టీచర్లు ఉన్నారని, కాని టైము చూసుకుంటున్నారే తప్ప నాణ్యమైన విద్య అందించే విషయంలో వెనకబడుతున్నారని, ఈ పద్ధతి మారాలని, మార్చుతానని, ఇక మీదట ఒక ప్రవీణ్ ప్రకాష్‌లా డిఇవో ఎంఇవోలు తనిఖీలు ఉండాలని వారికి ఆదేశించారు. ప్రభుత్వం సంవత్సరానికి 35 వేల కోట్లు ఖర్చు చేస్తుంటే మీలో బాధ్యత లేదంటే బాధ కలుగుతుందని, కష్టపడాలనే ఆలోచన ఉంటే ఉత్తమ ఫలితాలు తీసుకొస్తామన్నారు. రాజయ్యపేట ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు బుక్స్ అందజేస్తూ వర్క్‌బుక్స్ పరిశీలించిన ఆయన హాజరు పట్టి ప్రకారం చూసి అన్ని వర్క్‌బుక్స్ సక్రమంగా ఉన్నాయా లేదా అనేది తనిఖీ చేసి సక్రమంగా లేక పోతే సంబంధిత ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని, ఆ బుక్స్ డిఇవో వెంకట లక్ష్మమ్మకు అప్పజెప్పి ఆదేశించారు. అక్కడ నుంచి జూనియర్ కళాశాలకు వచ్చిన ప్రవీణ్ ప్రకాష్ నాడు నేడు పనులను పరిశీలిచండంతో పాటు జూనియర్ కళాశాలను, తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రిన్సిపాల్ శైలజను అభినందించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కొంతసేపు సంతోషంగా గడిపారు. ఆయన వెంట ఆర్‌జెడి జ్యోతికుమారి, నర్సీపట్నం ఆర్‌డివో జయరామ్, నాడు -నేడు ఇంజనీరింగ్ అధికారుల ప్రసాదు, పుస్తక ముద్రణ రాష్ట్ర స్థాయి డైరెక్టర్ రవీంద్రరెడ్డి, ఇంటర్ బోర్డు, జిల్లా అధికారిణి, ఎండివో శ్రీనివాసరావు, తహాశీల్దార్ అంబేద్కర్, ఇవో ఆర్టీ వెంకట నారాయణ, పూర్వపు ఎంఇవో వేమగిరి, నూకరాజు, ఇవో పివిపి రాజశేఖర్, ఆర్ఇ శివ, పలువురు విద్యాశాఖ జిల్లా స్థాయి అధికారులు జెసిడివోలు ఉన్నారు.

## కౌన్‌క్లబ్ నూతన కమిటీ నియామకం

### క్లబ్‌కు పూర్వవైభవాన్ని తీసుకువస్తాం - అధ్యక్షులు బమ్మిడి సత్యనారాయణ

జ్ఞానాపురం, జూలై 22, ప్రభాతవార్త

ఎన్నో ఏళ్ళుగా మూడపడిన కౌన్స్‌క్లబ్‌ను ఎట్టకేలకు సభ్యులు తెరిచేందుకు రంగం సిద్దం చేశారు. నగరంలో ఎంతో పేరు ప్రఖ్యాతులు పొందిన కౌన్ క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలకు నిలయంగా ఉండేది. కరోనా సమయంలో మూతపడిన ఈ క్లబ్‌ను తెరిచేందుకు క్లబ్ పెద్దలుగా వ్యవహరించిన నరాల అప్పారావు, బమ్మిడి సత్యనారాయణ తదితరులు చేసిన కృషి ఎట్టకేలకు ఫలించడంతో క్లబ్ పూర్వవైభవం సంతరించేందుకు మార్గం ఏర్పడినట్టు తాజా అధ్యక్షులు బమ్మిడి సత్యనారాయణ తెలిపారు. ఇటీవల క్లబ్‌కు నిర్వహించిన నూతన కమిటీ ఎన్నికల్లో సభ్యులంతా కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మాజీ అధ్యక్షులు నరాల అప్పారావు తెలిపారు. కొత్త కమిటీలో అధ్యక్షునిగా బమ్మిడి అప్పారావు (సీతమ్మదార),ప్రదాన కార్యదర్శిగా ఉప్పుల వేళంగిణిరాజు (జ్ఞానాపురం), ట్రెజరర్‌గా ఉప్పిల రామకృష్ణ, ఉపాద్యక్షులుగా కడుపుకొట్ల లియోజిరావు (జ్ఞానాపురం), నమ్మి రాజగోపాల్ (జ్ఞానాపురం), ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా గొలగాని మోహన్‌క్రిష్ణ (జ్ఞానాపురం), సంయుక్త కార్యదర్శులుగా కర్రి ప్రసాద్ (చినవాల్తేరు), ప్రకృతి వి కిషోర్ యాదవ్ (సీతమ్మదార), గౌరవ పెద్దలుగా అక్రమాని రామనాయుడు (సంగివలస), ఈగల మదుసూదన వంశీ యాదవ్ (సింహాచలం), బమ్మిడి రాజు (జ్ఞానాపురం), వియ్యపు చిన్నారావు (పితాని దిబ్బ)లు నియమితులయ్యారు. వీరు 2023-24 కాలపరిమితికి రెండేళ్ళపాటు పదవిలో యాదవ జాతికి సేవలు అందించనున్నట్టు నూతన అధ్యక్షులు బమ్మిడి సత్యనారాయణ తెలిపారు.

## మాడ్యూల్ ట్రైనింగ్ నిమిత్తం విశాఖకు 22 మంది ఐపీఎస్‌లు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

మాడ్యూల్ ట్రైనింగ్‌లో భాగంగా శనివారం విశాఖ నగరానికి 22 మంది ఐపీఎస్‌లు వచ్చారు. ఈ సందర్భంగా పలు అంశాలపై నగర కాన్ఫరెన్స్ హాల్‌లో ట్రైనింగ్ ఐ.పీ.ఎస్‌లకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర పోలీస్ కమిషనర్ డా.సి.ఎం.త్రివిక్రమ వర్మ హాజరై ట్రైనింగ్ ఐ.పీ.ఎస్‌లకు నగర ప్రాముఖ్యతను, నగరంలో ముఖ్యమైన పోలీసు విధులను, ఇతర అంశాలను వివరించి, వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో నగర పోలీసు ఉన్నతాధికారులతో పాటూ ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు, కోస్టల్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మధురవాడలో ఘోర రోడ్డు ప్రమాదం

### రోడ్డు దాటుతున్న యువతిని ఢీకొట్టిన లారీ -ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకున్న యువతి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని మధురవాడలోని ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. రోడ్డు దాటుతున్న యువతని లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో యువతి తన రెండు కాళ్ళను పోగొట్టుకుంది. వివరాల్లోకెళ్తే మధురవాడ, మారికవలస, రాజీవ్ గృహకల్ప ప్రాంతానికి చెందిన షర్మిల(18) శనివారం ఉదయం మధురవాడ జంక్షన్ వద్ద జాతీయ రహదారి రోడ్డు దాటుతున్న సమయంలో ఆనందపురం నుండి నగరం వైపు వెళ్తున్న ఓ లారీ యువతిని ఢీకొట్టింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు. పిఎంపాలెం పోలిసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేశారు. ఇదిలా ఉండగా ప్రమాదంలో గాయపడిన యువతి రెండు కాళ్లు నుజ్జు నుజ్జు అయిపోవడంతో వైద్యులు ఆమె కాళ్ళను తొలగించారు.

## దువ్వాడలో దారుణం

### ముళ్ల పొదల్లో చిన్నారి మృత దేహం -ప్రియుడి కోసం బిడ్డ అడ్డును తొలగించుకున్న కాసాయి తల్లి..? -స్థానికులను కలచివేసిన ఘటన

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ప్రియుడి కోసం కన్న బిడ్డ అడ్డును తొలగించింది ఓ కాసాయి తల్లి. ముళ్లపొదల్లో శిశువు మృతదేహాన్ని చూసి స్థానికుల గుండె తరుక్కుపోయింది. విశాఖపట్నం జిల్లా దువ్వాడలో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. యలమంచిలికి చెందిన స్వప్న సుందరి కొన్నేళ్ల కిందట సాయి అనే వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుందని స్థానికులు చెబుతున్నారు. వీరిద్దరూ విజయవాడలో కాపురం పెట్టారు. 15 నెలల కిందట వీరికి కుమార్తె గీతాశ్రీ జన్మించింది. అయితే, కొన్ని నెలలుగా భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మూడు నెలల కిందట స్వప్న సుందరి విశాఖ వచ్చేసింది. మాజీ ప్రియుడు రమణతో కలిసి వైజాగ్‌లోని మంగలపాలెం జీఎంఆర్ కాలనీలో ఓ గది అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ నెల జూలై 17 స్వప్న తన కుమార్తెను ఊపిరాడకుండా చేసి చంపేసినట్లు అనుమానిస్తున్నారు. కుక్కలు శిశువు మృతదేహాన్ని పీక్కు తింటుండగా స్థానికులు గుర్తించి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నరకానికి నకళ్ళుగా మారిన జాతీయ రహదారి

### భారీ వర్షాలతో నిలిచిన రహదారి నిర్మాణం

### బురదలో కూరుకోని పోతున్న వాహనాలు



చింతూరు జూలై22 ప్రభాతవార్త

చింతూరు-భద్రాచలం మధ్య ఉన్న కేయం 166.700 నుండి 234.767 వరకు మొత్తం 63కిలోమీటర్ల రహదారి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం సుమారు రూ॥389 కోట్లు కేటాయించింది.రోడ్డు వైడనింగ్‌తో పాటు ప్రమాదాల నివారణ పేరుతో మలుపులు తగ్గించాలన్న ఉద్దేశంతో రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.వేసవిలో రహదారి నిర్మాణం పనుల సమయంలో దుమ్ముధూళి లేచిపోయి కళ్ళు మంటలతో ఇబ్బది పడ్డ వాహనదారులు ప్రస్తుతం బురదతో ఇబ్బంది పడుతున్నారు. చింతూరు మండలం సర్వేల -కొత్తూరు గ్రామాల మధ్య వంతెన వద్ద మలుపు కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతుంటాయి.అక్కడ ప్రమాదాలు నివారించాలంటె రోడ్డును ఒంపులు లేకుండా స్ట్రేట్ చేయాల్సి రావటంతో సుమారు 300 మీటర్లల మేర ఉన్న రోడ్డును తవ్వేసి రోడ్డును ప్రక్కకు మరల్చారు.అయితె వర్షాలు ఆలస్యం కావటంతో పనులను గుత్తేదారు సంస్థ వేగవతం చేసి అక్కడ మట్టితో నింపి రోలింగ్ చేసి వెట్‌మిక్స్ వేయటానికి సిద్ధం అవుతున్న సమయంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు దంచికొడుతున్నాయి.దాంతో పనులు సాగే పరిస్దితి లేదు.రోడ్డుపై భారీ వాహనాలు తిరిగే రోడ్డు దాంతో రోడ్డు మొత్తం బురదమయమై వాహనాలు దిగిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.పరిస్దితిని చక్క దిద్దె ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోతుంది.దాంతో భారీ వాహనాల సంగతేమోగాని కార్లు,ఆటోలు,ద్విచక్రవాహదానులు మాత్రం నరకం చూస్తున్నారు.ఇది చింతూరు-భద్రాచలం మధ్య ఉన్న జాతీయ రహదారి యన్.హెచ్ 30 పై తాజా పరిస్దితి.



## ప్రకృతి అందాలకు సిరి..... విశాఖ కైలాస గిరి

విశాఖపట్నం, ప్రభాతవార్త

మీరు ప్రకృతి ప్రేమికులైతే కైలాసగిరి మీకు మరచిపోలేని అనుభవాలను పంచుతుంది. విశాఖపట్టణానికి పర్యాటక మణిహారంగా భాసిల్లుతున్న కైలాస గిరికి మరో పేరుకూడా ఉంది. ఇది చాలా మందికి తెలియని ఓ నిజం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక ఆకర్షణ కలిగిన నగరంగా విశాఖపట్నంకు ప్రత్యేక గుర్తింపు ఉంది.దీనికి కారణం ఇక్కడ ఉరే పర్యాటక ప్రదేశాలే అని చెప్పడంలో ఎంత మాత్రం సందేహం లేదు. నగరంలో అడుగు పెట్టింది మొదలు తిరుగు ప్రయాణం అయ్యే వంకూ ఇక్కడ సందర్శించే అనేక ప్రదేశాలు టూరిస్టులకు ఎన్నో మరపురాని జ్ఞాపకాలను అందిస్తాయి. వీటిలో ప్రముఖంగా చెప్పుకోదగ్గ ప్రదేశాల్లో కైలాసగిరి ఒకటే. పేరుకు తగినట్టే భువిపై ఉన్న కైలాసంలా ఈ ప్రాంతం అనిపిస్తుంది. విశాఖ నగరానికి ప్రధాన ఆకర్షణగా, ఏ మూల నుంచి చూసినా కనిపించే విధంగా ఈ పర్వత ప్రాంతం ఉంటుంది.

కైలాస గిరికి మరో పేరు ఉందని తెలుసా?

విశాఖ కైలాసగిరికి దేశ, విదేశీ పర్యాటకుల తాకిడి ఎప్పుడూ అధికంగా ఉంటుంది. అంతగా దేశ వ్యాప్తంగా ఈ ప్రాంతం పేరుగాంచింది. అయితే కైలాసగిరికి మరో పేరుకూడా ఉంది. అదే థామస్ ఫొల్లీ. ఇది చాలా మందికి తెలియని విషయం. విశాఖపట ్నం జిల్లాలో స్కాటిష్ జడ్జి అయిన జాన్ రెయిడ్ థామస్ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చింది. 1830 కాలంలో ఆయన ఇక్కడ బంగ్లాను నిర్మించి నివాసం ఏర్పరుచుకున్నట్లు విశాఖపట్నం జిల్లా గెజిటీర్ ద్వారా తెలుస్తుంది. ఆయన తరువాత అనేక మంది బ్రిటిష్ అధికారులు ఈ ఆశ్రయాన్ని వినియోగించుకున్నారు. దీంతో ఈ ప్రాంతం థామస్ ఫొల్లీగా అప్పట్లో ప్రసిద్ధి చెందింది. కైలాసగిరి ప్రకృతి అందాలు ఎంతటి ఎరినైనా ముగ్ధులను చేస్తాయనడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

కోర్కెలు తీర్చే కైలాస నాధుడు

కైలాస నాధుడి ఆలయం వలన ఈ ప్రాంతానికి కైలాసగిరిగా పేరు వచ్చిందని చెబుతారు. ఓంకార స్వామీజీ అనే వ్యక్తి తన తపో శక్తిని ధారపోసి 1951 జనవరి 21న కైలాస నాధుని శివలింగాన్ని ప్రతిష్ట చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ వస్తుంది. ఇక్కడ పరమశివుణ్ణి మనసారా ఏదైనా కోరుకుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. ఈ ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేసి కోరిక కోరుకోవాలి. ఆ కోరిక నెరఏరిన తరువాత మళ్లీ 108 ప్రదక్షిణలు చేయాలని ఆలయం వద్ద భక్తులకు సూచిస్తారు.

తెలుగు చరిత్ర తెలిపే తెలుగు మ్యూజియం

కైలాస గిరిపై పర్యాటకును ఆకర్షించే ప్రదేశాల్లో తెలుగు మ్యూజియం ఒకటి. తెలుగు జాతి చరిత్ర. సంస్కృతి సాంప్రదాయాల గురించి ఇక్కడ ప్రదర్శిస్తారు. కొండపై 6 ఎకరాల స్థలంలో ప్రపంచ తెలుగు సూఖ్య వారు విశాఖ నగర అభివృద్ధి సంస్థ సహకారంతో 2016 నవంబర్ 19న తెలుగు సాంస్కృతిక నికేతనం (తెలుగు మ్యూజియం)ను ఏర్పాటు చేశారు. భావి తరాలకు తెలుగు భాష, సంస్కృతిని పదిల పరిచే వేదికగా దీనిని చెబుతారు. ఈ సౌండ్ మరియు లైట్ మ్యూజియంలో సినీ నటుడు సాయి కుమార్ గొంతుతో కూడిన తెలుగు చరిత్ర ఆడియోను, చరిత్రలోని వివిధ ఘట్టాలను ప్రదర్శిస్తారు. తెలుగు, ఆంగ్ల భాషల్లోనూ ఈ ప్రదర్శన ఉంటుంది. మ్యూజియంలోకి ప్రవేశించిన వెంటనే దివంగత మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు ఎన్టీఆర్ విగ్రహం కనిపిస్తుంది. అక్కడి గోడలపై తెలుగు జాతి ఔన్నత్యాన్ని ఇనుమడింప జేసిన ప్రముఖుల జనన, మరణ తేదీలతోకూడిన చిత్రాలనుకూడా ఏర్పాటు చేశారు. తెలుగు వైభవాన్ని కళ్లకు కట్టే ఓ అద్భుత ప్రదేశంగా తెలుగు మ్యూజియం పర్యాటకులను ఆకట్టుకుంది.

వినోదానికి కేరాఫ్

విశాఖ కైలాసగిరిని వినోదానికి కేరాఫ్‌గా చెబుతారు. సముద్ర మట్టానికి 360 అడుగుల ఎత్తులో 380 ఎకరాల విస్తీర్ణంలో విసరించి ఉన్న ఈ ప్రదేశంలో పర్యాటకులు ఎంతో అమూల్యమైన సమయాన్ని గడుపుతారు. ఎత్తైన తెల్లని శివపార్వతుల విగ్రహ రూపాలు టరిస్టులను విపరీతంగా ఆకట్టుకుంటాయి. ఇక్కడ ఫొటోలు దిగేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. 2014లో వచ్చిన హుద్ హుద్ తూఫాన్‌లో కైలాసగిరిలో అనేక ప్రదేశాలు దెబ్బతిన్నా ఈ శివ పార్వతుల విగ్రహాలు మాత్రం చెక్కు చెదరకపోవడం విశేషం. కైలాసగిరిలో వివిధ పర్యాటక ఆకర్షణలను వీక్షించేందుకు టాయ్ ట్రైన్ అందుబాటులో ఉంటుంది. ఇందులో ఏసీ, నాన్ ఏసీ అనే రెండు విభాగాలు ఉంటాయి.

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నియోజకవర్గ సమీక్షలు

### పనులు చేసిన వెంటనే బిల్లులు చెల్లింపు -ఆర్‌బికె, పిహెచ్‌సిల మంజూరు కృషి -జిల్లా ఇన్‌చార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు



విజయనగరం, జూలై 22, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా నియోజకవర్గ సమావేశాలను నిర్వహిస్తున్నామని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. డిప్యూటీ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామితో కలిసి విజయనగరం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టరేట్ ఆడిటోరియంలో, మంత్రి బూడి ముత్యాలనాయుడు శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. విజయనగరం మున్సిపాలిటీ, పంచాయతీరాజ్, గృహనిర్మాణం, టిట్కో, ఉపాధిహామీ, పంచాయతీ, విద్య, వైద్యం, నీటిపారుదల, విద్యుత్, మహిళాశిశు సంక్షేమ తదితర శాఖల అంశాలపై సమీక్షించారు. ఆయా శాఖల అధికారులు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర కోలగట్ల మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలను వివరించారు. అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుని గత నాలుగేళ్లగా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. పట్టణంలో రహదారులను విస్తరించి, అభివృద్ధి చేయడం జరిందన్నారు. అంబటిసత్రం జంక్షన్ కొత్తపేట అంతర్ జిల్లా ఆర్అండ్ఇ రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరారు. పెద చెరువులో పూడిక తొలగించేందుకు సుమారు రూ.రెండు కోట్లు అవసరమని అన్నారు. గూడ్స్ షెడ్ వద్ద నిర్మించిన రైల్వే అండర్ పాస్ ప్రారంభానికి త్వరగా అనుమతి ఇప్పించాలని కోరారు. గుంకలాం లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి, మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ఈ నాలుగేళ్ళుగా పట్టణ ప్రజలకు తాగునీటికి పెద్దగా ఇబ్బందులు లేవని, తారకరామ తీర్థసాగర్‌ను త్వరగా పూర్తి చేస్తే సమస్య శరవేగంగా పరిష్కరించవచ్చున్నారు. ముషిడిపల్లి పైపులైనును రూ.53 కోట్లతో మార్చాల్సి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతంలో జలజీవన్ మిషన్ పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు. శ్రీపైడితల్లి అమ్మవారి పండగ నాటికి పట్టణంలోని రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. ఇన్‌ఛార్జి మంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు అన్ని నియోజకవర్గాలపై సమీక్షా సమావేశాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేల ద్వారా సమస్యలను తెలుసుకుని వాటిని జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రజాప్రతినిధులు, డిప్యూటీ స్పీకర్ కోరిక మేరకు విజయనగరం మండలంలో అదనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణంలోని గాజులరేగలో రైతుభరోసా కేంద్రం మంజూరుకు కషి చేస్తామని హామీ ఇచ్చారు. గడప గడపకు మన ప్రభుత్వం చక్కని కార్యక్రమమని, ప్రతీ సచివాలయానికి రూ.20లక్షలు మంజూరు చేయడం వల్ల, స్థానిక సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదని, ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేయాలని కోరారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. కాలనీల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. జలజీవన్ మిషన్ పనులను ప్యాకేజీ రూపంలోనే కాకుండా అవసరమైతే విడివిడిగా టెండర్లు పిలిచి, పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. అంచనాలు, టెండర్లు అంటూ అధికారులు కాలయాపన చేయకుండా ప్రజల అత్యవసర సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని మంత్రి కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఒ ఎం.గణపతిరావు, సిపిఒపి బాలాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పుస్తకాలు పంపిణీ

రామభద్రపురం, జూలై 22, ప్రభాతవార్త



మండలంలోని అన్ని పాఠశాలలకు నోట్‌పుస్తకాలు రెండవ సెమిస్టర్‌లకు చెందిన పుస్తకాలు విద్యార్థులకు అందజేయడం జరిగింది. రెండవ సమిస్టర్ పుస్తకాలు నవంబర్ నెలలో పంపిణీ చేయబడతాయి. అయినప్పటికీ ముందుగానే నాలుగు నెలలు ముందుగానే పిల్లలందరికీ పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులకు పాఠ్యపుస్తకాఉల సకాలంలో అందించటానికి మన ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. మండల విద్యాశాఖాధికారి రామభద్రపురంలోని ఎంపిపి ఎన్.వై.హెచ్.సి పాఠశాలలో విద్యార్థులకు రెండవ సెమిస్టర్ పాఠ్యపుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యా యులు సేవల్ని సకాలంలో పూర్తి చేసి రివిజన్ చేయించి పరీక్షలకు పూర్తి సన్నద్ధత విద్యార్థులలో కలిగిం చాలని తెలియజేశారు. నాణ్యమైన విద్యను గుణాత్మక విద్యను పిల్లలకు ఒదించాలని తెలియజేశారు.

## లోకేష్ యువగళం పాదయాత్రకు అనూహ్య స్పందన

### విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత



విజయనగరం కార్పొరేషన్, జూలై 22, ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు విశేష స్పందన లభిస్తోం దని విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. ప్రజల మనస్సుకు చేరువై ప్రజాస్పందన అనూహ్యంగా ఉందని చెప్పారు. ప్రకాశం జిల్లాలో కొనసాగుతున్న యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌ను గీత మర్యాద పూర్వకంగా కలిశారు. పాదయాత్రకు జనం స్పందన చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం తథ్యమని గీత అన్నారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా రాజకీయాలపై లోకేష్ ఆరా తీశారు. ప్రజలకు మంచి చేయడం కోసం అందరూ సమిష్టిగా పని చేద్దామని లోకేష్ చెప్పినట్లు గీత తెలిపారు. పార్టీ కోసం పని చేసే వారికి సముచిత స్థానం ఉంటుందని, ఎన్నికలు సమీపిస్తున్నందున, అందరూ సన్నద్ధం కావాలని లోకేష్ సూచించారని ఆమె తెలిపారు. గీత వెంట మాజీ జడ్పీటీసీ సభ్యుడు తుంపల్లి రమణ, మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి దాట్ల రవిరాజు, అంబళ్ల ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి : జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎఐటియుసి వినతి

విజయనగరం కార్పొరేషన్, జూలై 22, ప్రభాతవార్త



విజయనగరం నగరపాలక సంస్థలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటి యుసి) జిల్లా అధ్యక్షుడు ఎన్.రంగరాజు, ప్రధాన కార్యదర్శి జలగడుల కామేష్ ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. శనివారం నగరానికి వచ్చిన మంత్రిని జడ్పీ గెస్ట్‌హౌస్‌లో కలుసుకున్నారు. ఆప్కాస్ పనిచేస్తూ చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరిని నియమించి ఉపాధి కల్పించాలన్నారు. పారిశుద్ధ్య విభాగంలో ఆప్కాస్‌లో ఖాళీగా ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, ప్రభుత్వం పని చేస్తున్న ప్రతి పారిశుద్ధ్య కార్మికుడిని పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. పెరుగుతున్న విజయనగరం నగరపాలక సంస్థ విస్తీర్ణానికి అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులను పెంచాలని వారు కోరారు.

## జెడ్పీచైర్మన్‌కు తప్పెటగుళ్లు కళాకారుల సంఘం పరామర్శ


విజయనగరం కార్పొరేషన్, జూలై 22, ప్రభాతవార్త



జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావును తప్పెటగుళ్లు కళాకారుల సంఘం సభ్యులు శనివారం పరామర్శించారు. జిల్లా యాదవ సంఘం సభ్యులు పదగల బంగార్రాజు యాదవ్ ఆధ్వర్యంలో తప్పెటగుళ్లు కళా కారులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించిన అనంతరం దివంగత మజ్జి నర్సింగరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పదగల బంగార్రాజు మాట్లాడుతూ దివంగత నర్సింగరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన పేరిట సంస్థను స్థాపించి మరిన్ని అభివృద్ధి, సంక్షేమ సేవా కార్యక్రమాలు చేపట్టాలని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావును కోరారు.ఈ కార్యక్రమంలో తప్పెటగుళ్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సరాబోని శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెదలంకలం ఆనకట్ట కాలువ పనులు ఎందుకు పూర్తి కాలేదు

బలిజిపేట, జూలై 22, ప్రభాతవార్త



రైతు సంఘం రైతుల ఆధ్వర్యంలో ప్రజా సంఘాల కార్యాల యంలో జూలై 22న కర పత్రం వడుదల సందర్భంగా రైతు సంఘం నాయకులు బద్దన భానుమూర్తి, నల్ల ఈశ్వరరావు మాట్లాడుతూ పనుకు వలస, అరసాడ, పలమయివలస, రాయ వలస, నారాయణపురం, వెంగపురం, చెల్లం పేట, తుమరాడ, బలిజిపేట, పలగర, చిలకలపల్లి వెంగళరాయ పురం, చంద్రంపేట, ఇరువాడ, మరువాడ, కోనంగి 18 గ్రామాల పరిధిలో ఎనిమిది వేల ఎకరాలు ఊమికి సాగునీరు ఇవ్వాల్సి ఉంది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత అంకలాం కాలువ అభివృద్ధి పేరిట చుక్కనీరు కూడా నాలుగు సంవత్సరాలు ఇవ్వలేదు. మూడేళ్ళ కిదట మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆర్భాటంగా జైకే నిధులు 18 కోట్లతో పనులు ప్రారంభించిన ఎందుకు ముందుకు సాగడం లేదు.తెలుసుకునే తీరిక సదరు నాయకులకు అధికారులకు లేకపోవడం చాలా దురదృష్టకరం. కాబట్టి రైతులందరూ కాలువల పూడి కలు తీయాలని జైకేనిధులు ఏమయ్యాయో అడగడం కోసం కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలని ఈ నెల 26 బుధవారం నాడు పార్వతీపురం మన్యం కలెక్టరేట్ దగ్గర దర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయం దని రైతు సంఘం రైతులు విజ్ఞప్తి చేస్తున్నారన్నారు. పోలినాయుడు, నారాయుడు, అప్పలస్వామి, గౌరినాయుడు పాల్గొన్నారు.

## ప్రధాన సమస్యలపై చర్చించిన ప్రజా ప్రతినిధులు



బొబ్బిలి, జూలై 22, ప్రభాతవార్త

మండల ఎంపిపి శంబంగి లక్ష్మి అధ్యక్షతన బొబ్బిలి మండల ప్రజా పంపణీ కార్యాలయంలో, మండల సర్వసభ్య సమావేశం జరిగింది. 21 శాఖల అధికారులతో వివిధ అంశాలపై ఎంపిపి సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా విద్యశాఖ, పశుసంవర్ధకశాఖ, విద్యుత్ శాఖ, ఇరిగేషన్‌శాఖ, అర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్‌శాఖ, రెవెన్యూశాఖ వ్యవసాయ శాఖలపై సమీక్ష వాడివేడిగా జరిగింది. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు. క్షేత్రస్థాయిలో అధికారులందరూ పర్యటించి, గ్రామాల్లో ఉన్న ప్రతీ సమస్యను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలని ఎంపిపి, అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి శంబంగి వేణుగోపాల్ నాయుడు, ఎంపిడిఒ పి.రవికుమార్, జడ్పీటీసీ సంకిలి శాంత కుమారి, వైస్ ఎంపిపి అరసాడ శంకరరావు, మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## శాఖల పనితీరు జిల్లా ప్రగతిపై ప్రభావం చూపుతుంది

పార్వతీపురం, జూలై 22, ప్రభాతవార్త



ప్రభుత్వ శాఖల పనితీరు జిల్లా ప్రగతిపై ప్రభావం చూపుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. శనివారం మహిళా శిశు సంక్షేమశాఖపై ప్రాజెక్టు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు, సంపూర్ణ పోషణ, గర్భిణీస్త్రీలకు పౌష్టికాహారం, తక్కువ బరువుగల పిల్లలు, నాడు-నేడు పనులు తదతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో లబ్దిదారుల హాజరు నమోదు శాతం 40-45 తగ్గడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విచారణ జరిపిన సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవానలి ఆదేశించారు. హాజరు నమోదు కాకపోవడానికి చెబుతున్న కారణాలు సహితుకంగా లేవని, జిల్ల నుంచి పంపిస్తున్న కనీస స్థాయి సూచిక నివేదికల వల్ల రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రగతిపై ప్రభావం చూపుతుందని తెలిపారు. గర్భిణీస్త్రీలకు అందిస్తున్న సంపూర్ణ పోషణ, బరువు తక్కువ పిల్లల హాజరు, ఆధార్ అప్గ్రేడేషన్ పూర్తిస్థాయిలో నమోదు చేయాలని తెలిపారు.నాడు-నేడు పథకంనకు సంబంధించి భవన నిర్మాణ పనులకు నిధులు కొరతలేదని, సకాలంలో నిధులు విడుదలకు స్టేజివారీగా నిర్మాణ పనులను సంబంధించి యాప్ నందు నమోదు చేయాలని తెలిపారు. నిర్మాణం జరుగుతున్న భవనాల నిర్మాణ పనులను పరిశీలన చేయుటకు రోజువారీ నివేదికను పంపించాలని తెలిపారు. పేరెంట్స్ కమిటీలతో సమన్వయం చేసుకుని పనులు వేగవంతం చేయాలన్నారు. నివేదికలను మూడవపార్టీతో పరిశీలన చేసి, తప్పు నివేదికలను పంపిన సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీఅభివృద్ధి శిశు సంక్షేమ, మహిళ సాధికారిత అధికారిణి కె.విజయగౌరి, జిల్లా పరిధిలో గల సిడిపిఒలు సూపర్‌వైజర్‌లు హాజరయ్యారు.

## సురక్ష పథకం మహా అద్భుతం : ఎమ్మెల్యే కడుబండి

ఇచ్ఛాపురం, జూలై 22, ప్రభాతవార్త



ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన జగనన్న సురక్ష పథకం మహా అద్భుతమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఎస్.కోట 5 సచివాలయం పరిధలో జగనన్న సురక్ష పథకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు జగనన్న చేపట్టిన పాదయాత్రలో ఇచ్చిన హామీలలో వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 50 శాతం వరకు సీఎం జగన్ హామీలను నెరవేర్చేరని అలాగే మిగతా మూడేళ్లలో 90 శాతం పైగా హామీలను నెరవేర్చెరని తెలిపారు. ఈ రోజు సురక్ష పథకం దా వ్రా 11 రకాల సేవలను ప్రజలకు అందిస్తున్నామని ఇలా ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను సీఎం జగన్ అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు,వైస్ ఎంపిపి వెంకటరమణ, మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి వాకాడ సతష్, ఎంఎసి డైరెక్టర్ పద్మ, పలువురు వైసిపినేతలు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో మధ్యతరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగు

పాచిపెంట, జూలై 22, ప్రభాతవార్త



జగనన్న పాలనలో పేద మద్య తరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగు పడిందని పాచిపెంట మండల పరిషత్ అద్యక్షురాలు బి.ప్రమీల అన్నారు. మండలంలోని కేసలి గ్రామ సచివాలయం పరిధిలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్ ప్రతినిధి రామ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర భ్ంగా ఎంపిపి మాట్లాడుతూ జగనన్న పాలనలో పేదరిక నిర్మూలన జరుగుతుందని ఆకాం క్షించారు. ప్రజలకు మంచి చేయాలనే జగనన్నకు, ప్రజలను మోసం చేయాలని చంద్రబాబునాయుడుకి త్వరలో సార్వత్రిక ఎన్నికల రూపంలో యుద్ధం జరుగుతుందని, ఈ యుద్ధంలో మంచి చేసిన వ్యక్తి వైపు మనము ఉంటామా, మోసం చేసిన వ్యక్తి వైపు మనం ఉంటామా అనే విషయాన్ని ప్రజలే నిర్ణయించుకోవాల న్నారు. తాను నిరుపేద గిరిజన కుటుంబానికి మహిళను అయినప్పటికీ, ఈ ప్రాంత ప్రజలతా ఏకగ్రీవంగా తనను ఎన్నుకుని ఎంపిపి చేశారని, మీ రునం ఎప్పటికీ తీర్చుకోలేనిదన్నారు. మీ రునం తీర్చుకోవాలంటే రానున్న ఎన్నికల్లో రాజన్నదొరని గెలిపించి జగన్ అన్నని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి అయితేనే ఎంపిపి స్థానంలో ఉండి నేను మన ప్రాంతానికి మన ప్రాంత ప్రజలకు న్యాయం చేయగలనన్నారు. అన్ని రకాలుగా మనల్ని ఆదుకుంటూ మంచి పనులు చేస్తున్న జగనన్న మళ్లీ ముఖ్య మంత్రిగా చేసుకునే బాధ్యత అందరూ తీసుకుంటారని ఆమె ఆకాంక్షించారు. పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి దోలా బాబ్జి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించడానికి జగనన్న ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమమని ఆయన అన్నారు. ఈ గ్రామం దళితవాడలో విద్యుత్ స్తంబాలు వేసి విద్యుత్ సరఫరా చేయ లేదని అరకొరగా పనులు వేశారని తక్షణమే విద్యుత్ సరఫరా తాగునీటి సదుపాయం ఏర్పాటు చేయాలని ఎంపిపిని ఎంపిడిఒ పార్వతిని కోరారు. పరిధిలో గల సర్పంచ్ ప్రతినిధి సత్తారూపు రాము, మాజీవైస్ ఎంపిపి గండిపల్లి, కోటికిపెంట సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు, మోదుగ సర్పంచ్ సింహచలం పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పట్టించుకోని జగన్ సర్కార్ సంధ్యారాణి



సాలూరు, జూలై 22, ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వర్షాలతో వ్యాధులు ప్రబలి, జ్వరాల బారిన పడుతున్న ప్రజలను సరైన వైద్య సదుపాయం అందించలేకపోతుందని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంద్యారాణి విమ ర్శించారు. శనివారం ఉదయం సాలూరు మండలం మరిపల్లి పంచాయతీ పడాలవలస గ్రామంలో సంధ్యా రాణి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి వెళ్ళి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఆమెమాట్లాడుతూ అరకొర మందులతో డాక్టర్ల సిబ్బంది కొరతతో ఆసుపత్రులకు అనారోగ్యంతో వెళ్ళిన ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మలేరియా మందుల కొరతతో ఉన్నాయని ముందు జాగ్రత్తలు తీసకోకుండా వైద్య విభాగం పని చేస్తుందని తెలిపారు. వసతి గృహాల్లో విద్యార్థులకు జ్వరాలు, కళ్లకలకలతో అవస్థలు పడుతున్నారని, జనరిక్ మందులు షాపులు మూలపడ్డాయని ఇవి ఏవి పట్టించుకోని జగన్ సర్కార్ చోద్యం చూస్తోందని మండి పడ్డారు. ఆమదాల పరమష , మత్స శ్యాంసుందర్, నడిమింటి రామకృష్ణ, కసినబోయిన వెంకటరమణ, బూస తవుడు, చొక్కాపు వెంకట తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం : ఎంఎల్‌సి డా.సురేష్‌బాబు

### జరజాపుపేటలో ఘనంగా జగనన్న సురక్ష శిబిరం

నెల్లిమర్ల, జూలై 22, ప్రభాతవార్త



ప్రజల సంక్షేమమే తమ వైసిపి ప్రభుత వ్ర లక్ష్యమని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్య నారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. నగరపంచాయితీ పరిధిలోని జరజాపుపేట వార్డు సచివాలయం-8లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం కౌన్సిలర్లు నల్లి శ్రీను, పాండ్రంకి సత్యనారాయణల ఆద్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నగర పంచా యితీ వైస్‌చైర్మన్ సముద్రపు రామారావు అద్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పలువురు లబ్ది దారులకు సర్టిఫికేట్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ తమ వైసిపి ప్రభుత్వానికి అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్లు వంటివని అన్నారు. రెండింటికి ప్రాధాన్యం ఇస్తూ సిఎం జగన్మోహనరెడ్డి ముందుకు వెళ్తున్నారని అన్నారు. సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పదకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరే రాష్ట్రంలోనూ అమలు కావడంలేదని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరం వంటిదని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. నగర పంచాయితీ వైస్‌చైర్మన్ సము ద్రపు రామారావుతో పాటు చైర్‌పర్సన్ బంగారు సరోజిని, నగర పంచాయితీ వైసిపి కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, మరో వైస్ చైర్మన్ కారుకొండ వెంకటకృష్ణారావు, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, ఆర్అండ్‌బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు నల్లి కృష్ణవేణి, పాండ్రంకి సత్యవతి, అవనాపు సత్యనారాయణ, వైసిపి నాయకులు నల్లి శ్రీను,తుమ్మ్మ నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, నల్లి శివ, ఎంఎం నాయుడు, నల్లి బంగారు చంద్రశేఖర్, మద్దిల శ్రీను, పోలుబోతు నారాయణమూర్తి, తుమ్మ్మ వెంకటరమణ, మాత సంధ్య, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు కనకల హైమావతి,నగర పంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## అసెంబ్లీ ఎమినిటీస్ కమిటీ సభ్యుడుగా డా.సురేష్‌బాబు



నెల్లిమర్ల, జూలై 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎమినిటీస్ కమిటీ సభ్యుడుగా ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) నియమితులయ్యారు. ఈ మేరకు అ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.సుమారు 12 మంది ఉన్న ఈ కమిటికి చైర్మన్‌గా సభాపతి తమ్మినేని సీతారామ్ వ్యవహరించనున్నారు. ఈయనతో పాటు శాసన సభ నుంచి మరో 8 మందిని, శాసనమండలి నుంచి ముగ్గురిని నియమించారు. వీరిలో డాక్టర్ సురేష్‌బాబు ఒకరు. ఈ కమిటీ శాసన సభ, శాసన మండలి సభ్యులకు అందుతున్న సదుపాయాల పై పర్యవేక్షిస్తుంది. సభ్యుల వసతి, ఆహారం, వైద్య సదుపాయం తదితర సదుపాయాలను కల్పించడంతో పాటు లోపాలను గుర్తించి, చర్చించి పరిష్కార చర్యలు చేపట్టనున్నది.

## గొర్లెపేటలో హౌసింగ్ డే కార్యక్రమం



నెల్లిమర్ల, జూలై 22, ప్రభాతవార్త

మండలంలోని గొర్లెపేట గ్రామంలో శనివారం హౌసింగ్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార యక్రమంలో ఎంపీడీఓ జి.గిరి బాల, హౌసింగ్ ఎఇ ఆర్.పవన్ తదతరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మానాలను వేగవంతం చేసి పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు రాంబార్కి రామారావు, నడుపూరు పరిశినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియలో టీడీపీ నాయకులు హాజరు



నెల్లిమర్ల, జూలై 22, ప్రభాతవార్త

గ్రామాల్లో శుక్రవారం నుంచి జరుగుతున్న ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియలో భాగంగా బిఎల్‌ఓలుతో పాటు అన్ని గ్రామాల్లోనూ టిడిపికి చెందిన యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కమిటి ప్రతినిదులు పాల్గొంటున్నారు. కొత్త ఓటర్ల నమోదుతో పాటు తొలగింపులు, చేర్పులు, మార్పులను పరిశీలిస్తున్నారు. మండలంలోని తంగుడుబిల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్, పార్టీ ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, బూత్ ఇన్‌చార్జ్ రెడ్డి మహలక్ష్మినాయుడు,జరజాపుపేటలో నగర పంచాయితీ కమిటి ప్రధాన కార్యదర్శి అవనాపను సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడికి ఎంఎల్‌సి సురేష్‌బాబు పరామర్శ

నెల్లిమర్ల, జూలై 22, ప్రభాతవార్త



నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన కిడ్నీ బాధితుడు నల్లి ఉమమహేశ్వరరావును ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) శనివారం పరామర్శ చేశారు. ఆయన ఇంటికి వెళ్లి ఆయన పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ రోగికి సురేష్‌బాబు సహకారంతో ఉచితంగా మందులు అందజేస్తున్నారు. ఈ సందర్బంగా సురేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆర్థిక సహకారం అందేలా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సముద్రపు రామారావు, ఎం.ఎం.నాయుడు తదితరులు పాల్గొన్నారు

## జనసేన ప్రభుత్వం వస్తే పారిశ్రామిక అభివృద్ధి

నెల్లిమర్ల, జూలై 22, ప్రభాతవార్త



రాష్ట్రంలో జనసేన ప్రభుత్వం వస్తే పారిశ్రామిక అభివృద్ధి ని సాధించి అందరికీ ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు చేపడతామని ఆ పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ లోకం మాధవి అన్నారు. మండలంలోని పెదతరిమి గ్రామంలో శుక్రవారం రాత్రి ఆమె పర్యటించారు ఇంటింటికి వెళ్లి ప్రజలు, మహిళలతో మాట్లాడారు. వైసిపి హయాంలో అభివృద్ధి కానరాలేదని అన్నారు. వైసిపి నాయకులు ప్రజలను మోసంచేశారని అన్నారు. ఈ సారి పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపర్చాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు బంగార్రాజు, అప్పలరాజు, చిరంజీవి, కరుమజ్జి గోవింద,ఆల్తి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

నెల్లిమర్ల, జూలై 22, ప్రభాతవార్త

నగర పంచాయతీలోమౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చైర్‌పర్సన్ బంగారు సరోజిని అన్నారు. గాంధీనగర్ కాలనీ సమీపంలో శనివారం ఆమె బోరు బావి నిర్మానానికి లాంఛనంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, వైసిపి నగర పంచాయితీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు,వైస్ చైర్మన్ కారుకొండ వెంకట కృష్ణారావు,సముద్రపు రామారావు, కౌన్సిలర్ జనా సంద్యారాణి, ముడిమంచి లక్ష్మి,ముడిమంచి లక్ష్మణరావు,బంగారు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ సంఘటన ఖండిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలి

పార్వతీపురం రూరల్, జూలై 22, ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో ఇటీవల వెలుగులోకి వచ్చిన మణిపూర్ సంఘటన ఖండిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని దేశంలో బిజెపి పార్టీ ఏలుబడిలో ఉన్న మణిపూర్ రాష్ట్రంలో రెండు జాతుల మధ్య తగవులు పెట్టిన ఫలితంగా సభ్యసమాజం తలదించుకునేలా, భరతమాత సిగ్గుపడేలా ఇద్దరు మహిళలను అర్థనగ్నంగా బట్టలు ఊడదీసి ఊరేగిస్తూసామూహిక అత్యాచారం జరిపారు. బిజెపి లాంటి పనికిమాలిన పార్టీలు అధికారంలో ఉంటే ఎంత ప్రమాదమో ఈ ఘటన నిరూపిస్తోంది. మణిపూర్ రాష్ట్రంలో రెండు జాతుల మధ్య చిచ్చు పెట్టి రావణ కాష్టంగా మార్చారు లక్షల మంది శరణార్థులుగా మారారు. చాలా మంది చనిపోయారు. ఇప్పుడు మహిళలను ముష్కర మకలు అత్యంత దుర్మార్గంగా ఈ దారుణానికి పాల్పడడానికి బిజెపి దుర్గార్గమైన విధానాల కారణం సిగ్గు ఎగ్గులేకుండా ప్రదానమంత్రి పార్లమెంట్లో ఈ రోజు తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటన చేశారు. సుప్రీం కోర్టు జోక్యంతో మణిపూర్‌లో జరుగుతున్న ఆరాచకానికి ముగింపు పలకాలని ప్రజాతంత్ర వాదులు లౌకిక వాదులు ఈ దుర్గార్గాన్ని ఖండించానలి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు శాంతి చంద్రలక్ష్మి, తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యతో బాలలు బంగారు భవిష్యత్ ముడిపడి ఉంది

గుర్ల,జూలై 22, ప్రభాతవార్త




బాలలు తమ బంగారు బవిష్యత్‌కు బాటలు వేయాలంటే బాల్యం నుంచి చదువుకుని సామాజిక భవిష్యత్‌లో అభివృద్ధి చెందాలని సమాచార వ్యవస్థ జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని కెజివిఇ పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, రక్తహీనత, పోషక విలువలు, కేరీర్ గైడెన్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర భ్ంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశాలు మేరకు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సూచనలతో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రపంచంలో అత్యధికంగా బాల్యవ ఇవాహాలు మన దేశంలో జరుగుతున్నాయని, మన రాష్ట్రంలో బాల్యవివాహాలు చేసుకున్న గర్భిణీలలో 58 శాతం మంది పరస్పర సమయంలో మృత్యువాత పడుతున్నారన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు మీరంతా సహకరించాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే టోల్‌ఫ్రీ నవంబర్ 112 లేదా మీ ప్రిన్సిపాల్ లేదా మహిళా పోలీస్, అంగన్వాడీ టీచర్‌కు సమాచాంర అందించాలని తెలిపారు. ప్రిన్సిపల్ డి.జానకి మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి సమస్య ఎదురైనా తన దష్టికి తీసుకురావాలన్నారు. ఎంఇఒ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు సమకూర్చుతున్నామన్నారు. ఎవరికైనా ఇబ్బందులు ఉంటేతన దష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం బాల్యం అనేది బాల్యం అనేది చదువుకోసం తప్ప పెళ్ళికి కాదని అనే గోడ పత్రికను ప్రదర్శించారు. మహిళ సంరక్షణ కార్యదర్శి సునీత, ఎఎన్ం సంతోషికుమారి, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కిశోర్ బాలికలకు సఖిపై అవగాహన



గజపతినగరం, జూలై 22, ప్రభాతవార్త

మండలంలోని తుమ్మికాపల్లి గ్రామంలో శనివారం సఖి కార్యక్రమంపై అంగన్వాడీ కార్యకర్త సుబాషిని అవగాహన కల్పించారు. స్థానిక పురిటిపెంట వెల్నెస్ సెంటర్‌లో కిశోర్ బాలికలతో సమావేశం నిర్వహించి పలు రకాల అంశాలపై నిశితంగా వివరించారు. పరిసరాల పరిశుభ్రత , చేతుల శుభ్రత, బాల్యవివాహాల నిర్మూలన, రక్తహీనత నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అంగన్వాడ కేంద్రాల ద్వారా ఏ విధంగా పోషకాహారం అందుతుందని అన్న అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి శ్యామల, ఆశ కార్యకర్తలు రమణమ్మ, తులసి తదతరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యం : ఎమ్మెల్సీ

శృంగవరపుకోట, జూలై 22, ప్రభాతవార్త



రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌తోనే సాధ్యమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శనివారం మండలంలోని భర్తాపురం ఎస్టీ కాలనీలో జగనన్న సురక్ష పథకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అప్పట్లో కూరుకుపోయిందని ప్రజలు సంక్షేమం గాలికొదిలేశారని ఆయన తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో సీఎం జగన్ రాష్ట్రాభివృద్ధితోపాటు ప్రజల సంక్షేమం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని తెలిపారు. గడచిన నాలుగేళ్లలో సీఎం జగన్ అనేది సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసి ఈ రోజు ప్రజల దీవెనలను అందుకుంటున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లి వైసిపి పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రస్తుతం ప్రజలు జగనన్ననేకోరుకుటున్నారని ఆయనతెలిపారు.ప్రస్తుతం సీఎం జగన్ ప్రవేశ పెట్టిన సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి సుధారాజు, తహాశీల్దార్ శ్రీనివాసరావు, ఎస్.కోట సర్పంచ్ సంతోష్‌కుమార్, కిల్తంపాలెం సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, వైస్ సర్పంచ్ కె.రాము,పిఎసిఎస్ పర్సన ఇన్‌చార్జి ఇందుకూరి రామరాజు,పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలి

కురుపాం, జూలై 22, ప్రభాతవార్త



ఐటిడిఎ పరిధిలో ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన విద్య సరైన వైద్యం కల్పించాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితి ఈ సీజన్లో ప్రతి విద్యార్థి కళ్లకలకలు అలాగే అనేక రకమైన రోగాల అనారోగ్యంతో బాధపడుతున్నారు. ప్రతీ ఆశ్రమంలో ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, గతంలో పని చేసిన ఆరోగ్య సిబ్బందిలను తిరిగి విధుల్లో తీసుకోవాలి, గుమ్మలక్ష్మీపురంలో మంజూరైన డైట్ కళాశాల ప్రారంభించాలి, కొమరాడ గిరిజన గురుకుల బాలురు పాఠశాలలో ఇంటర్మీడియట్ కళాశాల ఏర్పాటు చేయాలని, కురుపాం, కొటికిపెంట, అనసబద్ర ఏకలవ్య పాఠశాల కళాశాలలు పూర్తి స్థాయిలో భవనాలు నిర్మాణాలు చేపట్టాలని అనేక రకమైన సమస్యలు మరి తాగేందుకు మంచి నీరు సదుపాయం, మౌళిక వసతులు కల్పించాలని ఆశ్రమాల్లో పనిచేయుట నాన్‌టీచింగ్ సిబ్బందిలను వేయాలని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నాం గిరిజన విద్యార్థి సంఘం గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నాం గిరిజన విద్యార్థి సంఘం, గిరిజన అభ్యుదయ సంఘం,ట్రైబల్‌రైట్స్ ఫోరంనాయకులు పల్ల సురేష్, ఆరిక చంద్రశేఖర్, ఇంటి కుప్పల రామకృష్ణ, రొబ అవరాజుల తదితరులు పాల్గొన్నారు.

## రంగప్పవలసలో గజరాజులు హల్‌చల్... రైసు మిల్లు ధ్వంసం

తెర్లాం, జూలై 22, ప్రభాతవార్త



మండల పరిధిలోని రంగప్ప వలస గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న గ్రామానికి చెందిన శనపతి రాజశేఖర్ చెందిన రైస్ మిల్లును బుధవారం రాత్రి ద్వంసం చేశాయి. దానిలో ఉన్న ధాన్యం, రేకులు,గజాల తలుపులు పూర్తిగా ద్వంసం చేశాయి. అలాగే పంట పొలాలు మొక్కజొన్న,నారుమడులు పూర్గిగా నాశనం చేశాయి. అయితే పంట నష్టంపైవ్యాసాయాధికారులు పర్యవేక్షణ చేసి నష్టాన్ని అంచనా వేస్తున్నారు. లక్షలు విలువైన రైసు మిల్లు ద్వంసం అవడంతో యజమాని లబోదిబో మంటున్నారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు. శుక్రవారం రంగప్పలవలసను వీడి కొరటాం గ్రామంలో ప్రవేశించాయి. దీంతో ఆ గ్రామస్తులు బిక్కుబిక్కు మంటూ జీవిస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతోందనని ఆందోళన చెదుతున్నారు. రోజురోజుకి గ్రామాలను మార్చుతూ ఏ రోజు ఏ గ్రామంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని మండల ప్రజలు భయంతో బితుకుబితుకు మంటూ రాత్రి పూట నిద్రలు పట్టక కాలం గడుపుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఏనుగులను అటవీ ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాటు చేయాని మండల ప్రజలు కోరుతున్నారు.

## బొప్పడాం పాఠశాలలో ఎన్నికల నిర్వహణపై అవగాహన

నెల్లిమర్ల, జూలై 22, ప్రభాతవార్త



ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగా హన కల్పించడంలో భాగంగా మండ లంలోని బొప్పడాం ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎ.నగేష్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠశాల విద్యార్థి నాయకుడు(ఎస్‌పిఎల్), తరగతి విద్యార్థి నాయకుడు (సిపిఎల్) ల ఎన్నికలను శనివారం నిర్వహించారు. తరగతుల వారిగా ఓటర్ల జాబితా తయారీ చేసి విద్యార్దులకు అవగాహన కల్పించారు. అలాగే నామినేషన్‌ల ఘట్టం, పోటీలో ఉన్న విద్యార్దుల (అభ్యర్దుల) జాబితా ప్రదర్శన, అనంతరం బ్యాలెట్ పద్ధతిలో ఓట్ల పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన తదితర ఘట్టాలను విద్యార్దుల ముందే జరిపించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్దులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఎ.నగేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుంచే చైతన్య వంతంగా మెలగాలని అన్నారు. విద్యతో పాటు సామాజిక విషయాలను ఆకళింపు చేసుకోవాలని అన్నారు. ప్రధానంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల విధానంపై ప్రతి విద్యార్థి అవగాహన చేసుకోవాలని అన్నారు. విద్యార్దులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.అలాగే ఈ కార్యక్రమంలో ఓటు హక్కు ఆవశ్యకతను తెలియజేశారు.

## ఇమ్యూనైజేషన్ అధికారి పర్యటన

మక్కువ, జూలై 22, ప్రభాతవార్త

గర్భిణీలు, కిశోర బాలికలు ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో రక్తహీనత నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ జగన్మోహన్‌రావు సూచించారు. ఈ మేరకు ఆయన వెంకట భైరిపురం గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గర్బిణీల గృహ సందర్శన చేసి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య వివరాల నమోదుపై సిబ్బందిని ఆరా తీశారు. ప్రతి నెల అందజేస్తున్న ఐరన్ మాత్రలు, కాల్షియం మాత్ర సక్రమంగా ఎమ్మెల్సీ కార్డ్‌లో విధిగా నమోదు చేయాలని, గర్బినీలు వినియోగిస్తున్న విధానంపై ఎప్పటికప్పుడు సిబ్బంది పర్యవేక్షణ చేయాలన్నారు. అదేవిధంగా ఎంత మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ఐరన్ సిరప్ వేస్తున్నది, ఆ వివరాల నమోదుపై డిఐఒ ఆరాతీశారు.ఇళ్ల వద్ద ఐరన సీరప్ లభ్యతపై తల్లిదండ్రులను అడిగారు. వారానికి రెండు సార్లు క్రమం తప్పకుండా ఐసరన్ సిరప్ ఆరు నెలల నుంచి ఐదు సంవత్సరాలోపు పిల్లలకు వైద్య సిబ్బంది వేయించాలన్నారు. ఆశా మొబైల్ అప్లికేషన్స్‌లో నమోదు వివరాలు పరిశీలించారు. అనంతరం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన హీమోగ్లోబిన్ రక్త పరీక్షల నిర్వహణను డిఐఒ జగన్మోహనరావు పర్యవేక్షించారు. మీమోగ్లోబిన్ శాతం నమోదు వివరాలు పరిశీలించి తక్కువగా గుర్తించిన విద్యార్థులతో మాట్లాడి రక్తహీనత లక్షనాలు పరిశీలించారు. క్రమం తప్పకుండా ఐరన్ మాత్రలు వేసుకోవాని పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కిశోర్ బాలికల్లో రక్తహీనత నివారించే దిశగా వైద్య సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రభాకర్, సూపర్‌వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది భారతి, విజయ్‌కుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## బాలాజీ వస్త్ర మార్కెట్‌లో అగ్ని ప్రమాదం

విజయనగరం రూరల్, జూలై 22, ప్రభాతవార్త



విజయనగరం కంటోన్మెంట్ ప్రాంతంలోని బాలాజీ వస్త్ర మార్కెట్‌లో శనివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సం భవించింది. ఆస్తి నష్టం బారీగా ఉంటుందని చెబుతున్నారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం సంభవించినట్లు వ్యాపారస్తులు చెబు తున్నారు. వస్త్రదుకాణాలు సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ నుంచి మంటలు వ్యాపించడంవ ల్లే సమీప దుకాణాల్లో అగ్ని ప్రమాదం సంభవించినట్లు స్థానికులు చెబుతున్నారు. మూడు దుకాణాల్లో సుమారు రూ. కోటి వరకూ ఆస్తి నష్టం ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు. సంఘటన సమాచారం తెలిపిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది హుటాహుటీన చేరుకుని మంటలను అదుపు చేయడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. ఈ మార్కెట్ నిత్యం కొనుగోలుదారులతో రద్దీగా ఉంటుందని మధ్యాహ్న సమ యంలో ప్రమాదం జరగడతో ఇటు వ్యాపారులు, అటు కొనుగోలు దారులు భయాందోళనతో పురుగులు తీశారు. మంటలు వ్యాపించిన దుకాణాల్లో వస్త్రాలను బయటకు తీసి ప్రయత్నంలో చాలా మంది ఇబ్బందులు పడ్డారు. మంటలు బారీగా వ్యాప్తించి పొగ చుట్టూ కమ్మేసింది. దీంతో కొందరు ఏమీ చేయలో తెలియక పరుగులు తీశారు. మరికొంతమంది మంటలు తమ దుకాణాల వైపు వ్యాపించకుండా జాగ్రత్త పడ్డారు. అగ్ని మాపక సిబ్బ ంది శ్రమించి మంటలు అదుపు చేయడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## నూతన గ్రామ సచివాలయం ప్రారంభం

విజయనగరం, జూలై 22, ప్రభాతవార్త



కొత్తవలస మండలంలోని మంగళపాలెం గ్రామంలో నూతన గ్రామ సచివాలయం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు అధ్యఓతన ప్రారంభించడం జరిగింది. సచివా లయ భవన ప్రారంబించిన ఎమ్మెల్యే కదు బండి శ్రీనివాసరావు, ఆఫీసర్ రూమ్‌ను యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం, స్టాఫ్ రూమ్ ప్రారంభించిన ఎమ్మెల్సీ రఘురాజు, మీటింగ్ హాల్‌ను ఎస్.కోట నియోజకవర్గ పరిశీలకుడు తైనాల విజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ క్యాక్రమంలో అర్హులైన వారందరికీ 11 రకాలైన క్యాస్ట్,రెసిడెన్సీ,ఇన్‌కం, భర్త్, డెత్, మ్యారేజ్, ముటేషన్,ప్యామిలీ మెంబర్స్ ఆధార్ మొబైల్ పోన్ నెంబర్ సిపిఆర్‌సి పంటసాగు తదితర 11 రకాల దృవీకరణ పత్రాలు అర్హులైన వారికి ఈ సర్టిఫికేట్లను అందజేశారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోవాలని అనుకుంటే మీ వాలంటీర్, సచివాలయ సిబ్బందిని సంప్రదించి ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పాచిపెంట, జూలై 22, ప్రభాతవార్త



గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.ప్రేమ్‌కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులు విద్యా ప్రమాణాల మెరుగుపరిచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన అన్నారు. విద్యార్థులు డార్మెంటరీ వసతి గృహాన్ని సందర్శించి ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. అలాగే పాఠశాల నిర్వహణ రికార్డులు పరిశీలించారు.

## ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు



పార్వతీపురం, జూలై 22, ప్రభాతవార్త

రానున్న ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోవిందరావు తెలిపారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై కలెక్టర్ సమావేశ మందిరంలో శనివారం సివిల్ సప్లయ్ అధికారులు, రైసు మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గోవిందరావు మాట్లాడుతూ ధాన్యం తేమ శాతం తగ్గించుటకు జిల్లాలో గల 95 రైసు మిల్లులో తప్పని సరిగా డ్రైయర్స్ ఏర్పాటు చేయాలని సిసి కెమెరాలు, ఫ్లార్టెక్స్ మిషన్స్ ఏర్పాటు చేయాలని, రైసు మిల్లులు రిజిస్ట్రేషన్ చేయించాలని తెలిపారు. రానున్న ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు కావాల్సిన గోనె సంచులు సిద్దం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతీ రైతు పంట వివరానలు రైతుభరోసా కేంద్రాల్లో ఆన్‌లైన్ చేయించాలన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ దేవుళ్ళనాయక , జిల్లా సప్లయ్ అధికారి శివప్రసాద్, మిల్లర్స్ ప్రతినిధులు కె.రమేష్, శివ, అబ్బాయిబాబు, రైసు మిల్లర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రఘురాజు కృషితో బీటి రోడ్డు నిర్మాణం

శృంగవరపుకోట, జూలై 22, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు విన్నపం మేరకు ఉపముఖ్యమంత్రి పంచాయతీశాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు చొరవతో మండలంలో రెండు గ్రామాల్లో బీటిరోడ్ల నిర్మాణ పనులు మంజూరయ్యాయి. జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఎస్.కోట మండల కేంద్రం కోపరేటివ్ బ్యాంకు నుంచి పెదఖండేపల్లి ప్రభుత్వ పాఠశాల వరకు సుమారు రెండుకోట్ల రూపాయలతో బీటీ రోడ్డుకు నిర్మించనున్నారు. అలాగే కొట్టం ఆర్ఎండి బి.రోడ్డు నుంచి బందారువానిపాలెం వరకు సుమారు కోటి 80లక్షలతో బటి రోడ్డు నిర్మాణం చేపట్టఉన్నారు. ఈ ఈటీ రోడ్ల నిర్మాణాలు త్వరలో ప్రారంభం కానున్నాయి. బీటి రోడ్ల నిర్మాణలకు మంజూరు చేసిన ఉపముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ శాఖమంత్రి బూడి ముత్యాలనాయుడుకు ఎమ్మెల్సీ రఘురాజు ధన్యవాదాలు తెలిపారు.

## మణిపూర్ ఘటనకు నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ర్యాలీ

గజపతినగరం, జూలై 22, ప్రభాతవార్త




మణిపూర్ ఘటనకు నిరసిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి నాలుగు రోడ్ల జంక్షన్ విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. ర్యాలీ ఆద్యంతం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి డి.రాము మాట్లాడుతూ మణిపూర్ ఘటన కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. మహిళలకు సమానత్వం కోసం బిజెపి ప్రభుత్వం యుసీసీ తీసకొస్తామని గొప్పలు చెప్పుకుంటుందన్నారు. ఈదశలో మణిపూర్‌లో స్త్రీలను నగ్నంగా ఊరేగిస్తున్నటువంటి వాళ్లపై ఎటువంటి చర్యలు తీసకోకుండా కాలయపన చేస్తుందని విమర్శించారు. మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం మహిళల్లో సమానత్వం తీసకొస్తామంటే ఎలా నమ్మాలని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కులాల మధ్య మతాల మధ్య ఘర్షణ సృష్టిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరచి మణిపూర్ సంఘటనకు కారుకులైన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కె.జగదీష్, డివైఎఫ్ఐ నాయకుడు రు ఉరద ప్రసాద్, నాయుడు పాల్గొన్నారు.

## రోడ్లన్నీ జలమయం



గజపతినగరం, జూలై 22, ప్రభాతవార్త

శనివారం సాయంత్రం రెండు గంటలపాటు విస్తారంగా కురిసిన వర్షంతో గజపతినగరం, పురిటిపెంట గ్రామాల్లో రోడ్లన్నీ జలమయంగా మారాయి. ప్రదానంగా గజపతినగరం సిమ్మెంటు రోడ్డు మెంటాడ రోడ్డు చెరవులను తలపించాయి. మామిడి బంద కాలనీ, మండల వారి కాలనీలో మోకాలు లోతు నీరు చేరింది. దీంతో ప్రజలు బయటకు వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు.

## పుష్కలంగా సాగునీరు ప్రవాహం : ప్రత్యేక దృష్టి సారించిన ఇరిగేషన్ డిఈఈ రవికుమార్



వీరఘట్టం, జూలై 22, ప్రభాతవార్త

ఈ నెల 20వ తేదీన తోటపల్లిలో సాగునీటిని విడుదల చేసిన సంగతి పాఠకులకు విధతమే. అయితే శనివారం నాటికి సాగు నీరు పాలకొండ మండలంలోని ఎం.సింగ పురం వద్ద పుష్కలంగా, నిండు కుండలా ప్రవహిస్తుంది. ప్రజాప్రతినిధులు ఆదేశాల మేరకు నీటి పారుదల శాఖ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణతో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు. వీరఘట్టం మండలంలోని హుస్సేన్‌పురం వద్ద మూడు అడుగులు సాగునీటితో జలకళ కళకళలాడుతుంది. సాగునీరు విడుదల చేసినప్పటి నుంచి నీటి పారుదల శాఖ పాలకొండ సబ్ డివిజన్ డీఈఈ దమలపాటి రవికుమార్ ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. శనివారం కూడా ఆయన నీటి ప్రవాహం ఏ మేరకు ఉంది అనే విషయాన్ని ఆయన కాలువల పైకి నేరుగా వెళ్లి ప్రత్యేక పరిశీలన చేశారు. ఈ సందర్భంగా నీటి పారుదల సిబ్బందికి కూడా శివారు ప్రాంతాల వరకుసాగునీరు అందించేందుకు ఏ విధమైన చర్యలు చేపట్టాలి, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలను వారికి క్షుణ్ణంగా తెలియజేశారు. ఏదేమైనా ఈ ఏడాది రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఖరీఫ్‌కు పుష్కలంగా నీరు అందించడమే ధ్యేయంగా ముందుకు వెళ్లడం హర్షనీయం. ఇదే విధానం కొనసాగితే రానున్న రోజుల్లో సాగునీరు ఇబ్బందులు లేకుండా ఉండటం ఖాయమని రైతులు భావిస్తున్నారు.

## పకడ్బంధీగా ఓటరు జాబితాలను పరిశీలించండి

### టీడీపీ పట్టణశాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ

వీరఘట్టం, జూలై 22, ప్రభాతవార్త



ఎన్నికల కమిషన్ సూచించిన ఓటరు జాబితాలను ఏ విధంగా పరిశీలించాలి అనే అంశంపై బూత్‌లెవల్ ఏజెంట్లకు శనివారం పార్టీ కార్యాలయంలో అవగాహన కల్పిం చారు. ప్రభుత్వం నియమించిన బిఎల్ఓలతో వెళ్లి ఓటరు వెరిఫికేషన్ చేయాలని తెలుగు దేశం పార్టీకి చెందిన బిఎల్ఎలకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఎవరైనా వాలంటీర్లు పాల్గొంటే ఫోటులు తీసి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాల న్నారు. ఏది ఏమైనా ఏ ఒక్క ఓటరు తప్పిపోవడానికి వీలు లేదన్నారు. తెలుగు యువత పట్టణ అధ్యక్షులు పప్పల మహేష్, బల్ల హరి, యూనిట్ ఇన్‌చార్జ్ తూముల రమేష్, సీనియర్ నాయకులు సింహాచలం, టీడీపీ చాంపియన్ జలుమూరు ప్రవీణ్‌కుమార్, 13 మంది బిఎల్ఎలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ద్వారా ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం

సంతకవిటి, జూలై 22, ప్రభాతవార్త



జగనన్న సురక్ష ద్వారా ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం చేకూరేలా సచివాలయ సిబ్బంది పని చేయాలని తహశీల్దార్ సులోచనరాణి అన్నారు. శనివారం మందరాడ సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష సమావేశంలో మాట్లాడారు. 19 రకాల సర్టిఫికేట్లును ఈ పథకం ద్వారా అందించడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే జగనన్న సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టారని అన్నారు. ఏ ఒక్క లబ్ధిదారుడికి అన్యాయం జరగకూడదనే ఆలోచనతోనే ఈ పథకాన్ని పెట్టినట్లు ఆమె తెలిపారు. జగనన్న సురక్ష ద్వారా కుల, ఆదాయ ధృవీకరణపత్రాలతో పాటు ఇతర పత్రాలను కూడా అవసరమైన లబ్ధిదారులకు అందించడం జరిగిందని అన్నారు. అయితే పథకం పెట్టిన తీరు అభినందనీయమని అన్నారు.

**జగనన్న సురక్షతో అనేక లాభాలు...**

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు అనేక లాభాలు ఉన్నాయని ఎంపీడీఓ మురళీ అన్నారు. శనివారం మందరాడ, కాకరాపల్లి గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష సభలో ఆయన మాట్లాడారు. అనేక సంక్షేమ పథకాలకుసంబంధించి లబ్ధిదారులు గుర్తింపుతో పాటు ధృవీకరణ పత్రాలు జారీ చేయడంలో ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రెండు పంచాయతీల్లో ధృవీకరణపత్రాలు జారీ చేయడంతో పలుసంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన వివరించారు. సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ 2 కేజీబివి పాఠశాల ఆకస్మిక తనిఖీ



రేగిడి, జూలై 22, ప్రభాతవార్త

మండలం దేవుదల కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం నందు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు మేరకు మండల రెండవ విద్యాశాఖ అధికారి బి.ఎరకయ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో గల స్టాక్ రూంకు వెళ్లి పిల్లలకు అందిస్తున్న అన్ని రకాలకు సంబంధించిన సరుకులను కొలతల వారీగా తనిఖీ చేపట్టారు. ఉపాధ్యాయుల హాజరు వారి యొక్క ప్రణాళికను విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని ప్రతి తరగతిగదికి వెళ్లి పరిశీలించారు. పిల్లలకు వర్షాకాలంలో వేడినీరు అందించాలని ఇటీవల కాలంలో పిల్లలకు వస్తున్న కండ్ల కలకలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ఎం.లక్ష్మీకు సూచించారు. అన్ని తరగతులకు వెళ్లి పిల్లలకు సరైన సమయంలో సరైన ఆహారం ఇస్తుంది లేనిది పిల్లలు నుంచి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సిబ్బందితో మాట్లాడుతూ సమయపాలన పాటించి మంచి విద్యాబోధన చేయాలని రానున్న సంవత్సరంలో హాజరు మరింత పెంచాలని సూచించారు. పాఠశాల సిబ్బంది, ఎంఆర్‌సి అకౌంటెంట్ కె.సూర్యారావు, తదితరులు పాల్గొన్నారు.

## జీఎంఆర్ కేర్ ఆసుపత్రిలో అరుదైన చికిత్స : డా.రాజశేఖర్

రాజాం, జూలై 22, ప్రభాతవార్త




రాజాం పట్టణంలో జిఎంఆర్ కేర్ ఆసుపత్రిలో రేగిడి మండలం, అంబకండి గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి రెండుసార్లు న్యూరో సర్జరీ, క్రోనియోటోమి, క్రోనియోప్లాస్టీ అనే చికిత్సలు ఆధునిక సాంకేతికంతో విజయవంతంగా పూర్తి చేసి సేవలందించిన వైద్య బృందానికి బాధిత కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాధిత బంధువులు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో అరుదైన చికిత్సలు అందించడంలో ఈ ఆసుపత్రి స్థాపించిన ప్రముఖ పారిశ్రామికవేత్త గ్రంథి మల్లిఖార్జునరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి ఎండి రాజేంద్ర మాట్లాడుతూ రాజాం జిఎంఆర్ కేర్ ఆసుపత్రి ఆధునిక సాంకేతికంతో ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యసేవలను అందించి మొదట స్థాయి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిగా తయారు చేసిన వైద్య బృందాన్ని కొనియాడారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా అరుదైన వ్యాధులకు ఉచితంగా మెరుగైన వైద్యం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఆసుపత్రిలో (కార్డియాలజీ) గుండెకి సంబంధించిన చికిత్సలను త్వరలో అందుబాటులోకి తెస్తామని ఈ సమావేశంలో తెలిపారు. సమావేశంలో ఆసుపత్రి ఎండి డి.రాజేంద్రతో పాటు డాక్టర్ కిషోర్, డాక్టర్ కిరణ్, చక్రపాణి, ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్ రీజనల్ రీసెర్చ్ ఆసుపత్రిగా పలాస కిడ్నీ ఆసుపత్రి

### పేద ప్రజల ఆరోగ్య ప్రధాత వైఎస్సార్ : రాష్ట్ర మంత్రి డా.సీదిరి

పలాస, జూలై 22, ప్రభాతవార్త



పేద ప్రజలకు ఆరోగ్య ప్రధాతగా నిలిచిన దివంగత మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో గల రెండు వందల పడకల కిడ్నీ ఆసుపత్రి వద్ద డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ మనిషి జీవితంలో ఆరోగ్యభద్రత ఎంతో అవసరమైనదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యప్రదేశ్‌గా చూడాలనేది దివంగత మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్సార్ కల అని అన్నారు. అందుకే పేద వాడికి సంపూర్ణ ఆరోగ్యం అందించడానికి ఆరోగ్యశ్రీ పథకంతో శ్రీకారం చుట్టారని తెలిపారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ప్రజలకు ఆరోగ్యం కోసం ఎన్నో పథకాలు తీసుకు వచ్చారని అన్నారు. ఉద్దాన ప్రాంత ప్రజలకు కిడ్నీ వ్యాధుల పట్ల శాశ్వత పరిష్కారం చేసేందుకు రెండు వందల పడకల కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయడం మన ప్రాంతంపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఉన్నబాధ్యత ఎంతో గుర్తు చేస్తుందని అన్నారు. ఇప్పటికే ఆసుపత్రిలో సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్‌తో పాటు పూర్తిస్థాయి సాంకేతిక పరికరాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే మెడికల్, నాన్ మెడికల్ సిబ్బందిని ఎంపిక చేయడం జరిగిందని ప్రజా ఆరోగ్యాన్ని అందించేందుకు అన్ని విధాలా సిద్దంగా ఉన్నామని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ విగ్రహం ఏర్పాటు చేసి ఇక్కడ పూర్తిస్థాయిలో పచ్చని వాతావరణాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. విగ్రహం చుట్టూ మంచి పార్కు తయారు చేస్తామని అన్నారు. వైఎస్సార్ ఆశయసాధన కోసం నిరంతరం శ్రమిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మందస ఎంపిపి డొక్కరి దానయ్య, పలాస ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీ శంకర్, పిఎసిఎస్ అధ్యక్షులు పైల చిట్టిబాబు, దువ్వాడ మధుకేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, మీసాల సురేష్, పట్టణ అధ్యక్షులు సనపల సింహాచలంతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పళ్లనీ పట్టించుకోండి ..



అందంలో చిరునవ్వుదీ ప్రధాన పాత్రే! ఆత్మవిశ్వాసాని నవ్వూ ప్రతీకే. అది సహజంగా కనిపించాలంటే దంతాలు ఆరోగ్యంగా ఉండాలి కదా? అంతేకాదు ఆరోగ్యంగా లేని నోరు ఎన్నో అనారోగ్యాలకీ దారితీస్తుంది. సంరక్షించుకోవాలా.. అయితే కొన్నింటికి వీలైనంత దూరంగా ఉండమంటున్నారు నిపుణులు. .

**పుల్లటివి:** ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్ సి పండ్ల నుంచి పుష్కలంగా లభిస్తుంది. కానీ అందులో ఉండే యాసిడ్ గుణాలతోనే దంతాలకు ఇబ్బంది. ఇవి పిహెచ్ స్థాయులు తగ్గేలా చేస్తాయి. దాంతో ఎనామిల్ పొర దెబ్బతింటుంది. అలాగని తీసుకోకుండానూ ఉండలేం. కాబట్టి, వీటిని తీసుకున్నాక వెంటనే నీటితో పుక్కిలించండి. జ్యూస్‌లైతే స్ట్రాతో తాగితే పళ్లపై ప్రభావం తక్కువ.

**చల్లపదార్థాలు :** వేసవిలోనే కాదు కాలమేదైనా ఐస్‌క్రీమ్ అంటే మనసు పారేసుకుంటారు. అమ్మాయిలు. చల్లటి నీరు సరేసరి! కానీ చల్లదనం పళ్లపై దుష్ప్రభావాలు పడేలా చేయగలదు. చక్కెరలూ పళ్లకు శత్రువులే, క్యారమెల్, టాఫీ, గమ్మీలూ ఈ కోవకే చెందుతాయి. ఎప్పుడో ఒకసారి అయితే సరే తరచూ తీసుకుంటోంటే కళ్లెం వేయడమే మేలు.

**బ్రెడ్, బిస్కెట్లు :** వండుకునే ఓపిక లేకపోతే.. మన చూపు మళ్లేది బ్రెడ్, బిస్కెట్ల వైపే వీటిల్లోని కొన్ని రకాల కార్బోహైడ్రేట్లు చక్కెరగా మారి, పళ్లకి చేటు చేస్తాయి. బ్యాక్టీరియా ఉత్పత్తికీ కారణమవుతాయి. వీలైనంత దూరంగా ఉండటమే మేలు.

**కార్బొనేటెడ్ పానీయాలు:** విందులు, స్నేహితులతో ముచ్చట్లు. ఏదైనా చేతిలో చల్లగా సోడానో కూల్‌డ్రింకో ఉండాల్సిందే. వీటిల్లోని యాసిడ్లు పళ్లలో పుచ్చు, నోటిఅనారోగ్యాలకీ కారణమవుతాయి. కాఫీ.. ఉదయాన్నే **తలనొప్పిగా ఉన్నా..** ఏమీ తోచకపోయినా గుర్తొచ్చేది కప్పు కాఫీనే! మనసు ఉత్తేజపరిచే పానీయం దంతాలకు శత్రువే దీనిలోని కెఫిన్, చక్కెరలే కాదు. యాసిడ్ గుణాలు అన్నీ దంతసరికి చేటు చేస్తాయి. వీలైనంత తగ్గించాలి. తాగిన వెంటనే నోరు శుభ్రం చేసుకోవాలి. ❑

# క్రమశిక్షణ ఉంటే ఏదైనా సాధించొచ్చు..

**మిస్ ఒరెగాన్ యూఎస్ఎ అందాల పోటీల ఫలితాలు ప్రకటిస్తున్నారు! అందరూ అనుకున్నట్లు ఇంగ్లీష్ పేరు కాకుండా మంజు అనే భారతీయ పేరు వినిపించే సరికి అంతటా ఆశ్చర్యం. అంతకంటే ఆసక్తికరం.. ఆమె అంతరిక్ష శాస్త్రవేత్త కావడం. సామాజిక కార్యకర్తగానూ ఎన్నో సేవలందిస్తోందీమె.**

మంజుకి నాలుగేళ్లప్పుడు బెంగళూరు నుంచి అమెరికాలోని ఒరెగాన్‌కు వచ్చి స్థిరపడింది ఆమె కుటుంబం. అమ్మ గీత, నాన్న ఫణి, వీళ్ల విత్తన పరిశోధన ల్యాబ్‌ని నిర్వహించేవారక్కడ. చిన్న తనంలో తండ్రితో కలిసి అంతరిక్ష ప్రదర్శనశాల కెళ్లినప్పుడు. కల్పనా చావ్లా కథ వింది. అప్పట్నుంచీ మంజు కలలన్నీ నింగిలోని నక్షత్రాల చుట్టే తిరిగేవి. అంతరిక్షంపై ప్రేమతో ఒరెగాన్ విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ చేసింది. చేస్తే నాసాలోనే ఇంటర్న్‌షిప్ చేయాలన్నది నా కల. కానీ నాసా నుంచి అనుమతి దొరకలేదు. ఒకటి కాదు వంద సార్లు దరఖాస్తు చేశాక.. సరిగ్గా వందోసారి ఒప్పుకొంది. అలబామాలోని మార్షల్ స్పేస్ ఫ్లైట్ సెంటర్‌లో పనిచేసే అవకాశం వచ్చింది. అది విజయవంతం కావడంతో నాసాకే చెందిన జాన్సన్ స్పేస్ సెంటర్‌లో మరో నాలుగు



అంతరిక్ష పరిశోధనల్లో పనిచేసే అవకాశం వచ్చింది. ఆ అనుభవంతో వైట్‌హౌస్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలసీ విభాగంలో పనిచేశా అనే మంజు బయో ఆస్ట్రోనాటిక్స్‌లో పిజి పూర్తి చేసింది. గతేడాది చంద్రుడిపైకి నాసా పంపిన ఆర్టెమిస్-1కు క్యాప్సుల్ డిజైన్ చేయడంలోనూ కాక్‌పిట్ రూపకల్పనలోనూ కీలకంగా పనిచేసింది. అంతరిక్షంలోకి అడుగుపెట్టడానికి కావాల్సిన శిక్షణా తీసుకుంది.

**మిస్ అమెరికా పోటీలకు...** మంజు ఆసక్తి పరిశోధనల వరకే అనుకుంటే పొరపాటు. టీనేజీ వయసు నుంచే అందాల పోటీల్లోనూ పాల్గొనేది. చాలాసార్లు ఓటమి ఎదురైంది. కానీ ఆ వైఫల్యాలకు భయపడలేదామె. ఆ పోరాటతత్వం ఫలితమే 2017లో మిస్ బెంటన్ కౌంట్ యూఎస్ఎ, మిస్ వరల్డ్ కాలిఫోర్నియా–2019 పోటీల్లో విజేతని చేశాయి. తాజాగా మిస్ ఒరెగాన్ యుఎస్ఎ2023 కిరీటాన్ని అందించాయి. ఈ ఏడాది చివర్లో జరిగే మిస్ అమెరికా–2023 పోటీలకు నుంచి పోటీ చేయడానికి అర్హతను సాధించా. ఆత్మవిశ్వాసం ఉంటే గెలుపు మనదే అవుతుందనే నమ్మకం నాది అనే మంజూ మరోవైపు సేవా కార్యక్రమాల్లోనూ తనదైన ముద్ర వేస్తోంది.

**ఆపరేషన్ పీరియడ్...** కొన్ని దేశాల్లోని జైళ్లలో.. మహిళలకు నెలకు రెండు ప్యాడ్స్ మాత్రమే అందిస్తారట. ఇక గ్రామీణ ప్రాంతాల్లోని పేదపిల్లలు నెలసరి సమయంలో సరైన సదుపాయాల్లేక, ప్యాడ్స్ కొనే స్తోమతలేక చదువుకు దూరమవుతున్నారు. అందరికీ సమానవిద్య ఎలా చేరడం లేదో, నెలసరిలో అందాల్సిన మౌలిక సదుపాయాలు కూడా మహిళలందరికీ సమానంగా చేరడంలేదు. దీనిపై అందరికీ అవగాహన కలిగించాలనిపించింది. అలా 2015లో ఆపరేషన్ పీరియడ్ ప్రారంభించా. దాతల సాయంతో ప్రపంచవ్యాప్తంగా మూడులక్షల నెలసరి ఉత్పత్తు లని అందించా. ఇదింకా విస్తృతం చేయాలన్నది నా కల. నాన్న పార్కిన్‌సన్ వ్యాధికి గురై, స్పర్శ కూడా కోల్పోయారు. పరిష్కారం కోసం వెతికితే ఆర్ట్ థెరపీ గురించి తెలిసింది. చిత్రలేఖనంతో దీని తీవ్రతను తగ్గించొచ్చని తెలిసింది. నాన్న ఈ కళతో కోలుకున్నారు. ఆ స్ఫూర్తితో 2020లో పెయింటింగ్ విత్ పార్కిన్‌సన్స్ ఎన్జీవో స్థాపించా. ఈ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి ఏడాదిపాటు 12 కాన్వాస్‌లున్న పెయింటింగ్ కిట్ ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. ఆన్‌లైన్‌లో మా వాలంటీర్లు సలహాలు, సూచనలిచ్చి పెయింటింగ్స్ వేయడంలో శిక్షణనిస్తారు. దీంతో ఏకాగ్రత పెరిగి క్రమేపీ నరాల పనితీరు మెరుగుపడుతుంది. అనే మంజు.. సిటిజన్ స్కల్ ప్రొడక్షన్స్ సిరీస్‌లో నాలుగేళ్లుగా నటిస్తోంది. 'యు కెన్ బి ఆల్ ది థింగ్స్.. యు వాంట్ టు బీ' అనే పుస్తకం రాసింది. విద్యార్థులకు స్టెమ్. అంతరిక్ష పరిశోధనలపైఉ వర్క్‌షాపుల ద్వారా అవగాహన కలిగిస్తోంది. సమయపాలన, క్రమశిక్షణ ఉంటే ఏదైనా సాధించొచ్చు అంటోంది మంజు. ❑



# కొత్త బంధంలోకి అడుగిడుతోంటే..



**ఒకసారి పెళ్లయ్యాక ఎన్ని ఇబ్బందులెదురైనా అతనితోనే.. అన్న తత్వం కాదిప్పటి తరానిది. అవతలి వ్యక్తితో సమస్య ఉంటే విడిపోవడానికే మొగ్గు చూపుతున్నారు. మరో వ్యక్తితో కలిసి నడవడానికి సిద్ధమవుతున్నారు. అయితే.. ఈ పొరపాట్లు చేయొద్దు అంటున్నారు నిపుణులు.**

❖ గత బంధం చేదు జ్ఞాపకాలను మిగిలిస్తే.. దాన్నుంచి త్వరగా బయటపడటం కష్టం. ఇంట్లో వాళ్ల కోసమో.. సమాజం కోసమో ఒకసారి 'సరే'నన్నాక ధైర్యంగా అడుగు ముందుకు వేయండి. మునుపటి వ్యక్తితో కొత్తవారిని పోల్చడం. అనుమానించడం లాంటివి వద్దు. సందేహాలుంటే లోలోపలే మదన పడొద్దు. ఊహించుకోవద్దు. ధైర్యంగా నివృత్తి చేసుకోండి. పర్లేదు అనుకున్నాకే నిర్ణయం తీసుకోండి.

❖ రెండో పెళ్లి ఇప్పుడు సహజం అని ఎవరెన్ని చెప్పినా.. కొంచెం భిన్నంగా చూడటం ఖాయం. దీనికి మానసికంగా సిద్ధమైపోండి. తప్పు అవతలి వారిదైనా ఆ ప్రభావం ఎంతో కొంత మీమీద తప్పక ఉంటుంది. అలాగని ప్రతి ఒక్కరి చూపునీ, మాటనీ తప్పు పడుతూ కూర్చుంటే మీ మనసే గందరగోళంగా మారుతుంది. ఇలాంటివి సహజం.. పట్టించుకోవద్దు అని మీకు మీరే చెప్పుకొంటూ మనసును స్థిమితపరుచుకోండి. వారి మాటలపై కాక మీ బంధంపై దృష్టి పెట్టండి.

❖ గతం గతః ఇది పాత బంధానికీ వర్తిస్తుంది. 'వద్దు' అనుకున్నాక దాని గురించి ఆలోచించొద్దు. ఆ వ్యక్తి గురించిన ప్రస్తావనా వద్దు. బాధైనా, జ్ఞాపకమైనా అతని గురించి చర్చించొద్దు. ఎంత గొప్ప భావాలున్న వ్యక్తికైనా అది అన్నిసార్లూ మింగుడు పడదు. పాత జీవితాన్ని, మనిషినీ వదిలేశా అని నిర్ణయించుకున్నాకే కొత్త వ్యక్తిని స్వాగతించండి లేదంటే ఇద్దరికీ అశాంతే.

❖ రెండో బంధంలోకి అడుగు పెడదా మనుకోగానే ఎదుటివారిని మెప్పించాలని మిమ్మల్ని మీరు మార్చుకోవడంపై దృష్టి పెట్టొద్దు. అవతలి వ్యక్తిని గమనించండి. మీకు ఎంతవరకూ సరిపోతారో చూసుకోండి. ఎక్కడెక్కడ సర్దుకుపోవాలో అంచనా వేసుకోండి. పర్లేదు. కలిసి నడవొచ్చు అన్నాకే నిర్ణయం తీసుకోండి. దీనికి సమయం పడుతుంది. అది మీకు మీరు కచ్చితంగా ఇచ్చుకోండి. అప్పుడు తర్వాత బాధ పడాల్సిన పనుండదు. ❑

## చెలి చిట్కా

పులిహోర కోసం అన్నం వండుతున్నప్పుడు ఎసరులో చెంచా వెనిగర్ లేదా రెండు చెంచాల నిమ్మరసం వేయండి. అన్నం అతుక్కోకుండా పొడిగా.. మల్లె పువ్వులా తెల్లగా వస్తుంది. ❑

# తరగడం తేలిక !




జ్యూసులు, సలాడ్లు.. ఇతరత్రా వంటకాల్లో అలంకరణ కోసం, రుచికోసం డ్రైఫ్రూట్స్ వాడకం బాగా పెరుగుతోంది. అయితే వీటిని సన్నగా పలుకుల్లా తరగడం అంత సులభం కాదు. చాకుతో తరగాలంటే చాలా ఓపిక ఉండాలి. ఏ మాత్రం అశ్రద్ధగా ఉన్నా వేళ్లు తెగుతాయి. మనకా కష్టం లేకుండా చేసేందుకు మచ్చిన పరికరమే డ్రైఫ్రూట్ స్లైసర్. సన్నగా గొట్టంలా ఉన్న ఈ పరికరంలో బాదం, జీడిపప్పులు వంటి వాటిని వేసి, అటూ ఇటూ తిప్పితే చాలు. సన్నని పలుకులు క్షణాల్లో సిద్ధమవుతాయి. ❑

# దేవుడి శిక్ష నుంచి తప్పించుకోలేరు..

అంతర్వాణి

**'అన్యాయము చేయువాడు** ఇంకను అన్యాయమే చేయనిమ్ము, అపవిత్రుడైన వాడు ఇంకను అపవిత్రుడుగాను యుండనిమ్ము, నీతిమంతుడు ఇంకను నీతిమంతుడుగానే యుండనిమ్ము, పరిశుద్ధుడు ఇంకను పరిశుద్ధుడుగానే యుండనిమ్ము, ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వానివాని క్రియచొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది' (ప్రకటన 22:11,12). గత మేనెల మొదటివారంలో మణిపూర్‌లో ఇద్దరు మహిళలను దిగంబరంగా ఊరేగించి, వారిలో ఒక మహిళపై సామూహిత అత్యాచారానికి పాల్పడ్డారు. అడ్డొచ్చిన మహిళ తండ్రి, సహోదరుడిని సైతం హతమార్చారు. ఈ ఉదంతానికి సంబంధించిన ఒక వీడియో ఇటీవల సోషల్‌మీడియాలో రావడంతో దేశమంతా ఈ సంఘటనపై నిరసనలు జరుగుతున్నాయి. ఆ దారుణానికి పాల్పడిన వారిపై ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వీడియో బయటికి రావడంతో నలుగురిని అరెస్టు చేసినట్లు అక్కడి పోలీసులు చెబుతున్నారు. గత మూడునెలలుగా మణిపూర్‌లో మైతీస్, కుకీస్, నాగాల మధ్య జాతుల విబేధాలతో హింసలు జరుగుతున్నాయి. ఇందులో అధికంగా నష్టపోయింది కుకీస్, నాగాలు. మైతీస్ 53శాతం ప్రజలు ఉండగా, కుకీస్, నాగాలు 40శాతం, మిగిలినవారు ముస్లిములు ఉన్నారు. నాగాలు, కుకీస్‌లు ఎస్టీలకు సంబంధించిన వారుమాత్రమేకాక వీరంతా ఇచ్చుమిచ్చు క్రైస్తవులుగా చలామణి అవుతున్నవారే. మైతీస్‌లను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు మణిపూర్ కోర్టులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. దీంతో గొడవలకు ఆజ్యం పోసినట్లుగా అయ్యింది. మైతీస్‌లు కుకీలు, నాగాలపై దాడులకు పాల్పడుతూ, వారి గృహాలను, చర్చిలను తగులబెడుతున్నారు. ఇద్దరు మహిళలపై చేసిన దాడులకు ప్రపంచమే నివ్వెరపోయేలా చేసింది. సిగ్గుతో తలదించుకునే విధంగా ప్రవర్తించిన తీరు, హృదయవిదారకం. దేవుడు ఎందుచేత మౌనంగా ఉన్నాడు అని చాలామంది ప్రశ్న. దేవుడి మౌనం వెనుక గొప్ప సంకల్పం, ప్రణాళికలు ఉన్నాయి. అన్యాయస్తులు, అపవిత్రులకు ఆయన తీర్పు తీర్చనై ఉన్నాడు. ఇలాంటి దారుణాలకు పాల్పడినవారిపై ప్రతీకార చర్యలకు మనం పూనుకోకూడదు. దేశంలో చట్టాలు, న్యాయస్థానాలు ఉన్నాయి. వీటి ద్వారా పోరాడవచ్చు. అంతిమంగా దేవుడే వారికి తీర్పుతీరుస్తాడు. జాతుల అహంకారంతో విర్రవీగేవారిని దేవుడు గమనిస్తున్నాడు. 'కీడువలన జయింపబడక, మేలు చేత కీడును జయించుము' (రోమా 12:21). 'యెహోవా మనకు న్యాయాధిపతి, యెహోవా మన శాసనకర్త, యెహోవా మన రాజు ఆయన మనలను రక్షించును' (యెషయా 33:22) ఇలా చెప్పడం తేలిక, కాని భరించడం మాత్రం చాలాకష్టమే. బాధిత మహిళలకు జరిగిన అన్యాయం చాలా పెద్దది. వారిని నగ్నంగా వీధుల్లో తిప్పి, దాదాపు వందమంది పురుషులు వారిని చుట్టుముట్టి, అవమానించిన తీరు సిగ్గుచేటు. వారెంతటి మానసిక క్షోభకు గురై ఉంటారో ఊహించడం కూడా కష్టమే! తమకు అమ్మలు, అక్కచెల్లెళ్లు ఉన్నారనే వాస్తవాన్ని మర్చిపోయి, ఈ దారుణాలకు పాల్పడ్డారు. దేవుడి ఉగ్రత నుంచి ఎవరూ తప్పించుకోలేరు.



-పి.వాణిపుష్ప

# చినుకుల్లో పకోడీ రుచులు

**వర్షంలో వేడివేడి పకోడీలు ఉంటే? ఆహా ఇంతకు మించిన కాంబినేషన్ ఏముంటుంది చెప్పండి. అలాగని ఎప్పుడూ ఒకేరకం తినలేం కదా. అందుకే కాస్త భిన్నంగా ఆలోచించి, ఇలాంటి వెరైటీ పకోడీలని ప్రయత్నించి చూడండి. రుచి, పోషకాలని సొంతం చేసుకోండి.**

## హక్కా చైనీస్ పకోడా...



**కావాల్సినవి :** బోన్‌లెస్ చికెన్–900గ్రా. షెజువాన్ సాస్–3 చెంచాలు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి- చెంచా, వెల్లుల్లి పలుకులు–రెండు చెంచాలు, తరిగిన ఉల్లికాడలు–రెండు చెంచాలు, సోయాసాస్–రెండు చెంచాలు, ఉప్పు- రుచికి తగినంత, కొత్తిమీర తరుగు–పావుకప్పు, మొక్కజొన్న పిండి–అరకప్పు, మైదా–అరకప్పు, నీళ్లు–కప్పు, బేకింగ్‌సోడా–చెంచా, నూనె తగినంత.

**తయారీ :** శుభ్రం చేసిన చికెన్‌ని చిన్న ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. ఇలా అయితే త్వరగా వేగుతాయి. వీటికి షెజువాన్ సాస్, పచ్చిమిర్చి ముక్కలు, వెల్లుల్లి పలుకులు, ఉల్లికాడలు తరుగు, సోయాసాస్, ఉప్పు, కొత్తిమీర వేసి కలపాలి. సమయం ఉంటే రాత్రంతా మారినేట్ చేసి పెట్టుకోవచ్చు. వేయించడానికి ముందు మొక్కజొన్నపిండి, మైదా తగినన్ని నీళ్లు వేసి కలపాలి. పకోడీలు వేయడానికి ముందు మాత్రమే బేకింగ్ సోడా వేసుకోవాలి. ఆ తర్వాత నూనెలో చిన్నచిన్న పకోడీల్లా వేయించుకోవడమే ఎంత ఎక్కువ సేపు మారినేట్ చేసి ఉంచితే ముక్కకి ఉప్పు కారం అంతబాగా పట్టి రుచిగా ఉంటాయి.

## కార్న్ పకోడీ..



**కావాల్సినవి :** స్వీట్‌కార్న్–రెండు కప్పులు, ఉల్లిపాయ, ఒకటి, సెనగపిండి–కప్పు, బియ్యప్పిండి–రెండు చెంచాలు, పసుపు–పావు చెంచా, కారం–అర చెంచా, అల్లం, వెల్లుల్లి పేస్ట్–అరచెంచా, చాట్ మసాలా–పావు చెంచా, ఇంగువ–చిటికెడు, కరివేపాకు–రెబ్బ, ఉప్పు–తగినంత, నూనె–సరిపడ.

**తయారీ :** ఉడికించిన మొక్కజొన్న గింజలు, సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు. వీటిని మిక్సీలో కచ్చాపచ్చాగా రుబ్బుకోవాలి. దీనికి సెనగపిండి, బియ్యప్పిండి, పసుపు, కారం, చాట్‌మసాలా, అల్లంవెల్లుల్లి పేస్ట్, ఇంగువ, ఉప్పు, కరివేపాకు వేసి నీళ్ల వేయకుండా ఈ మిశ్రమాన్ని కలపాలి. పచ్చగా అనిపిస్తే కాస్త సెనగపిండి కలపొచ్చు. తగినంత నూనెలో పకోడీలు వేయించుకోవడమే. ఇవి కరకరలాడుతూ చాలా రుచిగా ఉంటాయి.

## మొలకల పకోడి



**కావాల్సినవి :** మొలకొచ్చిన పెసలు–ఒకటింపావు కప్పు, బియ్యప్పిండి–రెండు చెంచాలు, పుదీనా తరుగు–రెండు చెంచాలు, వెల్లుల్లిపేస్–పావుచెంచా, అల్లంముద్ద–పావుచెంచా, పచ్చిమిర్చి పేస్ట్–అరచెంచా, ఉప్పు, నూనె- తగినంత, కొత్తిమీర తరుగు–చెంచా, ఉల్లిపాయముక్కలు–పావుకప్పు.

**తయారీ :** పెసలని రాత్రంతా నానబెట్టి.. వస్త్రంలో మూటకడితే సాయంత్రానికి మొలకలొస్తాయి, వీటిని కచ్చాపచ్చాగా మిక్సీ పట్టుకోవాలి. ఇందులో బియ్యప్పిండి, పుదీనా తరుగు, కొత్తిమీర తరుగు, ఉప్పు, అల్లంవెల్లుల్లి పచ్చిమిర్చి పేస్ట్, ఉల్లిపాయ ముక్కలు వేసుకుని నీళ్లు ఎక్కువ వేయకుండాకలపాలి. తగినంత నూనెలో వేయించుకుంటే కరకరలాడే మొలకల పకోడీలు సిద్ధం.

## సోయా పకోడా..



**కావాల్సినవి :** సోయాచంక్స్ రెండు కప్పులు, నీళ్లు–2 కప్పులు, పచ్చిమిర్చి–మూడు, అల్లం–అంగుళం ముక్క, వెల్లుల్లి రెబ్బలు–ఐదు, కారం–2 చెంచాలు, ధనియాల పొడి–చెంచా, పసుపు–అర చెంచా, గరంమసాలా–అర చెంచా, ఉప్పు–తగినంత, చాట్‌మసాలా–చెంచా, పెరుగు–మూడు చెంచాలు, మొక్కజొన్నపిండి–మూడు చెంచాలు, మైదా–మూడు చెంచాలు, తరిగిన కొత్తిమీర–చెంచా, నూనె–వేయించడానిక సరిపడా.

**తయారీ :** ఒక పాన్‌లో రెండుకప్పుల నీళ్లు తీసుకుని సోయాచంక్స్ వేసి రెండు నిమిషాలపాటు ఉడికించుకోవాలి. చల్లారాక వడకట్టి సోయాచంక్స్‌లోని ఎక్కువగా నీళ్లని పిండేయాలి. పచ్చిమిర్చి, అల్లం, వెల్లులను వేసి కచ్చాపచ్చాగా మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని సోయాచంక్స్‌లో వేసి, కారం, ధనియాలపొడి, పసుపు, గరంమసాలా, ఉప్పు, చాట్‌మసాలా, పెరుగు, మొక్కజొన్నపిండి, మైదా, కొత్తిమీర తరుగు వేసి బాగా కలపాలి. చివరిగా కొద్దిగా ఫుడ్‌కలర్ వేసుకోవాలి. స్టౌ వెలిగించి కడాయిలో నూనె పోసి వేడెక్కాక సోయా మిశ్రమాన్ని చిన్న చిన్న పకోడీల్లా వేసుకోవడమే. టొమాటోసాస్‌తో తింటే చాలా బాగుంటాయి.

## మెంతి పకోడీ ...



**కావాల్సినవి :** మెంతాకు–ముప్పావుకప్పు, సెనగపిండి–కప్పు, కొత్తిమీర తరుగు–పావుకప్పు, పచ్చిమిర్చి- మూడు, నిలవునా, సన్నగా తరిగిన ఉల్లిపాయలు–పావుకప్పు, పసుపు–పావుచెంచా, ఇంగువ -పావుచెంచా, ఉప్పు–రుచికి తగినంత, నూనె–వేయించడానికి సరిపడ.

**తయారీ :** ఒకపాత్రలో కాడల్లేకుండా తరిగిన మెంతికూర, సెనగపిండి, కొత్తిమీర, పచ్చిమిర్చి ముక్కలు, ఉల్లిపాయలు, పసుపు, ఇంగువ, ఉప్పు అవసరమైతే కొద్దిగా కారం వేసుకుని ఈ మిశ్రమాన్ని నీళ్లు పోసుకుంటూ మరీ జారు కాకుండా కలపాలి. స్టౌ మీద కడాయి పెట్టి నూనె పోసుకుని, వేడెక్కాక అందులో పిండిని కావాల్సిన సైజులో పకోడీల్లా వేసుకోవాలి. వీటిని గ్రీన్ చట్నీతో తింటే రుచి అదిరిపోతుంది. ❑

# అందానికి మేలు చేసే గుడ్డు

**గుడ్డు సంపూర్ణ పోషకాహారమనే విషయం మనకు తెలిసిందే. ఇందులో ప్రొటీన్లతో పాటు ఇతర పోషకాలూ సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ సంపూర్ణ ఆరోగ్యానికే కాదు. అందానికీ ఎంతో మేలు చేస్తాయంటున్నారు సౌందర్య నిపుణులు.**

- గుడ్డులోని తెల్లసొనను ముఖంపై పూతలా వేయడం వల్ల వయసు పెరిగే కొద్దీ ముఖ్యంపై వచ్చే ముడతలు, సన్నటి గీతలు రాకుండా ఉంటాయి. ఇలా చేయడం వల్ల చర్మం బిగుతుగా మారుతుంది. వారంలో రెండుసార్లు ఈ పూత వేసుకోవడం వల్ల యవ్వనంగా కనిపిస్తారు.
- కళ్ల కింద వాపును తగ్గించాలంటే గుడ్డులోని తెల్లసొనతో కంటి కింది భాగాన్ని నెమ్మదిగా మర్దన చేయాలి. అలా కాసేపు ఉంచి చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఆ తర్వాత అక్కడ కొబ్బరినూనె రాయాలి. ఇలా తరచూ చేయడం వల్ల కంటి కింది వాపు క్రమంగా తగ్గుతుంది.
- గుడ్డులోని తెల్లసొనలో రెండుమూడు చుక్కల టీట్రీ ఆయిల్ వేసి మొటిమలు ఉన్న ప్రాంతంలో నెమ్మదిగా రాయాలి. ఇలా చేయడం వల్ల మొటిమలు, వాటివల్ల వచ్చే మచ్చలు తగ్గిపోతాయి. అంతేకాదు జిడ్డు చర్మం ఉన్న వారు ఇలా చేయడం వల్ల చర్మంపై ఉండే జిడ్డు అదుపులో ఉంటుంది.
- ముందుగా గోరువెచ్చటి నీటితో ముఖ్యం కడుక్కొని తెల్లసొన రాయాలి. అది పూర్తిగా ఆరిన తర్వాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల చర్మరంధ్రాలు శుభ్రపడతాయి. ❑

## గ్రూప్స్ అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



ఇచ్ఛాపురం, జూలై 22, ప్రభాతవార్త

గ్రూప్స్ 1 మరియు 2 పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు సీడాప్ ఛైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. డాక్టర్ దక్కత త్రినాధరెడ్డి ఈ పుస్తకాలను అందజేశారు. తోట కిరణ్‌కుమార్, తట్ట చలపతిరావు, కీలు చంద్రశేఖర్, నూకల నవీన్, మట్ట సురేష్, వి.జ్యోతి, బడే దివ్య తదితరులకు ఈ పుస్తకాలను అందజేశారు.

## జ్ఞానభారతిలో జాతీయ జెండా ఆమోదిత దినోత్సవం

ఇచ్ఛాపురం, జూలై 22, ప్రభాతవార్త



స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో భారత జాతీయ జెండాఆమోదిత దినోత్సవాన్ని నిర్వహించారు. 1947 జూలై 22న భారత రాజ్యాంగం జాతీయ జెండా ఆవిష్కరణను ఆమోదించింది. సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాతో విద్యార్థులు మార్చ్ డ్రిల్ నిర్వహించారు. ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్‌ఎం రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్ బెహరా, పిఇటి కైలాస్ పండా పాల్గొన్నారు.

## స్వయంశక్తి సంఘాలు పొదుపు రెట్టింపు చేయాలి



ఇచ్ఛాపురం, జూలై 22, ప్రభాతవార్త

స్వయంశక్తి సంఘ మహిళలు తమ పొదుపు రెట్టింపు చేసుకోవాలని 6వ వార్డు కౌన్సిలర్ పరపట మంజులత రెడ్డి చెప్పారు. వార్షిక మహాసభ సమావేశం కస్పా గౌడవీధి, సిందిరివీధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఓ బాలరాజు, ఆర్‌పి రవికుమారి, స్వయంశక్తి సంఘ మహిళలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో ప్రజలు సంతృప్తి

ఇచ్ఛాపురం, జూలై 22, ప్రభాతవార్త



జగనన్న సురక్ష శిబిరాల ద్వారా ప్రజలు సంతృప్తి చెందుతున్నారని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. లొద్దపుట్టి సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, సీడాప్ ఛైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, ఆశి పురుషోత్తం, సర్పంచ్ ఆశి సులోచనరెడ్డి, కారంగి మోహనరావు, ఆశి దాలయ్యరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ గురుప్రసాద్, ఎపిఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే భిర్లంగి సచివాలయం పరిధిలో నిర్వహించిన సురక్ష శిబిరంలో రెడ్డిక కార్పోరేషన్ ఛైర్మన్ దుక్కలోకేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, బదకల మోహన్‌దాస్, బాకి లక్ష్మినారాయణ, రంగాల జాని, దక్కత జయదేవ్, రాంపత్ని చిట్టిబాబు, లోపింటి దీనబందురెడ్డి, ఉప్పాడ రాజారెడ్డి, ఆశి మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలకు దూరంగా ఆటోడ్రైవర్లు

ఇచ్ఛాపురం, జూలై 22, ప్రభాతవార్త

ఆటో డ్రైవర్లుకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని బిజెపి నాయకులు ఉలాసి ఎర్రయ్యరెడ్డి అన్నారు. తనకు వాహనమిత్ర, రైతు భరోసా పథకాలు అందడం లేదని చెప్పారు. 13వ వార్డు బెల్లుపడ రోకాళ్లవీధిలో ఉంటున్న ఆటో కార్మికుడైన తనకు రెండు సంవత్సరాలుగా వాహనమిత్ర అందడం లేదని, పొలం ఉన్నప్పటికి రైతు భరోసా అందడం లేదని, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతి నిధులకు చెప్పినా సమస్యపరిష్కారం కావడం లేదని అన్నారు. ఇటీవల జగనన్న సురక్షలో కూడా తన గోడు చెప్పు కున్నా ప్రయోజనం లేదని ప్రచారమే తప్పా క్షేత్రస్థాయిలో అర్హులైన పేదలకు పథకాలు అందడం లేదని అన్నారు.

## జగనన్న సురక్షతో అర్హులకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, జూలై 22, ప్రభాతవార్త



మండలంలోని వంశధార నిర్వాసిత మెట్టూరు బిట్ 2 మాతల గ్రామ సచివాలయాల నందు శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరు, ఏ కుటుంబమూ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదన్న ఏకైక లక్ష్యంతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలను శతశాతం అందజేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారని ఆమె తెలిపారు. అనంతరం అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు పొందని లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన సర్టిఫికేట్లును ఎటువంటి సేవా రుసుం లేకుండా మెట్టూరు బిట్2లో 650 మందికి, మాతలలో 430 మందికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు ఎస్.ప్రసాదరావు, కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు సిహెచ్ సూర్యనారాయణ, మండల వైకాపా ఉపాధ్యక్షులు జి.ఆనందరావు, కొత్తూరు జెడ్పీటీసీ కామక భాగ్యవతి, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు ఎల్.తిరుపతిరావు, సర్పంచ్‌లు కె.సుప్రియ, వై.ధర్మారావు, కె.రత్నం, ఎన్.బాలకృష్ణ, వైకాపా నేతలు పంకజ్‌దాస్, త్రినాధరావు, రాజులునాయుడు, జి.నాగేంద్రలతో పాటు ఎంపిడిఓ ఎం.పావని, ఈఓపిఆర్‌డి కె.కృష్ణారావు పలు శాఖలకు చెందిన అధికారులు వైకాపా కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి జారుడు బల్ల వితరణ



సంతబొమ్మాళి, జూలై 22, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం సెలగపేట అంగన్వాడీ కేంద్రానికి అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి జారుడుబల్ల వితరణగా అందించారు. పేము అప్పారావు మాస్టారు కుమారుడు రామకృష్ణ అంగన్వాడీ పిల్లలు ఆడుకోవడానికి ఈ జారుడు బల్ల అందించారు. ఈ మేరకు అంగన్వాడీ కార్యకర్త సమత, పిల్లలు ఆనందం వ్యక్తం చేస్తూ ధన్యవాదములు తెలిపారు.

## ఆలయ ప్రతిష్ట కోసం జెడ్పీటీసీ వితరణ

సంతబొమ్మాళి, జూలై 22, ప్రభాతవార్త



ఆలయాల నిర్మాణం, సేవా కార్యక్రమాలలో ముందుండే సంతబొమ్మాళి జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి ఆలయ ప్రతిష్ట కోసం విరాళం అందించారు. మండలంలోని ఆకాశలక్క వరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సూరమ్మతల్లి ఆలయం ప్రతిష్ట కోసం గ్రామపెద్దలకు శనివారం 10016 వేల రూపాయలు అందించారు.

## అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు : ఏపీఎం పైడి కూర్మారావు



ఆముదాలవలస, జూలై 22, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతంలో గల మహిళా స్వయంశక్తి సంఘాలు, గ్రామ సంఘాలు ఏ గ్రేడ్‌లో ఉంటే అర్హతే ప్రామాణికంగా అన్ని సంక్షమ్ర పథకాలు మీ గ్రూపు సభ్యుల ఇంటి దగ్గరకే వస్తాయని వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. శనివారం స్థానిక సచివాలయంలో స్వయంశక్తి సంఘాల పుస్తక నిర్వహణను పరిశీలించి పలు సూచనలు చేశారు. అర్హత గల అన్ని సంఘాల ఖాతాలకు గత మూడు విడతలుగా వైఎస్సార్ ఆసరా నిధులు జమ అయినట్లు తెలిపారు. 45 సంవత్సరాల పైబడి 60 సంవత్సరాలలోపు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వెనుకబడిన మహిళలందరి ఖాతాలకు వైఎస్సార్ చేయూత పథకం మంజూరై నిధులు వారి వ్యక్తిగత ఖాతాలకు జమ అయినట్లు వివరించారు. సంఘ సభ్యులు అవసరం మేరకు వారి సొంత నిధులైన పొదుపు కాతాల నుంచి అప్పులిచ్చి తిరిగి వసూలు చేసుకున్నటువంటి ఏ గ్రేడ్ సంఘాలకు తమ ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు తక్కువ వడ్డీకే శ్రీనిధి రుణాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఓఎ ప్రశాంతితో పాటు గ్రామసంఘం ప్రతినిధులు బెండి లక్ష్మి, సీపాన అనురాధ, పాతిన లక్ష్మి, బెండి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఓటరు సర్వే

కోటబొమ్మాళి, జూలై 22, ప్రభాతవార్త



మండలం కురుడు పంచాయతీ పాకివలస గ్రామంలో సమగ్ర ఓటరు సర్వే శనివారం బిఎల్‌ఓ చేపట్టారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ల జాబితాలో చేరవచ్చునని మృతి చెందిన వారి ఓట్లు తొలగింపు ఈనెల 21 నుంచి ఆగస్టు 21 వరకు ఇంటింటికి వెళ్లి బూత్ లెవల్ అధికారి సర్వే ఓటర్ల జాబితాలో డబుల్ ఎంట్రీలు, నకిలీ ఓట్లు ఉన్నట్లయితే వాటిని గుర్తిస్తారు. తదితర విషయాలతో సమగ్రంగా పరిశీలిస్తున్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ ప్రతినిధి దండాసి సింహాచలం ఉన్నారు.

## ఇంటింటికి త్రాగునీటి సౌకర్యం కల్పనే లక్ష్యం : తిలక్



నందిగాం, జూలై 22, ప్రభాతవార్త

ఇంటింటికి తాగునీటి సౌకర్యం కల్పించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని కళింగ కార్పోరేషన్ ఛైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. శనివారం నందిగాం మండలం లఖిదాసుపురం గ్రామంలో జెజెఎం పథకంలో భాగంగా 30లక్షలతో చేపట్టనున్న మంచినీటి పథకానికి ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలిసి తిలక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఇంటింటికి స్వచ్ఛమైన త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ప్రజలంతా ఈ అవకాశాన్ని పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, సర్పంచ్‌లు బొంగి మోహనరాఉ, పల్ల అప్పారావు, మాజీ జెడ్పీటీసీ మాదిన గోపాలకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు నడుపూరు పాపారావు, ఉపసర్పంచ్ సిమ్మయ్య, జోగారావు, లిమ్మ అశోక్, ఎంపీడీఓ శివప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ మధుసూదనరావు పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక జీడిరైతు ఆత్మహత్య



పలాస, జూలై 22, ప్రభాతవార్త

మండలం మాకన్నపల్లి గ్రామానికి చెందిన సైని సింహాచలం అనే జీడిరైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయడంతో పరిస్థితి విషమంగా ఉండడంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. మృత్యువు తో మూడు రోజుల పాటు పోరాడి చివరకు జీడి రైతు మృతి చెందాడు. అప్పులబాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక దర్యాప్తు ఆధారంగా పోలీసులు చెబుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాశీబుగ్గ పోలీసులు తెలిపారు.

## మండల కేంద్రానికి చేరుకున్న సెమిస్టర్ 2 పుస్తకాలు



మందస, జూలై 22, ప్రభాతవార్త

మండలంలో 1వ తరగతి నుంచి 10 తరగతి పాఠ్యపుస్తకాలు సెమిస్టర్ 1 పుస్తకాలు ఇప్పటికే పంపిణీ పూర్తయ్యిందని సెమస్టర్ 2 పాఠ్యపుస్తకాలు మండల కేంద్రానిక చేరుకున్నాయని మండల విద్యాశాఖ అధికారి మక్రిపాటి లక్ష్మణరావు తెలిపారు. ఎండియు వాహనాల ద్వారా అని ్న పాఠశాలలకు పుస్తకాలను చేరవేస్తామని లక్ష్మణరావు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారితో పాటు సీఆర్‌పిలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా పరిపాలన



సోంపేట, జూలై 22, ప్రభాతవార్త

మండలం బిఆర్‌సిపురం గ్రామ సచివాలయ ప్రాంగణంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సోంపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు. ఎంపీపీ దాసు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అభివృద్ధే లక్ష్యంగా పరిపాలన అని జగనన్న సురక్ష ద్వారా అర్హులైన ప్రజలందరికీ మేలు జరిగేలా 11 రకాల ధృవపత్రాలు అందజేయడం జరుగుతుందని, విద్య, వైద్యం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసుతో పాటు సర్పంచ్ బుద్దాన రోహిణి, ఎంపీటీసీ సభ్యులు వాసెట్టి సుజాత, జెడ్పీటీసీ ప్రతినిధి తడక జోగారావు, జెసిఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ గిరిబాబు, ఎంపీడీఓ బెందాళం వెంకటరమణ, ఎపిఎం ప్రమీల, బుద్దాన లోకనాథం, తామాడ మోహన్, అధికారులు, వార్డు మెంబర్లు, వాలంటీర్లు, కన్వీనర్లు, గృహ సారధులు, సచివాలయ సిబ్బంది, ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలకు పలు ప్రభుత్వ సేవలు కల్పనకు జగనన్న సురక్ష

### ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, జూలై 22, ప్రభాతవార్త



1902 పేరిట జగనన్నకు చెబుదాం కార్యక్రమం సత్ఫలితాలను ఇచ్చిందని దానికి అనుసంధానంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రజలకు సేవలు సులభతరం చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా కాల్ చేసిన పలువురు ప్రజానీకం తమ సమస్యలపై సిఎంకు నివేదించారన్నారు. ఎక్కువ భాగం ఫిర్యాదుల్లో ప్రభుత్వ సేవలు మరింత విరివిగా అందివ్వాలని కోరడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు విజయవంతంగా నిర్వహించామన్నారు. శనివారం ఆమదాలవలస మండలం కనుగులవలస గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అధికారులు,పార్టీ కేడర్‌తో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరాల్లో 11 రకాల సర్టిఫికేట్లు అందిస్తున్నామన్నారు. ఈ శిబిరాల్లో ఎటువంటి ఫీజు వసూలు చేయకుండానే 11 రకాల సేవలు, సర్టిఫికేట్లు జారీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబంధంగా ప్రజా సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించాలని సిఎం జగన్ నిర్ణయించారన్నారు. ఈ కార్యక్రమంలో తహ శీల్దార్ గణపతి, ఎంపిడిఓ వాసుదేవరావు, ఎంపిపి తమ్మినేని శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగు బెల్లి శ్రీనివాసరావు, స్థానిక ఎంపీటీసీ పొన్నాడ అనసూయమ్మ, స్థానిక నాయకులు డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణ రావు, పొన్నాడ కృష్ణారావు, సచివాలయాల కోఆర్డినేటర్ నిరంజన్ బాబు, వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి ప్రేమ జిల్లాకి కల్పతరువు



నరసన్నపేట, జూలై 22, ప్రభాతవార్త

భగవాన్ శ్రీసత్యసాయిబాబా వారి 100వ జయంతి ఉత్సవాలు సందర్భంగా జిల్లాలో కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. నరసన్నపేటలో గల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మొదటిసారిగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కన్వీనర్ శివకుమార్, నిఖిల్ పాల్గొన్నారు. నరసన్నపేట జోనల్ కన్వీనర్ వివిఎస్ఎన్.మూర్తి, జోనల్ జాయింట్ కన్వీనర్ అల్లాడ రమణ, కొమనాపల్లి రమణ, మారుతీనగర్ సమితి కన్వీనర్ ఎం.ఎల్.నాయుడు, జామి రామకృష్ణ, ముద్దాడ గోపాలరావు, సత్యసాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విశాఖ-హైదరాబాద్ గోదావరి ఎక్స్‌ప్రెస్ బోగీలో చేరిన నీరు

సంతబొమ్మాళి, జూలై 22, ప్రభాతవార్త



విశాఖ నుంచి హైదరాబాద్‌కి వెళ్లే గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలులో వెళ్తున్న మండలం సంతబొమ్మాళి గ్రామానికి చెందిన ఓ కుటుంబానికి చేదుఅనుభవం శనివారం ఎదురైంది. ఎక్స్‌ప్రెస్‌రైలులో వెళ్తే హాయిగా ప్రయాణం ఉంటుందని ఆశిస్తూ రైలు ప్రయాణం చేస్తారు. అయితే అందుకు భిన్నంగా గోదావరి ఎక్స్‌ప్రెస్ ఎస్4 భోగిలో వర్షానికి నీరుకారి భోగిలో చేరింది. దీంతో సంతబొమ్మాళికి చెందిన చంద్ర శేఖర్ కుటుంబంతో పాటు మిగిలిన ప్రయాణీకులు కూడా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. తమతో పాటు తీసుకువెళ్లే సూట్‌కేసులు, ఇతరసామాన్లు లగేజీ కింద పెట్టుకోలేక ఇబ్బందులుపడ్డామని రైలు ప్రయాణీకుడు చంద్రశేఖర్ తెలిపారు. చివరికి హాయిగా కాలు కింద పెట్టుకుని ప్రయాణం చేయాలని కుదరలేదు. కారణం కాళ్ల కింద ఉన్నవర్షపునీరుతో ప్రయాణీకులు అవస్థలు పడ్డారు. చేసేది లేక ఇండియన్‌రైల్వే దుస్థితి ఇలా మారిందా అంటూ ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేశారు.

## విద్యార్థులతో కలిసి రోడ్లపై నాట్లు వేసిన మాజీ ఎమ్మెల్యే కలమట

కొత్తూరు, జూలై 22, ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం నివగాం-గులుమూరు రోడ్డులో నిత్యం అధికంగా ఇసుక రవాణా చేస్తున్న భారీ వాహనాల వలన గుంతలమయం అయిన సంగతి ఈ ప్రాంత ప్రజలకు తెల్సిన విషయమే. ఈ మేరకు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మూర్తి మాట్లాడుతూ రోడ్డుపై అధిక మొత్తంలో గుంతలు కావడంతో గుంతల్లో బురద చేరి ఆ రోడ్డుపై నిత్యం ప్రయాణి స్తున్న వాహనదారులు నివగాం పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి దుర్భర స్థితిని వివరించారు. ఇదే రహదారిపై పాఠశాల విద్యార్థులు సైకిళ్లపై ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురైన సందర్భాలు ఎన్నో ఉన్నా యని అలాగే వాహన చోదకులు కూడా ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలైన సందర్భాలు కూడా ఉన్నాయ న్నారు. ఇంత జరుగుతున్నా ప్రజల అవస్థలు ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే రెడ్డమ్మకు పట్టడం లేదని విమర్శలు గుప్పించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి సంబంధిత అధికారులు రహదారి పరిస్థి తులను పరిశీలించి నివారణ చర్యలుచేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల పక్షాన తెలుగుదేశం పార్టీ నిలబడి పోరాటాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కలమట ఆయా ప్రాంత పాఠశాల విద్యార్థులతో కలిసి గుంతల మయమైన రోడ్డుపై నాట్లు వేసి ప్రజల తరపున నిరసన తెలిపారు. కార్యక్రమంలో పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి వెంట ఆయా ప్రాంత ప్రజలు పాఠశాల విద్యార్థులు, తెదేపా కార్యకర్తలు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## అర్హులందరికీ మేలు చేయడమే ముఖ్యమంత్రి ధ్యేయం

కోటబొమ్మాళి, జూలై 22, ప్రభాతవార్త



అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి మేలు చేయడమే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. శనివారం మండలం నీలంపేట గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వమే నేరుగా 11 రకాల ధృవపత్రాలు ఉచితంగా లబ్ధిదారులకు ఈ కార్యక్రమం ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. సచివాలయాల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతున్నప్పటికి ఇంకా అర్హులను గుర్తించి వారికి సంక్షేమం అందివ్వడమే జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పలువురికి ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, పట్టుపురం సర్పంచ్ మెట్ట ఈశ్వరమ్మ, సింహాచలం, బొడ్డు చెంచులు, సీనియర్ నాయకులు పేడాడ వెంకటరావు, ఎం.వాసు, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, ఉపతహశీల్దార్ ఆర్.మధు, ఇన్‌చార్జ్ ఈఓపిఆర్‌డి చైతన్య, గృహనిర్మాణశాఖ ఎఇ ఆర్.పాపినాయుడు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## వెంకటాపురం పంచాయితీలో జగనన్న సురక్ష

మెళియాపుట్టు, జూలై 22, ప్రభాతవార్త



మండలం వెంకటాపురం పంచాయతీ పరిధిలో పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి శాంతి జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు, లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు అర్హులైన వారికి 11 రకాల సర్టిఫికేట్లు రూపాయి ఖర్చు లేకుండా అందజేయడం జరిగిందని అలాగే జగన్మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమ కార్యక్రమాలు గూర్చి ప్రజలకు వివరించారు. అలాగే మళ్లీ మన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి నీ ముఖ్యమంత్రిగా చేయమని ప్రజలను కోరారు. మళ్లీ నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గూడ ఎండయ్య, ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్‌కుమార్, వెంకటాపురం సర్పంచ్ జయమ్మ, కొత్తూరు సర్పంచ్ గూడ వసంతకుమారి, కరణం శశిభూషణరావు, జయమునిరావు,పలువురు సర్పంచ్‌లు, తహశీల్దార్ సరోజిని, ఎంపీడీఓ చంద్రకుమారి అగ్రికల్చర్ ఆఫీసర్ దానకర్ణుడు, విస్తరణాధికారి తారకేశ్వరి, ఎపిఎం లలిత, సచివాలయ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## సీతారాంపల్లిలో ఫ్యామిలీ డాక్టర్



పాతపట్నం, జూలై 22, ప్రభాతవార్త

మండలం సీతారాంపల్లి గ్రామ పంచాయతీలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం జరిగింది. బైదులాపురం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఐ.శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అదే విధంగా గ్రామంలో గల రోగులకు జ్వరాలు తనిఖీ చేసి జ్వరపీడుతలకు మందులు పంపిణీ చేశారు. అదే విధంగా జ్వరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నా తుది శ్వాస విడిచే వరకు పాతపట్నం అభివృద్ధికి కృషి చేస్తా

పాతపట్నం, జూలై 22, ప్రభాతవార్త



పాతపట్నం అభివృద్ధి కోసం నా తుదిశ్వాస విడిచే వరకూ కృషి చేస్తానని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం చివరి రోజైన శనివారం పాతపట్నంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథి గా పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు నన్ను ఎంతగానో ఆదరించి శాసనసభలో కూర్చుని బెట్టారని అందుకు నా నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమం, సుపరిపాలన, మహిళా సాధికారత, విద్యాభివృద్ధి, రైతే రాజు వంటి వాటికి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా అనునిత్యం కష్టపడుతూ ఈ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచేందుకు తపిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి పూర్తిస్థాయిలో 1300లకు పైగా ధృవపత్రాలు తయారు చేసిన 2వ సచివాలయ వాలంటీర్లకు, సిబ్బందికి, జగనన్న సురక్ష ఎంతో విజయవంతంగా నడిపించిన మండల ప్రత్యేకాధికారి మంచు కరుణాకరరావుకు అభినందనలు తెలుపుతూ అబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేశారు.ఈ కార్యక్ర మంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, మండల సచివాలయ కన్వీనర్ ఏనుగుతల సూర్యం, ఎఎంసి ఛైర్మన్ కొండాల అర్జునరావు, జిల్లా వైసీపీ విభాగా ఎస్సీసెల్ అధ్యక్షుడు గురాడి అప్పన్న, ఎం.తాతయ్యమాస్టర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, మాజీ ఎంపీటీసీ మజ్జి జోగారావు, మజ్జి వరదరాజు, మజ్జి తిరుపతిరావుతో పాటు డిఎల్‌డిఓ అలివేలు మంగమ్మ, మండల ప్రత్యేకాధికారి మంచు కరుణాకరరావు, ఈఓపిఆర్‌డి నరసింహ ప్రసాద్‌పండాతో పాటు మండలస్థాయి అధికారులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన పేడాడ రామ్మోహన్‌రావు

ఆముదాలవలస, జూలై 22, ప్రభాతవార్త



శుక్రవారం వెంకటగిరిలో జరిగిన నేతన్న నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌పై దిగజారుడు వ్యాఖ్యలు చేశారు. వీటికి ఘాటుగా కౌంటర్ ఎటాక్ చేశారు. వాలంటీరు వ్యవస్థ సేకరిస్తున్న సమాచారాన్ని అంతా నానక్‌రామ్‌గూడలో ఎఫ్ఓఎ అనే కంపెనీలో ఎందుకు ఉందని ప్రశ్నించారు. వైఎస్సార్ సీపీ పార్టీ మంత్రులు, నాయకులు, పేటిఎం బ్యాచ్ అందరూ కలిసి వాలంటీర్ వ్యవస్థను తప్పుతోవ పట్టిస్తున్నారని నిలదీశారు? ఇంకొకసారి పవన్‌కళ్యాణ్‌ను గాని, పార్టీ నాయకులను గాని కించపరిచే విధంగా మాట్లాడితే వైఎస్సార్ పార్టీ నాయకులు మీద చెప్పులు వర్షం కురుస్తుందని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పైడి మురళీమోహన్, ఎలకల రమణ, జనసైనికులు ఫణికుమార్, అశోక్, రాజు, మున్నా, కరుణసాగర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన వలన పేద కుటుంబాల్లో వెలుగులు : తిలక్

నందిగాం, జూలై 22, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పాలన వల్ల పేదకుటుంబాల్లో వెలుగులు విరజిల్లుతున్నాయని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ ఛైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. శనివారం లఖిదాసుపురం గ్రామంలో సర్పంచ్ బొంగి మోహనరావు అధ్యక్షత న జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తిలక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా మారిందని ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా వినియో గించుకోవాలని కోరారు. నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యమ్రాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు తప్పుడు ప్రచారాలకు పూనుకుంటున్నారని, వారి ప్రచారాలను ప్రతి ఒక్కరు తిప్పికొట్టాలని కోరారు. అనంతరం తిలక్, ప్రజాప్రతినిధులు, అధికారులు లబ్ధిదారులకు 11 రకాల సర్టిఫికేట్లును పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, బాలక మధుసూదనరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు మాదిన గోపాలకృష్ణ, కింతల ధర్మారావు, ఎంపీటిసి సభ్యులు నడుపూరు పాపారావు, ఎంపిడిఓ శివప్రసాద్, మండల జెసిఎస్ కన్వీనర్ జడ్యాడ జయరాం, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ తమిరి ఫల్గుణరావు, ఎంపీటీసీ సర్పంచ్‌లు పల్ల అప్పారావు, చింతాడ శ్రీనివాస్, పొందల లచ్చయ్య, ఉపసర్పంచ్ సిమ్మయ్య, జోగారావు, కర్రన్న అశోక్, డిప్యూటీ తహశీల్దార్ భాగ్యలక్ష్మి, పలువురు మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

23-7Pg10:Layout 1 1/1/02 6:22 AM Page 1



# కోహ్లిని కలిసి డిసిల్వ తల్లి భావోద్వేగం

**ట్రినిడాడ్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లికి ప్రపంచ వ్యాప్తంగా కోట్లలో ఫ్యాన్స్ ఉన్నారు. కోహ్లిని చూసేందుకే ఫ్యాన్స్ ఎంతోమంది వస్తారు. వెస్టిండీస్‌లోపర్యటిస్తున్న భారత్‌జట్టులో కోహ్లిని కలిసేందుకు వెస్టిండీస్ వికెట్‌కీపర్ తల్లి వచ్చి ఒక్కసారిగా ఉబ్బితబ్బిబ్బయిపోయింది. రెండో రోజు ఆటపూర్తయిన తర్వాత భారత ఆటగాళ్ల హోటల్‌కు వెళ్లేందుకు బస్సు ఎక్కుతుండగా డిలిల్వా తల్లి కోహ్లిని కలిసారు. చాలాసేపటినుంచి విరాట్‌ను కలిసేందుకు ఎదురుచూసిన ఆమె కోహ్లినిచూడగడానే భావోద్వేగానికి లోనయింది.

వికెట్‌కీపర్ డిసిల్వ తల్లి కూడా కోహ్లికి వీరాభిమాని. డిసిల్వ మాట్లాడుతూ మా అమ్మ విరాట్‌నుచూసేందుకు మ్యాచ్‌కు వస్తున్నానని చెప్పింది. ఒక్కసారిగా షాక్‌అయ్యానని కానీ మా అమ్మ విరాట్‌ను చూసేందుకు వస్తున్నదనిగుర్తించినట్లు డిసిల్వా చెప్పాడు. కోహ్లి రెండో రోజు మ్యాచ్‌ముగిసిన



తర్వాత హోటల్‌కువెళుతుండగానే డీసిల్వ తల్లికనిపించింది. ఆమెను చూడగానే కోహ్లి ఆమెను హత్తుకుని ఆత్మీయంగా మాట్లాడాడు. విరాట్‌ను హత్తుకుని డిసిల్వ తల్లి ఒకింత భావోద్వేగానికి గురయింది.

ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు వైరల్ అవుతోంది. తాను కోహ్లిని చూసేందుకు ఇక్కడకు వచ్చానని, ఆతడిని కలవడం ఇదే మొదటిసారి అని మంచి మనసున్న వ్యక్తి అని నా కొడుకు డిసిల్వ కూడా విరాట్‌నుంచే నేర్చుకుంటాడని ఆమె ఆకాంక్షించింది.



# డ్రాగా ముగిసిన మహిళల వన్డేసిరీస్

**మీర్పూర్:** బంగ్లాదేశ్‌లోపర్యటిసుస్తున్న భారత మహిళల జట్టు గెలిచే మ్యాచ్‌లో బోల్తాపడింది. సిరీస్‌ను గెలిచేచోట మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో డ్రాగా ముగించింద.ఇ స్థాయికి తగిన ప్రదర్శన చేయలేక వన్డే సిరీస్‌ను గెలవలేకపోయింది. వంగ్లాదేశ్‌తో వన్డే సిరీస్‌లో భాగంగా శనివారం జరిగిన నిర్ణయాత్మక మ్యాచ్ మూడో వన్డేలో స్వల్పలక్ష్యం ఛేదించలేక చతికిలపడింది. చివరిలో స్వల్ప వ్యవధిలోనే వికెట్లు కోల్పోయి విజయానికి అడుగుదూరంలో నిలిచి మ్యాచ్‌ను టై చేసుకుంది. తొలుత బ్యాటింగ్‌చేసిన బంగ్లా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 225 పరుగులుచేసింద.ఇఓపెనర్ ఫర్జానా హక్ 107,మరో ఓపెనర్ షమీమా సుల్తానా 52 అర్ధసెంచరీతోరాణించారు. భారత బౌలర్లలో స్నేహ్‌రాణా రెండు, దేవికా వైద్య ఒక వికెట్‌తీసారు. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత మహిళల జట్టుకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. 32 పరుగులకే రెండు వికెట్లు నష్టపోయింది. ఈదశలో స్మృతి మంధాన 59, హర్లీన్ డియోల్ 77 పరుగులతో రాణించింది. ఇద్దరూ మూడో వికెట్‌కు 107 పరుగులుజోడించారు.జట్టుస్కోరు 139 వద్ద మూడో వికెట్‌గా మందాన వెనుదిరిగింద.ఇ తర్వాత వచ్చిన హర్మన్‌ప్రీత్‌కౌర్ 14పరుగులేచేసి క్రీజును వదిఇంది. అయితే టీమిండియా స్కోరు 171/4గా ఉన్న సమయంలో వర్షం రావడంతో మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. అప్పటికే భారత జట్టు విజయానికి కావాల్సింది 55 పరుగులే. అయితే వర్షం తర్వాత మ్యాచ్‌లో వరుస వికెట్లు నష్టపోయింది. తొమ్మిది ఫోర్లతో 77 పరుగులుచేసిన హర్లీన్ డియోల్ జట్టు స్కోరు 191 వద్ద రనౌట్ అయింది. ఆవెంటనే దీప్తిశర్మ కూడా పెవిలియన్ బాటపట్టింది. 46 ఓవర్లుముగిసేసరికి భారత్ 216/6తో నిలిచింద.ఇ నాలుగు వికెట్లు చేతిలో ఉండటం విజయానికి కావాల్సింది పది పరుగులేకావడం క్రీజులో జెమీమా రోడ్రిగ్స్ ఉండటంతో శిబిరం విజయంపై ధీమా ఉంది. కానీ ఈదశలో బంగ్లాదేశ్ అద్భుతంగా పుంజుకుంది. రబేయా ఖాన్‌వేసిన 47వ చివరి బంతికి అమంజోత్‌కౌర్ పది పరుగులతో ఔట్ అయింది. నహీదా అక్తర్‌వేసిన తర్వాత ఓవర్‌లో స్నేహ్‌రాణా, దేవికా వైద్య డకౌట్ అయ్యారు. మ్యాచ్ ఆతిథ్య బంగ్లాదేశ్ చేతికి వెళ్లిపోయింది. 217 పరుగులకు టీమిండియా 9 వికెట్లు నష్టపోయింది. విజయానికి మూడు పరుగులు అవసరం కాగా తొలిరెండు బంతులకు రెండు సింగిల్స్ వచ్చాయి. మూడో బంతికి మేఘనా క్యాచౌట్ కావడంతో బంగ్లాదేశ్‌చేసిన 225 పరుగులవద్దే భారత్ ఆలౌట్ అయింది. 34 పరుగుల వ్యవధిలోనే చివరికి ఆరువికెట్లు నష్టపోయింది. ఈమ్యాచ్‌ను వన్డేసిరీస్‌ను గెలిచే ఛాన్స్ వదులుకోవాల్సి వచ్చింది. సూపర్‌ఎఓవర్ లేకుండానే అంపైర్లు మ్యాచ్‌ను టైగా ప్రకటించారు. టి20 సిరీస్‌ను 2-1తో గెలుచుకున్న భారత వమిళాజట్టు వన్డేసిరీస్‌ను 1-1తో డ్రాచేసుకుంది.

## ఎమర్జింగ్ ఆసియా టోర్నీలో

# పాక్ వర్సెస్ భారత్ ఫైనల్స్



**కొలంబో:** ఎమర్జింగ్ ఆసియా కప్‌ఓ 2023 సెమీఫైనల్‌లో గెలిచి భారత్‌ఏజట్టు ఫైనల్‌కు వచ్చింది. ఈటోర్నీలో సెమీఫైనల్ మ్యాచ్‌తో కలిసి నాలుగు మ్యాచ్‌లు ఆడిన భారత్ అన్నింటిలోనూ విజయం సాధించింది. తొలిమ్యాచ్‌లో యుఎఇపై ఎనిమిదివికెట్లు, రెండో మ్యాచ్‌లో నేపాల్‌పై తొమ్మిది వకిఎట్లతేడాతో గెలిచింది. లీగ్‌దశలో చివరిదైన మూడో మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తుచేసింద.ఇ తాజాగా జరిగినసెమీఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను 51 పరుగుల తేడాతో ఓడించింది.ఇపుడు కొలంబో వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగనుంది. సెమీఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను 51 పరుగుల తేడాతో ఓడించింది. టాస్ గెలిచిన బంగ్లాఏజట్టు భారత్‌ను బ్యాటింగ్‌కు పిలిచింది. గత మ్యాచ్‌లో అజేయ సెంచరీతోమెరిసిన సాయిసుదర్శన్ బ్యాటింగ్‌ను ప్రారంభించి అదే ర్యాలీ కొనసాగించలేక పోయాడు. జట్టుస్కోరు 29పరుగులవద్దనే సాయిఔట్ అయ్యాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ 34 పరుగులతో పర్వాలేదనిపించాడు. అయితే తర్వాత వచ్చిన బ్యాటర్లలో కెప్టెన్‌యశ్‌ధుల్‌మినహా 667 పసరుగులు చేసాడు. ఆతడు మినహా ఎవ్వరూ రాణించలేకపోయారు. లక్ష్యఛేదనలో బంగ్లాదేశ్ జట్టు తనసత్తాఉ చూపించలేకపోయింది. 34.2 ఓవర్లలో 160 పరుగులకే ఆలౌట్ అయింది. అర్ధసెంచరీతోరాణించిన ఏజట్టు కెప్టెన్ యశ్‌ధుల్‌కు ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు దక్కింది.



# రీఎంట్రీకి సిద్ధమవుతున్న క్రికెటర్లు

**న్యూఢిల్లీ:** గాయం కారణంగా క్రికెట్‌కు దూరం అయి రికవరీ అవుతున్న కీలక ఆటగాళ్ల మెడికల్ ఫిట్‌నెస్ అప్‌డేట్‌ను బిసిసిఐ సేకరించింది. జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిద్‌కృష్ణ, కెఎల్‌రాహురల్, శ్రేయస్ అయ్యర్, రిషబ్‌పంత్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించింది.బుమ్రా, ప్రసిద్‌లు పూర్తిగా కోలుకున్నారని, బౌలింగ్‌కూడా ప్రాక్టీస్‌చేస్తున్నట్లు తెలిపింది. బెంగళూరులోని ఎన్సీయే మెడికల్ టీమ్ వీరి ఫిట్‌నెస్‌ను నిర్ధారిస్తుందని బిసిసిఐ తెలిపింది. గత ఏడాది డిసెంబరులో రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ ప్రస్తుతం రికవరీ అవుతున్నాడు. 8న ఎలలుగా క్రికెట్‌కు దూరం అయిన పంత్ ఇపుడు వేగంగా కోలుకుంటున్నాడు. ఎన్సీయేలోని క్రికెట్ అకాడమీలో ఉన్న 25 ఏళ్ల పంత్ బ్యాటింగ్ వికెట్‌కీపింగ్‌చేస్తున్నట్లు తెలిపింది. ఆతని కోసం ప్రత్యేకంగా సిద్ధంచేసిన స్ట్రెంత్, ఫ్లెక్సిబిలిటీ, రన్నింగ్‌ప్రోగ్రామ్‌ను పంత్ ఫాలో అవుతున్నాడు. ప్రపంచకప్‌నాటికి మైదానంలోకి రాగలడా అన్నదే సందేహం. ఇక పేస్ హార్స్‌గా పేరున్న బుమ్రా పూర్తిగా కోలుకున్నట్లేనని బిసిసిఐ చెపుతోంది. రోజుకు ఎనిమిదినుంచి పది ఓవర్లుప్రాక్టీస్‌చేస్తున్నట్లు తెలిపింది. ఐర్లాండ్ సిరీస్‌నాటికి బుమ్రాను సిద్ధంచేయాలనిచూస్తోంది. తొడకండరాలగాయంతో ఐపిఎల్ సీజన్‌నుంచి వెళ్లిపోయిన కెఎల్‌రాహుల్ సర్జరీ తర్వాత ఇపుడు ఎన్సీయేలో ఉన్నాడు. నెట్స్‌లో బ్యాటింగ్‌ప్రాక్టీస్ చేస్తున్నాడు. వన్డే వరల్డ్‌కప్‌లో రాహుల్ అవసరం ఎక్కువ ఉన్నందునఆతడి ఫిట్‌నెస్‌పై ఫోకస్‌పెట్టింది. ఇక బుమ్రాతోపాటు ప్రసిద్‌కృష్ణ కూడా పూర్తిస్థాయిలో కోలుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బౌలింగ్‌ప్రాక్టీస్‌చేస్తున్నట్లు తెలిపింది.

# రెండోటెస్ట్ మూడోరోజు వర్షం అంతరాయం

## 352 పరుగుల ఆధిక్యంతో టీమిండియా

**పోర్టావుప్రిన్స్:** వెస్టిండీస్‌తోజరుగుతున్న రెండో టెస్ట్‌మ్యాచ్‌మూడో రోజుకు వర్షం అంతరాయం కలిగించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 438 పరకుగులకు ఆలౌట్ అయింద.ఇ దీనితో ఆతిథ్య జగ్టు బ్యాటింగ్‌కు దిగింద.ఇ ఓవర్‌నైట్ స్కోరు 86/1తో మూడోరోజు ఆటను కొనసాగించింది. క్రీజులో బ్రాత్‌వైట్(37) మెకంజీ(14)పరుగులతో క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం విండీస్ 352 పరుగుల వెనుకంజలో ఉంది. ఉనద్కత్ బౌలింగ్‌లో విజృంభిస్తున్నాడు. విండీస్ బ్యాటింగ్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో అంపైర్లు 20నిమిషాలు ముందుగానే లంచ్‌బ్రేక్‌ప్రకటించారు. మెకంజీ ఔట్ అయిన సమయంలోనే వర్షం రావడంతో ఆటగాళ్లు మైదానం వీడారు. ప్రస్తుతం ఆతిథ్యజట్టు రెండు వకిఎట్ల నష్టానికి 117 పరుగులుచేసింది. 321 పరుగులు వెనుకంజలో ఉంది. అరంగేట్రం మ్యాచ్‌లోనే ముకేశ్‌కు తొలి వికెట్ దక్కింది. 14 పరుగుల వ్యక్తిగత ఓవర్‌నైట్‌స్కోరుతో బ్యాటింగ్‌చేస్తున్న మెకంజీ 32 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. ముకేష్ వేసిన 52వ ఓవర్‌లో నాలుగోబంతిని ఎదుర్కొనే క్రమంలో వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్‌కు క్యాచౌట్ అయ్యాడు. ముకేష్‌కుమార్ వేసిన 48వ ఓవర్ మెయిడిన్ అయింది.49వ ఓవర్‌లో సిరాజ్‌వేసిన బంతి నోబాల్ కావడంతో అదనంగా నాలుగు పరుగులొచ్చాయి.

# గరిష్టస్థాయికి బియ్యం ధరలు

న్యూఢిల్లీ, జూలై 22: ప్రపంచంలో అతిపెద్ద బియ్యం సరఫరాదారుగా ఉన్న భారత్ పెరుగుతున్న ధరలను అదుపులో ఉంచేందుకు ఎగుమతులను నిషేధించింది. ఈ కారణంగా ప్రపంచం లోని చాలా దేశాల్లో బియ్యం ధరలు ఆకాశాన్నంటాయి. ముఖ్యంగా అమెరికా వంటి అగ్రరాజ్యాలు కూడా ఈ ప్రభావానికి గురయ్యాయి. ప్రపంచ బియ్యం ఎగుమతుల్లో 40శాతం వాటా కలిగి ఉన్న ఇండియా ఎగుమతులను నిలిపివేయడంతో ధరలు గరిష్టస్థాయికి చేరాయి. ఒక మెట్రిక్ టన్ను ధరలు కనిష్టంగా 50 డాలర్లు నుంచి 100 డాలర్లు ఎక్కువ ఉండవచ్చని సింగపూర్‌కు చెందిన అంతర్జాతీయ వ్యాపార సంస్థల్లో ఒక వ్యాపారి వెల్లడించారు. కాగా ఈ ధరలు ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయనేది మున్ముందు తెలియాల్సి ఉందని మరొకరు అభిప్రాయపడ్డారు. బియ్యం ఎగుమతులను నిషేధించాలని భారతదేశం తీసుకున్న నిర్ణయం ప్రపంచ గోధుమ మార్కెట్‌లో బలమైన లాభాలను తీసుకువస్తోంది. ఈ కారణంగానే గోధుమ ధరలు కూడా ఈ వారంలో 10 శాతం కంటే ఎక్కువ పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచంలోని దాదాపు 3 మిలియన్‌ల కంటే ఎక్కువ మంది వరి మీద ఆధారపడి జీవిస్తున్నారు. సుమారు 90 శాతం నీటి ఆధారంగా పెరిగే ఈ పంట దాదాపు ఎక్కువ భాగం ఆసియా ఖండంలో ఉత్పత్తవుతుంది. ఇక ప్రపంచంలోని రెండవ అతిపెద్ద ఎగుమతిదారు అయిన థాయ్‌లాండ్, కొత్త ఒప్పందాలపై సంతకం చేయడానికి ముందు ధరలను తెలుసుకోవడానికి సరఫరాదారులు వేచి ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే చాలా దేశాల్లో బియ్యం ధరలు అమాంతం పెరుగుతున్నాయి. వియాత్నం, సింగపూర్ వంటి దేశాల్లో కూడా ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.



# వాణిజ్యం

## నాలుగో వారంలోనూ పెరిగిన చమురు ధరలు

న్యూఢిల్లీ, జూలై 22: చమురు ధరలు 2శాతం పెరిగి వరుసగా నాలుగో వారంలో లాభాలను నమోదు చేశాయి. బ్రెంట్ క్రూడాయిల్ ధర 1.8శాతం పెరిగి బ్యారెల్ 81.07 డాలర్ల వద్ద స్థిరపడింది. దీంతో వారానికి 1.2శాతం లాభాన్ని నమోదు చేసింది. అయితే రాబోయే నెలల్లో చమురు సరఫరా పరంగా తీవ్ర కొరతను ఎదుర్కొనే అవకాశం ఉందని ప్రైస్ ఫ్యూచర్ గ్రూప్ విశ్లేషకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా సముద్ర కారిడార్ ఒప్పందం నుంచి రష్యా వైదొలిగినప్పటి నుంచి సరఫరా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికే ఆహార ఎగుమతుల విషయంలో విపత్కర పరిస్థితులు వచ్చే అవకాశం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ధాన్యం మార్కెట్లు ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇది చమురు ఉత్పత్తులతో మిళితం చేయబడిన ఇథనాల్, జీవ ఇంధనాల సరఫరాను దెబ్బతీస్తుంది. రష్యా గ్రెయిన్ కారిడార్‌ను మూసివేయడం వల్ల చమురు, ఇతర వస్తువుల ఎగుమతులకు ప్రమాదాలు పెరుగుతాయని కూడా అన్నారు.



# గూగుల్ ఉద్యోగుల జీతాల జాబితా లీక్ !

**వాషింగ్టన్, జూలై 22:** ప్రపంచంలో ఎక్కువ శాలరీలు అందిస్తున్న సంస్థల్లో ఒకటి గూగుల్. చాలా మందికి ఈ విషయం తెలిసే ఉంటుంది. అయితే ఇప్పుడు తాజాగా లీక్ అయిన ఒక డేటా ప్రకారం, గూగుల్ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల ప్యాకేజ్ వంటి వివరాలు వెల్లడయ్యాయి. దీని గురించి మరిన్ని వివరాలు తెలుసుకుందాం. నివేదిక ప్రకారం సంస్థ తన ఉద్యోగుల సగటు వేతనం 2022లో సుమారు 2,79,802 డాలర్లు అని తెలిసింది. అంటే భారతీయ కరెన్సీ ప్రకారం ఒక్కో ఉద్యోగి సుమారు రూ.2.30 కోట్లు వేతనంగా పొందుతున్నట్లు తెలిసింది. అదే సమయంలో 2022లో గరిష్ట ప్రాథమిక జీతం 7,18,000 డాలర్లుగా ఉంది. ఇండియన్ కరెన్సీ ప్రకారం ఇది సుమారు రూ.5.90 కోట్లు. అంటే ఉద్యోగి గరిష్ట వార్షిక వేతనం సుమారు రూ.6 కోట్లు వరకు ఉంటుంది. గూగుల్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఎక్కువ జీతం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఇంజినీరింగ్ మేనేజర్, డైరెక్ట్ సేల్స్ ఇలా మొదలన వారు ఉన్నారు. ఎక్కువ శాలరీ తీసుకున్న ఉద్యోగులు ఇంజినీరింగ్ మేనేజర్ రూ.3.28 కోట్లు, ఎంటర్‌ప్రైజ్ డైరెక్ట్ సేల్స్ రూ.3.09కోట్లు, లీగల్ కార్పొరేషన్ కౌన్సిల్ రూ.2.62 కోట్లు, సేల్స్ స్ట్రాటజీ రూ.2.62 కోట్లు, యుఎక్స్ డిజైన్ రూ.2.58 కోట్లు, గవర్నమెంట్ అఫైర్స్ అండ్ పబ్లిక్ పాలసీ రూ.2.56 కోట్లు, రీసర్చ్ సైంటిస్ట్ రూ.2.53 కోట్లు, క్లౌడ్ సేల్స్ రూ.2.47కోట్లు, ప్రోగ్రాం మేనేజర్ రూ.2.46 కోట్లుగా ఉన్నాయి.




# భారత్ కంపెనీల్లో తగ్గిన పిఇ పెట్టుబడులు

**ముంబై, జూలై 22:** భారత్ కంపెనీల్లో ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ కేపిటల్ పెట్టుబడులు (పిఇ, విసి) ప్రస్తుత యేడాది తొలి ఆరు నెలల్లో 23శాతం మేర తగ్గి 27.5 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. విలువపరంగా చూస్తే గతేడాది ద్వితీయ ఆరు నెలల కాలంలోని పెట్టుబడులు 20.6 బిలియన్ డాలర్లతో పోలిస్తే 33శాతం పెరిగినట్లు తెలుస్తోంది. గతేడాది తొలి ఆరు నెలల్లో పిఇ, విసి పెట్టుబడులు 35.9 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ వివరాలను పరిశ్రమ మండలి అయిన ఇండియన్ వెంచర్ అండ్ ఆల్టర్నేటివ్ కేపిటల్ అసోసియేషన్ (ఎవిసిఎ), కన్సల్టెన్సీ సంస్థ ఇవై సంయుక్తంగా విడుదల చేశాయి. ఈ యేడాది మొదటి ఆరు నెలల్లో పిఇ, విసి పెట్టుబడుల లావాదేవీలు క్రితం యేడాది ఇదే కాలంతో పోలిస్తే సంఖ్యాపరంగా 44 శాతం తగ్గాయి. మొత్తం 427 లావాదేవీలు నమోదయ్యాయి. మొత్తం మీద పిఇ, విసి పెట్టుబ డుల ధోరణి సానుకూలంగానే ఉందని, ముఖ్యంగా స్టార్టప్‌ల్లోకి పెట్టుబడులు తగ్గినట్లు ఇవై పార్ట్‌నర్ వివేక్ సోని తెలిపారు. పిఇ, విసి సంస్థలు ఈయేడాది ఆరు నెలల్లో 10.2 బిలియన్ డాలర్లను సమీకరించాయి. ఇది రానున్న రోజుల్లో మరిన్ని పెట్టుబడులకు మద్దతుగా నిలుస్తుందని ఈ నివేదిక తెలిపింది. నెలవారీగా చూస్తే పిఇ, విసి పెట్టుబడుల విలువ జూన్‌లో 3.1బిలియన్ డాలర్లుగా ఉందని, మే నెలతో పోలిస్తే 9 శాతం తక్కువని పేర్కొంది.



# 30 బీమా కంపెనీలపై ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ దర్యాప్తు

**న్యూఢిల్లీ, జూలై 22:** ఇటీవల గుజరాత్‌లో బయటపడిన జిఎస్‌టి రిజిస్ట్రేషన్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. అనంతరం తెలుగు రాష్ట్రాల్లో వేలాదిమంది అక్రమంగా ఐటి రిఫండ్ పొందినట్లు ఆదాయ శాఖ అధికారులు గుర్తించారు. తాజాగా మరో భారీ పన్ను ఎగవేతను గుర్తించినట్లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్ (డిజిజిఐ) ప్రకటించింది. దేశంలో ఆపరేట్ చేయపడుతున్న 30 బీమా కంపెనీలపై డిజిజిఐ విచారణ జరుపుతోంది. వాటిలో 15 సంస్థల్లో ఇప్పటికే దర్యాప్తు పూర్తిచేసింది. అయితే ఇటీవల వరకు జరిపిన ఇన్వెస్టిగేషన్లో దాదాపు 3,500 కోట్ల మేర ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ వ్యత్యాసాన్ని గుర్తించినట్లు పేర్కొంది. మిగిలిన 15 కంపెనీలకు నోటీసులు పంపే పనిలో ఉంది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ అలియాన్జ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ సహా 15 కంపెనీలు 2,350 కోట్లు జిఎస్‌టి ఎగవేసినట్లు నివేదించింది. వీటి నుంచి 700 కోట్లు రికవరీ చేసినట్లు తెలిపింది. ఈ అవకతవకల్లో ప్రభుత్వ రంగ బీమా సంస్థలు కూడా ఉన్నట్లు పేర్కొంది. అయితే వాటి పేరును మాత్రం వెల్లడించలేదు. జిఎస్‌టి ఎగవేత విషయంలో దాదాపు 6 ఆన్‌లైన్ గేమ్ కంపెనీలపైన విచారణ జరుగుతున్నట్లు డిజిజిఐ అధికారి ఒకరు తెలిపారు. ఇవికాక ఇప్పటివరకు సుమారు 11,140 అక్రమ జిఎస్‌టి రిజిస్ట్రేషన్స్ గుర్తించినట్లు, వాటిపై చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. మొత్తం 60వేల



ఎంటిటిలకు ఈ స్కాంలో భాగమైనట్లు చెప్పారు. తమ దర్యాప్తులో 15వేల కోట్ల బోగస్ క్లెయిమ్స్ కూడా గుర్తించినట్లు పేర్కొన్నారు.

# రెండేళ్లలో ఇథనాల్ కలిసిన పెట్రోల్: ప్రధాని



**గోవా, జూలై 22:** భారత్ ఈ యేడాది నుంచి 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్‌ను విడుదల చేయడం ప్రారంభించిందని, 2025 నాటికి దేశం మొత్తానికి అందుబాటులోకి తేవడమే తమ లక్ష్యం అని ప్రధాని నరేంద్రమోడీ శనివారం తెలిపారు. గోవాలో జరిగిన జి20 ఎనర్జీ మినిస్టీరియల్ సమావేశంలో ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. సాంకేతిక అంతరాలను తగ్గించి, ఇంధన భద్రతను ప్రోత్సహించడంతో పాటు సరఫరా మార్గాలను మరింత మెరుగుపరచాలని మోడీ అన్నారు. గత 9 సంవత్సరాలలో 190 మిలియన్లకు పైగా కుటుంబాలను ఎల్‌పిజితో అనుసంధానం చేశాము. 2015లో ఎల్ఇడి లైట్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశాం. సౌర, పవన విద్యుత్‌లో గ్లోబల్ లీడర్‌గా భారతదేశం ఉంది అని ప్రధాని మోడీ అన్నారు. ఈ నెల ప్రారంభంలో కేంద్ర పెట్రోలియం మంత్రి హార్‌దీప్ సింగ్ పూరి కూడా 2025 నాటికి దేశం మొత్తం ఈ20 పెట్రోల్‌ను రిటైల్ చేసే ప్రత్యేక ఇంధన స్టేషన్‌లను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ20 ఇంధనం అనేది పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ కలిగి ఉండే మిశ్రమం. పెట్రోల్‌లో ఇథనాల్ కలపడం 2013-14లో 1.53 శాతం నుంచి మార్చి 2023 నాటికి 11.2 శాతానికి పెరిగిందని హార్‌దీప్ సింగ్ అన్నారు.

# ఇన్ఫోసిస్‌పై జీతాలు, లేఆఫ్‌ల ఎఫెక్ట్!

**ముంబై, జూలై 22:** కరోనా మహమ్మారి భారతదేశంలో వ్యాపించినప్పటి నుంచి ఐటి పరిశ్రమ ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొంది. ఈ ప్రభావం ఇప్పటికి కూడా అలాగే ఉండడం విశేషం. కొన్ని కంపెనీలు ఇప్పటికీ తమ ఉద్యోగుల వేతనాలను పెంచకపోగా, మరికొన్ని సంస్థలు ఉద్యోగులను తొలగిస్తూనే ఉన్నాయి. తాజాగా 'ఇన్ఫోసిస్' ఈ ఆర్థిక సంవత్సరం త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. ఇందులో చాలా మంది ఎంప్లాయీస్ సంస్థను వీడి వెళ్లినట్లు తెలిసింది. నిజానికి కరోనా తగ్గుముఖం పట్టిన తర్వాత ఐటి సంస్థలు కొంత ఊపిరి పీల్చుకోగలుగుతున్నాయి. ఈ కారణంగానే స్వల్ప లాభాలను పొందగలుగుతున్నాయి. ఇన్ఫోసిస్ నికర లాభం, ఆదాయం వంటివి మునుపటి కంటే కూడా కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ 2023 ఏప్రిల్-జూన్ సమయంలో ఏకంగా 6.940 మంది ఉద్యోగులు కంపెనీ నుంచి వెళ్లినట్లు నివేదికలు చెబుతున్నాయి. కాగా ప్రస్తుతం సంస్థలో 3,36,294 మంది ఉన్నట్లు తెలిసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.